

‘ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్ర్యానికి అర్థం లేదు’

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16+16 వెల: ₹ 5.00

సంపుటి: 10 సంచిక: 285

శుక్రవారం 5-1-2018

SIMULTANEOUSLY PRINTED AT KADAPA | VIJAYAWADA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



నితీశ్ రెడ్డి @ 441

60 ఫోర్లు, 7 సిక్సర్లతో ‘క్వాడ్రాపుల్ సెంచరీ’

విజయ్ మర్చంట్ ట్రోఫీ

–స్పోర్ట్స్‌లో



‘ఫ్రీడమ్’ ఎవరి సొంతం!

- భారత్, దక్షిణాఫ్రికా రసవత్తర పోరు
- నేటి నుంచి తొలి టెస్టు

–స్పోర్ట్స్‌లో

భారత్ ప్రతీకారం!

- పాక్ ఔట్‌పోస్టులపై ఎదురుదాడి
- 8–10మంది పాక్ సైనికులు హతమైనట్లు సమాచారం?
- హెడ్‌కానిస్టేబుల్ హత్యకు బీఎస్‌ఎఫ్ ప్రతీకారం



5లో

తొలగని ప్రతిష్టంభన



- ట్రిపుల్ తలాక్ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాల్సిందే
- రాజ్యసభలో ప్రతిపక్షం పట్టు
- ఎలాంటి చర్చా లేకుండానే రోజంతటికీ సభ వాయిదా

5లో

సీనియర్ ఐఏఎస్ ఎల్వీ సుబ్రమణ్యానికి ఊరట



- ఎమ్మార్ వ్యవహారంలో సీబీఐ కేసును కొట్టివేసిన హైకోర్టు
- ఆయన మంత్రి మండలి నిర్ణయాలనే అమలు చేశారు
- స్వీయ నిర్ణయాలేమీ తీసుకోలేదని స్పష్టీకరణ

3లో

● సంక్రాంతి స్పెషల్

జనం జేబులకు ఆర్టీసీ కత్తెర



రెగ్యులర్ సర్వీసులు రద్దు... ప్రత్యేక బస్సులుగా పేరు మార్పు

- ప్రయాణికుల రద్దీని సొమ్ము చేసుకుంటున్న వైనం
- ప్రయాణికుల నుంచి 50 % అదనంగా వసూలు
- ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకుంటే తిప్పలే
- సర్వీసు రద్దు చేశామంటూ హఠాత్తుగా మెసేజ్‌లు
- సర్వీస్ చార్జి పేరుతో రూ.90 నొక్కేస్తున్న ఆర్టీసీ
- పండుగ సీజన్‌లో రూ.40 కోట్లకు పైగా ఆర్జించేందుకు ప్రణాళికలు

సాక్షి, అమరావతి: ప్రకాశం జిల్లా కందుకూరుకు చెందిన మల్లేశ్వరరావు (పేరు మార్చాం) ఉపాధి కోసం బెంగళూరుకు వెళ్లి, అక్కడ నిర్మాణ రంగంలో తాపీ మేస్త్రీగా పనిచేస్తున్నాడు. సంక్రాంతి పండుగకు సొంత ఊరుకు ఈ నెల 11న వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకున్నాడు. మళ్లీ తిరిగి ఈ నెల 15న బెంగుళూరుకు చేరుకునేందుకు కందుకూరు–బెంగుళూరు రెగ్యులర్ సర్వీసు నం.5778 సూపర్ లగ్జరీ బస్సులో రూ.598 చెల్లించి టికెట్ బుక్ చేసుకున్నాడు. ఆన్‌లైన్‌లో చూస్తే టికెట్ బుక్ అయినట్లుగా కనిపించింది. అయితే, బుధవారం మల్లేశ్వరరావు సెల్‌ఫోన్‌కు ఆర్టీసీ నుంచి ఓ సందేశం వచ్చింది. దాని సారాంశం ఏమిటంటే... సర్వీసు నంబరు 5778ను రద్దు చేశాం, అందుకు క్షమాపణ

మిగతా 2వ పేజీలో ▶

● రైతన్న ఆక్రందన

జన్మభూమి సభలో ఆత్మహత్యాయత్నం

తమ భూమి వివరాలను ఆన్‌లైన్‌లో తొలగించడంతో మనస్తాపం

- పురుగు మందు తాగేందుకు యత్నం
- అడ్డుకున్న రెవెన్యూ, పోలీసు సిబ్బంది
- పురుగు మందు డబ్బాలతో సభకు వచ్చిన బాధిత రైతులు
- తమకు న్యాయం చేయాలని డిమాండ్
- కర్నూలు జిల్లా డోన్ మండలంలో ఘటన



క్రిమి సంహారక మందును తాగేందుకు ప్రయత్నిస్తున్న రైతు చిన్న రంగస్వామిని అడ్డుకుంటున్న కానిస్టేబుల్

డోన్ టౌన్

చాలా ఏళ్లుగా తాము సాగు చేసుకుంటున్న భూమి వివరాలను రెవెన్యూ అధికారులు ఆన్‌లైన్ నుంచి తొలగించి, ఇతరుల పేరిట నమోదు చేశారనే మనస్తాపంతో ఓ రైతు జన్మభూమి సభలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. మిగిలిన బాధిత రైతులు కూడా పురుగు మందు డబ్బాలతో వచ్చి నిరసన తెలిపారు. ఈ సంఘటన గురువారం కర్నూలు జిల్లా డోన్ మండలం గోసాని పల్లె గ్రామంలో జన్మభూమి సభలో

మిగతా 2వ పేజీలో ▶

పింఛన్లు, రేషన్ కార్డులు.. భారీగా అడుగుతున్నారు

జన్మభూమిలో నిలదీతలు, నాలుగేళ్లు కావస్తుండటంతో మాట మార్చిన సీఎం

- అర్హులైన పేదలకు పింఛన్లు, రేషన్ కార్డులు అందటం లేదని అసెంబ్లీలోనూ ప్రస్తావించిన వైఎస్ జగన్
- ప్రతిపక్ష నేత పాదయాత్రలోనూ వీటి గురించే అడుగుతున్న ప్రజలు



సాక్షి, అమరావతి

రాష్ట్రంలో గత నాలుగు జన్మభూమి కార్యక్రమాల సందర్భంగా అందిన అన్ని అర్జీలన్నీ పరిష్కరించామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఇన్నాళ్లూ అర్హులందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్లు, ఇళ్ల స్థలాల పట్టాలు ఇచ్చామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తాజా జన్మభూమి సభల్లో జనం నిలదీతలు, నిరసనలతోపాటు అధికారంలోకి వచ్చి దాదాపు నాలుగేళ్లు కావస్తుండటంతో మాట మార్చారు. తాను స్వయంగా నిర్వహించిన సర్వే ప్రకారం పింఛన్లు, రేషన్ కార్డులు ఇంకా ఆశిస్తున్న వారి సంఖ్య ఎక్కువగానే ఉన్నట్లు తెలుస్తోందని జన్మభూమి నిర్వహణ తీరుపై గురువారం కలెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులుతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గత మూడు రోజులుగా జన్మభూమి కార్యక్రమంలో ప్రజల నుంచి 3,00,570 అర్జీలు అందినట్లు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పరకాల ప్రభాకర్ మీడియాకు

మిగతా 2వ పేజీలో ▶

హైలెవల్ వంతెనలకు అనుమతులు

హైదరాబాద్-అమరావతి మధ్య నిర్మాణం

- హైదరాబాద్–గుంటూరు రోడ్డు విస్తరణ పనులకు టెండర్లు
- అంచనాలు పెంచాలని ‘ముఖ్య’ నేత కుమారుడి బెదిరింపులు

- వివరాలు 6లో

లాలూపై తీర్పు నేటికి వాయిదా!

మమతపై కేసు

ఎన్‌ఆర్సీపై వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలోనే..

5లో

కుప్పం నుంచే మన పార్టీ గెలుపు మొదలవ్వాలి

ప్రతి కార్యకర్త సవ్యసాచిలా మారి చంద్రబాబు మోసాలను ఎండగట్టాలి

పాదయాత్ర ప్రాంతానికి తరలి వచ్చిన కుప్పం నేతలు, ప్రజలకు ప్రతిపక్ష నేత జగన్ పిలుపు



- చంద్రమౌళిని గెలిపించండి.. మంత్రి వర్గంలోకి తీసుకుంటాం
- కుప్పంను మరింతగా తీర్చిదిద్దుతాం
- మన ప్రభుత్వం రాగానే నవరత్నాలతో అందరినీ ఆదుకుంటాం

6లో

మిట్టపల్లె వద్ద కుప్పం వాసులతో మాట్లాడుతున్న ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ (ఇన్‌సెట్‌లో) కుప్పం నియోజకవర్గ సమన్వయకర్త చంద్రమౌళిని గెలిపించాలని కోరుతున్న జగన్. చిత్రంలో ఎంపీ మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి



కుటుంబం ఆత్మహత్య

- ఇద్దరు పిల్లలకు విషమిచ్చి ఉరేసుకున్న దంపతులు
- కుటుంబ కలహాలే కారణమంటూ సూసైడ్ నోట్?
- విశాఖలో ఘటన.. మృతులది ప్రకాశం జిల్లా కనిగిరి

3లో

కోడి పందేలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు

రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు హెచ్చరిక

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలపై చర్యలు తప్పవు
- ఏటా ఇదో తమాషా అయింది.. ఎక్కడెక్కడి నుంచో జనాలొస్తున్నారు
- పందెం జరిగే ప్రాంతాలకు ఏకంగా టూరిస్టు బస్సులు నడుపుతున్నారు



సాక్షి, హైదరాబాద్

కోడి పందేలు జరగకుండా చూడాలంటూ 2016లో తాము ఇచ్చిన ఆదేశాలను అమలు చేసి తీరాల్సిందేనని ఉమ్మడి హైకోర్టు తేల్చి చెప్పింది. ఏ రకంగానైనా తమ ఆదేశాల ఉల్లంఘన జరిగితే అందుకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. తమ ఆదేశాలను ఉల్లంఘిస్తే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలపై చర్యలు తప్పవని, దీన్ని తేలిగ్గా తీసుకోవద్దని హెచ్చరించింది. సంక్రాంతి సందర్భంగా ఎక్కడా కోడి పందేలు జరగడానికి వీల్లేదని పునరుద్ఘాటించింది. కోడి పందేలను అడ్డుకునేందుకు ఏం చర్యలు తీసుకున్నారో నివేదిక సమర్పించాలని ఆదేశించింది. ఈ ఏడాది కోడి పందేలు జరగకుండా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీలు గట్టి చర్యలు తీసుకుంటారని అడ్వకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ ఇచ్చిన హామీని హైకోర్టు నమోదు చేసింది. కోడి పందేలకు

మిగతా 2వ పేజీలో ▶



సర్కారు కేటాయింపులు ఏమూలకూ చాలవు

బడ్జెట్‌లో కేటాయించిన అరకొర నిధులతో పథకాలను అమలు చేయలేం

అదనపు నిధులు కావాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక శాఖ ప్రతిపాదన



- డ్వాక్రా సంఘాల వడ్డీ లేని రుణాలకు రూ.3,420 కోట్లు కావాలి
- రూ.110 కోట్లే కేటాయించి చేతులు దులుపుకున్నారు
- పెట్టుబడి నిధి కింద రూ.3,316 కోట్లు అవసరం.. రూ.1,600 కోట్లే విదిల్చారు
- వ్యవసాయ రుణాల మాఫీకి కావాల్సింది రూ.13,176 కోట్లు... ఇచ్చింది రూ.3,600 కోట్లే
- విద్యుత్ చార్జీల చెల్లింపునకు ఇంకా రూ.2,000 కోట్లు అవసరం

సాక్షి, అమరావతి: ఎన్నికల సమయంలో టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు లెక్కలేనన్ని హామీలు ఇచ్చారు. తాము అధికారంలోకి వస్తే అన్నీ పక్కాగా అమలు చేస్తామన్నారు. అరచేతిలో స్వర్గం చూపారు. హామీలను ఎలా అమలు చేయాలో అపార అనుభవం ఉన్న తనకు తెలుసని నమ్మబలికారు. ఎన్నికల్లో గెలిచి గద్దెనెక్కారు.. హామీలను అటకెక్కించారు. వ్యవసాయ, డ్వాక్రా సంఘాల రుణమాఫీ వంటి ప్రధాన హామీలను సైతం అమలు చేయకపోవడం గమనార్హం. వివిధ పథకాలకు బడ్జెట్‌లో తూతూమంత్రంగా నిధులు కేటాయిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేశామని ఊరూవాడా ఊదరగొడుతున్నారు. ముఖ్యమంత్రి మాటల్లోని డొల్లతనాన్ని సాక్షాత్తూ రాష్ట్ర ఆర్థిక శాఖే తాజాగా

మిగతా 2వ పేజీలో ▶

జన్మభూమి సభలో ఆత్మహత్యాయత్నం

▶ మొదటి పేజీ తరువాయి

చోటుచేసుకుంది. గోసానిపల్లె పరిధిలోని సర్వే నంబర్ 959లో 8.56 ఎకరాల మిగులు భూమి ఉంది. దీన్ని ఇదే గ్రామానికి చెందిన చిన్న రంగస్వామి, శ్రీనివాసులు, బాబయ్య, తిక్కలప్ప, రామాంజనేయులు అనే రైతులు సాగు చేసుకుంటున్నారు. రెవెన్యూ అధికారులు చాలాకాలం క్రితమే వీరికి పట్టాదారు పాసు పుస్తకాలను సైతం మంజూరు చేశారు. రెండేళ్ల క్రితం వరకు వీరి పేర్లే ఆన్‌లైన్‌లో ఉన్నాయి. అయితే, ప్రస్తుతం వాటిని తొలగించి బోయ ఈశ్వర్ అనే వ్యక్తితోపాటు మరొక వ్యక్తి పేరు నమోదు చేశారు. బాధిత రైతులు ఈ విషయాన్ని పలుమార్లు స్థానిక రెవెన్యూ అధికారులతోపాటు జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. 'చూద్దాం, చేద్దాం' అంటూ చెబుతూ వచ్చారు తప్ప రైతుల పేర్లను తిరిగి ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదు. దీంతో వారు గ్రామంలో ఏర్పాటుచేసిన జన్మభూమి సభకు వచ్చి, అధికారులకు తమ గోడు వెళ్లబోసుకున్నారు. అధికారుల నుంచి స్పష్టమైన హామీ లభించకపోవడంతో చిన్న రంగస్వామి అనే రైతు మనస్తాపానికి గురై పురుగు మందు తాగేందుకు ప్రయత్నించాడు. మిగిలిన వారు కూడా పురుగు మందు డబ్బాలతో బట్టుకుని అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో అధికారులు పురుగు మందు తాగేందుకు ప్రయత్నిస్తున్న చిన్నరంగస్వామిని అడ్డుకున్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామని పోలీస్, రెవెన్యూ అధికారులు పేర్కొన్నారు.

నాలాంటి పేదలకు న్యాయం చేయాలి

''మేము ఆ భూమిని తాతల కాలం నుంచి సాగు చేస్తున్నాం. పథకం ప్రకారమే మా పేర్లను ఆన్‌లైన్‌లో నుంచి తొలగించి, ఇతరుల పేర్లను నమోదు చేశారు. ఇది రెవెన్యూ అధికారుల అవినీతికి నిదర్శనం. న్యాయం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఎవరూ కనికరించడం లేదు. ఇలాంటి అన్యాయం ఎవరికీ జరగకూడదనే ఉద్దేశంతోనే ఆత్మహత్యకు ప్రయత్నించా''

–చిన్న రంగస్వామి, బాధితుడు

ఫారెస్టు అధికారుల ఫిర్యాదుతోనే...

''బాధిత రైతుల పేర్లు చాలా ఏళ్లుగా ఆన్‌లైన్‌లో ఉన్న విషయం మాకు తెలియదు. ఫారెస్ట్ అధికారుల ఫిర్యాదు మేరకు 959 సర్వే నంబర్‌లో నమోదైన బోయ ఈశ్వర్ తదితరుల పేర్లన్నింటినీ ఆన్‌లైన్‌లో నుంచి తొలగించాం. తమ పరిధిలోనే ఈ భూమి ఉందని ఫారెస్ట్ అధికారులు ఫిర్యాదు చేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. జాయింట్ సర్వే చేయించిన తర్వాత అసలైన రైతులను గుర్తించి వారి పేర్లనే ఆన్‌లైన్‌లో నమోదు చేస్తాం''

– మునికృష్ణయ్య, తహసీల్దార్, డోన్

ఏ మూలలకూ చాలవు

▶ మొదటి పేజీ తరువాయి

బహిర్గతం చేసింది. డ్వాక్రా, వ్యవసాయ రుణాల మాఫీ, పెట్టుబడి నిధి, పారిశ్రామిక రాయితీలు వంటి వాటికి బడ్జెట్‌లో కేటాయించిన అరకొర నిధులు ఏ మూలకూ చాలవని తేల్చిచెప్పింది. చాలా పథకాలకు కనీసం సగం నిధులు కూడా ఇవ్వలేదని తెలిపింది. అదనపు నిధులు ఇస్తే తప్ప పథకాలను అమలు చేయలేమని ప్రభుత్వానికి ప్రతిపాదించింది.

'వడ్డీ లేని రుణాలు' మాయం

చంద్రబాబు అధికారంలోకి వచ్చే నాటికి బ్యాంకుల్లో డ్వాక్రా సంఘాల రుణాలు రూ.14,204 కోట్లు ఉన్నాయి. అయితే, రుణ మాఫీ చేయకుండా కేపిటల్ ఇన్‌ఫ్యూషన్ పేరుతో పెట్టుబడి నిధి ఇస్తామని, తద్వారా డ్వాక్రా సంఘాల్లోని ఒక్కో మహిళకు రూ.10 వేలు అందుతాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. చివరకు ఆ రూ.10 వేలయినా ఇచ్చారా? అంటే అదీ లేదు. పైగా డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద చెల్లించాల్సిన రాయితీని నిలిపివేశారు. తీసుకున్న రుణాలను సకాలంలో తిరిగి చెల్లించిన డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలను వర్తింపజేస్తారు. ప్రతినెలా వాయిదాలను సకాలంలో చెల్లిస్తే ఆ వడ్డీ సొమ్మును తిరిగి డ్వాక్రా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంటుంది. అయితే, 2015 సెప్టెంబర్ వరకు మాత్రమే ప్రభుత్వం వడ్డీ లేని రుణాలకు నిధులు ఇచ్చింది. అనంతరం పైసా కూడా విదల్చలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో వడ్డీలేని రుణాల చెల్లింపునకు కేవలం రూ.110 కోట్లు కేటాయించి చేతులు దులుపుకుంది.

సగమైనా కేటాయించలేదు

పారిశ్రామిక రాయితీలు, ప్రభుత్వ, స్థానిక సంస్థల విద్యుత్ బిల్లులు, రైతులకు అరకొర రుణ మాఫీకి బడ్జెట్‌లో ప్రభుత్వం కేటాయించిన నిధులు ఏమాత్రం సరిపోవని ఆర్థిక శాఖ తేల్చింది. 2015 అక్టోబర్ నుంచి డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాల కోసం రూ.3,430 కోట్లు అవసరమని పేర్కొంది. బడ్జెట్‌లో రూ.110 కోట్లే కేటాయించారని, ఇంకా రూ.3,320 కోట్లు కావాలని స్పష్టం చేసింది. అలాగే పెట్టుబడి నిధి కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.3,316 కోట్లు అవసరం ఉండగా, బడ్జెట్‌లో రూ.1,600 కోట్లే కేటాయించారని, ఇంకా రూ.1,716 కోట్లు కావాలని వెల్లడించింది.

అరకొరగానైనా మాఫీ చేయలేం

రైతుల వ్యవసాయ రుణాలను అరకొరగానైనా మాఫీ చేసేందుకు అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయించలేదని ఆర్థిక శాఖ కుండబద్దలు కొట్టింది. వ్యవసాయ రుణాల అరకొర మాఫీకి రూ.13,176 కోట్లు అవసరం కాగా, బడ్జెట్‌లో కేవలం రూ.3,600 కోట్లు కేటాయించారని వివరించింది. పారిశ్రామిక రాయితీలకు బడ్జెట్ కేటాయింపుల కంటే అదనంగా రూ.3,600 కోట్లు కావాలని, ప్రభుత్వ శాఖలు, స్థానిక సంస్థల విద్యుత్ చార్జీల చెల్లింపునకు అదనంగా రూ.2,000 కోట్లు అవసరమని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లింది.

'నీరు-చెట్టు' పేరుతో నిధుల మేత

ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రధాన హామీల అమలుకు బడ్జెట్‌లో సరిపడా నిధులు కేటాయించకుండా, మరోవైపు 'నీరు-చెట్టు' పేరుతో ప్రభుత్వ పెద్దలు రూ.వందల కోట్లు వృథా చేస్తున్నారని ఆర్థిక శాఖ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ పథకం ముసుగులో అధికార పార్టీ నేతలు ఖజానాను కొల్లగొడుతున్నారని ఓ ఉన్నతాధికారి వ్యాఖ్యానించడం గమనార్హం. డ్వాక్రా సంఘాల వడ్డీ లేని రుణాలకు, పెట్టుబడి నిధికి,ఉద్యోగుల పీఎఫ్‌కు నిధుల చెల్లింపులపై ఫ్రీజింగ్ ఆర్డర్ జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం 'నీరు–చెట్టు' బిల్లులను మాత్రం వెంటనే చెల్లిస్తోంది. ఈ పథకం కింద పనులను అధికార పార్టీ నేతలు దక్కించుకోవడమే ఇందుకు కారణం.

వివిధ రంగాలకు కావాల్సిన అదనపు నిధులు (రూ.కోట్లలో)

రంగం	అవసరం	బడ్జెట్‌లో కేటాయింపు	కావాల్సిన నిధులు
వ్యవసాయ రుణ మాఫీ	13,176	3,600	9,576
పెట్టుబడి నిధి	3,316	1,600	1,716
పారిశ్రామిక రాయితీలు	4,200	600	3,600
డ్వాక్రా సంఘాల వడ్డీలేని రుణాలు	3,430	110	3,320
విద్యుత్ చార్జీలు	2,574	574	2,000

పట్టభద్రుల్లో నిరుద్యోగిత ఆందోళనకరం

- 18–29 వయసు వారిలో 18.4 శాతం నిరుద్యోగులే
- ఆర్థిక వ్యవస్థపై స్వల్పకాలిక చర్చలో ఎంపీ విజయసాయిరెడ్డి



కేంద్ర మంత్రి హర్షవర్ధన్‌ను కలిసిన విజయసాయిరెడ్డి



నిర్మలా సీతారామన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎంపీ విజయసాయిరెడ్డి, అమర్‌నాథ్, పార్టీ నేతలు

సాక్షి, న్యూఢిల్లీ /సాక్షి, హైదరాబాద్: పట్టభద్రుల్లో నిరుద్యోగిత ఆందోళన కలిగిస్తోందని వైఎస్సార్‌సీపీ ఎంపీ విజయసాయిరెడ్డి రాజ్యసభలో ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం రాజ్యసభలో 'ఆర్థిక వ్యవస్థ, పెట్టుబడి వాతావరణం, ఉపాధి సృష్టి' అంశంపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ఆయన మాట్లాడారు. 'ముఖ్యంగా మూడు అంశాలు మీ దృష్టికి తెస్తున్నా. ఉపాధి సృష్టి ఇటీవలి కాలంలో తగ్గిపోయింది. శ్రామిక రంగంలో మహిళల భాగస్వామ్యం తగ్గిపోయింది. నిరుద్యోగిత పెరిగిపోతోంది. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థ చేసిన సర్వే ప్రకారం గడిచిన 5 ఏళ్లలో 36 లక్షల 30 వేల ఉద్యోగాలు కొత్తగా వచ్చాయి. అంటే సగటున ఏడాదికి 6 లక్షల ఉద్యోగాలు వచ్చాయి. డిసెంబరు 2014 నుంచి 2015 డిసెంబరు మధ్య వచ్చిన ఉద్యోగాలు 1.35 లక్షలు మాత్రమే. అంటే ఉద్యోగాల సృష్టి తగ్గిపోతోంది. కేంద్ర ఆర్థిక మంత్రి దీనిపై దృష్టిపెట్టాలి. ఎక్కువ చదువుకుంటే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అనుకుంటాం. కానీ వాస్తవంలో అలా లేదు. కార్మిక శాఖ ఈ జనవరి 1న వెల్లడించిన గణాంకాల ప్రకారం 18 నుంచి 29 ఏళ్ల వయస్సు మధ్య నిరక్షరాస్యుల్లో నిరుద్యోగిత రేటు 2.2 శాతంగా ఉంటే.. అదే పట్టభద్రుల్లో ఏకంగా 18.4 శాతంగా ఉంది. ఐటీ రంగంలో ఆటోమేషన్ కారణంగా ఈ ఏడాది లక్ష మందికి పైగా ఉద్యోగాలు కోల్పోతారన్న భయం ఉంది. ఈ అంశాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది..' అని ఆయన పేర్కొన్నారు.

డీ నోటిఫై జాతుల సంక్షేమానికి చర్యలు

నీతి అయోగ్ తుది నివేదిక అందిన తర్వాత డీనోటిఫై చేసిన జాతులకు చెందిన ప్రజల అభ్యున్నతి, జీవన ప్రమాణాల మెరుగు కోసం ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని కేంద్ర సామాజిక న్యాయశాఖ సహాయ మంత్రి కృష్ణపాల్ తెలిపారు. రాజ్యసభలో ఎంపీ విజయసాయిరెడ్డి వేసిన ప్రశ్నకు మంత్రి బదులిచ్చారు. డీ నోటిఫైడ్ జాతులకు చెందిన జాతీయ కమిషన్ జూలై 2017లో చేసిన తాత్కాలిక నివేదికను ప్రభుత్వం ఆమోదించిందా, కమిషన్ నిర్దేశించిన లక్ష్యాల సాధన కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏంటని సాయిరెడ్డి ప్రశ్నించారు. ఆయా జాతి ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం తప్పని సరిగా పటిష్టమైన చర్యలు తీసుకుంటుందన్నారు.

అచ్యుతాపురం సెజ్‌లో నిబంధనల ఉల్లంఘన

విశాఖపట్నం జిల్లా అచ్యుతాపురం సెజ్‌లో ఏర్పాటైన 40 పరిశ్రమలు పర్యావరణ నిబంధనలను ఉల్లంఘిస్తూ పరిసరాలను కాలుష్యమయం చేస్తున్నాయని వైఎస్సార్ సీపీ ప్రతినిధుల బృందం కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి హర్షవర్ధన్ దృష్టికి తీసుకెళ్లింది. ఎంపీ విజయసాయిరెడ్డి, అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడివాడ అమర్‌నాథ్, యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త బి. ప్రసాద్ కేంద్ర మంత్రిని ఢిల్లీలో కలిశారు. సెజ్‌లో పరిశ్రమలు పర్యావరణ నిబంధనలు పాటించకపోవడం వల్ల కలుగుతున్న నష్టాన్ని వివరించారు. సెజ్‌లోని 40 పరిశ్రమలు పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టాల్సిన మురుగునీటి శుద్ధి వ్యవస్థను ఏర్పాటు చేయకపోవడం వల్ల అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల్లో తాగునీరు కలుషితం అవుతోందని వివరించారు. కలుషిత జలాలను సముద్రంలోకి విడుదల చేస్తుండడంతో మత్స్యసంపదకు ముప్పు వాటిల్లుతోందన్నారు.

నేవల్ బేస్ నిర్వాసితులకు న్యాయం చేయండి..

విశాఖ జిల్లా రాంబిల్లి మండలంలో నేవల్ ఆల్టర్నేట్ ఆపరేషన్స్ బేస్ కోసం కేంద్ర రక్షణ శాఖ భూసేకరణ చేపట్టి పదేళ్లు కావస్తున్నా ఇప్పటి వరకు నిర్వాసితులకు పరిహారం, పునవాసం అందలేదని కేంద్ర రక్షణ శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు వైఎస్సార్ సీపీ నేతల బృందం వివరించింది. భూసేకరణ జరిపిన గ్రామాల్లో నిర్వాసితులకు నష్టపరిహారంతోపాటు సహాయ, పునరావాసం కల్పిస్తామని అప్పట్లో రక్షణ శాఖ హామీ ఇచ్చిందన్నారు. అయితే ఇప్పటి వరకు పరిహారం అందలేదని, ఎన్ని ఆందోళనలు చేసినా వారికి న్యాయం జరగలేదని వివరించారు.

23 వంతెనలు వందేళ్ల నాటివి

ఎంపీ మేకపాటి ప్రశ్నకు కేంద్రం సమాధానం



సాక్షి, న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా జాతీయ రహదారులపై వందేళ్లనాటి వంతెనలు 23 ఉన్నాయని, ఇందులో రెండింటికి భారీ మరమ్మతులు అవసరమని కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ సహాయ మంత్రి మన్‌సుఖ్ ఎల్.మాండవీయ తెలిపారు. గురువారం లోక్‌సభలో వైఎస్సార్ కాంగ్రెస్ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి అడిగిన రాత పూర్వక ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా 6,716 వంతెనలకు మరమ్మతులు అవసరమని తెలిపారు. వీటికి సమగ్ర ప్రాజెక్టు నివేదిక తయారుచేస్తున్నట్టు తెలిపారు. వీటిలో ఏపీకి చెందినవి 473, తెలంగాణకు చెందినవి 289 ఉన్నాయని వివరించారు.

తాజా టెండర్లు నిలిపివేయమన్నాం

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గతేడాది సెప్టెంబరు 15న 60(సి) నిబంధన కింద కాంట్రాక్టరుకు నోటీసు ఇచ్చి నవంబరు 16న కొత్త టెండర్‌ను పిలిచిందని, అయితే ఈ టెండర్‌ను నిలిపివేసి సమస్యను సమగ్రరూపంలో పరిశీలించి పరిష్కరించుకోవాలని సూచించినట్టు కేంద్ర జల వనరుల శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తెలిపారు. గురువారం ఆయన లోక్‌సభలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అడిగిన లిఖితపూర్వక ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. కాగా రాజ్యసభలో సీపీఐ సభ్యుడు డీ రాజా అడిగిన ప్రశ్నకు గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జ్యువల్ ఓరమ్ సమాధానమిస్తూ భూసేకరణ చట్టం – 2013 ప్రకారం పూర్తి పరిహారం చెల్లించి, పునరావాసం కోసం ప్రత్యామ్నాయ స్థలాలు ఇచ్చేంతవరకు నిర్వాసితులను తరలించలేమని తెలిపారు. జీవనోపాధి కోల్పోయినవారికి కూడా పరిహారం కల్పించాల్సి ఉంటుందని వివరించారు.

మహిళలకు అండగా 'వన్ స్టాప్ సెంటర్లు'

హింసకు గురైన మహిళలకు అండగా నిలిచేందుకు 2015లో మొదటి విడతలో ప్రతి రాష్ట్రానికి ఒక వన్ స్టాప్ సెంటర్లను నెలకొల్పామని, 2016–17లో రెండో విడతగా దేశవ్యాప్తంగా 150 కేంద్రాలు మంజూరు చేశామని కేంద్ర స్త్రీ, శిశు అభివృద్ధి, సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్ తెలిపారు. రాజ్యసభలో గురువారం కాంగ్రెస్ ఎంపీ డాక్టర్ టి.సుబ్బిరామిరెడ్డి అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. 2017 నుంచి 2020 మధ్య మరో 150 కేంద్రాలకు అనుమతులు ఇవ్వనున్నట్టు తెలిపారు.

కోడి పందేలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు

▶ మొదటి పేజీ తరువాయి

సంబంధించి 2016లో తాము ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయని 43 మంది తహసీల్దార్లు, 49 మంది ఎస్‌హెచ్‌ఓలపై ఏం చర్యలు తీసుకున్నారో నివేదిక ఇవ్వాలని పశ్చిమ గోదావరి కలెక్టర్‌ను ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఈ నెల 29వతేదీకి వాయిదా వేస్తూ తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి (ఏసీజే) జస్టిస్ రమేశ్ రంగనాథన్, న్యాయమూర్తి జస్టిస్ జి.శ్యాంప్రసాద్‌లతో కూడిన ధర్మాసనం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

పందేలు జరిగితే తీవ్ర పరిణామాలుంటాయ్...

గత ఏడాది సంక్రాంతి సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం మండలం వెంప, శ్రీరాంపురం గ్రామాల్లో కోడిపందేల పేరుతో జూదం, అశ్లీల నృత్యాలు, వ్యభిచారం నిర్వహించారని ఈసారి వీటిని నిరోధించేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ కలిదిండి రామచంద్రరాజు హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేయటం తెలిసిందే. దీనిపై ఏసీజే నేతృత్వంలోని ధర్మాసనం గురువారం మరోసారి విచారణ జరిపింది. 2016లో కోర్టు ఉత్తర్వులను అమలు చేయడంలో విఫలమైన తహసీల్దార్లు, ఎస్‌హెచ్‌ఓలకు నోటీసులు ఇచ్చినట్లు పశ్చిమ గోదావరి కలెక్టర్, ఎస్పీ నివేదించారు. మరి వారిపై ఏం చర్యలు తీసుకున్నారని న్యాయస్థానం ప్రశ్నించింది. నిషేధాజ్ఞలు, తనిఖీ బృందాలు కాగితాలకే పరిమితం కావటంతో కోడి పందేలు యధేచ్ఛగా జరిగాయని వ్యాఖ్యానించింది. 2017లో మండలాలవారీగా కోడి పందేల వివరాలను ఇవ్వాలని ప్రభుత్వ న్యాయవాదులను కోరింది. అయితే వారు సమాధానం చెప్పలేకపోవడంతో ఈసారి కోడి పందేలు జరిగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. కోడి పందేలు జరుగుతుంటే అధికారులు కళ్లు మూసుకుని ఏమీ జరగడం లేదని చెప్పొచ్చునని, అయితే న్యాయస్థానాలు కళ్లుమూసుకుని లేవన్న విషయాన్ని వారు గుర్తుపెట్టుకోవాలంది. ఏ అధికారి కూడా చట్టం కంటే ఎక్కువ కాదని పేర్కొంది.

పక్క జిల్లాలకూ పాకాయి...

కోడిపందేల సందర్భంగా రూ.9.72 లక్షలను స్వాధీనం చేసుకున్నట్లు హోంశాఖ న్యాయవాది విద్యావతి పేర్కొనటంపై ధర్మాసనం విస్మయం వ్యక్తం చేసింది. 100 కోట్ల రూపాయల పందేలు జరుగుతుంటే రూ.9.72 లక్షలు స్వాధీనం చేసుకోవడం ఏమిటని ప్రశ్నించింది. 'దీన్నిబట్టి మీరు ఎంత నామమాత్రంగా వ్యవహరిస్తున్నారో అర్థమవుతోంది. భారీగా బెట్టింగ్‌లు కాసే వారి జోలికి వెళ్లడం లేదని తెలుస్తోంది. ఏటా ఇదో పెద్ద తమాషా అయిపోయింది. ఎక్కడెక్కడి నుంచో పందేలు జరిగే ప్రదేశాలకు జనాలు వస్తున్నారు. ఏకంగా టూరిస్టు బస్సులు నడుపుతున్నారు. తిరుపతి నుంచి ఎంతోమంది పందేలకు వెళుతున్నారు. ఈ విషయం నాకు బాగా తెలుసు. కోడి పందేలు ఇప్పుడు విశాఖపట్నంకు కూడా పాకాయి. కోడి పందేలను ఈసారి ఏమాత్రం అడ్డుకుంటారో అధికారుల చిత్తశుద్ధిని పరీక్షిస్తాం' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు గతంలో కోడి పుంజులను స్వాధీనం చేసుకోవద్దని మాత్రమే చెప్పింది తప్ప కోడి పందేలు జరపవచ్చని ఎక్కడా చెప్పలేదని హైకోర్టు పేర్కొంది. తమ ఆదేశాలపై అభ్యంతరాలు ఉంటే అప్పీల్ దాఖలు చేసుకోవచ్చునని తెలిపింది.

కోడి పందేలపై హైకోర్టు 2016లో ఇచ్చిన ఆదేశాలివే



- రాష్ట్రంలో కోడి పందేలు జరగకుండా ముఖ్యంగా ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో సంయుక్త పరిశీలన బృందాలను ఏర్పాటు చేయాలి.
- ఎస్ఐ స్థాయికి తగ్గని అధికారి, తహసీల్దార్, జంతు సంక్షేమ బోర్డు ప్రతినిధి లేదా జంతు హింసను వ్యతిరేకించే స్వచ్ఛంద సంస్థలకు చెందిన సభ్యుడు ఈ బృందంలో ఉండాలి. ఇద్దరు కానిస్టేబుళ్లు, ఓ ఫొటోగ్రాఫర్ వీరికి సహకారం అందించాలి.
- కోడి పందేల వివరాల కోసం ఈ బృందాలు అన్ని గ్రామాలను సందర్శించాలి.
- కోళ్ల పందేలకు ఉద్దేశించిన ఏ ప్రాంతాన్నైనా సందర్శించేందుకు ఈ బృందాలకు అధికారం ఉంది. పందేలకు సిద్ధం చేసిన కోళ్లను, డబ్బును స్వాధీనం చేసుకోవచ్చు.
- కోడి పందేలపై కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు సెక్షన్ 144 కింద తగిన చర్యలు తీసుకోవాలి.
- నిబంధనల అమలులో అలసత్వం ప్రదర్శించే తహసీల్దార్లు, పోలీసు అధికారులపై కలెక్టర్లు, ఎస్పీలు తగిన చర్యలు తీసుకోవచ్చు.

పింఛన్లు, రేషన్ కార్డులు.. భారీగా అడుగుతున్నారు

▶ మొదటి పేజీ తరువాయి

తెలిపారు. ఇందులో అత్యధికం ఇళ్లు, రేషన్ కార్డులు, పెన్షన్లకు సంబంధించినవేనని తెలిపారు.

నాలుగేళ్లుగా కట్టడి యత్నాలు

సీఎం నిజాలను ఒప్పుకోవటానికి కారణం సాధారణ ఎన్నికలు సమీపిస్తుండటమేనని రాజకీయ విశ్లేషకులతోపాటు అధికారులు వ్యాఖ్యానిస్తున్నారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు కావస్తున్నా సమస్యల గురించి పట్టించుకోకుండా జన్మభూమి కార్యక్రమాల్లో సమస్యలు ప్రస్తావించేవారి నుంచి మైకులు లాక్కోవడం, వేదికపై నుంచే హావ భావాలు, మాటలతో కట్టడికి ప్రభుత్వం ప్రయత్నించింది.

ప్రతిపక్ష నేతకు గోడు చెప్పుకుంటున్న జనం

అర్హులైన పేదలకు ఇళ్లు, పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వడం లేదంటూ ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలుసార్లు అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీశారు. వైఎస్ జగన్ పాదయాత్రలో వీటి గురించే జనం గోడు చెప్పుకుంటున్నారు. దీంతో తాను ప్రజల తరపున నిలబడతానంటూ జగన్ మాట ఇస్తున్నారు. దీనితో పాటు ఎన్నికలు దగ్గర పడుతున్నందునే.. అర్హులకు రేషన్ కార్డులు, పింఛన్లు అందడం లేదంటూ సీఎం చెబుతున్నారని అధికార వర్గాలు పేర్కొన్నాయి. గత జన్మభూమి సందర్భంగా లక్షల సంఖ్యలో రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల కోసం దరఖాస్తులు వచ్చినా పట్టించుకోలేదు. ఇప్పుడు కూడా వీటి కోసమే లక్షల సంఖ్యలో అర్జీలు రావడం, సీఎం నిర్వహించిన సర్వేలోనే అత్యధికులకు రేషన్, పింఛన్ అందడం లేదని తేలడంతో.. ముఖ్యమంత్రి అంగీకరించక తప్పని పరిస్థితి నెలకొందని అంటున్నారు.


జనం జేబులకు ఆర్టీసీ కత్తెర

▶ మొదటి పేజీ తరువాయి

చెబుతున్నాం, ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న టికెట్ డబ్బులను తిరిగి మీ బ్యాంకు ఖాతాకు బదిలీ చేస్తాం, సర్వీసు చార్జీ కింద రూ.90 మినహాయించుకుంటున్నాం.

అదనపు సౌకర్యాలు శూన్యం

బెంగుళూరుకు తిరిగి ఎలా వెళ్లాలా? అని ఆలోచిస్తున్న మల్లేశ్వరరావు బస్సు కోసం ఆన్‌లైన్‌లో వెదికితే, కందుకూరు నుంచే బెంగుళూరుకు స్పెషల్ బస్సులు దర్శనమిచ్చాయి. సర్వీసు నంబరు 48306 సూపర్ లగ్జరీ బస్సును స్పెషల్ సర్వీసు పేరుతో నడుపుతున్నట్లు ఆన్‌లైన్‌లో దర్శనమిచ్చింది. సూపర్ లగ్జరీ బస్సు(స్పెషల్ సర్వీసు) చార్జీ రూ.718, అల్ట్రా డీలక్స్ బస్సు సర్వీసు నంబరు 95861ను స్పెషల్ బస్సు పేరిట రూ.830 చార్జీతో బెంగుళూరుకు నడుపుతున్నట్లు ఆర్టీసీ పేర్కొంది. ఇక చేసేదేమీ లేక మల్లేశ్వరరావు అదనపు చార్జీ చెల్లించి, స్పెషల్ బస్సులో టికెట్ బుక్ చేసుకున్నాడు. అంటే బస్సులో కొత్తగా అదనపు సౌకర్యాలేం లేవు, అయినా అదనపు చార్జీ చెల్లించాల్సి వచ్చింది. ఆర్టీసీ యాజమాన్యం పండుగలప్పుడు రెగ్యులర్ సర్వీసులను రద్దు చేసి, అవే బస్సులను స్పెషల్ బస్సుల పేరిట నడుపుతూ ప్రయాణికులకు దోచుకుంటోంది.



5778 సర్వీస్‌ను రద్దు చేస్తున్నామని ఆర్టీసీ నుంచి ప్రయాణికుడికి వచ్చిన సందేశం

50 శాతం అదనంగా వసూలు

ఆదాయం కోసం ఏపీఎస్ ఆర్టీసీ అడ్డదారులు తొక్కుతోంది. పండుగ సమయాల్లో ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాల్సింది పోయి వారి అవసరాన్ని సొమ్ము చేసుకుంటోంది. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీ దృష్ట్యా బస్సులను సంఖ్యను పెంచాల్సి ఉండగా, అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. రెగ్యులర్‌గా నడిచే సర్వీసులను రద్దు చేస్తూ వాటినే ప్రత్యేక బస్సుల పేరిట నడుపుతూ ప్రయాణికులకు నుంచి 50 శాతం అదనంగా చార్జీలను వసూలు చేస్తోంది. ఆన్‌లైన్‌లో టికెట్ బుక్ చేసుకుంటే చుక్కలే కనిపిస్తున్నాయి.

ఆదాయమే ముఖ్యమా?

సంక్రాంతి నేపథ్యంలో జనవరి 9 నుంచి ఆర్టీసీ దూర ప్రాంతాలకు 2,135 స్పెషల్ సర్వీసులు నడుపుతోంది. రెగ్యులర్ సర్వీసులను రద్దు చేసి, వాటినే స్పెషల్ సర్వీసులుగా తిప్పేలా ప్రతిపాదనలు రూపొందించింది. ఈ పండుగ సీజన్‌లో రూ.40 కోట్లకు పైగా ఆదాయం ఆర్జించేందుకు ప్రణాళికలు తయారు చేసింది. ఇప్పటికే ప్యాసింజర్ సెస్సు, టోల్ సెస్సు, సర్వీస్ ట్యాక్స్ పేరుతో టికెట్ చార్జీలోనే కలిపి వసూలు చేస్తోంది. పండుగ సందర్భంగా వీటికితోడు స్పెషల్ చార్జీలు వడ్డిస్తోంది. ఆన్‌లైన్‌లో టికెట్టు బుక్ చేసుకున్న తర్వాత ఆర్టీసీ ఆ బస్సును రద్దు చేస్తే మొత్తం చార్జీని వెనక్కి ఇచ్చేయాల్సి ఉంటుంది. కానీ, సర్వీస్ చార్జీ పేరుతో రూ.90 మినహాయించుకుని ఇస్తోంది. రిజర్వేషన్ వ్యవస్థను ప్రైవేట్ సంస్థలకు అప్పగించడంతో ప్రయాణికుల జేబులు గుల్లవుతున్నాయి.

17న మంత్రి మండలి సమావేశం

18, 19 తేదీల్లో కలెక్టర్ల సదస్సు

సాక్షి, అమరావతి: వెలగపూడిలోని తాత్కాలిక సచివాలయంలో ఈ నెల 17వ తేదీ సాయంత్రం 3.00 గంటలకు మంత్రివర్గ సమావేశం నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారు. జన్మభూమి కార్యక్రమం ముగిసిన అనంతరం ఈ సమావేశం నిర్వహించనున్నారు. 18, 19 తేదీల్లో రెండ్రోజులపాటు సచివాలయంలో కలెక్టర్ల సదస్సు నిర్వహించనున్నారు. రాష్ట్ర విభజన అనంతరం జిల్లా కలెక్టర్ల సదస్సులు ప్రైవేటు హాల్స్‌లో జరిగేవి. అయితే తొలి సారిగా సచివాలయంలోని ఐదవ బ్లాకులో సదస్సు నిర్వహించనున్నారు.

కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ భేటీ మళ్లీ వాయిదా

10న నిర్వహించాలని నిర్ణయం

సాక్షి, అమరావతి: కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ సమావేశం నాలుగో సారి వాయిదా పడింది. పోలవరం ప్రాజెక్టు డ్యామ్ డిజైన్ రివ్యూ ప్యానల్ (డీడీఆర్‌పీ) సమావేశంలో పాల్గొనేందుకు ఏపీ ఈఎన్‌సీ ఎం.వెంకటేశ్వరరావు ఢిల్లీకి వెళ్లారు. ఈ నేపథ్యంలో త్రిసభ్య కమిటీ భేటీకి హాజరుకాలేమని కర్నూల్, ఒంగోలు జిల్లాల సీఈలను పంపుతామన్న ఏపీ ప్రతిపాదనను తెలంగాణ ప్రభుత్వం తోసిపుచ్చింది. జనవరితోపాటు ఈ ఏడాది జూన్ వరకూ నీటి అవసరాలు, కేటాయింపులపై చర్చించాలని స్పష్టం చేసింది. త్రిసభ్య కమిటీ సమావేశానికి సభ్యులు మాత్రమే హాజరు కావాలని సూచించింది. దీంతో గురువారం జరగాల్సిన సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు బోర్డు సభ్య కార్యదర్శి పరమేశం ప్రకటించారు. రెండు రాష్ట్రాల ఈఎన్‌సీల అభిప్రాయాల మేరకు ఈనెల 10వ తేదీన త్రిసభ్య కమిటీ సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

కుటుంబం ఆత్మహత్య

ఇద్దరు పిల్లలకు విషమిచ్చి ఉరివేసుకున్న దంపతులు

ఆరిలోవ(విశాఖపట్నం తూర్పు): ఎంతో అన్యోన్యంగా ఉంటున్న దంపతులకు ఏ కష్టమొచ్చిందో తెలియదు. అల్లారుముద్దుగా పెంచుకుంటున్న ఇద్దరు పిల్లలతో సహా హఠాత్తుగా తనువు చాలించారు. ముందుగా పిల్లలిద్దరికీ విషమిచ్చి.. ఆ తర్వాత తాము కూడా ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ విషాద ఘటన గురువారం విశాఖలో జరిగింది. ప్రకాశం జిల్లా కనిగిరికి చెందిన దేవిరెడ్డి రాజేశ్‌రెడ్డి(35), భార్య సౌమ్య(30), పిల్లలు విష్ణు(7), జాహ్నవి(5)తో కలసి విశాఖ శివారులోని ఆరిలోవ ముస్తఫా కాలనీలో అద్దెకు ఉంటున్నాడు. ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్న రాజేశ్ గురువారం ఉదయం పనికి వెళ్లి.. సాయంత్రం ఇంటికి తిరిగివచ్చాడు. ఏమైందో ఏమో గానీ ఆత్మహత్య చేసుకోబోతున్నామంటూ రాత్రి 7 గంటల సమయంలో చెన్నైలో ఉంటున్న బంధువులకు ఫోన్ చేసి చెప్పాడు. ఆందోళన చెందిన వారు.. వెంటనే విశాఖ ఆరిలోవ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. దీంతో పోలీసులు హుటాహుటిన ముస్తఫా కాలనీకి చేరుకుని రాజేశ్ నివాసముంటున్న ఇంటి ఆచూకీ కోసం గాలించారు. కొంతసేపటికి రాజేశ్ ఉంటున్న ఇంటిని గుర్తించిన పోలీసులు.. తలుపులు బద్దలుకొట్టి లోపలికి వెళ్లి చూడగా అప్పటికే రాజేశ్, సౌమ్య ఉరేసుకుని వేలాడుతూ కనిపించారు. పిల్లలు విష్ణు, జాహ్నవి మంచంపై విగతజీవులుగా పడి ఉన్నారు. ఘటనాస్థలిలో దొరికిన సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తమ మరణానికి కుటుంబ తగాదాలే కారణమని అందులో పేర్కొన్నట్లు తెలిసింది. పిల్లలకు ముందు విషమిచ్చి ఆ తర్వాత దంపతులిద్దరూ ఆత్మహత్య చేసుకొని ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. కాగా, ఆరు నెలల నుంచి వారు ఇక్కడ ఉంటున్నారని, దంపతులిద్దరూ సఖ్యతగానే ఉండేవారని స్థానికులు తెలిపారు. ఇరుగుపొరుగు వారితో కూడా ఎలాంటి గొడవలు లేవని చెప్పారు. కేసును ద్వారకా ఏసీపీ రామచంద్రరావు నేతృత్వంలో ఆరిలోవ ఇన్‌చార్జి సీఐ షణ్ముఖరావు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, రాజేశ్‌రెడ్డి ఓ హత్య కేసులో నిందితుడనే ప్రచారం జరుగుతోంది. ఈ కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నట్టు ఏసీపీ రామచంద్రరావు చెప్పారు.

గవర్నర్‌కు ఏపీపీఎస్సీ నివేదిక

సాక్షి అమరావతి: ఏపీపీఎస్సీ ద్వారా 2016–17లో నిర్వహించిన కార్యకలాపాలపై నివేదికను కమిషన్ చైర్మన్ ఉదయ్‌భాస్కర్, ఇతర సభ్యులు గురువారం హైదరాబాద్ రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్‌కు అందించారు. గవర్నర్‌ను కలిసిన వారిలో రంగజనార్ధన్, విజయ్‌కుమార్, సుజాత, పద్మరాజు, సేవా రూప, కార్యదర్శి సాయి తదితరులున్నారు.

సీఎం సభావేదికపై గూండాలా?

- వారిపై వెంటనే చర్యలు తీసుకోండి
- మాట్లాడనివ్వకుండా ప్రజా ప్రతినిధిని అవమానిస్తారా?
- వాస్తవాలు చెప్పడమే ఎంపీ అవినాశ్‌రెడ్డి చేసిన తప్పా..
- సీఎం చంద్రబాబు తీరుపై వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత బొత్స ఆగ్రహం



సాక్షి, హైదరాబాద్: ముఖ్యమంత్రి పాల్గొన్న జన్మభూమి సభా వేదికపైకి రౌడీలు, గూండాలు రావడమేమిటని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ విస్మయం వ్యక్తం చేశారు. సభా వేదికపైకి వచ్చిన రౌడీషీటర్లతో పాటు వారిని ప్రోత్సహించిన అధికారులు, టీడీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పులివెందుల సభలో ఎంపీ అవినాష్‌రెడ్డిని మాట్లాడనివ్వకుండా అడ్డుకోవడంపై బొత్స మండిపడ్డారు. ఇది ప్రజాస్వామ్యమా? లేక రాచరికమా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. జన్మభూమి అధికారిక కార్యక్రమమని చెప్పిన చంద్రబాబు.. మరి ఎంపీ అవినాష్‌రెడ్డిని గృహ నిర్బంధం చేసేందుకు ఎందుకు ప్రయత్నించారో చెప్పాలన్నారు. సభకొచ్చినప్పటికీ అవినాష్‌రెడ్డిని మాట్లాడనివ్వకుండా చంద్రబాబు మైక్ లాక్కోవడం ఆశ్చర్యంగా ఉందన్నారు. స్థానిక ఎంపీతో మాట్లాడించాలన్న కనీస మర్యాద చంద్రబాబుకు తెలియకపోవడం శోచనీయమన్నారు. అవినాష్‌రెడ్డి సభలో ఎవరినీ దుర్భాషలాడలేదని.. వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించే ప్రయత్నం మాత్రమే చేశారన్నారు. అంతమాత్రాన మైక్ లాక్కోవాల్సిన అవసరమేమిటని ప్రశ్నించారు. గండికోట రిజర్వాయర్‌కు వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో రూ.1,100 కోట్లు ఖర్చు చేస్తే, చంద్రబాబు నాలుగేళ్ల పాలనలో కేవలం రూ.72 కోట్లు ఖర్చు చేశారని బొత్స వివరించారు. అలాగే పైడిపాలెం ప్రాజెక్టు విలువ రూ.763 కోట్లయితే.. చంద్రబాబు కేవలం రూ.23 కోట్లే ఖర్చు చేశారని, ఈ వాస్తవాలను అవినాష్‌రెడ్డి ప్రజలకు వివరించడం తప్పా అని ప్రశ్నించారు. ఒక ప్రజా ప్రతినిధి చేతి నుంచి ఎవరైనా మైక్ లాక్కుంటారా? అనువజ్ఞులమని చెప్పుకునే వారు చేసే పనేనా ఇది అని సీఎం చంద్రబాబును బొత్స నిలదీశారు. మరోవైపు ప్రభుత్వం అసత్యాలతో ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. 2014 నాటికి ఎంత మందికి పెన్షన్ వస్తుందో? ఇప్పుడు కొత్తగా ఎంతమందికి ఇస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. గత మూడున్నరేళ్లుగా పెన్షన్ కోసం నిస్సహాయులు, అర్హులు పెట్టుకుంటున్న దరఖాస్తులను జన్మభూమి కమిటీలు రోడ్లపై పడేస్తున్నాయని బొత్స మండిపడ్డారు.

పదేపదే భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారు..

టీడీపీ ప్రభుత్వం పదేపదే భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా వ్యవహరిస్తోందని బొత్స ధ్వజమెత్తారు. విజయవాడ కనకదుర్గమ్మ గుడిలో జరిగిన ఉదంతమే ఇందుకు నిదర్శనమన్నారు. గర్భగుడిలో చంద్రబాబు కుటుంబ సభ్యులు తాంత్రిక పూజలు చేయించారని ప్రచారం జరుగుతున్నా.. ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకపోవడం అనుమానించదగ్గ విషయమన్నారు. దేవాదాయ మంత్రి ఒక మాట చెబుతుంటే.. పాలక మండలి ఇంకోమాట, ఈవో మరోమాట చెబుతున్నారని బొత్స మండిపడ్డారు. తాంత్రిక పూజలు జరిగాయని సీసీ ఫుటేజీల్లో తేలినా, వాస్తవాలు వెల్లడించడానికి ఎందుకు కాలయాపన చేస్తున్నారో చెప్పాలన్నారు.

చంద్రబాబు రౌడీలా ప్రవర్తిస్తున్నారు..



శ్రీకాకుళం అర్బన్: చంద్రబాబు ముఖ్యమంత్రిలా కాకుండా రౌడీలా ప్రవర్తిస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత తమ్మినేని సీతారాం ధ్వజమెత్తారు. శ్రీకాకుళంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. వాస్తవాలు భరించలేని స్థితిలో చంద్రబాబు ఉన్నారన్నారు. అసెంబ్లీలో సరేసరి.. ప్రజల సమక్షంలో జరిగే అధికారిక కార్యక్రమాల్లో సైతం మాట్లానివ్వకుండా ప్రతిపక్ష సభ్యులను అడ్డుకోవడం దారుణమన్నారు. వైఎస్ అవినాష్‌రెడ్డి వాస్తవాలు చెబుతుంటే మైక్ లాక్కోవడం ద్వారా చంద్రబాబు ఒక సీఎంలా కాకుండా సాధారణ టీడీపీ నాయకునిలా వ్యవహరించారని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఇలా వ్యవహరిస్తున్నందునే తమ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర చేపట్టి.. ప్రజా సమస్యలు తెలుసుకుంటున్నారని వివరించారు.

ఆర్డినెన్స్ ద్వారా 'ఫాతిమా' విద్యార్థులకు

న్యాయం చేయండి

కేంద్ర మంత్రి జేపీ నడ్డాను కోరిన ఎంపీ వైవీ సుబ్బారెడ్డి



కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు వినతి పత్రం అందజేస్తున్న ఎంపీ వైవీ సుబ్బారెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ: రాష్ట్ర ప్రభుత్వం, ఫాతిమా మెడికల్ కళాశాల యాజమాన్యం తప్పు వల్ల అడ్మిషన్లు కోల్పోయి రోడ్డున పడ్డ 100 మంది విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాను ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మరోసారి కోరారు. గురవారం కేంద్ర మంత్రిని ఢిల్లీలో కలసిన సుబ్బారెడ్డి.. అడ్మిషన్లు కోల్పోయిన 100 మంది విద్యార్థులకు ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో సీట్లు సర్దుబాటు చేసేందు వీలుగా ప్రత్యేక ఆర్డినెన్స్ జారీ చేసి 100 సూపర్‌న్యూమరరీ ఎంబీబీఎస్ సీట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే విధమైన ఆర్డినెన్స్ ద్వారా గతంలో కేరళ, పాండిచ్చేరిలో విద్యార్థులకు సీట్లు సర్దుబాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. వీలైతే మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఒప్పించి ఫాతిమా కళాశాలకు 100 సీట్లు అదనంగా కేటాయించేలా సిఫార్సు చేయాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆధునిక టెక్నాలజీ కోసం సైంటిఫిక్ కమిటీ

సాక్షి, అమరావతి: రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగాన్ని బలోపేతం చేయడంలో భాగంగా ఆధునిక సాంకేతిక పరికరాల సమీకరణకు ప్రభుత్వం సైంటిఫిక్ కమిటీని ఏర్పాటు చేసింది. ఆంధ్రప్రదేశ్ స్పేస్ అప్లికేషన్ సెంటర్ ఉపాధ్యక్షుడు చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, ఏపీ స్టేట్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ అధికారులతో పాటు జేఎన్‌టీయూ(కాకినాడ) ఐటీ విభాగాధిపతి, నూజివీడు ట్రిపుల్ ఐటీ, ఆర్‌జేయూకేటీ సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతులు, ఏయూ ప్రొఫెసర్ పి.జగదీశ్వర్రావును సభ్యులుగా నియమించారు. ఈ కమిటీకి ఏపీ స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ కార్యనిర్వాహక డైరెక్టర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి గురువారం జీవో జారీ చేశారు.

సీనియర్ ఐఏఎస్ అధికారి

ఎల్వీ సుబ్రమణ్యంకు ఊరట

ఎమ్మార్ వ్యవహారంలో సీబీఐ కేసును కొట్టివేసిన హైకోర్టు

సాక్షి, హైదరాబాద్: ఎమ్మార్ కేసులో సీనియర్ ఐఏఎస్ అధికారి, ఏపీ క్రీడలు, యువజన సర్వీసుల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎల్వీ సుబ్రమణ్యంకు ఉమ్మడి హైకోర్టు ఊరటనిచ్చింది. ఎమ్మార్ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఆయనపై సీబీఐ నమోదు చేసిన కేసును కొట్టివేసింది. సీబీఐ చేసిన ఆరోపణలకు తగిన ఆధారాలు లేవని.. ఎమ్మార్‌కు భూకేటాయింపులు, ధర నిర్ణయం పూర్తిగా ప్రభుత్వానిదేనని, అందులో ఏపీఐఐసీ ఎండీగా ఉన్న సుబ్రమణ్యానికి ఎటువంటి పాత్ర లేదని స్పష్టం చేసింది. మంత్రి మండలి నిర్ణయాలనే ఆయన అమలు చేశారని.. దానివల్ల ఈ కేసులో ఇతర నిందితులుగా ఉన్న వారికి ఎటువంటి ప్రయోజనం జరగలేదని పేర్కొంది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ బి.శివశంకరరావు గురువారం తీర్పు వెలువరించారు.

ప్రాసిక్యూషన్‌కు అనుమతిలోనే పొరపాటు: ఎమ్మార్ కేసులో సీబీఐ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ సీనియర్ ఐఏఎస్ అధికారి ఎల్వీ సుబ్రమణ్యం గతేడాది మార్చి 16న హైకోర్టులో పిటిషన్ వేశారు. దానిపై సుదీర్ఘ వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ శివశంకరరావు గురువారం 169 పేజీల తీర్పు వెలువరించారు. ఎమ్మార్ భూకేటాయింపుల్లో సుబ్రమణం స్వీయ నిర్ణయాలు ఎక్కడా లేవని.. ఆయన కేవలం మంత్రి మండలి నిర్ణయాలనే అమలు చేశారని స్పష్టం చేశారు. చాముండేశ్వరినాథ్‌కు విల్లా కేటాయింపుల్లో సుబ్రమణ్యం సిఫార్సు చేసినట్లుగా సీబీఐ ఎటువంటి ఆధారాలూ చూపలేకపోయిందని తేల్చారు. అంతేకాక ప్రాజెక్టు అమలయ్యే నాటికి ఆయన సంబంధిత పదవిలో లేరని స్పష్టం చేస్తూ.. కేసును కొట్టివేశారు.

సాక్షి
శుక్రవారం, జనవరి, 5

లోసుగుల మయం

ఇటు వైద్య విద్యనూ, అటు వైద్యరంగాన్ని ప్రక్షాళన చేసి నిఖార్సయిన వ్యవస్థల రూపకల్పన కోసం ప్రామాణికమైన విధివిధానాలను రూపొందించామంటూ తీసుకొచ్చిన జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) బిల్లు చివరకు సెలెక్ట్ కమిటీ పరిశీలనకు వెళ్లింది. ఈ బిల్లుపై లోక్‌సభలో చర్చ ప్రారంభమైన సోమవారం రోజున దేశ వ్యాప్తంగా వైద్యులు 12 గంటల సమ్మెకు దిగారు. అటు సభలో సైతం అన్ని పక్షాల సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఫలితంగా బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపడానికి కేంద్రం అంగీకరించింది. దేశంలో ప్రపంచశ్రేణి వైద్య విద్యా వ్యవస్థను ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేస్తూ నీతిఆయోగ్ ఈ బిల్లు రూపకల్పనకు పూనుకొంది. అయితే వైద్య రంగ నిపుణులు ఈ బిల్లు ముసాయిదా ఏడాదిక్రితం బయటికొచ్చినప్పుడే పెదవి విరిచారు. వైద్య విద్య నియంత్రణ కోసం నెలకొల్పిన భారతీయ వైద్య మండలి(ఎంసీఐ)వల్ల ఆ రంగానికి ఎంత నష్టం జరిగిందో అందరికీ తెలుసు. వైద్య కళాశాలల గుర్తింపు మొదలుకొని అదనపు సీట్లు, అదనపు కోర్సుల మంజూరు వరకూ అన్ని విషయాల్లోనూ ముడుపులు చేతులు మారతాయన్న అపఖ్యాతిని ఆ సంస్థ మూటగట్టుకుంది. 2010లో ఆ సంస్థ అధ్యక్షుడిగా ఉన్న కేతన్ దేశాయ్ లంచం తీసుకుంటూ దొరికిన తర్వాత ఆయన చేసిన అక్రమాల చిట్టా బయటపడింది. అర్హత లేని సంస్థలకు అనుమతులు మంజూరయ్యాయని, ప్రమాణాలు ఎంత తీసికట్టుగా ఉన్నా చూసీచూడనట్టు వదిలేశారని, ...వీటన్నిటికీ మూలం ముడుపుల్లో ఉన్నదని తేలింది. ఆ తర్వాత వచ్చినవారి వల్ల సైతం ఏమాత్రం ప్రయోజనం లేకపోయింది. కనీసం తన జోక్యంతోనైనా పరిస్థితి చక్కబడవచ్చునని భావించి సర్వోన్నత న్యాయస్థానం రిటైరైన న్యాయమూర్తి ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీ రూపొందించిన విధానాలు సైతం బేఖాతరయ్యాయి. ప్రక్షాళన చేయడానికి అసాధ్యమయ్యేంతగా ఎంసీఐ నాశనమైందని అందరికీ అనిపిస్తున్న తరుణంలో మెరుగైన ప్రత్యామ్నాయాన్ని రూపొందించాలని కేంద్ర ప్రభుత్వం నీతిఆయోగ్‌ను కోరింది.

అయితే ఎన్ఎంసీ బిల్లు ఉన్న పరిస్థితిని బాగు చేయడం మాట అటుంచి, దాన్ని మరింత భ్రష్టు పట్టించే ప్రమాదం ఉందని అందులోని అంశాలు గమనిస్తే అర్థమవుతుంది. ఎంసీఐకి ఆ దుస్థితి ఏర్పడటానికి ప్రధాన కారణం దాని పని విధానంలో పారదర్శకత లోపించడం. దాని స్థానంలో వచ్చే ఎన్ఎంసీ మెరుగ్గా ఉండాలంటే సహజంగానే పారదర్శకతకు ప్రాధాన్యతనీయాలి. కానీ బిల్లులో అందుకు సంబంధించిన సూచనలేమీ లేవు. పైగా ఎన్ఎంసీలో ఉండే 25మంది సభ్యులను ప్రభుత్వమే నియమిస్తుంది. వైద్య రంగంలాంటి కీలకమైన రంగాన్ని సరిచేయడానికి ఎలాంటి చర్యల అవసరం ఉన్నదో ప్రభుత్వం సూచించడంలో తప్పులేదు. కానీ అంతిమంగా దాన్ని మెరుగుపరిచే బాధ్యతను ఆ రంగంలోని నిపుణులకే వదలాలి. అప్పుడే దానికి ప్రజల్లో విశ్వసనీయత ఏర్పడుతుంది. పనితీరులో లోటుపాట్లున్నా, దేన్నయినా చూసీచూడనట్టు వదిలేస్తున్న దాఖలాలు కనిపించినా సంస్థను జనం నిలదీస్తారు. సభ్యుల నియామకంలో ప్రభుత్వం జోక్యం చేసుకుంటే రాజకీయ పలుకుబడి ఉన్నవారికే తప్ప అన్యులకు అందులో చోటుండదు. సర్కారు ప్రమేయం ఉన్నది గనుక పరిస్థితి ఇలాగే ఉంటుందన్న నిర్లిప్తత ఏర్పడుతుంది.

వైద్య రంగంలోని సంప్రదాయ, ఆధునిక వ్యవస్థల అనుసంధానం కోసమంటూ బిల్లులో పెట్టిన ప్రతిపాదనలు మరింత విడ్డూరంగా ఉన్నాయి. భిన్న వైద్య విధానాలను ఉపయోగిస్తే సత్వర ఫలితముంటుందని, రోగం నుంచి త్వరగా కోలుకోవడం వీలవుతుందని వాదించేవారున్నారు. కానీ అది ఎంతవరకూ ఆచరణ సాధ్యం? ఒక జబ్బును అల్లోపతి, ఆయుర్వేదం, హోమియోపతి, యునాని వంటి వైద్య విధానాలు చూసే తీరు ఒకేలా ఉండదు. రోగికి స్వస్థత చేకూర్చడానికి అనుసరించే ప్రక్రియలు కూడా ఈ వైద్య విధానాల్లో భిన్నంగా ఉంటాయి. ఒక బ్రిడ్జి కోర్సు ద్వారా ఆయుర్వేదం, హోమియో, యునాని వైద్యులకు ఆధునిక వైద్య విధానంలో అవగాహన కల్పించి వారు కూడా మందుచీటీల్లో అల్లోపతి ఔషధాలు రాసేందుకు అనుమతించాలని బిల్లు ప్రతిపాదిస్తోంది. ఈ విషయంలో సంప్రదాయ వైద్య రంగ నిపుణులకు విధించే పరిమితులేమిటో, ఎలాంటి రోగాలకు సంబంధించినంతవరకూ వారు మందుచీటీలు రాయవచ్చునో బిల్లు స్పష్టంగా చెప్పలేదు. అందుకు సంబంధించిన విధివిధానాలను ఎన్ఎంసీ రూపొందిస్తుంది. దాని సంగతలా ఉంచి కేవలం ఆర్నెల్లో, ఏడాదో శ్రమపడి ఒక బ్రిడ్జి కోర్సు ద్వారా అవగాహన తెచ్చుకుంటే ఆధునిక వైద్య విధానాలను కూడా అనుసరించవచ్చునని లైసెన్స్ ఇస్తే అది దేనికి దారితీస్తుందో ప్రభుత్వం ఆలోచించినట్టు లేదు. నిర్దేశించిన పరిమితులకు ఎందరు కట్టుబడతారు? వాటిని ఉల్లంఘిస్తే, ఏదైనా ముప్పు ఏర్పడితే బాధ్యులెవరు?

ఒకపక్క ఎంబీబీఎస్ పూర్తయి వైద్య రంగంలోకొస్తున్నవారిలో తగినన్ని ప్రమాణాలుండటం లేదని భావించి అందుకోసం పట్టా ఇచ్చే ముందు వారికి మరో పరీక్ష పెట్టాలని ఆలోచిస్తూ... వేరే వైద్య విధానాల్లో చదివినవారిని నామమాత్రపు బ్రిడ్జి కోర్సుతో అనుమతించడం సరైందేనా? మన పల్లె సీమల్లో ఈనాటికీ కనీస వైద్య సదుపాయాలు లేవన్నది వాస్తవం. దాదాపు 30 కిలోమీటర్లు ప్రయాణిస్తే తప్ప చెప్పుకోదగ్గ ఆసుపత్రులు అందుబాటులో ఉండవు. చిన్న చిన్న వ్యాధులను నయం చేయడానికి సైతం ఎవరూ లేక నాటు వైద్యులను, చిట్కా వైద్యులను ఆశ్రయించి జనం దెబ్బతింటున్నారు. కొన్ని సందర్భాల్లో ప్రాణం మీదకు తెచ్చుకుంటున్నారు. ప్రతి వెయ్యిమందికీ ఒక డాక్టర్ ఉండాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశిస్తోంది. కానీ మన దేశంలో 1,674మందికి ఒక డాక్టరున్నారు. మారుమూల ప్రాంతాల్లో చాలా చోట్ల వైద్యులే లేరు. ఈ స్థితిని చక్కదిద్దడం అవసరమని అందరూ అంగీకరిస్తారు. కానీ అందుకు ఎన్ఎంసీ బిల్లు సూచిస్తున్న విధానం పరిష్కారమో... ప్రమాదకరమో ఆలోచించాలి. వైద్య రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టే ఈ బిల్లును సంపూర్ణంగా మార్చాలి.



సమాజంలో అత్యంత విలువైన వనరు ప్రజలు. సమాజం పెట్టే అమూల్యమైన పెట్టుబడి వారి ఆరోగ్యమే.

– ఆస్కార్ వైల్డ్
ఐరిష్ కవి, నాటక రచయిత

గ్రహం అనుగ్రహం

శ్రీ హేవిళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు పుష్య మాసం, తిథి బ.చవితి రా.12.32 వరకు, తదుపరి పంచమి, నక్షత్రం ఆశ్లేష ఉ.8.57 వరకు, తదుపరి మఖ, వర్జ్యం రా.8.23 నుంచి 9.56 వరకు దుర్ముహూర్తం ఉ.8.45 నుంచి 9.29 వరకు, తదుపరి ప.12.26 నుంచి 1.10 వరకు, అమృతఘడియలు ఉ.7.27 నుంచి 8.58 వరకు.

సూర్యోదయం : 6.36
సూర్యాస్తమయం : 5.35
రాహుకాలం : ఉ.10.30 నుంచి 12.00 వరకు
యమగండం : ప.3.00 నుంచి 4.30 వరకు



నమాజ్ వేళలు

ఫజర్ : 5.30
జొహర్ : 12.21
అసర్ : 4.19
మగ్రీబ్ : 5.55
ఇషా : 7.12

పాలక పార్టీకి పెను సవాలు

విశ్లేషణ



యోగేంద్ర యాదవ్

సార్వత్రిక ఎన్నికలు ఏకపక్షంగా సాగవని గుజరాత్ ఎన్నికలు స్పష్టం చేశాయి. అయితే రైతు ఉద్యమాలు, యువత అసంతృప్తితో చేసే ఆందోళనల నుంచే అధికార పక్షానికి తీవ్ర ప్రతిఘటన ఎదురు కావచ్చు. తమ పోరాటాన్ని సంఘటితంగా సమన్వయం చేసుకోవడం రైతు ఉద్యమాలకు సవాలు కానుంది. ఇప్పటికైతే యువతలోని అసంతృప్తి ఒక రూపు దిద్దుకోకుండా, చెల్లాచెదురుగానే ఉంది. కానీ, వ్యవసాయ సంక్షోభం కంటే మరింత ఎక్కువ సమస్యాత్మకంగా పరిణమించగలిగిన శక్తి దానికి ఉంది.

2018 ఎన్నికల సంవత్సరం కానున్నది. రెండు దఫాలుగా ఈ ఏడాది శాసన సభల ఎన్నికలు జరగనుండటం మాత్రమే అందుకు కారణం కాదు. లోక్‌సభ ఎన్నికలను ముందుకు జరిపి, ఈ ఏడాది చివరకే జరిపేసే అవకాశం ఉన్నందువల్ల కూడా అలా అనడం లేదు. అలా జరిగినా లేకున్నాగానీ ఈ ఏడాదంతా రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించినదిగానే ఉంటుంది. ఈ సంవత్సరం బడ్జెట్ ప్రసంగం ఎన్నికల ప్రసంగంలా ఉంటుంది. ఆర్థిక సర్వే సహా అన్ని ఆర్థిక గణాంకాలనూ ఎన్నికల రంగుటద్దాల నుంచే చూపిస్తారు. డోక్లామ్‌లో చైనా కదలికలు, పాకిస్తాన్‌తో సరిహద్దు ఘర్షణలు విదేశాంగ వ్యవహారాలుగా ఉండవు. ప్రభుత్వ ప్రజాసంబంధాల వ్యవహారాలుగా, ఈవెంట్ మేనేజ్‌మెంట్‌గా ఉంటాయి. అయోధ్య వివాదంపై తీర్పు కోసం ఎదురు చూస్తారు గానీ, ఆ భూమిపై యాజమాన్యం ఎవరికి దక్కుతుందనే దాని కోసం కాదు... రాజకీయపరమైన కూడికలు తీసివేతల కోసం. అస్సాంలోని సంక్షోభాన్ని జాతీయ పౌరసత్వ రిజిస్టర్‌తో అనుసంధానిస్తారు గానీ, అక్కడి మానవ విషాదాన్ని మాత్రం పరిగణనలోకి తీసుకుని మాత్రం కాదు... ఆ రాష్ట్రానికి వెలుపల అది ఎన్నికలను రాల్చేదిగా ఎలా ఉపయోగపడుతుందనే దృష్టితోనే. మా దృష్టిలో ఎన్నికల సంవత్సరం అంటే అర్థం ఇదే.

ఇలాంటి ఎన్నికలు ప్రతి ఐదేళ్లకు వచ్చేవి కావు. 2013, 2008, 2003 ఎన్నికల సంవత్సరాలే గానీ ఈ అర్థంలో కావు. ఎన్నికలతో అతిగా ముడిపడిపోయి ఉండటం ఈసారి పూర్తిగా భిన్నమైన స్థాయికి చేరుతుంది. ఎన్నికలు తప్ప ప్రభుత్వానికి మరేదీ పట్టదు. ప్రజల విమర్శలుగానీ, నిరసన ఉద్యమాలుగానీ, చివరికి ప్రజల దుస్థితిగానీ ఏదీ పట్టదు. వాస్తవికత సైతం ఎన్నికల అద్దంలో ప్రతిబింబిస్తేనే, అది కూడా ఏ మేరకు ప్రతిబింబిస్తుందో అంతమేరకే లెక్కలోకి వస్తుంది. ప్రజాస్వామిక సమంజసత్వాన్ని ఎన్నికల విజయం స్థాయికి కుదించి వేయడం జరుగుతూ వస్తోంది. కాబట్టే చిన్నవైనా లేక పెద్దవైనా ప్రతి ఎన్నికల్లోకీ ప్రధాని రంగ ప్రవేశం చేస్తున్నారు.

దేశ భవితే పణంగా..

ఈ ఎన్నికల్లో పణంగా ఒడ్డుతున్నది దేశ భవిత కాబట్టి కూడా ఈ ఎన్నికల ఏడాది అసాధారణమైనది. రానున్న పార్లమెంటు ఎన్నికలంటే కేవలం మోదీ రెండో దఫా అధికారంలోకి రావడం మాత్రమే కాదు, లేదంటే భారత రాజకీయ పటంపై బీజేపీ ఆధిపత్యం పరిపూర్ణం కావడం కూడా కాదు. అలాగే రాహుల్‌గాంధీకి లేదా కాంగ్రెస్‌కు భవిష్యత్తు ఉన్నదా, లేదా అనే దానికి సంబంధించినవి మాత్రమే కూడా కావు. బీఎస్పీ, ఐఎన్ ఎల్‌డీ, ఆప్, లేదా వామపక్ష పార్టీల కథ ఇక ముగింపునకు వచ్చినట్టేనా అనేది తేలడం కూడా కాదు. మన రిపబ్లిక్ భవితకు సంబంధించినవి. మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మన రిపబ్లిక్ పునాదులపై అత్యంత దృఢ సంకల్పంతో దాడులు జరగడాన్ని దేశం చూసింది. కాంగ్రెస్ హయాంలో నీరు గారిన స్వయంప్రతిపత్తిగల సంస్థలు... అత్యవసర పరిస్థితి తదుపరి నేడు అత్యంత అధమ స్థాయికి చేరాయి. ప్రధాన స్రవంతి మీడియాలో అత్యధిక భాగం, ప్రత్యేకించి టెలివిజన్ మీడియా అధికార పార్టీ బాకాగా మారింది. స్వాతంత్ర్యానంతర భారత చరిత్రలోనే మునుపెన్నడూ ఎరుగని విధంగా వైవిధ్యానికి, మతమైనారిటీలకు రక్షణ కల్పించే రాజ్యాంగపరమైన అంశాలను ఓ ప్రహసనం స్థాయికి దిగజార్చారు. ఈ నష్టాలలో కొన్ని తిరిగి వెనుకకు మరల్చరానివి కావచ్చు. ఈ ప్రభుత్వానికి మరో దఫా అధికారం కట్టబెట్టడం అంటే ఈ అలవాట్లను మన రాజకీయ వ్యవస్థ జన్యువులలోకి చొప్పించడమే కావచ్చు. అందువల్లనే ఈ ఏడాది అంటే ఎన్నికలు గుర్రప్పందాలను వీక్షించడం కాదు. దేశ భవిష్యత్తును నిర్మించడమా లేక కూలదోయడమా అనే దాన్ని తేల్చేవి. 2018ని అర్థం చేసుకోవడానికి మనం ఉపయోగించాల్సినది ఈ సూక్ష్మదర్శినినే.

ఎవరు ఈ గుర్రపు పందేలలో ముందున్నారు? ఎన్నికలు జరిగేది ఎన్నడు? జరగాల్సిన విధంగా 2019లోనేనా లేక డిసెంబర్ 2018 శాసనసభ ఎన్నికలతో పాటూనా? ఎన్నికల కూటములు ఎలాంటి రూపు తీసుకుంటున్నాయి? అనే వాటి చుట్టూతే ఈ ఏడాదిలోని రాజకీయ ఊహాగానాలు చాలా వరకు సాగుతాయి. కానీ ఇవి అసలు ప్రశ్నలు కావు. వాటికి బదులుగా మనం దేనిపైన దృష్టిని కేంద్రీకరించాల్సి ఉంటుంది? ఏ సమస్యల చుట్టూ ఎన్నికల పరమైన సమీకరణ జరుగుతుంది అనేదే అసలు ప్రశ్న. వాటిని దృష్టిలో ఉంచుకుని చూస్తేనే ఎవరు, ఎప్పుడు, ఎలా అనేవి అర్థమయ్యేది.



ప్రతిపక్షం గట్టి పోటీ ఇస్తుంది కానీ..

ఈ ఎన్నికల్లో ఎవరు కొంత మెరుగైన స్థితిలో ఉన్నారనే ప్రశ్నకు మనకు తెలియదని ఒప్పుకోవడమే అత్యుత్తమ సమాధానం అవుతుంది. కాకపోతే మనకు తెలిసిందల్లా గుజరాత్ ఎన్నికలకు ముందు అనిపించినంత ఏకపక్షంగా సాగే పోటీ ఇది కాదు అనేది మాత్రమే. గ్రామీణ ప్రాంతంలో అధికారపార్టీకి ఇబ్బందికరమైన పరిస్థితి ఉండటం అనేది కేవలం గుజరాత్‌కు మాత్రమే పరిమితమైనది కాదు. ఈ ఏడాది జరగనున్న శాసనభ ఎన్నికలలో చాలా వాటిలో బీజేపీ నిస్సందేహంగా గుజరాత్‌లో కంటే గట్టి పోటీనే ఎదుర్కుంటుంది. హిమాచల్‌ప్రదేశ్‌లో వలే కాంగ్రెస్ కర్ణాటకను ఏమంత తేలికగా బీజేపీకి సమర్పించుకోకపోవచ్చు. మేఘాలయ, మిజోరాం, త్రిపురలో బీజేపీకి ఉన్న పునాది చిన్నదే కాబట్టి ఆ రాష్ట్రాల్లో అది కొన్ని రాజకీయ ఫిరాయింపులు, జాతిపరమైన హింసకు మించి ఏమంత ఘనమైన ఫలితాలు సాధించకపోవచ్చు. రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలోని బీజేపీ ప్రభుత్వాలు ఎదుర్కొంటున్న ప్రభుత్వ వ్యతిరేకత గుజరాత్‌లో కంటే చాలా ఎక్కువ. కాబట్టి బీజేపీ ముందు ముందు కొన్ని గట్టి పోటీలనే ఎదుర్కుంటుంది. అయితే ఫలితాలు మాత్రం ఆ రాష్ట్రాల్లోని ప్రతిపక్షం పరిస్థితి మీద ఆధారపడి ఉంటాయి. ఏదో కొంత మోదీ వ్యతిరేక వాదం లేదా పార్లమెంటులో మొక్కుబడిగా గగ్గోలు పెట్టడాన్ని మినహాయిస్తే, గత మూడున్నరేళ్ల కాలంలో ఇంత ప్రభుత్వ వ్యతిరేకత దేశంలో కనబడలేదనుకోవడం సమంజసమే. బీజేపీని ఢీకొనగలిగిన పొందిక గల సమగ్ర దృక్పథాన్ని, జాగ్రత్తగా రూపొందించిన ప్రణాళికను లేదా విశ్వసనీయతగల నాయకత్వాన్ని ప్రధాన ప్రతిపక్షం అందించడంలో ఇంతవరకు విఫలమైందని చెప్పుకోవడం సమంజసమే. ఇప్పటికైనా ప్రతిపక్షం కొంత గట్టిగా బరిలో నిలవడాన్ని చూస్తామా? లేదంటే ప్రతిపక్షం ఇప్పటికే ప్రయత్నించిన, విసుగెత్తించేసిన ప్రతిపక్ష కూటముల సమ్మేళనాలతో పతాక శీర్షికలకు ఎక్కడంతోనే సరిపెట్టుకుంటుందా? ఉత్తరప్రదేశ్‌లో ఎస్పీ–బీఎస్పీ కూటమీ, ఒడిశాలో బీజేడీతో, తమిళనాడులో డీఎంకేతో కాంగ్రెస్ కూటమీ ఏర్పడితే, నితీశ్‌కుమార్ తిరిగి ప్రతిపక్షంవైపు చేరితే... ఎన్నికల సమీకరణాల్లో ప్రతిపక్షం తీవ్రమైన పెనుమార్పులను తేగలుగుతుంది. అయినాగానీ, విశ్వసనీయతగల ప్రతిపక్షాన్ని అందించడం అంటే పార్టీలను ఐక్యం చేయడం మాత్రమే కాదు. ఎందుకంటే, అసలు బీజేపీ అధికారంలోకి వచ్చిందే ఆ పార్టీల పట్ల ప్రజలు విశ్వసనీయతను కోల్పోయినందువల్లనే.

ఈ ఏడాది కీలకమైన ప్రశ్న రాజకీయ, ఎన్నికలపరమైన పోరాటాలు ఏ సమస్యలపై రూపుదిద్దుకుంటాయనే దానికి సంబంధించినదే. తన నాలుగేళ్ల పాలన తర్వాత ఓటర్లకు, ప్రత్యేకించి గ్రామీణ ఓటర్లకు తాము సాధించిన విగా చూపడానికి తమ వద్ద ఏమీ లేదని గుర్తించగల నిశిత బుద్ధి మోదీకి ఉంది. తన ప్రత్యర్థులలో ఎవరికన్నా కూడా ఆయనే అత్యంత జనాదరణ గల నేతగా ఉన్నారు. అయినాగానీ ఎన్నికలపరంగా అది చాలా బలహీనమైన సానుకూలతేనని ఆయనకు తెలుసు. తీవ్ర సవాలును ఎదుర్కోవాల్సి వస్తే మోదీ మతతత్వవాదం, ఉన్మాదభరితమైన జాతీయవాదాలను ఆశ్రయిస్తారని గుజరాత్ ఎన్నికలు ఇప్పటికే స్పష్టం చేశాయి. కాబట్టి 2018లో హఠాత్తుగా ఎన్నడో మరచిపోయిన కొన్ని మసీదులు/దేవాలయాల వివాదాలు రచ్చకెక్కినా, అయోధ్య వివాదంపై కోర్టు తీర్పు దేశ వ్యాప్త ప్రచారాంశంగా మారినా, స్వల్పమైన సరిహద్దు సంఘర్షణ పెద్ద టెలివిజన్ యుద్ధంగా దర్శనమిచ్చినా ఆశ్చర్యపోకూడదు. ప్రతిపక్షం దాన్ని ఉదారవాద/లౌకకవాద చర్చతో ఎదుర్కోవాలని ప్రయత్నించవచ్చు. లేదా కుల కూటములతో ఎదుర్కోవాలని అనుకోవచ్చు. కానీ వాటి వల్ల కలిగే ఎన్ని కలపరమైన ప్రయోజనాలు క్రమంగా క్షీణిస్తున్నాయి.

రైతు ఉద్యమాలు, యువతే అసలు సవాలు

రైతు ఉద్యమాలు, యువత అసంతృప్తితో చేసే ఆందోళనలు అనే రెండు రంగాల నుంచి అధికార పక్షానికి తీవ్ర ప్రతిఘటన ఎదురు కావచ్చు. గ్రామీణ ప్రాంతంలోని దైన్య పరిస్థితులు రైతు ఉద్యమాలుగా పరిణమించడాన్ని 2017లో మనం చూశాం. దాదాపు రెండు వందల రైతు సంస్థలు ఒక్కటై గిట్టుబాటు ధరలకు హామీని కల్పించాలని, ఒక్కసారికి మొత్తం రుణ మాఫీని ప్రకటించాలని కోరాయి. ప్రభుత్వం వ్యవసాయ రంగంలోని ఈ సంక్షోభాన్ని అర్థం చేసుకోవడానికి గానీ లేదా దాన్ని పరిష్కరించాలని ప్రయత్నించడానికి గానీ సుముఖంగా లేదు. కాబట్టే ఏవో కంటి తుడుపు చర్యలతో సరిపెట్టేసింది. తమ పోరాటాన్ని సంఘటితంగా సమన్వయం చేసుకునే విషయంలో రైతు ఉద్యమాలకున్న శక్తికి 2018 సవాలుగా నిలవనుంది. ఇప్పటికైతే యువతలోని అసంతృప్తి చాలావరకు ఒక రూపు దిద్దుకోకుండా, చెల్లాచెదురుగానే ఉంది. కానీ, వ్యవసాయ సంక్షోభం కంటే కూడా మరింత ఎక్కువ సమస్యాత్మకంగా పరిణమించగలిగిన శక్తి దానికి ఉంది. విద్యావకాశాలు అందరికీ సమానంగా అందుబాటులో ఉండాలని, ఉద్యోగ హక్కు కల్పించాలని కోరుతూ యువత సమన్వయంతో పోరాడే సూచనలు కనిపిస్తాయేమోనని మనం 2018లో ఎదురు చూడాలి.

ఈ ఏడాదికి చిట్టచివరకు తేలే సమీకరణం చాలా సరళమైనదే. అది, వ్యవసాయ సంక్షోభం, యువతలోని అసంతృప్తి లేదా హిందూ–ముస్లిం సంఘర్షణగా ఉంటుంది. ఫలితాలను, కొంత కాలంపాటూ దేశ భవితను నిర్ణయించేది మాత్రం ఈ సమీకరణం ఎటువైపు మొగ్గుతుందనేదే.

వ్యాసకర్త స్వరాజ్ అభియాన్, జైకిసాన్ సంస్థల్లో సభ్యులు
మొబైల్ : 98688 88986

అనుభవం నీడలో 'బాబు' వైఫల్యాలు

చంద్రబాబుకు చాలా అనుభవం ఉండవచ్చు కానీ, దాన్ని ఏ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారన్నదే ప్రశ్న! ప్రత్యేకహోదా వదులుకోవడంలోనా? కేంద్ర నిధుల్ని సాధించలేక పోవడంలోనా? ఫిరాయింపుల్లో ఆరితేరిపోవడంలోనా?

అభిప్రాయం



సి. రామచంద్రయ్య

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయ ధోరణి రోజు రోజుకు వికృతరూపం దాలుస్తున్నది. అందుకు జన్మభూమి కార్యక్రమాల నిర్వహణ తీరుతెన్నులే అతిపెద్ద ఉదాహరణ. ప్రభుత్వం ప్రజాధనాన్ని వెచ్చించి నిర్వహించే జన్మభూమి కార్యక్రమాల్ని పూర్తిగా పార్టీ కార్యక్రమంగా ఉపయోగించుకోవడం అందరికీ కన్పిస్తూనే ఉంది. రాజ్యాంగపరంగా గ్రామీణ ప్రాంతంలో అయితే సర్పంచ్, పట్టణ ప్రాంతంలోనైతే కార్పొరేటర్ అధ్యక్షత వహించాల్సిన 'జన్మభూమి' కార్యక్రమంలో వారెక్కడా కన్పించడం లేదు. జన్మభూమి సభా వేదికలో బాబు రాజకీయాలు మాట్లాడాల్సిన అవసరం ఏముంది?

కడపజిల్లా పులివెందులలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో సీఎం బాబు అనుసరించిన వైఖరి ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటు. జన్మభూమి అభివృద్ధి వేదికలేతప్ప రాజకీయ వేదికలు కాదని సుద్దులు చెబుతున్న సీఎం ఎందుకు పులివెందులలో జరిగిన జన్మభూమి వేదిక నుంచి రాజకీయాలు మాట్లాడారు? గండికోట ప్రాజెక్టుకు గత కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్సార్ సీఎంగా ఉన్నప్పుడే రూపకల్పన జరిగిందని.. రూ. 1,300 కోట్లల్లో రూ. 1,100 కోట్లు ఖర్చు చేశారని కడప లోక్‌సభ సభ్యుడు అవినాష్‌రెడ్డి వివరిస్తుంటే, ఆయనను అడ్డుకోవాల్సిన అవసరం ఏముంది?

బాబు మాట్లాడుతున్న ప్రతిమాట, వేస్తున్న ప్రతి అడుగు రాజ్యాంగ విరుద్ధంగా సాగిపోవడాన్ని ఎవరైనా ఎలా సహించగలరు? వ్యక్తిగత స్వార్థంతో పనిగట్టుకొని పాలనా వ్యవస్థల్ని పతనావస్థకు చేరుస్తుంటే ఏవిధంగా ఉపేక్షించగలం? గత మూడున్నరేళ్లుగా శీతాకాల శాసన సభా సమావేశాల్ని 45 రోజులు మించి నడపని ప్రభుత్వం.. ఈసారి ప్రధాన ప్రతిపక్షమైన వైఎస్సార్‌సీపీ సమావేశాల్ని బహిష్కరించడంతో, సభను ఏకపక్షంగా 12 రోజుల పాటు నడిపారు. సభలో ఎటువంటి నిర్మాణాత్మకమైన చర్చ లేకుండానే మొత్తం 16 బిల్లులు ఆమోదించుకొన్నారు. ఒక్క రోజు లోనే 10 బిల్లుల్ని చుట్టేశారు.

రాష్ట్రంలో 12%గా ఉన్న ముస్లిం మైనార్టీలకు మంత్రివర్గంలో ఎందుకు స్థానం కల్పించలేదు? ఎస్టీలకు మంత్రి ఉండాల్సిన అవసరం లేదా? ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్ని గంపగుత్తగా ఒకటో, రెండో కులాలకు పందేరం చేయకుండా అందరికీ సముచిత భాగస్వామ్యం కల్పించాల్సిన బాధ్యత ఎవరిది? కాపులకు 5% రిజర్వేషన్లు అందించే అంశంలో జస్టిస్ మంజునాథ నేతృత్వంలోని బీసీ కమిషన్ నివేదిక అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వానికి అందించక ముందే.. కమిషన్‌లో మెంబర్ సెక్రటరీగా ఉన్న ఓ వ్యక్తి ద్వారా దొడ్డిదారిన నివేదికను తెప్పించుకొని.. దానిని అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన తీరు బాబు రాజకీయ ఎత్తుగడగానే కనిపించింది తప్ప కాపులకు రిజర్వేషన్లు కల్పించాలన్న చిత్తశుద్ధి గోచరించలేదు. పైగా, అసెంబ్లీ ఆమోదించిన తీర్మానం కేంద్రానికి ఇప్పటివరకూ అందకపోవడంలో ఆంతర్యం ఏమిటి?



'పోలవరం' ప్రాజెక్టును తలకెత్తుకోవడంలో కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్న లక్ష్యం కంటే, వేలకోట్ల ముడుపులు దండుకోవడానికి ప్రాజెక్టును తానే పూర్తి చేశానని చెప్పుకోవాలన్న బాబు దుర్బుద్ధి కారణంగానే.. నేడు 'పోలవరం' వివాదాస్పదంగా మారింది. అయితే.. పోలవరం అంశంలో.. కేంద్ర ప్రభుత్వం.. బాబు రాజకీయ ఉచ్చులో ఇరుక్కోవడానికి సిద్ధంగా లేకపోవడంతోనే.. 'డామిట్ కథ అడ్డం తిరిగింది' అన్నట్టుగా తీగతోపాటు డొంకంతా బయటకు వస్తోంది. ప్రభుత్వంలో పెద్దఎత్తున జరుగుతున్న అవినీతిపై కేంద్రానికి స్పష్టమైన సమాచారం అందినందునే.. పోలవరంతో సహా అనేక పథకాలకు కేంద్రం నిధుల మంజూరును నిలిపివేసింది. రాష్ట్ర ప్రభుత్వం తన వైపునుంచి ఇవ్వాల్సిన యుటిలిటీ సర్టిఫికేట్లు (యుసిలు) అందించకపోవడం, ప్రభుత్వపరంగా చొరవ లోపించడంతో.. పోలవరంతోపాటు అనేక పథకాలకు కేంద్ర నిధులు తగ్గిపోయాయి. మొత్తం 45 కేంద్ర పథకాల్లో 42 పథకాలకు కనిష్టస్థాయి నిధులు కూడా రాబట్టుకోలేక పోవడం బాబు పరిపాలనా వైఫల్యానికి తార్కాణం.

రాష్ట్రంలో గాడితప్పిన పరిపాలనకు బాధ్యత వహించాల్సిన బాబు తన వైఫల్యాలను అధికార యంత్రాంగంపై, కొంతమంది ఐఏస్ అధికారులపై నెట్టివేసే ప్రయత్నాన్ని ఎంతో తెలివిగా చేస్తున్నారు. తానొక్కడే కష్టపడుతుంటే.. అధికార యంత్రాంగం సహకరించడం లేదని ప్రజలకు పరోక్షంగా సంకేతాలు పంపుతున్నారు. నిజానికి, రాష్ట్రాభివృద్ధికి చిత్తశుద్ధితో పాటుపడాలని అధికారయంత్రాంగం ప్రయత్నిస్తుంటే గండి కొడుతున్నదే బాబు.

ఇక 'జనసేన' పవన్‌కల్యాణ్ అయితే ఇప్పటికీ బాబు అనుభవం గురించి మాట్లాడుతున్నారు. కానీ, దాన్ని ఏ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారన్నదే ప్రశ్న! ఈ మూడున్నరేళ్లల్లో.. బాబు అనుభవం దేనికి పనికొచ్చింది? రాష్ట్రానికి ప్రత్యేకహోదా వదులుకోవడంలోనా? విభజన బిల్లులోని అంశాలను, కేంద్ర నిధుల్ని సాధించలేకపోవడంలోనా? ఫిరాయింపుల్ని ప్రోత్సహించి.. కొందరికి మంత్రి పదవులు కట్టబెట్టి రాజ్యాంగ విలువల్ని పరిహాసం చేసేందుకా? వైఫల్యాల్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్షనేతల్ని దబాయించడంలోనా? దేనిలో బాబు అనుభవం పనికొచ్చింది? పుష్కరాల్లో, పడవ ప్రమాదాల్లో, పోలీస్ ఎన్‌కౌంటర్లలో పదుల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు పోగొట్టుకున్నా.. దానికి ఎవరూ పూచీ వహించరంటే భరించాలా? ఒక్కమాటలో చెప్పాలంటే రాష్ట్ర అభివృద్ధికి అక్కరకు రాని అనుభవం కంటే నిజాయితీ, చిత్తశుద్ధి గల నాయకత్వమే రాష్ట్రానికి మేలు చేస్తుంది.

వ్యాసకర్త మాజీ ఎంపీ । మొబైల్ : 81069 15555

ఆధార్‌కూ ఆర్టీఐకూ లంకేమిటి?

ఈ బహుమతులు ఎవరికి ఇచ్చారో చెప్పడం లేదని, ఈ దాపరికాన్ని బట్టి ఈ సంస్థలో అవినీతి ఉందని అనుమానించవలసి వస్తున్నదని దరఖాస్తు దారు తరపున ప్రతినిధి శ్రీముకుల్ జైన్ వివరించారు.


విశ్లేషణ



మాడభూషి శ్రీధర్

ఢిల్లీలో నివాసగృహాలు, పట్టణాభివృద్ధి సంస్థ వారు కొన్న ఖరీదైన కానుకల వివరాలు (ఏమిటి, ఎక్కడ కొన్నారు, ఎవరికిచ్చారు, వాటికి సంబంధించిన) ఓచర్లు, రసీదులు కావాలని, చైర్మన్– మేనేజింగ్ డైరెక్టర్ నివాస గృహానికి చేసిన మరమ్మతులు, అక్కడ నియమించిన ఇద్దరు ఉద్యోగుల వివరాలు కావాలని ఆర్టీఐ కింద విశ్వాస్ భంబూర్కర్ కోరారు. తమరు ఈ దేశపౌరులో కాదో నిరూపించేందుకు ఆధార్ కార్డ్ గానీ, ఓటర్ ఐడీ గానీ, లేదా పాస్‌పోర్టు గానీ చూపాలని సీపీఐఓ లేఖ రాశారు. సమాచారం ఇచ్చేదీ లేనిదీ 30 రోజులైనా చెప్పలేదు. ఆర్టీఐ చట్టం కింద రెండు సందర్భాలలో దరఖాస్తుదారుడు రావచ్చు. ఒకటి సమాచారం ఇవ్వడంలో అన్యాయం జరిగిందనుకుంటే మొదటి అప్పీలు దాఖలు చేయాలి. అక్కడ కూడా సమాచారం దొరకకపోతే రెండో అప్పీలును సమాచార కమిషన్‌కు సమర్పించాలి. ఒకవేళ అడిగిన సమాచారం గురించి ఏమీ చెప్పకపోయినా, దరఖాస్తును ఏదోరకంగా అడ్డుకోవడానికి ప్రయత్నించినా వెంటనే దరఖాస్తుదారు కమిషన్‌కు నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. ఇక్కడ మొదటి అప్పీలుతో పనిలేదు. అయితే ఫిర్యాదులో పీఐఓ తప్పు చేశాడని నిరూపించి జరిమానా విధించాలని కోరడానికి వీలుంది. కాని ఫిర్యాదులో సమాచారం అడగడానికి వీల్లేదని సుప్రీంకోర్టు ఒక తీర్పులో వివరించింది. సెక్షన్లు 18, 19, 20లకు కలిపి చదివితే సమాచారం కూడా ఇవ్వచ్చని అర్థం వస్తుంది. ఈ అంశాన్ని సుప్రీం కోర్టు ముందుకు తీసుకువెళ్లలేకపోయారు. అందువల్ల దరఖాస్తుదారు పీఐఓ తప్పు నిరూపించడానికి మాత్రమే ఫిర్యాదు దాఖలు చేసి, సమాచారం కోసం మొదటి అప్పీలు వేసి, అక్కడా సమాచారం దొరకకపోతే రెండో అప్పీలు వేసుకోవాలి. నిజానికి పీఐఓ సక్రమంగా వ్యవహరిస్తే ఈ బాధలేవీ ఉండవు. కమిషన్ ముందుకు అభ్యర్థిని పదేపదే రప్పించడం కంటే ఒకే కేసులో రెండూ పరిశీలించాలి. పదేపదే కోర్టుల చుట్టూ తిప్పే విధానం సరికాదనే నీతి గురించి న్యాయస్థానం చాలాసార్లు చెప్పింది. ఇక్కడ విశ్వాస్ అడిగింది సెక్షన్ 4 కింద హుడ్కో తనంతతానే చెప్పవలసిన సమాచారం. చెప్పలేదు. అడిగినా ఇవ్వడం లేదు. పైగా నీవు పౌరుడవని నిరూపించుకో అని సతాయిస్తున్నారు. ఒక ఫిర్యాదు, ఒక మొదటి అప్పీలు, తరువాత రెండో అప్పీలు వేశారు. ఫిర్యాదు, రెండో అప్పీలు విడివిడిగా కమిషన్‌కు చేరాయి.

జరిమానా ఎందుకు విధించకూడదో కారణాలు తెలపాలనే ఉత్తర్వును కమిషన్ జారీచేసింది. ఆనాటి సీపీఐఓ డాక్టర్ డి.కె. గుప్తాగారికి, ఆ తరువాత సీపీఐఓ గా పదవి నిర్వహిస్తున్న ఎస్.కె. గుప్తా గారికి కూడా కారణాలు తెలిపే ఉత్తర్వులు జారీ చేసింది. దానికి జవాబుగా డాక్టర్ డి.కె. గుప్త ఇచ్చిన వివరణలో ఆర్టీఐ కేవలం పౌరులకు మాత్రమే సమాచార హక్కు కల్పించిందని కనుక పౌరుడో కాదో తెలియకుండా సమాచారం ఇవ్వజాలమని, ముప్పయ్ రోజులలోగా తాము పౌరుడనని రుజువు చేసుకోవాలని ఉత్తరం పంపడం సమాధానమిచ్చినట్టే అని వాదించారు.



ఆపిల్ ఐ పాడ్, మోంట్ బ్లాంక్ పెన్ వంటి చాలా ఖరీదైన బహుమతులు వీరు కొన్నది నిజమే అయితే అవి ఎక్కడ కొన్నారు, ఎంతకు కొన్నారని చెప్పవలసిన బాధ్యత వారిపై ఉందని, దాన్ని తప్పించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని, ఈ బహుమతులు ఎవరికి ఇచ్చారో చెప్పడం లేదని, ఈ దాపరికాన్ని బట్టి ఈ సంస్థలో అవినీతి ఉందని అనుమానించవలసి వస్తున్నదని దరఖాస్తుదారు తరపున ప్రతినిధి శ్రీముకుల్ జైన్ వివరించారు.

నిజానికి అడిగిన సమాచారం ఇవ్వకుండా మినహాయింపు ఏదీ వర్తించే అవకాశం లేదు. సెక్షన్ 8గాని 9గానీ వర్తిస్తుందని సీపీఐఓలు కూడా వాదించడం లేదు. అసలు సమాచారం ఇవ్వకుండా ఉండడానికి ప్రయత్నిస్తున్నట్టు చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. కారణాలు తెలిపే నోటీసుతో పాటు ఇచ్చిన ఆదేశాలను అనుసరించి కొంత సమాచారం ఇచ్చారు గాని లేకపోతే అసలే సమాచారమూ ఇవ్వడానికి ముందుకు రాలేదు. ఆధార్ కార్డు ఉండాలనడం, పాస్ పోర్టు లేకపోతే ఇవ్వబోనని చెప్పడం సమాచార హక్కు చట్టాన్ని గౌరవించడం అనిపించుకోదు.

నియమకాలు, నిధుల ఖర్చు రికార్డుల గురించి తమంత తాము చెప్పవలసి ఉంటే దానికి పౌరసత్వం ఎందుకు రుజువుచేయాలి? పేరు కూడా చెప్పకుండా సమాచారం అడిగే అవకాశం చట్టం కల్పించినప్పుడు ఈ రుజువులు కావాలని కోరే అధికారం ఈ సీపీఐఓలకు ఎక్కడినుంచి వస్తుంది? కనుక ఆయనపై కమిషన్ 25 వేల రూపాయల జరిమానా విధించింది. ఆ తరువాత సీపీఐఓను హెచ్చరించింది. (విశ్వాస్ భంబూర్కర్ వర్సెస్ హుడ్కో CIC/HUDCO/C/2017/164658 కేసులో 26.12.2017 నాటి సీఐసీ ఆదేశం ఆధారంగా).

వ్యాసకర్త కేంద్ర సమాచార కమిషనర్
professorsridhar@gmail.com



సరిహద్దుల్లో భారత్ ప్రతీకారం!

పాక్ ఔట్‌పోస్టులపై భారీగా ఎదురుదాడి

- 8–10 మంది పాక్ సైనికులు హతమైనట్లు సమాచారం?
- మూడు ప్రత్యర్థి ఔట్‌పోస్టులు పూర్తిగా ధ్వంసం
- హెడ్‌కానిస్టేబుల్ హత్యకు బీఎస్ఎఫ్ ప్రతీకారం
- జమ్మూలో అనుమానిత ఉగ్రవాది హతం

జమ్మూ: అంతర్జాతీయ సరిహద్దు వద్ద పాకిస్తాన్ కుయుక్తులకు భారత్ దీటైన సమాధానం ఇస్తోంది. సరిహద్దుల్లో గస్తీ కాస్తున్న బీఎస్ఎఫ్ హెడ్‌కానిస్టేబుల్‌పై పాక్ సైనికులు కాల్పులు జరిపి హతమార్చటంతో రాత్రికి రాత్రే భారత బలగాలు ప్రతీకారం తీర్చుకున్నాయి. బుధవారం రాత్రి సాంబా సెక్టార్ సమీపంలో దాయాదిపై విరుచుకుపడిన భారత బలగాలు మూడు పాక్ ఔట్‌పోస్టులను ధ్వంసం చేశాయి. ఈ ఘటనలో 8–10 పాకిస్తాన్ రేంజర్లు హతమైనట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించగా.. పాక్‌కు భారీగా ఆస్తి, ప్రాణ నష్టం వాటిల్లిందని బీఎస్ఎఫ్ ఐజీ రామ్ అవతార్ వెల్లడించారు. అటు, జమ్మూ జిల్లాలోని అంతర్జాతీయ సరిహద్దుగుండా చొరబాటుకు ఉగ్రవాదులు చేసిన ప్రయత్నాన్ని బీఎస్ఎఫ్ భగ్నం చేసింది. ఓ ఉగ్రవాదిని కాల్చి చంపగా మిగిలిన వారు పారిపోయారని ఆర్మీ అధికారులు వెల్లడించారు. మరోవైపు, పాక్‌తో 200 కిలోమీటర్ల మేర ఉన్న అంతర్జాతీయ సరిహద్దు వద్ద బీఎస్ఎఫ్ 'ఆపరేషన్ అలర్ట్' ప్రారంభించింది.

వేడెక్కిన సరిహద్దు

బుధవారం రాత్రి ఆర్పీ హజారా అనే కానిస్టేబుల్ సాంబా సెక్టార్ సరిహద్దుల్లో గస్తీ నిర్వహిస్తుండగా.. పాకిస్తాన్ వైపునుంచి అకస్మాత్తుగా కాల్పులు ప్రారంభమయ్యాయి. భారత బలగాలు అప్రమత్తమై ప్రతిస్పందించేలోపే హజారా బుల్లెట్ గాయాలతో నేలకొరిగారు. వెంటనే బీఎస్ఎఫ్ ప్రతీకారానికి దిగింది. సాంబా సెక్టార్‌లో పాక్ మోర్టార్లున్న ప్రాంతాన్ని గుర్తించి భారత బలగాలు ఎదురుదాడి చేశాయి. ఈ స్థాయిలో ప్రతిఘటనను ఊహించని పాక్‌కు ఈ మెరుపుదాడితో తీవ్ర నష్టం వాటిల్లింది. సోలార్ ప్యానళ్లు, ఆయుధాలు నష్టపోయాయని.. ప్రాణనష్టం భారీగానే ఉండొచ్చని భారత ఆర్మీ అధికారులు పేర్కొన్నారు.

చొరబాట్లపై 'ఆపరేషన్ అలర్ట్'

శీతాకాలంలో అంతర్జాతీయ సరిహద్దు వెంబడి మంచు తీవ్రస్థాయిలో కురుస్తుంది. ఈ పరిస్థితుల్లో గస్తీకాసేందుకు ప్రతికూల వాతావరణం ఉంటుంది. దీన్ని ఉపయోగించుకుని పాక్ వైపునుంచి చొరబాట్లకు అవకాశం ఉంటుంది. అందుకే వీటిని నిరోధించేందుకు బీఎస్ఎఫ్ అంతర్జాతీయ సరిహద్దు వెంట 'ఆపరేషన్ అలర్ట్'ను ప్రారంభించింది. మరోవైపు, పీవోకే సరిహద్దుల్లోని ఆర్ఎస్ పుర సెక్టార్‌లో ముగ్గురు ఉగ్రవాదులు చొరబాట్లకు ప్రయత్నించగా బలగాలు తిప్పికొట్టాయి. ఈ ఘటనలో ఓ అనుమానిత ఉగ్రవాది చనిపోగా మిగిలిన వారు పారిపోయారని అధికారులు వెల్లడించారు.

లాలూపై తీర్పు నేటికి వాయిదా!



రాంచీ: దాణా కుంభకోణంలో బిహార్ మాజీ సీఎం లాలూప్రసాద్ యాదవ్‌కు శిక్ష ఖరారు మరోసారి వాయిదా పడింది. లాలూకు అనుకూలంగా తీర్పు ఇవ్వాలని కోరుతూ ఆయన సన్నిహితులు పలువురు తనకు ఫోన్లు చేసినట్లు సీబీఐ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి శివపాల్ సింగ్ గురువారం వెల్లడించారు. తాను చట్టప్రకారమే తీర్పు ఇస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా లాలూ, శివపాల్‌ల మధ్య ఆసక్తికరమైన సంవాదం నడిచింది. తాను ఉంటున్న బిర్సాముండా జైలులో చలి అధికంగా ఉందని లాలూ జడ్జికి ఫిర్యాదు చేయగా.. న్యాయమూర్తి స్పందిస్తూ 'అయితే తబలా వాయించండి' అని వ్యంగ్యంగా జవాబిచ్చారు. అనంతరం లాలూ కోర్టులో సరిగ్గా ప్రవర్తించడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించగా.. 'నేను కూడా న్యాయవాదినే' అని లాలూ ప్రతిస్పందించారు.

'రూ.500కే ఆధార్ వివరాలు అవాస్తవం'

న్యూఢిల్లీ: ఆధార్ వివరాలు కేవలం రూ.500లకే విక్రయిస్తామంటూ వాట్సాప్‌లో కొందరు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని యూఐడీఏఐ (యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా) పేర్కొంది. ఆధార్ సమాచార వ్యవస్థ చాలా సురక్షితమని.. భద్రంగా ఉంటుందని హామీ ఇచ్చింది. ఎవరైనా దుర్వినియోగానికి పాల్పడితే సదరు వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పింది. ఆధార్ సమాచారాన్ని పొందే అవకాశం కేవలం రాష్ట్ర ప్రభుత్వం, ఆధార్ ఫిర్యాదులను పరిష్కరించే సంస్థలకు మాత్రమే ఉందని పేర్కొంది.

మేవానీ సమావేశానికి అనుమతి నిరాకరణ



ముంబై/ పుణే: దళిత నేత జిగ్నేశ్ మేవానీతోపాటు జేఎన్‌యూ విద్యార్థి నేత ఉమర్ ఖలీద్ పాల్గొనాల్సిన కార్యక్రమానికి పోలీసులు అనుమతి నిరాకరించారు. విలేపార్లేలోని భాయీదాస్ హాల్‌లో జరిగే ఒక కార్యక్రమంలో వీరిద్దరూ హాజరుకావాల్సి ఉంది. అయితే, భీమా– కోరేగావ్ ఘటనకు వీరి ప్రసంగాలే కారణమన్న ఆరోపణ నేపథ్యంలో పోలీసులు ఈ కార్యక్రమానికి అనుమతి నిరాకరించారు.

'ఓక్కి' తుపాను రికార్డు ప్రయాణం

చెన్నై: ఇటీవల తమిళనాడు, కేరళ, లక్షద్వీప్‌లను కుదిపేసిన 'ఓక్కి' తుపాను దాదాపు 2,400 కిలోమీటర్ల దూరం ప్రయాణించిందని వాతావరణ శాస్త్రవేత్త రామచంద్రన్ తెలిపారు. గత నలభై ఏళ్లలో బంగాళాఖాతంలో ఇదే రికార్డని ఆయన పేర్కొన్నారు. గత ఏడాది నవంబర్ 29న ఓక్కి అల్పపీడనంగా ప్రారంభమై 30వ తేదీన కన్యాకుమారి తీరాన్ని కుదిపేసి, డిసెంబర్ 6న బలహీన పడింది.

ఏకేఆర్ కన్‌స్ట్రక్షన్స్‌కు ఈడీ షాక్

రూ.11.28 కోట్లు జప్తు

న్యూఢిల్లీ: 2010 కామన్‌వెల్త్ క్రీడల ఏర్పాట్లలో అక్రమ నగదు చెలామణికి సంబంధించి హైదరాబాద్‌లోని ఏకేఆర్ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన రూ.11.28 కోట్లను గురువారం జప్తు చేసినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) తెలిపింది. ఈ క్రీడల కోసం టైమింగ్ స్కోరింగ్ అండ్ రిజల్టింగ్(టీఎస్ఆర్) వ్యవస్థ ఏర్పాటులో అవకతవకలు చోటుచేసుకున్నాయని వెల్లడించింది. సీబీఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈ ఘటనపై క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు ఈడీ తెలిపింది. టీఎస్ఆర్ వ్యవస్థ కాంట్రాక్టు పొందేందుకు ఒలింపిక్ కమిటీ అధికారులు తొలుత స్విస్ టైమింగ్ లిమిటెడ్ సంస్థతో కుమ్మక్కయ్యారనీ, దీనివల్ల ఖజానాకు రూ.95 కోట్లు నష్టం జరిగిందని వెల్లడించింది. ఈ స్విస్ టైమింగ్ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా జెమ్ ఇంటర్నేషనల్ అనే మరో సంస్థకు సబ్ కాంట్రాక్టు కట్టబెట్టగా, సదరు సంస్థ ఏకేఆర్ కన్‌స్ట్రక్షన్స్‌కు మళ్లీ రూ.11.28 కోట్ల మేర సబ్ కాంట్రాక్టు ఇచ్చిందని ఈడీ పేర్కొంది.

శబరిమల ప్రవేశానికి మహిళలకు నిబంధన

తిరువనంతపురం: శబరిమల అయ్యప్ప ఆలయంలోకి ప్రవేశించే మహిళలు ఇకపై వయసు నిర్ధారణ పత్రాన్ని తప్పనిసరిగా తీసుకొని రావాలని ది ట్రావెన్‌కోర్ దేవస్థానం బోర్డు(టీడీబీ) స్పష్టం చేసింది. 10 నుంచి 50 ఏళ్ల వయసున్న మహిళలకు దేవస్థాన ప్రవేశం నిషేధించిన నేపథ్యంలో బోర్డు ఈ మేరకు ఆదేశాలిచ్చింది. ఆలయంలోకి ప్రవేశించే ముందు ఏదైనా వయసు నిర్ధారణ పత్రం లేదా ఆధార్ కార్డును చూపించాల్సి ఉంటుందని టీడీబీ చైర్మన్ ఏ. పద్మాకుమార్ తెలిపారు.

12 ఏళ్లు..లక్ష కేసులు!



అలహాబాద్: అలహాబాద్ హైకోర్టు సీనియర్ జడ్జీగా పనిచేస్తున్న సుధీర్ అగర్వాల్ ఓ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. 2005 అక్టోబర్ 5వ తేదీన అలహాబాద్ హైకోర్టులో అదనపు జడ్జీగా నియమితులైన ఈయన బుధవారం నాటికి (12 ఏళ్లలో) లక్ష కేసులను పరిష్కరించారు. హైకోర్టు లక్నో బెంచ్‌లో ఉండగానే జడ్జి సుధీర్ అగర్వాల్ 10వేల కేసులను పరిష్కరించారని ఆయన సన్నిహితవర్గాలు తెలిపాయి.

కేన్సర్‌పై వైద్యులకు సరికొత్త కోర్సు

న్యూఢిల్లీ: కేన్సర్లను వైద్యులు ముందుగానే గుర్తించి, నివారణ చర్యలు చేపట్టేందుకు వీలుగా ఆన్‌లైన్‌లో అంకాలజీ ట్యుటోరియల్ సిరీస్‌ను కేంద్ర ఆరోగ్యశాఖ ప్రారంభించింది. టాటా మెమోరియల్ సెంటర్ రూపొందించిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్రాల సహకారంతో దేశవ్యాప్తంగా అమలుచేయనున్నారు. ఈ ఆన్‌లైన్ కోర్సులోని వీడియోలు https://www.omnicuris.com/academics/advanced-clinical-oncology వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయి.



ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ ఈ నెల 14న భారత పర్యటనలో ప్రధాని మోదీకి కానుకగా ఇవ్వనున్న జీపు ఇది. గాల్-మొబైల్‌గా పిలిచే ఇది సముద్ర నీటిని శుద్ధి చేస్తుంది. గతేడాది ఇజ్రాయెల్ పర్యటనలో మోదీ నెతన్యాహూతో కలసి ఈ జీపులో సరదాగా విహరించారు.

తొలగని ప్రతిష్టంభన

ట్రిపుల్ తలాక్ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాల్సిందే

- రాజ్యసభలో ప్రతిపక్షం పట్టు
- ఎలాంటి చర్చ లేకుండానే రోజంతటికీ సభ వాయిదా

న్యూఢిల్లీ

ట్రిపుల్ తలాక్ బిల్లుపై రాజ్యసభలో ప్రతిష్టంభన వీడలేదు. ముస్లిం మహిళల(వివాహ హక్కుల పరిరక్షణ) బిల్లుపై చర్చను ప్రారంభించాలని ప్రభుత్వం... సెలెక్ట్ కమిటీకి పంపాలని ప్రతిపక్షం పట్టుబట్టడంతో గురువారం ఎలాంటి చర్చ జరగకుండానే సభ వాయిదాపడింది. ట్రిపుల్ తలాక్‌పై ప్రతిపక్ష సభ్యుల సవరణ తీర్మానాన్ని రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ కురియన్ చెల్లనిదిగా ప్రకటించడంతో ప్రతిపక్షం నిరసన కొనసాగించింది. బిల్లుపై అధికార, ప్రతిపక్షాల మధ్య ఏకాభిప్రాయం రానట్లయితే చర్చ సాధ్యం కాదని స్పష్టం చేస్తూ సాయంత్రం 6 గంటల సమయంలో ఆయన సభను శుక్రవారానికి వాయిదా వేశారు. కాగా నేడే శీతాకాల సమావేశాల చివరి రోజు కావడంతో.. బిల్లు ఆమోదంపై సందిగ్ధత కొనసాగుతోంది.

గురువారం సాయంత్రం 5.30 గంటల సమయంలో ట్రిపుల్ తలాక్ బిల్లును రాజ్యసభ చర్చకు చేపట్టింది. కాంగ్రెస్ నేత ఆనంద్ శర్మ, తృణమూల్ ఎంపీ సుఖేందు రాయ్‌లు బుధవారం ప్రవేశపెట్టిన సవరణ తీర్మానాలు నిబంధనలకు అనుగుణంగా లేదని.. దానిని తిరస్కరించాలని ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ కోరారు. అయితే తన తీర్మానంపై చర్చించాలని ఆనంద్ శర్మ డిమాండ్ చేశారు. ఆ తీర్మానం చెల్లదని డిప్యూటీ చైర్మన్ కురియన్ ప్రకటించడంతో ప్రతిపక్ష సభ్యులు నిరసన కొనసాగించారు. ట్రిపుల్ తలాక్ బిల్లుపై ఏకాభిప్రాయం రాకుండా చర్చ సాధ్యం కాదని సభకు కురియన్ స్పష్టం చేశారు. ఇంతలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఒబ్రియాన్ లేచి 'ముస్లిం మహిళలకు ప్రతిపక్షం సాధికారతను కోరుతుంటే ప్రభుత్వం మాత్రం వారిని నిరాశ్రయుల్ని చేయాలని చూస్తోంది' అని ఆరోపించారు. వెంటనే కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ స్పందిస్తూ.. 'ప్రతిపక్షం నిజంగానే మహిళల సాధికారతను కోరుతుంటే.. వెంటనే బిల్లుపై చర్చించాలి' అని సూచించారు. ప్రతిపక్షాల ఆందోళన కొనసాగడంతో ట్రిపుల్ తలాక్ బిల్లుపై చర్చించకుండానే గురువారం రాజ్యసభ వాయిదా పడింది. అంతకుముందు ఉదయం సభ ప్రారంభం కాగానే మహారాష్ట్రలో కుల ఘర్షణల్ని రాజ్యసభ తీవ్రంగా ఖండించింది. ఘర్షణలపై నిష్పాక్షిక, త్వరితగతి విచారణ నిర్వహించి దోషుల్ని శిక్షించాలని సభ్యులు డిమాండ్ చేశారు.



గురువారం రాజ్యసభ కార్యకలాపాలు జరుగుతున్న దృశ్యం

జడ్జీల జీతాల పెంపు బిల్లుకు ఆమోదం

సుప్రీంకోర్టు, 24 హైకోర్టుల్లో న్యాయమూర్తుల జీతాల్ని రెండింతలకు పైగా పెంచేందుకు ఉద్దేశించిన బిల్లును లోక్‌సభ గురువారం ఆమోదించింది. మరోవైపు ద నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్(సవరణ) బిల్లు, ఇన్‌సాల్వెన్సీ అండ్ బాంక్రప్సీ కోడ్(సవరణ) బిల్లులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుల్లో సవరణలను ఇంతకుముందే రాజ్యసభ ఆమోదించింది.

'న్యాయవ్యవస్థ పరిధి మీరొద్దు'

శాసన సంబంధ విషయాల్లో న్యాయ వ్యవస్థ జోక్యం పరిధులు దాటరాదని లోక్‌సభ అభిప్రాయపడింది. న్యాయవ్యవస్థ జోక్యాన్ని గనుక నిలువరించకుంటే వచ్చే పదేళ్లలో న్యాయ, శాసన వ్యవస్థల మధ్య సంక్షోభం తలెత్తుతుందని తృణమూల్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ ఆందోళన వ్యక్తం చేశారు. పార్లమెంట్ కార్యకలాపాల మాదిరిగానే హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో విచారణలను నేరుగా ప్రసారం చేయాలని కొందరు సూచించారు.




చర్చలతో పరిష్కరించుకోండి

రాజ్యసభ సజావుగా నడిచేందుకు సభ్యులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సభ చైర్మన్ ఎం.వెంకయ్య నాయుడు సూచించారు. పలు అంశాలపై రాజ్యసభలో గందరగోళం కొనసాగుతున్న నేపథ్యంలో గురువారం సాయంత్రం 4 గంటల సమయంలో ఆయన వివిధ పార్టీల నేతలతో సమావేశమయ్యారు. తాను ఏ నిర్ణయం తీసుకున్నా అది సభ ప్రతిష్టను పెంచేందుకేనని, సభ్యులు కూడా అదే విధంగా ప్రవర్తించాలని ఆయన కోరారు. ట్రిపుల్ తలాక్ బిల్లుపై విభేదాల్ని అధికార, ప్రతిపక్ష సభ్యులు పరిష్కరించుకోవాలని వెంకయ్య సూచించినట్లు సమాచారం. రాజకీయ ఎజెండా కోసం తరచూ సభకు అంతరాయం కలిగించడం, వాయిదా పడటం సరైందా? కాదా? అనే అంశంపై పార్టీలు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. ప్రధాన పార్టీలు సభకు అంతరాయం కలిగిస్తూ.. చిన్న పార్టీలకు అవకాశం రాకుండా చేస్తున్నాయని కొందరు సమావేశంలో ఫిర్యాదు చేశారు.

భారత్ కోసమే పనిచేస్తున్నా!

- ఇండియా అబద్ధాలు చెబుతోంది
- జాధవ్ మరో వీడియోను విడుదల చేసిన పాక్
- దీనికి ఎలాంటి విశ్వసనీయత లేదు: భారత్



ఇస్లామాబాద్: భారత నేవీ మాజీ అధికారి కుల్‌భూషణ్ జాధవ్(47)కు సంబంధించిన మరో వీడియోను పాకిస్తాన్ గురువారం విడుదల చేసింది. పాక్ పర్యటన సందర్భంగా జాధవ్ కుటుంబసభ్యులతో ఆ దేశ అధికారులు వ్యవహరించిన తీరును భారత్ తీవ్రంగా నిరసించిన నేపథ్యంలో.. పాక్‌కు మద్దతుగా జాధవ్ మాట్లాడుతున్నట్లుగా ఉన్న వీడియోను విడుదల చేయడం గమనార్హం. తాను భారత నిఘా విభాగంలోనే విధుల్లో ఉన్నానని, ఈ విషయంలో భారత్ అబద్ధాలు చెబుతోందని అందులో జాధవ్ పేర్కొన్నారు. అయితే బలవంతంగా జాధవ్‌తో ఆ మాటలు చెప్పించినట్లు స్పష్టంగా తెలుస్తోందని, ఆ వీడియోకు ఎలాంటి విశ్వసనీయత లేదని భారత్ ఘాటుగా స్పందించింది. ఆ వీడియోలో.. 'భారత ప్రజలకు, ప్రభుత్వానికి, నేవీకి నేను ఓ విషయం స్పష్టం చేయదలచుకున్నా. నేనింకా భారత నావికాదళంలో ఉద్యోగినే. నేను విధుల్లోంచి తప్పుకోలేదు. నేను నిఘా వర్గాలతో కలిసి పనిచేస్తున్నానన్న విషయంలో మీరు(భారత ప్రభుత్వం) ఎందుకు అబద్ధాలు చెబుతున్నారు?' అని ప్రశ్నించారు. 'సమావేశపు గది నుంచి బయటకు వెళ్లగానే మా అమ్మపై భారత దౌత్యాధికారి గట్టిగా అరవడంతో పాటు తీవ్రంగా కోప్పడ్డారు. ఆమె కళ్లలో నేనప్పుడు భయం చూశాను. నా కుటుంబ సభ్యులతో భేటీ సానుకూలంగా సాగింది. ఏమాత్రం ఆందోళన చెందవద్దని ఈ సందర్భంగా నేను మా అమ్మకు చెప్పాను. ఈ భేటీ తర్వాత నేను, నా తల్లి ఆనందంగా ఉన్నాం' అని జాధవ్ వీడియోలో వెల్లడించారు. అయితే జాధవ్‌ను జైష్–ఉల్–అదిల్ ఉగ్రసంస్థ ఇరాన్‌లోని సర్బాజ్ నుంచి కిడ్నాప్ చేసిందని భారత వర్గాలు తెలిపాయి. ఈ సంస్థకు చెందిన ముల్లా ఒమర్ ఇరానీ జాధవ్‌ను అపహరించి పాక్ సైన్యానికి అప్పగించినట్లు వెల్లడించాయి. బలోచ్ వేర్పాటువాదుల్ని ఏరివేసేందుకు పాక్ ఆర్మీ ఈ సంస్థను వినియోగించుకుంటోందని పేర్కొన్నాయి.

ఎలాంటి విశ్వసనీయత లేదు

పాక్ జాధవ్ నేరాంగీకార వీడియోను విడుదల చేయడంపై భారత్ తీవ్రంగా స్పందించింది. ఈ విషయమై భారత విదేశాంగ అధికార ప్రతినిధి రవీశ్ కుమార్ మాట్లాడుతూ.. 'పాక్ చర్యలు మాకు ఆశ్చర్యం కలిగించలేదు. బందీల చేత బలవంతంగా వాంగ్మూలం ఇప్పించే సంప్రదాయాన్ని ఆ దేశం కొనసాగిస్తోంది. కేవలం ప్రచారం కోసం చేసే ఇలాంటి పనులకు ఎలాంటి విశ్వసనీయత ఉండదన్న విషయాన్ని పాక్ అర్థం చేసుకోవాలి' అని హితవు పలికారు. బందీల చేత తమ ఆరోపణల్ని వల్లె వేయించడంతో పాటు వారు క్షేమంగా ఉన్నట్లు విడుదల చేసే వీడియోలతో ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు.

మమతపై కేసు

ఎన్ఆర్సీపై వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలోనే..



గువాహటి/కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై అసోంలో గురువారం కేసు నమోదైంది. నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజెన్స్(ఎన్ఆర్సీ) పేరిట అసోం నుంచి బెంగాలీలను తరిమేసేందుకు కేంద్రం కుట్రపన్నుతోందన్న ఆమె ఆరోపణలపై ఫిర్యాదులు అందడంతో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేశారు. ప్రజల మధ్య విద్వేషం రెచ్చగొట్టేలా మమత మాట్లాడారని గువాహటి, దిస్పూర్ పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదులు అందాయి. మమత వ్యాఖ్యలను అసోం ప్రభుత్వం ఖండించింది. ఇలాంటి ఆరోపణలు అసోం ప్రజలు, భారత రాజ్యాంగం, సుప్రీం కోర్టు మార్గదర్శకాలను కించపరిచేలా ఉన్నాయని, ఆమెకు వ్యతిరేకంగా సుప్రీంలో ఫిర్యాదు చేయాలని ఎన్ఆర్సీ అధికారులను కోరింది. అసోంలో పలు చోట్ల మమత దిష్టిబొమ్మలను దహనం చేశారు. బెంగాల్‌లో అధికార టీఎంసీ, బీజేపీ మధ్య మాటల యుద్ధం మొదలైంది. కేసులకు భయపడి మమత తన పోరాటం ఆపరని టీఎంసీ తేల్చిచెప్పింది. రాజకీయ ప్రయోజనాల కోసమే మమత కొత్త సమస్యను సృష్టిస్తున్నారని బీజేపీ మండిపడింది. పశ్చిమ బెంగాల్‌లోని అహ్మద్‌నగర్‌లో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో మమత మాట్లాడుతూ...ఎన్ఆర్సీ ముసాయిదాలో బెంగాలీల పేర్లు చేర్చకుండా వారిని అసోం నుంచి తరిమేసేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కుట్ర పన్నుతోందని వ్యాఖ్యానించారు. అక్రమ వలసదారుల్ని గుర్తించేందుకు గత డిసెంబర్ 31న ఎన్ఆర్సీ తొలి జాబితాను విడుదల చేయగా.. భారత పౌరులుగా సుమారు 3.30 కోట్ల మంది దరఖాస్తు చేసుకున్నారు. 1.90 కోట్ల మందికి అందులో చోటు దక్కింది.

సీనియర్ జర్నలిస్టు, రచయిత మైకేల్ వూల్ఫ్ తాజా పుస్తకం 'ఫైర్ అండ్ ఫ్యూరీ: ఇన్‌సైడ్ ద ట్రంప్ వైట్‌హౌస్'లో అనేక వివాదస్పద, సంచలన విషయాలు వెల్లడించింది. ఇంకా మార్కెట్‌లోకి విడుదల కాని ఈ పుస్తకంలోని కొన్ని ముఖ్యమైన అంశాలను గార్డియన్, వాషింగ్టన్ పోస్ట్, న్యూయార్క్ ఆన్‌లైన్ మ్యాగజైన్, ఇతర ప్రధాన పత్రికలు ప్రచురించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు అత్యంత నమ్మకస్తుడు, వైట్‌హౌస్ ప్రధాన వ్యూహకర్తగా మొన్నటి వరకు పనిచేసిన స్టీవ్ బ్యానన్ ఈ పుస్తక రచయితకు వెల్లడించిన అంతర్గత విషయాలు ఆసక్తికరంగా మారాయి. అధ్యక్ష ఎన్నికల ప్రచారం, ట్రంప్‌ను గెలిపించేందుకు రష్యా జోక్యంపై ఆరోపణలు వంటి కీలకాంశాలపై ఈ పుస్తకంలో అత్యంత విశ్వసనీయమైన సమాచారం ఉండటం దుమారం రేపుతోంది. ఈ పుస్తకంపై ట్రంప్ తీవ్రంగా మండిపడ్డారు.

– సాక్షి నాలెడ్జ్ సెంటర్

'ఫైర్ అండ్ ఫ్యూరీ' ట్రంప్!

బ్యానన్ పేర్కొన్న ముఖ్యాంశాల్లో కొన్ని..

- **అది దేశద్రోహం కాదా?:** ట్రంప్ టవర్‌లోని 25వ అంతస్తులో విదేశీ ప్రభుత్వ (రష్యా) అధికారులతో జూనియర్ ట్రంప్ (ట్రంప్ కుమారుడు), అల్లుడు జేరెడ్ కుష్నర్, ప్రచార మేనేజర్ పాల్ మనఫోర్ట్‌లు సమావేశమయ్యారు. ఎన్నికల సమయంలో జరిగిన ఈ సమావేశంలో న్యాయవాదులు లేకుండా విదేశీ ప్రతినిధులతో భేటీ కావడం వారికి దేశద్రోహం కాదా?
- **సన్నిహితులపై అపనమ్మకం:** రోజూ రాత్రి భోజనం తర్వాత తన సన్నిహితుల్లోని ఒక్కొక్కరి లోపాలు, బలహీనతల గురించి ట్రంప్ మాట్లాడతారు. ఒకరికి విధేయత లేదని, మరొకడు బలహీనుడని, కుష్నర్ వ్యవహారం సరిగా లేదని, వైట్‌హౌస్ అధికారప్రతినిధి సీన్ స్పైసర్ బుద్ధిహీనుడని ఇలా అందరిపైనా అపనమ్మకంతో ఉండేవారు. తనపై విషప్రయోగం జరుగుతుందని ట్రంప్ చాలా భయపడతారు.
- **ఇవాంకా 'ప్రెసిడెంట్' కోరిక:** అమెరికాకు అధ్యక్షురాలిని కావాలన్నది ఇవాంకా ట్రంప్ ఆశ. అందుకే భర్తతో కలిసి వైట్‌హౌస్‌లో కీలకబాధ్యతలను చేపట్టేందుకు సిద్ధమయ్యారు. ఆమె ట్రంప్‌పైనే జోకులేస్తారు. బట్టతలకు సర్జరీ చేయించుకున్నారని.. అసహనం కారణంగానే ట్రంప్ జుట్టురంగు మారిందని చలోక్తులు వేసేవారు. ట్రంప్‌కు గెలుస్తారనే నమ్మకమే లేదని జూనియర్ ట్రంప్ తన సన్నిహితులతో పేర్కొన్నారు. ఆయన విజయంపై కుటుంబ సభ్యుల్లోనూ అపనమ్మకమే. ఫలితాలు వెల్లడవుతున్న సమయంలో మెలానియా ఏడ్చేశారు.



ఎవరీ బ్యానన్?

స్టీఫెన్ కెవిన్ బ్యానన్ (64).. అమెరికన్ మీడియా ఎగ్జిక్యూటివ్, రాజకీయవేత్త, గతంలో ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్‌గా కొనసాగారు. ప్రస్తుతం బ్రీట్‌బార్ట్ న్యూస్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. గతంలో ఏడేళ్లపాటు యూఎస్ నేవీలో లెఫ్టినెంట్‌గా పనిచేశారు. ఎర్త్‌సైన్స్ రీసెర్చ్ ప్రాజెక్టు 'బయోస్పియర్–2'కు యాక్టింగ్ డైరెక్టర్‌గా ఉన్నారు. ట్రంప్ అధ్యక్షుడయ్యాక ప్రత్యేకంగా బ్యానన్ కోసమే 'వైట్‌హౌస్ ప్రధానవ్యూహకర్త' హోదాను సృష్టించారు. దాదాపు ఏడునెలల పాటు ఆ పదవిలో పనిచేశాక ఛార్లెట్స్‌విల్లేలో చోటుచేసుకున్న ఘర్షణలు హింసాత్మకంగా మారిన ఘటన ఆయన ఉద్వాసనకు దారితీసింది. ఏడు ముస్లిం దేశాల పౌరులపై నిషేధంలోనూ ఆయన పాత్ర ఉంది. ఎన్నికల సందర్భంగా ట్రంప్ ప్రచార కార్యక్రమాలకు సీఈఓ హోదాలో కీలకంగా వ్యవహరించారు. వైట్‌హౌజ్ నుంచి బయటకు వచ్చాక ఇవాంకాను ఉద్దేశించి 'ఇటుక మాదిరిగా ఆమె కూడా మూగదే' అని వ్యాఖ్యానించారు.


కొత్తపల్లె వద్ద ప్రజలకు అభివాదం చేస్తున్న వైఎస్.జగన్

కుప్పం నుంచే
మన పార్టీ గెలుపు మొదలవ్వాలి

- ప్రతి కార్యకర్త సవ్యసాచిగా మారి బాబు మోసాలను ఎండగట్టాలి
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత జగన్ పిలుపు
- పేద పిల్లలు పెద్ద చదువులు చదివేందుకు ఎంత ఖర్చు అయినా భరిస్తామని హామీ

'చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన చంద్రగిరి నుంచి కాకుండా కుప్పం నుంచే ఎందుకు పోటీ చేస్తున్నారు? ఆయన సొంత గ్రామం నారావారి పల్లె కూడా చంద్రగిరిలోనే ఉంది. చంద్రగిరిలో బీసీలు తక్కువ.. కుప్పంలో బీసీలు చాలా ఎక్కువ . బీసీలు అమాయకులని, వారిని తేలిగ్గా మోసం చేయవచ్చని.. చంద్రగిరి కాకుండా కుప్పంను ఎంచుకున్నారు. బీసీ సోదరులు ఈ విషయాన్ని గమనించాలని కోరుతున్నా.' - వైఎస్ జగన్

ప్రజా సంకల్ప యాత్ర నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాతినిథ్యం వహిస్తున్న చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం నుంచే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు ప్రారంభం కావాలని, రిటైర్డు ఐఏఎస్ అధికారి కె.చంద్రమౌళిని గెలిపిస్తే ఆయనకు మంత్రి పదవి ఇచ్చి తన పక్కన కూర్చోబెట్టుకుంటానని ఆ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలంతా సవ్యసాచులై చంద్రబాబు చేస్తున్న మోసాలు, సాగిస్తున్న రాక్షస పాలన గురించి ప్రజల్లో ప్రచారం చేయాలని కోరారు. ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా 52వ రోజు గురువారం చిత్తూరు జిల్లా పుంగనూరు శాసనసభా నియోజకవర్గంలోని పాలమంద పెద్దూరు వద్ద పాదయాత్ర సాగిస్తున్న జగన్‌ను కుప్పం నుంచి వేలాదిగా తరలి వచ్చిన వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు కలుసుకున్నారు. 170 కిలో మీటర్లకు పైగా దూరం నుంచి తనపై అభిమానంతో తరలి వచ్చిన వారినుద్దేశించి ఆయన ఉత్తేజంగా ప్రసంగించారు. రాష్ట్రంలో నాలు గేళ్లుగా దారుణమైన పాలన సాగుతోందని మండిపడ్డారు. జగన్ ఇంకా ఏం మాట్లాడారంటే..

బీసీలంతా ఏకం కావాలి

''రిటైర్డు ఐఏఎస్ అధికారి అయిన చంద్రమౌళిని కుప్పం ప్రజలకు తోడుగా ఉండేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున గత ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేయించాం. ఆ ఎన్నికల్లో ఓడిపోయినా కూడా చంద్రమౌళి అప్పటి నుంచి ఇప్పటి దాకా కుప్పం నియోజకవర్గాన్ని, అక్కడి ప్రజలను ఏనాడూ వదలి పెట్టలేదు. ఆయనతో పాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మీకు ఎల్లవేళలా తోడుగా ఉంది. రాష్ట్రంలో చంద్రబాబు అన్యాయమైన పాలనను మీరంతా చూశారు. ప్రతి కార్యకర్త ఒక అర్జును డిగా.. సవ్యసాచిగా మారి, ఊరూరా చంద్రబాబు హయాంలో జరుగుతున్న మోసాలను గురించి చెప్పాలి. చంద్రబాబు రాక్షస పాలన, అన్యాయపు పాలన గురించి వివరించాలి. అమాయకులైన బీసీలను సులువుగా మోసం చేయొచ్చని చంద్రబాబు తన సొంత నియోజకవర్గం చంద్రగిరిని కాదని బీసీలు ఎక్కువగా ఉన్న కుప్పం ఎంచుకున్నారు. గెలిచిన తర్వాత ఆయన బీసీలకు చేసిందేమీ లేదు. అందుకే బీసీ కులానికి ప్రాతినిథ్యం వహిస్తున్న మన చంద్రమౌళి అన్నను మన పార్టీ గత ఎన్నికల్లో కుప్పం అసెంబ్లీ అభ్యర్థిగా మీ ముందుకు తెచ్చింది. ఈ నాలుగేళ్ల పాలనలో చంద్రబాబు ఒక్క హామీ నెరవేర్చలేదు. ఈ తరుణంలో బీసీలంతా ఒక్కటి కావాలి. చంద్రబాబు బీసీల వ్యతిరేకి అనే నినాదాన్ని ప్రజల్లోకి గట్టిగా తీసుకు వెళ్లండి. రేపు చంద్రబాబు మీ వద్దకు వచ్చి నాకు బీసీలపై ప్రేమ ఉందనే మాట చెబితే.. బీసీలకు మీరేం చేశారు చంద్రబాబూ.. అని గట్టిగా అడగండి. నాలుగు ఇస్త్రీ పెట్టెలు, నాలుగు కత్తెరలు ఇస్తే బీసీలపై ప్రేమ ఉన్నట్లేనా? అని నిలదీయండి. చంద్రబాబు అధికారంలోకి రాక ముందు దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నపుడు బీసీలుగా ఉన్న మేమంతా కూడా చదువులకు ఏనాడూ ఇబ్బందులు పడలేదని చెప్పండి. మా పిల్లలు ఇంజినీరింగ్, మెడిసిన్ ఇంకా పెద్ద చదువులు చదివేందుకు ఖర్చుకు వెనకాడకుండా వైఎస్ మాకు అండగా నిలిచారని, మరి బీసీలపై ప్రేమ ఉందంటున్న నువ్వేం చేశావు అని బాబును గట్టిగా అడగండి.


ఊటుపల్లె వద్ద చిన్నారిని ఆప్యాయంగా ఎత్తుకున్న వైఎస్.జగన్

నవరత్నాలతో ఎక్కువగా బాగుపడేది బీసీలే

ఒకసారి మీరంతా గుండెల మీద చేతులు వేసుకుని ఆలోచించండి అని మనవి చేస్తున్నాను. మీ ఆలోచనలు నలుగురికీ చెప్పాలని కోరుతున్నాను. ఇవాళ ఇంజినీరింగ్ విద్య చదవాలంటే ఏటా లక్ష రూపాయల మేరకు ఫీజు ఉంది. కానీ చంద్రబాబు ప్రభుత్వం మాత్రం ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ముష్టి వేసినట్లు రూ.30 వేల నుంచి రూ.35 వేలు మాత్రమే ఇస్తోంది. ఏడాదిన్నరగా అది కూడా రాలేదు. చంద్రబాబు మీ దగ్గరకు వచ్చినపుడు ఇదే విషయం అడగండి. మీరు రూ.30 వేల నుంచి రూ.35 వేలు ఇస్తే మిగతా రూ.65 వేలు బీసీలమైన మేము చెల్లించి మా పిల్లలకు చదువులు చెప్పించే పరిస్థితులు ఉన్నాయా? అని ప్రశ్నించండి. ఇలా వ్యవహరిస్తున్న చంద్రబాబు తనకు బీసీలపై ప్రేమ ఉందని ఎలా చెప్పగలుగుతున్నారని నేను ప్రశ్నిస్తున్నా. దేవుడి దయవల్ల, మీ ఆశీస్సులతో రేపు మనందరి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నేను ఇది వరకే ప్రకటించిన నవరత్నాలను అమలు చేస్తాం. ఈ నవరత్నాల కార్యక్రమం వల్ల అందరి కన్నా ఎక్కువగా బాగు పడేది బీసీలేనని చెబుతున్నా. నవరత్నాల వల్ల ప్రతి పేదవాడి ముఖంలో, ప్రతి రైతన్న ముఖంలో చిరునవ్వు కనిపిస్తుందనే పూర్తి నమ్మకం నాకుంది. ఆ నవరత్నాలతో దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి నాటి సువర్ణ యుగాన్ని తెచ్చుకుందాం. అందులో భాగంగా మీరంతా సవ్యసాచులు కావాలి. మన గెలుపు కుప్పం నియోజకవర్గం నుంచే మొదలు కావాలని మీ అందరినీ కోరుతున్నా.

బస్సు యాత్రతో కుప్పంకు వస్తా...

ఇవాళ ఇక్కడికి చాలా మంది వచ్చారు. అందరినీ నేను పేరు పేరునా కలుసుకోలేక పోవచ్చు. ఇన్ని వేల మందిలో అందరినీ కలుసుకునే పరిస్థితి ఉండదు. దయ ఉంచి నన్ను మరోలా భావించవద్దని మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా. ప్రతి ఒక్కరినీ కలిసినట్లుగానే భావించండి. ప్రతి ఒక్కరూ నా గుండెల్లోనే ఉంటారని మీ అందరికీ చెబుతున్నా. చంద్రమౌళి అన్నను గెలిపించండి. ఆయన్ను మంత్రివర్గంలోకి తీసుకుని నా పక్కన కూర్చోబెట్టుకుంటాను. కుప్పంను మరింతగా తీర్చిదిద్దుతామని హామీ ఇస్తున్నా. ఎంతో దూరం నుంచి తరలి వచ్చి మీరంతా నాపై చూపిన ఆదరాభిమానాలకు పేరు పేరునా కృతజ్ఞతలు. నా పాదయాత్ర ఇపుడు కుప్పం దాకా రాక పోవచ్చు. పాదయాత్ర ముగిశాక, ఆగస్టులోనో.. సెప్టెంబర్‌లోనో బస్సు యాత్ర మొదలవుతుంది. నేను ఏఏ నియోజకవర్గాల్లో పాదయాత్ర చేయలేక పోయానో వాటన్నింటిలో బస్సు యాత్ర చేస్తాను. అపుడు కుప్పంకు వచ్చి నియోజకవర్గంలోని ప్రతి మండలంలోనూ తిరుగుతా''నని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.


పుంగనూరు నియోజకవర్గం కరెవాండ్లపల్లె వద్ద పార్టీ జెండాలతో కదంతొక్కుతున్న పార్టీ శ్రేణులు


కరెవాండ్లపల్లె వద్ద లంబాడీ అక్క చెల్లెమ్మలను ఆప్యాయంగా పలకరిస్తున్న జగన్




ఊటుపల్లె వద్ద సీపీఎస్ రద్దు చేయాలని కోరుతూ ఉద్యోగులతో కలసి ప్లకార్డు పట్టుకున్న వైఎస్.జగన్

ప్రజాసంకల్పయాత్ర

52వ రోజు

04-01-18, గురువారం
కురవపల్లి, చిత్తూరు జిల్లా



కుప్పం పరిస్థితి ఇంత దయనీయమా?

ఉదయం నడక ప్రారంభించిన కాసేపటికే నిర్మల అనే అక్క కలిసింది. ఆమె, ఆమె భర్త ఇరువురూ టమాటా మార్కెట్లో కూలీలుగా పనిచేస్తున్నారట. డిగ్రీ చదువుతున్న వారి కూతురు సంవత్సరం నుంచి లివర్ వ్యాధితో బాధపడుతోందని, తిరుపతి, చెన్నై, వేలూరులలో వైద్యం కోసం నాలుగు లక్షల రూపాయల దాకా ఖర్చయిందని కన్నీళ్లు పెట్టుకుంది. చాలా బాధనిపించింది. ఇటువంటి రకరకాల ఆరోగ్యపరమైన సమస్యలతో అప్పుల పాలై చితికిపోయిన కుటుంబాలు ప్రతి రోజూ తారసపడుతున్నాయి. ఏమైపోయింది ఆరోగ్య శ్రీ? ఏ పేదవాడు కూడా జబ్బుల బారినపడి ఆస్తులమ్మి, అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి కనిపించరాదు. అందుకే ఆరోగ్య శ్రీని మెరుగుపరిచి, విస్తరించి పటిష్టపర్చాలి. ఆరోగ్య శ్రీ ఉద్దేశమే.. పేదల ప్రాణాలు గాలిలో దీపంలా ఉండరాదని. అందుకే చికిత్స కోసం వెయ్యి రూపాయలు దాటే ఏ జబ్బుకైనా ఆరోగ్య శ్రీ వర్తింపజేయాలనే నా సంకల్పం మరింత దృఢమైంది.

ఉదయం పదిన్నర గంటలకు వేలాదిగా తరలి వచ్చిన ప్రజల ఘన స్వాగతం మధ్య పుంగనూరు నియోజకవర్గంలోకి ప్రవేశించాను. ప్రతి గ్రామంలో నవరత్నాల గురించి వివరిస్తుంటే ప్రజలు ఆసక్తిగా ఆలకిస్తున్నారు. భోజన విరామం తర్వాత కుప్పం నుంచి అశేషంగా తరలి వచ్చిన కార్యకర్తలు పెద్దూరు వద్ద ఆత్మీయ స్వాగతం పలికి నాతో పాటు అడుగులో అడుగులు వేశారు. నియోజకవర్గ పరిస్థితులన్నీ ఏకరవు పెట్టారు. పేరు గొప్ప, ఊరు దిబ్బలా ఉంది కుప్పం పరిస్థితి. ఉపాధిలేక పనుల కోసం ప్రతి రోజూ ఉదయం ఇక్కడి నుంచి వేలాది మంది రెండు రైళ్లలో బెంగళూరు వెళుతున్నారట. దాదాపు తొమ్మిది వేల మందికి రైల్వే పాసులు ఉన్నాయంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థమవుతోంది. నాడు తొమ్మిదేళ్లు, నేడు నాలుగేళ్లుగా.. మొత్తం 13 సంవత్సరాలు చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రాతినిథ్యం వహించిన కుప్పం నియోజకవర్గ పరిస్థితి ఇంత దయనీయమా? సొంత నియోజకవర్గమైన చంద్రగిరిని వదిలి చంద్రబాబు కుప్పంకు ఎందుకు వచ్చారో తేటతెల్లమైంది.. జిల్లాలోనే అత్యధిక బీసీ వర్గాలున్న నియోజకవర్గమిది. బాగా వెనుకబడిన ప్రాంతం. ఈ ప్రాంత వెనుకబాటుతనాన్ని, ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని బాబుగారు సంవత్సరాలుగా పెత్తనం చెలాయిస్తున్నారు. బీసీల గురించి కల్లబొల్లి మాటలు చెప్పే చంద్రబాబు అత్యధికంగా బీసీలుండే ఈ నియోజకవర్గాన్ని ఆ వర్గాలకు కేటాయించకుండా తానే తీసుకోవడం ఆయన కపట ప్రేమకు నిదర్శనం. ఉపాధి, తాగు, సాగు నీరు, మౌలిక సదుపాయాలు లేవు. పారిశ్రామికంగా పూర్తిగా వెనుకబడి ఉంది. నియోజకవర్గంలోని 406 స్కూళ్లలో 338 టీచర్ పోస్టులు ఖాళీ ఉన్నాయంటే విద్యపై ఏ పాటి శ్రద్ధ ఉందో తెలుస్తోంది. ఆలోచిస్తే ఈ ప్రాంతం ఎందుకు ఇంత వెనుకబడి ఉందో అర్థమవుతోంది.. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తే తమ పెత్తనాన్ని ప్రశ్నిస్తారని, రాజకీయ అస్తిత్వానికి ముప్పు ఏర్పడుతుందని భావించి అభివృద్ధికి దూరంగా ఉంచారు. తన స్వార్థం కోసం ఈ ప్రాంతాన్ని, ఈ ప్రజలను ఏళ్ల తరబడి అభివృద్ధికి నోచుకోకుండా చేయడం ఎంత దారుణం?

ముఖ్యమంత్రి గారికి నాదో ప్రశ్న.. రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు పోతోందని, దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతున్నానని ఊదరగొట్టే మీరు.. మీ నియోజకవర్గంలోని వేలాది వలసలకు ఏం సమాధానం చెబుతారు?

వై.యస్. జగన్.

వైఎస్సార్‌సీపీలో చేరిన కుప్పం నేతలు

కుప్పం నేతలు రామకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, శరవణ, మురుగేష్‌తో సహా పలువురు జగన్‌ను కలిసేందుకు తరలి వచ్చారు. ఇదే సందర్భంలో రాళ్లబూదుకూరుకు చెందిన 12 మంది, రామకుప్పంకు చెందిన 15 మంది, గుడిపల్లి చెందిన 15 మంది టీడీపీలో పని చేసే క్రియాశీల నేతలు, కార్యకర్తలు జగన్ సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్‌లో చేరారు.

అభిమాన సంద్రం నడుమ పాదయాత్ర

సాక్షి ప్రతినిధి, తిరుపతి : ప్రజా సంకల్పయాత్ర పుంగనూరు నియోజకవర్గంలోకి ప్రవేశించగానే కొత్తపల్లి క్రాస్ వద్ద పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు జగన్‌కు ఘన స్వాగతం పలికారు. వివిధ రకాల సాంస్కృతిక ప్రదర్శనలు, సర్వమత ప్రార్థనలు, ఘన స్వాగతాలతో పాదయాత్ర సాగిన రహదారి హోరెత్తింది. అసిపిగారిపల్లె, చెరువు ముందరపల్లి, కొత్తపల్లి క్రాస్, ఊటుపల్లి క్రాస్‌లలో మహిళలు భారీ సంఖ్యలో ఎదురొచ్చి రాజన్న బిడ్డను ఆశీర్వదించారు. కలికిరి, సదుం, తంబళ్లపల్లి మండలాలకు చెందిన పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డిలతో పాటు పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తదితరులు యాత్రలో పాల్గొన్నారు.


పెద్దూరు వద్ద వైఎస్.జగన్‌కు తన సమస్య వివరిస్తున్న దివ్యాంగుడు రమేష్

ప్రజాసంకల్ప యాత్ర 52వ రోజు

ఇప్పటి వరకు నడిచిన దూరం **728.4** కి.మీ

52వ రోజు నడిచిన దూరం **12.5** కి.మీ

ప్రారంభం: ఉ. 8 గంటలకు, కలికిరి
ముగింపు: సా. 6 గంటలకు, కురవపల్లి
ముఖ్యాంశాలు: అసిపిరెడ్డిగారిపల్లి, కొత్తపల్లి క్రాస్, సదుం మండలం కరెవాండ్లపల్లి క్రాస్, ఊటుపల్లిక్రాస్, మిట్టపల్లిలో జనంతో మమేకం
- పెద్దూరు, చెరువు ముందరపల్లి, చెనకవారిపల్లి, కురవపల్లిల్లో పార్టీ జెండాల ఆవిష్కరణ
- కోలాట బృందాలు, చెక్కభజనలు, బళ్లారి డ్రమ్ములతో గ్రామ గ్రామాన ఘన స్వాగతం

నేటి పాదయాత్ర షెడ్యూల్
ప్రారంభం: ఉ. 8 గం.లకు కురవపల్లి
ముఖ్యాంశాలు
- గాండ్లపల్లి, కంభంవారిపల్లి, కందూరు క్రాస్ గ్రామాల్లో జనంతో మమేకం.
- సదుంలో బహిరంగ సభ
- బట్టువారిపల్లి, గోడ్కవారిపల్లిలో పార్టీ జెండా ఆవిష్కరణ

హైదరాబాద్- అమరావతి మధ్య హైలెవల్ వంతెనలు

- రూ. 20 కోట్లకు పరిపాలనా అనుమతులు
- హైదరాబాద్–గుంటూరు రోడ్డు విస్తరణ పనులకు టెండర్లు
- అంచనాలు పెంచాలని 'ముఖ్య' నేత కుమారుడి బెదిరింపులు

సాక్షి, అమరావతి: హైదరాబాద్- అమరావతి మధ్య హైలెవల్ వంతెనల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. హైదరాబాద్–గుంటూరు మధ్య హైలెవల్ బ్రిడ్జికి రూ. 15 కోట్లు, సత్తెనపల్లి– అమరావతి మార్గంలో హైలెవల్ బ్రిడ్జికి రూ. 5 కోట్లు, మొత్తం రూ.20 కోట్లకు పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ గురువారం ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ చంద్ర పునేతా జీవో జారీ చేశారు. అలాగే హైదరాబాద్–గుంటూరు రహదారి విస్తరణలో భాగంగా కొండమోడు నుంచి పేరేచర్ల వరకు నాలుగు లేన్లుగా విస్తరించేందుకు ఇప్పటికే ప్రభుత్వం ప్రాజెక్టు నివేదిక రూపొందించింది. 51 కిలో మీటర్ల మేర రోడ్డును విస్తరించేందుకు రూ. 505 కోట్ల అంచనా వ్యయంగా నిర్ణయించారు. ఈ రహదారి విస్తరణ చేపట్టేందుకు అర్హత ఉన్న కాంట్రాక్టు సంస్థలను ఎంపిక చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రహదారుల అభివృద్ధి సంస్థ (ఏపీఆర్‌డీసీ) టెండర్లు పిలిచింది. టెండర్లకు ఈ నెల 10న తుది గడువుగా ప్రకటించింది.

ఆగని అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు

హైదరాబాద్– గుంటూరు రహదారి విస్తరణ అంచనాలు రూ. 1,500 కోట్లకు పెంచాలని అధికార టీడీపీ నేతలు ఒత్తిడి తెస్తున్నారు. ఈ మేరకు స్థానిక ఆర్ అండ్ బీ అధికారులను 'ముఖ్య' నేత కుమారుడు బెదిరిస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఈ రహదారి విస్తరణ పనులు ఇప్పట్లో మొదలయ్యేలా కనిపించట్లేదు. ఈ నేపథ్యంలో ఈ మార్గంలో రెండు చోట్ల హైలెవల్ బ్రిడ్జిలను మంజూరు చేసినట్లు ఆర్ అండ్ బీ వర్గాలు వ్యాఖ్యానించడం గమనార్హం.

నిరసనలు.. నిలదీతలు

- మూడో రోజు జన్మభూమిలో గొంతెత్తిన జనం
- పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల కోసం నిలదీత
- సరుకులు ఇవ్వడం లేదని రేషన్‌కార్డు దహనం
- చెవిలో పువ్వులతో రైతుల నిరసన

సాక్షి, నెట్‌వర్క్/అమరావతి: జన్మభూమి–మాఊరు కార్యక్రమంలో మూడో రోజు గురువారం ప్రజల నుంచి నిరసనలు వెల్లువెత్తాయి. ఎక్కడికక్కడ అధికారులను అడ్డుకొని, తమ సమస్యలను పరిష్కరించాలంటూ నిలదీశారు. చాలాచోట్ల పక్కా గృహాలు, రేషన్ కార్డులు, పింఛన్లు తదితర సమస్యలపై అధికారులను, అధికార పార్టీ ప్రజాప్రతినిధులను ప్రశ్నించారు. అనంతపురం జిల్లా కూడేరు మండలం ముద్దలాపురంలో జన్మభూమి సభలో శాసన మండలి చీఫ్ విప్ పయ్యావుల కేశవ్‌కు చుక్కెదురైంది. ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా రావడం లేదంటూ రైతులు మండిపడ్డారు. రాయదుర్గంలో జరిగిన సభలో మంత్రి కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ... సొంత స్థలం ఉంటేనే ఇల్లు మంజూరు చేస్తామని చెప్పడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం నివగాం గ్రామంలో రేషన్ కార్డు ఉన్నా ఏడాదిగా సరుకులు ఇవ్వకపోవడంతో నల్లాన హరిచంద్రుడు అనే వ్యక్తి ఆగ్రహించి జన్మభూమి సభలోనే కార్డుకు నిప్పంటించి నిరసన తెలిపాడు. వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరులో మంత్రి ఆదినారాయణరెడ్డిని ప్రజలు నిలదీశారు. అగ్గిపెట్టెలాంటి ఇళ్లు నిర్మిస్తూ పేద ప్రజల నుంచి రూ.లక్ష దాకా వసూలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయనగరం జిల్లా కొత్తవలస మండలం చీడివలస గ్రామసభలో రుణమాఫీ కాలేదని చెవిలో పువ్వులు పెట్టుకుని రైతులు వినూత్నంగా నిరసన తెలిపారు. కృష్ణాజిల్లా కై కలూరు మండలం రామవరంలో ప్రశ్నలు అడుగుతున్న ప్రజలపై మంత్రి కామినేని శ్రీనివాస్ అసహనం వ్యక్తం చేశారు. రేషన్ కార్డుల కోసం ఎన్నిసార్లు దరఖాస్తులు చేసుకున్నా ఫలితం లేదని పలు ప్రాంతాల్లో ప్రజలు ఆందోళనకు దిగారు.


ప్రొద్దుటూరులో మంత్రి ఆదినారాయణరెడ్డిని నిలదీస్తున్న జనం


శ్రీకాకుళం జిల్లా కొత్తూరు మండలం నివగాంలో రేషన్ కార్డుకు నిప్పు పెట్టిన దృశ్యం

పోలవరం గేట్ల డిజైన్‌పై సందేహాలు

అభ్యంతరం వ్యక్తం చేసిన డీడీఆర్‌పీ

సాక్షి, అమరావతి: పోలవరం ప్రాజెక్టు స్పిల్‌వే గేట్ల డిజైన్లపై డ్యామ్ డిజైన్ రివ్యూ ప్యానల్(డీడీఆర్‌పీ) సందేహాలు వ్యక్తం చేసింది. గేట్లకు అమర్చే హైడ్రాలిక్ హాస్ట్‌లో 250 మెట్రిక్ టన్నులకు బదులుగా 200 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కూడిన సిలిండర్లను వినియోగించాలన్న ప్రతిపాదనను ప్యానల్ తోసిపుచ్చింది. గోదావరి నదికి భారీ వరదలు వస్తాయని.. నియంత్రించాలంటే 250 మెట్రిక్ టన్నుల సిలిండర్లు అవసరమని సూచించింది. పోలవరం డిజైన్‌లపై గురువారం ఢిల్లీలో ఏబీ పాండ్య కమిటీ సమావేశమైంది. గేట్ల తయారీలో వినియోగించే స్కిన్ ప్లేట్ల (ఇనుప రేకులు)ను అర్ధ చంద్రాకారంలో వంచే పనులను మాత్రమే పూర్తి చేశారు. వాటికి ఆర్మ్ గిర్డర్స్, హారిజాంటల్ గిర్డర్స్ (అడ్డ, నిలువు కమ్మీలు)ను, వరద వచ్చినప్పుడు దించడానికి వీలుగా హైడ్రాలిక్ హాస్ట్‌ను అమర్చాలి. హైడ్రాలిక్ హాస్ట్, హైడ్రాలిక్ సిలిండర్లు, యాంకర్ కేబుల్‌ను ఇటలీ సంస్థ నుంచి దిగుమతి చేసుకోవాలని పోలవరం కాంట్రాక్టర్ నిర్ణయించారు. కాగా పోలవరం ప్రాజెక్టు హెడ్ వర్క్స్‌లో ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్‌కు ఎగువన నిర్మించే కాఫర్ డ్యామ్ డిజైన్‌లు, పూణెలోని సెంట్రల్ వాటర్ పవర్ రిసెర్స్ స్టేషన్‌లో ఎకరం విస్తీర్ణంలో మినీ పోలవరం ప్రాజెక్టును నిర్మించి త్రీడీ నమూనాలో నిర్వహించిన ప్రయోగాల ఫలితాలపై శుక్రవారం డీడీఆర్‌పీ సమీక్షిస్తుందని అధికారవర్గాలు వెల్లడించాయి.

ఉద్యాన పంటలపై దృష్టి

సీఎస్ దినేష్ కుమార్

సాక్షి, అమరావతి: రైతులను వ్యవసాయం నుంచి ఉద్యానవన పంటలవైపు మార్చడంపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్ తెలిపారు. ఏటా కనీసం 50,000 హెక్టార్లను వ్యవసాయం నుంచి ఉద్యానవన పంటల్లోకి మార్చాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు చెప్పారు. విజయవాడలో ఎఫ్‌ట్యాప్సీ మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఫుడ్ ప్రాసెసింగ్ కాన్‌క్లేవ్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో వ్యవసాయ రంగం వృద్ధిరేటు 4 శాతం లోపు నమోదవుతుంటే, ఫుడ్ ప్రాసెసింగ్ రంగం ఏటా సగటున 8 శాతం వృద్ధిని నమోదు చేస్తోందన్నారు. మనం పండించే పంటల్లో కేవలం 10 శాతం మాత్రమే ఇతర ఉత్పత్తులుగా మారుస్తూ ప్రాసెస్ చేస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయన్నారు. ఇప్పటి వరకు రూ.10,551 కోట్ల విలువైన 351 ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిపారు.

జెర్రిపోతులపాలెం ఘటనపై జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు

సాక్షి, న్యూఢిల్లీ: విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం జెర్రిపోతులపాలెంలో దళిత మహిళను వివస్త్రను చేసిన ఘటనలో నిందితులపై కఠిన చర్యలు తీసుకునేలా రాష్ట్ర డీజీపీని ఆదేశించాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఛైర్మన్ మేరుగ నాగార్జున, అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడివాడ అమర్‌నాథ్ ఢిల్లీలోని జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కటారియాకు విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆయనకు ఒక ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. ఘటనలో అధికార పార్టీ నేతల ప్రమేయం ఉందని వివరించారు.

సాక్షి ఫ్యామిలీ
వైఎస్ఆర్ జిల్లా
శుక్రవారం
5-1-2018



యావరేజ్ 'లైఫ్' ఇష్టం

శోభితా ధూళిపాళ్ల తెనాలి అమ్మాయి. 1992 బ్యాచ్. ఆ ఇయర్‌లో పుట్టింది. ఉండడం ముంబైలో. 2013లో 'మిస్ ఇండియా ఎర్త్' టైటిల్ తనదే. అనురాగ్ కాశ్యప్ మూవీ 'రమణ్ రాఘవ్ 20.0'లో నవాజుద్దీన్ సిద్ధిఖీ పక్కన హీరోయిన్ తనే. శోభిత ఫస్ట్ మూవీ అది. ఆ మూవీ కాన్స్ ఫెస్టివల్‌కు కూడా వెళ్లింది. ''అరె! అక్కడ అంత రెస్పెక్ట్ ఇస్తారు కదా మంచి మంచి మూవీలకు, మరి అంత మంచి మూవీలు తీసి కూడా, చూసి కూడా మనకు మనం రెస్పెక్ట్ ఎందుకు ఇచ్చుకోమో.. నాకు స్ట్రేంజ్‌గా ఉంటుంది'' అని శోభిత ఎప్పుడూ ఆశ్చర్యపోతూ ఉంటుంది. మన ఇండస్ట్రీలో శోభితకు నచ్చనిది ఇంకోటి కూడా ఉంది. బాలీవుడ్ సినిమాల్లో అమ్మాయిలు షార్ట్స్, ట్యాంక్ టాప్ వేసుకుని, కాళ్లకు స్నీకర్స్ తొడుక్కుని, హెయిర్‌ని బ్లో డ్రై చేయించుకుని కనిపించడం! కనిపించడం అంటే.. ఈ దర్శకులు, నిర్మాతలు చూపించడం. మెట్రోపాలిటన్స్‌లో సింపుల్‌గా జీన్స్, షార్ట్ కుర్తా వేసుకుని కాలేజీలకు, ఉద్యోగాలకు పరుగులు తీస్తుండే యావరేజ్ అమ్మాయిల లైఫ్ స్టైయిల్‌ని ఒక ఫ్యాషన్ స్టేట్‌మెంట్‌లా మనం చూపించలేమా అని శోభిత తరచూ వండర్ అవుతుంటుంది. హోమ్ మేకర్, గవర్నమెంట్ స్కూల్ టీచర్, ఒక టైలరు కూతురు.. ఇలాంటి పాత్రలు వేయడం ఆమెకు ఇష్టం. అయితే ఇచ్చేవారెవరు? శోభితను చూస్తే ఇవ్వాలనే అనిపిస్తుంది. (అంత 'డౌన్ టు ఎర్త్'గా ఉంటుంది శోభిత) కానీ తీసేవాళ్లెవరు? జనవరి 12న ఆమె నటించిన బ్లాక్ కామెడీ బాలీవుడ్ మూవీ 'కాలకాండీ' విడుదల అవుతోంది. అందులో సైఫ్ అలీ ఖాన్ పక్కన శోభిత నటించింది. బహుశా అందులో ఆమె అభీష్టం నెరవేరే ఉంటుంది. 'కాలకాండీ' అంటే మరాఠీలో ఏదీ కోరుకున్నట్లు జరగకపోవడం.

* * *

హన్సికకు మళ్లీ హెడ్డేక్

సినిమా తారలకు అభిమానుల నుంచి ఊహించని తలనొప్పులు వస్తుంటాయి! హన్సికలాంటి అందమైన అమ్మాయి అయితే హెడ్డేక్స్ కాస్త ఎక్కువే. ఆమెను టచ్ చేసి గతంలో ఒక వ్యక్తి చెంపదెబ్బ కూడా తిన్నాడు. ఇప్పుడు మన్నె సాథిక్ అనే వ్యక్తి హన్సికను ప్రేమిస్తున్నానని, ఆమెను పెళ్లి చేసుకోవాలని అనుకుంటున్నానని ఏకంగా ఒక వీడియోనే సోషల్ మీడియాలో వదిలాడు. అదిప్పుడు వైరల్ అయి, హన్సికను నిజంగా అభిమానించే వారి మనసును నొప్పిస్తోంది. తెలుగులో 'దేశముదురు' చిత్రంతో సినిమాల్లోకి వచ్చిన హన్సిక అంతకు ముందు నాలుగు హిందీ సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించారు. ఇప్పటి వరకు నాలుగు దక్షిణాది భాషల్లో కలిపి సుమారు యాభై చిత్రాల్లో యాక్ట్ చేశారు. తెలుగులో ఆమె లేటెస్ట్ చిత్రం 'గౌతమ్ నందా'. దేశముదురు తర్వాత హన్సికకు సినిమా ఛాన్సుల కన్నా పెళ్లి ప్రపోజల్సే ఎక్కువ వచ్చాయి! అయితే అవన్నీ ఉత్తరాల్లో, ఫోన్‌లలో వెళ్లిన ప్రపోజల్స్. ఇప్పుడు సాథిక్ అనే ఆ అపరిచితుడు డైరెక్టుగా వీడియోనే రిలీజ్ చేశాడు. సినిమాలు ఉన్నా లేకున్నా, ఎప్పుడూ అనాథ బాలల సేవా కార్యక్రమాలలో నిమగ్నం అయి ఉండే హన్సిక వరకు ఆ వీడియో విషయం వెళ్లి ఉండకపోవచ్చు. తెలిసి ఉంటే ఈ పాటికి ముంబై పోలీసులు ఆ ఉన్మాది కోసం వేట మొదలుపెట్టి ఉండేవారు.



సమర్పణ: నూరు దడవై

విశేషం


2018లో టేకాఫ్.. 2017లో ల్యాండింగ్!



గతంలోకి ప్రయాణించడం సాధ్యమా? సినిమాల్లో సాధ్యమే. కానీ శామ్ స్వీనే అనే యు.ఎస్. జర్నలిస్టు నిజంగానే వెనక్కి ప్రయాణించాడు! ప్రయాణించిన ప్రూఫ్‌లను కూడా ట్విట్టర్‌లో పెట్టాడు! నిజమే. అతడు గతంలోకి ప్రయాణించాడు. ఎలా? ఎక్కడ దొరికింది అతడికి ఆ.. కాలయంత్రం?! కాలయంత్రం కాదది. హవాయి ఎయిర్‌లైన్స్ ఫ్లైట్. అందులో కూర్చొని అతడు 2018 నుంచి 2017లోకి జర్నీ చేశాడు. ఇది ఎలా జరిగిందో చూడండి. ఆక్లాండ్‌లో ఫ్లైట్ ఎక్కి కూర్చున్నాడు శామ్. అతడు వెళ్లవలసింది 'హొనొలులు'కు. రెండు ప్రాంతాల మధ్య దూరం ఏడు వేల కిలోమీటర్లు. ఆక్లాండ్‌లో టేకాఫ్ టైమ్ డిసెంబర్ 31 రాత్రి 11.55 గం. ఆ సమయానికి బయల్దేరితే తెల్లారి 9.45 కి ఫ్లైట్ హొనొలులు చేరుతుంది. అయితే ఫ్లైట్ 10 నిమిషాలు ఆలస్యమై, 12.05కి గాల్లోకి లేచింది. అంటే 2018లో బయల్దేరింది. అక్కడి నుంచి ప్రయాణించి ఉదయం 10.16 గంటలకు హొనొలులు చేరుకుంది. ఆ ప్రాంత కాలమానం ప్రకారం అప్పటికింకా అక్కడ 2017 డిసెంబర్ ముప్పై ఒకటే నడుస్తోంది. అలా శామ్ గతంలోకి ప్రయాణించాడు! న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ యు.ఎస్.లోని హొనొలులు కన్నా 23 గంటలు ముందుంటుంది.



ఇది సింగిల్ పీస్ మ్యాక్సీ డ్రెస్. నడుము దగ్గర నుంచి మరో లేయర్ తీసుకురావడంతో ఈ డ్రెస్ అందం పెరిగింది. లాంగ్ స్లీవ్స్ దీనికి ప్రధాన ఆకర్షణ.



షరారా డ్రెస్ మీద ఫైన్ జర్దోసీ వర్క్ చేశారు. ప్యాంట్‌కి ఫ్లోరల్ ప్రింటెడ్ లేయర్ వేసి, దాని మీద నెటెడ్ ఫ్యాబ్రిక్‌ని స్కర్ట్‌లా తీసుకున్నారు. ఈ నెట్ స్కర్ట్‌కి చిన్న చిన్న ఫ్లవర్స్ వచ్చేలా ఎంబ్రాయిడరీ వర్క్ చేశారు. ముదురు బూడిద రంగు (ఎలిఫెంట్ కలర్) అవడంతో క్లాస్‌గా కనిపిస్తోంది.

నిర్వహణ: ఎన్.ఆర్.

ప్యారీనా

ప్యారీ అంటే ప్రియమైనదే కాదు
అందమైనది అని కూడా!
వెస్ట్రన్ వేర్ వేసినా
సంప్రదాయ ఓణీ చుట్టినా
ఇంపుగా శారీ కట్టినా
కరీనా ప్యారీనా
అనకుండా
ఉండతరమా!!



సింపుల్ అండ్ గ్రేస్‌గా కనిపిస్తున్న ఈ లుక్ అంతా చీరలోని డిజిటల్ ప్రింట్ వల్లే వచ్చింది. మబ్బుల దొంతర వచ్చేలా నలుపు, తెలుపు కాంబినేషన్ ప్రింట్‌తో ఈ శారీని డిజైన్ చేశారు. సాయంకాలపు పార్టీలకు ఈ స్టైల్ శారీస్ బాగా నప్పుతాయి.



ప్రింటెడ్ డ్రెసెస్‌తో మ్యాజిక్ చేయడం కరీనా స్టైల్‌లా కనిపిస్తుంది. అందుకే ఈమె ఫ్యాషన్ ఖాతాలో ప్రింటెడ్ డ్రెస్సులు ఎక్కువగా కనిపిస్తాయి. నీ లెంగ్త్ ప్రింటెడ్ ఫ్రాక్ సాయంకాలపు వేడుకలకు స్టైలిష్ లుక్‌ని తీసుకువస్తాయి.



డిజిటల్ ప్రింట్‌తో మెరిపించిన డిజైన్ చేసిన స్కర్ట్ అండ్ టాప్. దీనికి ప్రధాన ఆకర్షణ వెడల్పాటి బెల్ట్. అలలు అలలుగా ఆకట్టుకుంటున్న ప్రింట్‌కి మధ్య వెడల్పాటి బెల్ట్‌తో పూర్తి లుక్‌ని మార్చేశారు. ఫ్యాన్సీ చెవి జూకాలు స్టైల్‌ని మరింత స్టైలిష్‌గా మార్చేశాయి.



వెల్వెట్ బ్లౌజ్ మీద థ్రెడ్ ఎంబ్రాయిడరీ చేసి, జార్జెట్ ఫ్యాబ్రిక్ లాంగ్ స్లీవ్స్‌ని జత చేశారు. వెల్వెట్ లెహంగా మీద సన్–మూన్ కాన్సెప్ట్ వచ్చేలా మోటివ్స్‌ని థ్రెడ్ ఎంబ్రాయిడరీ వర్క్ చేశారు. దీంతో ఈ గెటప్‌కి గ్రాండ్ లుక్ వచ్చింది.



భార్గవి కూనమ్
ఫ్యాషన్ డిజైనర్



ఇది పూర్తి బ్రైడల్ డ్రెస్. వెల్వెట్ బ్లౌజ్ మీద జువెల్రీ ఎంబ్రాయిడరీ వర్క్ దీనికి ప్రధాన ఆకర్షణ. ఎంబ్రాయిడరీ చేసిన నెటెడ్ దుపట్టా, గ్రాండ్‌గా తీర్చిదిద్దిన లెహంగా ధరిస్తే సంప్రదాయ వేడుకలకు అద్భుతమైన కళ వచ్చేసినట్టే.

చెట్టు నీడ

మనిషెందుకు ఇలా చేస్తాడు?!



తల్లి ఒంటె, పిల్ల ఒంటె విశ్రాంతిగా ఉన్నాయి. ''అమ్మా.. నిన్ను కొన్ని ప్రశ్నలు అడగొచ్చా?'' అంది పిల్ల ఒంటె. ''తప్పకుండా నమ్మా... అడుగు, చెప్తాను'' అంది తల్లి ఒంటె.

''వీపు పైన మనకు ఎందుకిలాగా ఉంది?'' అని అడిగింది పిల్ల ఒంటె.

''దీన్ని మూపురం అంటారు. ఇందులో నీళ్ల నిలువ ఉంటాయి. అవసరం అయినప్పుడు వాటితో దాహం తీర్చుకోవచ్చు. ఎడారిలో నీళ్ల దొరకవు కాబట్టి దేవుడు మనకు ఈ ఏర్పాటు చేశాడు''అని చెప్పింది తల్లి ఒంటె.

''మరి మన కాళ్లు ఎందుకు ఇంత పొడవుగా, పాదాలు ఇంత గుండ్రంగా ఉన్నాయి?'' అని అడిగింది పిల్ల ఒంటె.

''ఎడారిలో నడిచేందుకు వీలుగా దేవుడు మనకీ ఏర్పాటు చేశాడమ్మా.'' అని చెప్పింది తల్లి ఒంటె.

''మరి కనురెప్పలు ఎందుకమ్మా ఇంత పెద్దవిగా ఉన్నాయి?'' అని అడిగింది పిల్ల ఒంటె.

''ఎడారి గాలుల నుంచి, ఇసుక తుపాన్ల నుంచీ ఈ కనురెప్పలు మన కళ్లను, చూపును కాపాడేందుకు దేవుడు మనకీ ఏర్పాటు చేశాడమ్మా..'' అని చెప్పింది తల్లి ఒంటె.

పిల్ల ఒంటె అలా ఒక్కో ప్రశ్నా అడుగుతుంటే తల్లి ఒంటె ఉత్సాహంగా సమాధానాలు చెబుతోంది.

పిల్ల ఒంటె కొద్దిసేపు మౌనంగా ఉండి, మళ్లీ ఒక ప్రశ్న అడిగింది.

''ఎడారిలో జీవించడానికి కదా అమ్మా.. దేవుడు మనల్ని ప్రత్యేకంగా సృష్టించాడు. మరి ఇక్కడ ఎందుకున్నాం.. ఈ 'జూ' లో..'' అని అడిగింది పిల్ల ఒంటె.

తల్లి ఒంటె ఆ ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోయింది. పిల్ల ఒంటెను దగ్గరకి తీసుకుని హత్తుకుంది. 'దేవుడు అలా చేస్తే, మనిషి ఇలా ఎందుకు చూస్తాడో' అనుకున్నట్లుగా ఆలోచనలో పడిపోయింది.

నేర్పు, నైపుణ్యం, తెలివి, అనుభవం.. ఇవన్నీ అనువైన చోట మాత్రమే ఉపయోగపడతాయి. అనువుకాని చోట వాటి వల్ల ప్రయోజనం ఉండదు.


హెల్త్ టిప్స్



- శరీరంలో పోషకాలు లోపిస్తే నోటి పూత తరచూ బాధిస్తుంటుంది. ఇందుకు గాను తాజా సంత్రా జ్యూస్‌ని తీసుకోవాలి. ఎందుకంటే ఇందులో 'సి' విటమిన్ పుష్కలంగా ఉంటుంది.
- తాజా కొబ్బరిపాలు నోటిపూతకు మంచి ఔషధంగా పనిచేస్తాయి. రోజులో కనీసం మూడు లేదా నాలుగు సార్లు కొబ్బరి పాలను నోట్లో పోసుకుని పుకిలించి తర్వాత మంచినీటితో శుభ్రం చేసుకోవాలి.
- కొబ్బరిపాలు అందుబాటులో లేకపోతే నోరు భరించేంత వేడి ఉన్న గ్లాస్ నీటిలో టీ స్పూన్ ఉప్పు, చిటికెడు పసుపు వేసి కలపాలి. ఈ నీటితో నోరు పుకిలించి శుభ్రం చేసుకుంటే ఉపశమనం కలగడమే కాకుండా రెండు, మూడు రోజుల్లో నోటిపూత తగ్గుతుంది.
- నోటి పూత వల్ల కలిగే ఇబ్బంది, నొప్పికి మిరియాల నూనె త్వరిత ఉపశమనం కలుగజేస్తుంది.
- ఉసిరికవేరు పొడి ఒక టీ స్పూన్, టేబుల్ స్పూన్ తేనెతో కలపాలి. ఆ పేస్ట్‌ని నేరుగా నోటిపూతపై రాస్తే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

సాక్షి ఫ్యామిలీ
వైఎస్ఆర్ జిల్లా
శుక్రవారం
5-1-2018

లవ్ డాక్టర్ నన్నడగొద్దు ప్లీజ్



ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

హాయ్ సార్, నేను ఒక అమ్మాయిని లవ్ చేశాను. తనంటే నాకు ప్రాణం. అలా అని తను లేకుండా బతకలేనని చెప్పలేను. ఎందుకంటే.. నాకు నా ఫ్యామిలీ కూడా ముఖ్యమే. తను నాతో లేకపోతే నేను హ్యాపీగా మాత్రం ఉండలేనన్నది నిజం. విషయం ఏంటంటే... మేమిద్దరం స్కూల్‌మేట్స్. బట్ ఎప్పుడూ స్కూల్లో కలవలేదు, మాట్లాడుకోనూలేదు. రీసెంట్‌గా తనని చూశాను. చూడగానే లవ్ చేశాను. తరువాత ఫ్రెండ్‌గా బాగా క్లోజ్ అయ్యాను. నిజానికి నేను చాలా మంది అమ్మాయిలతో చాట్ చేస్తాను కానీ, ఎప్పుడూ అలాంటి ఫీలింగ్ రాలేదు. ఇప్పటిదాకా లవ్ చేస్తున్నానని చెప్పలేదు. బట్ నా లవ్ ఫీలింగ్ తనకు అర్థమయ్యేలా చేశాను. దాంతో లవ్ అయితే నాతో మాట్లాడకు.. ఫ్రెండ్‌లా అయితే మాట్లాడు అంటోంది. సో, నేను ఏం చెయ్యాలో చెప్పండి ప్లీజ్!

- రూపేశ్

లవ్ అమ్మా... చాలా కాంప్లికేటెడ్!

'అది తెలిసే కదా సార్ మీకు రాసింది..!?'

కాంప్లికేటెడ్ మాత్రమే కాదు!

'ఏంటి సార్??? లవ్ కంటే మీ ఆన్సర్ కాంప్లికేటెడ్‌గా ఉంది!'

నీలాంబరీ... నన్ను మాట్లాడనిస్తే....

'ఏంటి సార్ మాట్లాడేది...?? నాకు మీరు ఏమి చెబుతారో ఆల్రెడీ తెలుసు..!'

సరే నువ్వే చెప్పు...

'ఓరి బడుద్దాయ్...! ఇలా కాదు రా లవ్వేది..'

అబ్జెక్షన్ నీలాంబరి.

'దేనికి సార్ అబ్జెక్షన్?'

బడుద్దాయ్‌కి అండ్ లవ్వేదికి అబ్జెక్షన్...!!

'బడుద్దాయ్ అంటే లవ్‌ని అర్థం చేసుకోలేని పసివాడు అని సార్!'

అవునా? అబ్బో నాకు తెలియదే...!

మరి.. లవ్వేది..?!?

'అది ఒక ప్రక్రియ సార్.. లవ్ చేసే ప్రక్రియను లవ్వేది అంటారు సార్!'

లవ్ దోమ కుడితే వచ్చే ప్రేమ జ్వరాన్ని లవేరియా అన్నట్టు.. మలేరియా లాగ.. అంతేనా??

'డిస్టర్బ్ చెయ్యకండి సార్ ఫ్లో దెబ్బ తింటుంది..'

కానియ్యి.. నీ లవ్ ఫ్లో....

'స్నేహాన్ని ప్రేమగా అబ్బాయిలు కన్ఫ్యూజ్ అవుతారు..'

మరి అమ్మాయిలు??

'సార్.. అమ్మాయిలూ.. మీ బుజ్జి బంగారాలు.. ప్రేమను స్నేహం అని కన్ఫ్యూజ్ అవుతారు సార్!'

మరి రూపేశ్ ఏం చెయ్యాలి??

'అదే సార్ పాయింట్.. రూపేశ్ ఏమీ చెయ్యకూడదు. అసలు అమ్మాయిని పట్టించుకోకూడదు. అంజాన్ కొట్టాలి.. ముందు నుంచి అమ్మాయి వస్తుంటే వెనక నుంచి తుర్రుమని జారుకోవాలి. మాట్లాడితే చెవిటి వాడిలా యాక్టింగ్ చెయ్యాలి. ఫోన్‌లో మెసేజ్ పెడితే గుడ్డివాడిలా యాక్ట్ చెయ్యాలి. రా.. నా వెంట రా అని పిలిస్తే.. కుంటి వాడిలా యాక్ట్ చెయ్యాలి.'

అర్థమయ్యింది నీలాంబరీ.. ఇవన్నీ చేస్తే రూపేశ్‌కి లవ్ దొరుకుద్దా??

'ఎందుకు దొరకదు సార్... అమ్మాయిని పట్టించుకోకపోతేనే లవ్ బిక్ష దొరుకుతుంది సార్..'

నిజంగా ఏదైనా రాంగ్ అనుకుని.. ఓ రూపాయి బిచ్చమేస్తే రూపేశ్ తట్టుకోలేడేమో నీలాంబరీ..?

'పొండి సార్.. రూపేశ్‌ని నేను చెప్పినట్లు ట్రై చేయమనండి. లవ్ బిక్ష దొరకకపోతే అప్పుడు మీరు ఆన్సర్ ఇద్దురుగానీ, అప్పటి దాకా ఇంద అరటిపండు తినండి!'

లవ్ డాక్టర్, సాక్షి ఫ్యామిలీ, సాక్షి టవర్స్, రోడ్ నంబరు 1, బంజారాహిల్స్, హైదరాబాద్-34.
lovedoctorram@sakshi.com

పాశుర ప్రభాతం

21వ పాశురం

ఏత్త కలంగుళ్ ఎదిర్‌పొంగి మీదళిప్ప,
మాత్తాదే పాల్ శొరియుమ్ వళ్ళల్ పెరుం పశుక్కళ్,
ఆత్తప్పడైత్తాన్ మగునే! అఱివుఱాయ్,
ఊత్త ముడైయాయ్! పెరియాయ్! ఉలగినిల్
తోత్తమాయ్ నిన్ఱ శుడరే! తుయిలెళాయ్,
మాత్తారునక్కు వలి తొలైందు ఉన్ వాశఱ్కణ్,
ఆత్తాదువన్దు ఉన్నడి పణియుమాపోలే,
పోత్తియామ్ వన్దోమ్ పుకళ్న్దేలో రెమ్బావాయ్.

భావం



పొదుగు కింద పెట్టిన కుండలు త్వరత్వరగా నిండి పైపైకి పొంగి పొరలునట్లు ఆగకుండా పాలను స్రవించే ఉదారములైన, బలిష్ఠమైన ఆవులను లెక్కకు అందనంత సంఖ్యలో కలిగి ఉన్న నందగోపుని కుమారుడా! మేల్కొనుము. బలమైన ప్రమాణంతో తెలియబడువాడా! పరబ్రహ్మస్వరూపుడా! ఈ లోకంలో ఆవిర్భవించిన జ్యోతిస్వరూపుడా! నిద్రను వదులు. నీ బలానికి ఎదురు నిలువలేక నీ శత్రువులు నీ వాకిలివద్దకు వచ్చి నీ పాదాలను స్తుతించినట్లే, మేము కూడా నీ గుణాలను పొగిడి నీకు మంగళాశాసనం చేయడానికి వచ్చాము అని తమ రాకలోని ఆంతర్యాన్ని ఈ పాశురంలో గోపికలు శ్రీ కృష్ణునికి వివరిస్తున్నారు.

- ఎస్. శ్రీప్రియ

కాసుకో సుడోకు

1		6		5	9			
	2	8				1		
9	5	3		2				
2		4			6			3
5	3	1		4		2	8	6
6			3			5		4
				7		9	3	1
		5				4	2	
				9		8		5

నిన్నటి జవాబు

5	1	9	3	6	8	7	2	4
4	8	2	1	9	7	3	6	5
3	6	7	5	4	2	1	9	8
2	7	5	9	8	6	4	3	1
6	3	1	4	7	5	2	8	9
8	9	4	2	3	1	5	6	7
1	2	6	7	5	9	8	4	3
9	5	3	8	1	4	6	7	2
7	4	8	6	2	3	9	1	5

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (అడ్డంగా,నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరం లోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

ఆలోచించింది... ఆవిష్కరించింది!



ఆమె వయసుకు చిన్నదే కాని, విజ్ఞతలో... విజ్ఞానంలో చాలా పరిణతి సాధించింది. పండ్లు, కూరగాయలతో పరిశోధనలు చేసి ఫలితాలు సాధిస్తోంది. తన మేటి ఆలోచనలతో హృదయ సంబంధిత వ్యాధిగ్రస్తులకు భరోసాను నింపింది. కూరగాయలు, పండ్లు నెల రోజులపాటు తాజాగా ఉండే కవచాన్ని తయారు చేసింది. శస్త్రచికిత్సల అనంతరం ఇన్ఫెక్షన్‌లను నివారించేందుకు, నొప్పిని తగ్గించేందుకు ప్యాచ్‌లను తయారు చేసింది. ఆ అత్యుత్తమ పరిశోధనాత్మక ఆలోచనకు ప్రతిష్టాత్మక గాంధీయన్ యంగ్ టెక్నోలాజికల్ ఇన్నోవేషన్ అవార్డును అందుకుంది. అమెరికాలో జరిగిన సెమినార్‌లో నొప్పిని తగ్గించే ప్యాచ్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి ప్రశంసలు అందుకుంది.

వరంగల్‌లోని కొత్తవాడకు చెందిన ఆడెపు సదానందం, స్వప్న దంపతుల పెద్ద కుతురు శివకళ్యాణి. వీరిది చేనేత కుటుంబం. ఆ వృత్తిమీద వచ్చే అరకొర సంపాదనే వారికి జీవనాధారం. తమ పరిస్థితి బాగుపడాలంటే చదువుతోనే ఎదగాలనుకుంది శివకల్యాణి. మొదటి నుంచి చదువులో ప్రతిభను చూపించేది. డాక్టర్ కావాలన్న తన లక్ష్యాన్ని అందుకోవడానికి కొద్దిలో అవకాశం చేజారడంతో బీఫార్మసీలో చేరింది. పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో బీఫార్మసీ, తర్వాత అహ్మదాబాద్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మా ఎడ్యుకేషన్ రీసెర్చ్‌లో ఎమ్ ఫార్మసీ పూర్తి చేసింది. ప్రస్తుతం ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్‌లో పీహెచ్‌డీ చేస్తోంది.

హృదయ సంబంధిత వ్యాధిగ్రస్తులకు భరోసా

గుండె రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోతే రక్త ప్రసరణ అగిపోయి గుండె జబ్బులకు కారణమవుతుంటుంది. ఈ పరిస్థితిని చక్కదిద్దడానికి శస్త్రచికిత్స ద్వారా స్టెంట్‌లు వేస్తారు. వీటి ఖరీదు సుమారు రూ 30 వేల నుంచి రూ లక్ష వరకు ఉంటుంది. ఇంత ఖరీదైన వైద్యం చేయించినా రోగి బతుకుతాడనే నమ్మకం ఉండదు. కొన్నిసార్లు శస్త్ర చికిత్స ఫెయిల్ అయితే, మరి కొన్ని సార్లు స్టెంట్లు వేసిన చోట రక్తం గడ్డకట్టి కొత్త ప్రమాదాలు ముంచుకొచ్చి ఊహించని మరణాలు సంభవిస్తుంటాయి. దీనికి విరుగుడుగా కూరగాయల మొక్కల నుంచి తయారు చేసిన ఒక ఔషధాన్ని వాడొచ్చని నిరూపించింది శివకళ్యాణి.

పెయిన్‌కు ప్యాచ్ మందు

యాంటి బయోటిక్స్ వాడటం వలన శరీరంలోని వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోతుంది. అలాగే నొప్పుల నివారణ మందులను అధికంగా వాడితే జీర్ణశాయం, మూత్రపిండాలు, ఇతర అవయవాలపై ప్రభావం చూపుతుంది. ప్రస్తుతం వినియోగిస్తున్న ఔషధంలో వెయ్యవ వంతుతోనే వ్యాధి నయం అయ్యే పద్ధతిని అందుబాటులోకి తెచ్చింది. శరీరంపై అతికించుకునే విధంగా ట్రాన్స్ నిర్మల్ ప్యాచ్‌ను తయారు చేసింది. ఈ ప్యాచ్‌కు సూక్ష్మమైన రంధ్రాలుండటం వల్ల చర్మం ద్వారా తక్కువ మోతాదులో ఎక్కువ గంటల సమయం ఔషధం శరీరంలో కలుస్తుంది. ఈ పరిశోధన ఫలితాలు ఇప్పటికే అప్లయిడ్ సర్ఫేస్ సైన్స్ జర్నల్‌లో ప్రచురితమయ్యాయి.

ఫ్రిజ్ లేకుండానే పండ్లు, కూరగాయల నిల్వ

పండ్లు, కూరగాయలను ఫ్రిజ్‌లో లేకుండానే నెల రోజుల పాటు నిల్వ ఉండే విధంగా ఒక విధమైన పొరను తయారు చేసింది శివకల్యాణి. నిమ్మజాతులతో పాటు, ద్రాక్ష పండ్ల రసాలను 14 రోజుల పాటు ప్రత్యేక యంత్రాల్లో నిల్వ ఉంచితే బ్యాక్టీరియల్ నానో సెల్యులోస్ ఫైబర్ ఏర్పడుతుంది. శుద్ది చేసిన అనంతరం దానికి వెండి ద్రావణం కలుపుతారు. ఈ ఫైబర్‌లో మూడు నుంచి ఐదు నానో మీటర్ల అతిసూక్ష్మ రంధాలలో ద్రావణ రూపంలో ఉన్న వెండిరేణువులు అతుక్కుపోతాయి. సూక్ష్మ వెండి రేణువులకు బ్యాక్టీరియాను చంపే శక్తి ఉంటుంది. ఇలా రూపొందించిన పొరను చిన్న చిన్న ముక్కలుగా కత్తిరించి పండ్లు, కూరగాయలపై అతికిస్తే దాదాపు 30 రోజుల పాటు నిల్వ ఉంటాయి. ఇదే పొరను శస్త్ర చికిత్సల అనంతరం వచ్చే ఇన్ఫెక్షన్‌నూ నివారించేందుకు ఉపయోగించవచ్చు. బ్యాండేజీలో ఈ ఉత్పత్తిని ఉంచి కట్టుకడితే గాయంపై ఉన్న బ్యాక్టీరియా నశించడంతో పాటు గాయం నిరంతరం పొడిగా ఉంటుంది.



అమ్మానాన్నల ప్రోత్సాహంతో....

నేను ఇవ్వాళ ఈ స్థాయికి వచ్చానంటే అమ్మానాన్నల ప్రోత్సాహమే కారణం. మా అమ్మానాన్నలు రోజుకు 12 గంటల పాటు కష్టపడి చేనేత పని చేస్తున్నారు. మరిన్ని పరిశోధనలు చేసి పేద ప్రజలకు అందుబాటులో ఉండే విధమైనవి కనుక్కొంటాను. నా పరిశోధనలకు మా ప్రొఫెసర్‌లు, అసిస్టెంట్ ప్రొఫెసర్‌లు ఎంతగానో సహకరిస్తున్నారు.

- శివకళ్యాణి



సాయం చేస్తే... సార్థకం చేస్తుంది

నేను కష్టపడి సంపాదించిన ప్రతి పైసాకూ మా పిల్లలు తగిన గుర్తింపును ఇచ్చారు. పేదకుటుంబమైనా, మా పిల్లల చదువు కోసం వెనుకడుగు వేయలేదు. నేను ఎంత కష్టమైనా పడి పిల్లలను చదివిస్తున్నాను. చేనేత వర్గానికి చెందిన వాళ్ళం మేము. నా కూతురు చేసే పరిశోధనలపైన రాష్ట్రప్రభుత్వం, ఇతర పెద్దలు దృష్టి పెట్టి సహాయం చేస్తే ప్రజలకు ఉపయోగపడే వాటిని నా కూతురు కనుక్కొని చవకగా అందజేస్తది.

యంగ్ టెక్నోలాజికల్ అవార్డు

యువతలో సరికొత్త ఆలోచనలను ప్రోత్సహించి వాటికి ప్రాధాన్యం కల్పించి ప్రజల్లోకి తీసుకువెళ్ళడానికి కేంద్ర ప్రభుత్వం గాంధీయన్ నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఏర్పాటు చేసింది. దీనికి దేశ వ్యాప్తంగా దరఖాస్తులొస్తాయి. వచ్చిన ప్రతి ఆలోచనలను దేశంలోని అన్ని ఐఐటీలు, పరిశోధన కేంద్రాలు, ప్రముఖ శాస్త్రవేత్తలకు పంపిస్తారు. వాటిపై అధ్యయనం చేసి ఆచరణ సాధ్యమైన ఉత్తమాలోచనలను అవార్డులకు సిఫార్సు చేస్తారు. తెలంగాణ రాష్ట్రం నుంచి శివకళ్యాణి ఈ అవార్డును అందుకుంది. అమెరికాలోని బోస్టన్ సిటీలో హైన్స్ కన్వెన్షన్ సెంటర్‌లో మెటీరియల్ రిసెర్చ్ సొసైటీ ఆర్గనైజేషన్(ఎంఆర్ఎస్) ఆధ్వర్యంలో ఇటీవల టూడీ నానో మెటీరియల్స్ ఇన్ హెల్త్ కేర్ సదస్సులు జరిగాయి. ఈ సదస్సుకు ప్రపంచంలోని అన్ని దేశాల నుంచి పరిశోధకులు విచ్చేశారు. వారిలో భారతదేశం నుంచి హాజరైన ఆరుగురిలో శివకల్యాణి ఒకరు. నొప్పిని తగ్గించే ప్యాచ్‌పై ఆమె ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చింది అందరినీ ఆకట్టుకుంది.

- గజవెల్లి షణ్ముఖరాజు, సాక్షి, వరంగల్‌రూరల్
ఫోటోలు: పెద్దపల్లి వరప్రసాద్, వరంగల్ రూరల్

హలో గూగూ...



ఇటలీకి చెందిన బెన్ యాక్టిస్ అనే అతను ఎక్కువగా సిస్టమ్‌తో గడుపుతుండేసరికి అతని బామ్మ అతన్ని 'ఏముంటుంది అందులో' అని విసుక్కునేది. దాంతో బెన్ ఆ ఎనభై ఐదేళ్ల బామ్మగారికి సిస్టమ్ ఎలా పని చేస్తుందో చూపించాలనుకున్నాడు. ఆమెను దగ్గర కూర్చోబెట్టుకుని గూగుల్ ఇటీవలే ప్రవేశపెట్టిన స్మార్ట్ స్పీకర్స్ సహకారంతో బామ్మగారిని 'నువ్వు దానిని కొన్ని ప్రశ్నలు అడుగు, అది సమాధానం చెబుతుంది' అని వాతావరణానికి సంబంధించినవి, ఇంకా కొన్ని జనరల్ ప్రశ్నలు కూడా అడిగించాడు. అపనమ్మకంగానే బామ్మగారు దాన్ని ప్రశ్నలడిగింది. అడిగిన వాటన్నిటికీ అటువైపు నుంచి ఠపీమని సమాధానాలు వస్తుండేసరికి ముందు ఉలిక్కిపడింది బామ్మ. గూగుల్ అని పలకడం కూడా సరిగా రాని బామ్మ, గూ గూ అని మాట్లాడింది దానితో. అది సమాధానాలు ఇవ్వడం చూసి ముచ్చట పడిపోయింది. బామ్మగారి ఆసక్తిని గమనించిన మనవడు ఆమెకు క్రిస్మస్ కానుకగా గూగుల్ హోమ్ కొనిపెట్టి మురిసిపోయాడు. ఈ బామ్మా మనవళ్ల వీడియోను చూసిన వాళ్లంతా కూడా ముచ్చటపడిపోయారు.

ఈ కవలలకు ఏడాది తేడా!



సాధారణంగా కవల పిల్లలంటే పావుగంటో, అరగంటో మహా అయితే గంటో మాత్రమే వ్యత్యాసం ఉంటుంది. కానీ, వీరిద్దరిలో ఒకరు 2017లో పుడితే, మరొకరు 2018లో పుట్టారు. అయినా, వీరిద్దరూ కవలలే అయ్యారు మరి. అదెలా గంటారా? ఒకరు 2017 డిసెంబర్ 31 రాత్రి 11 గంటల యాభై ఎనిమిది నిమిషాలకు పుడితే, మరొకరు 2018 జనవరి 1 న 12 గంటల పదహారు నిమిషాలకు పుట్టారు. దాంతో వారిద్దరికీ ఇచ్చిన బర్త్ సర్టిఫికెట్‌లలో సంవత్సరం తేడా వచ్చేసింది. అయినా కానీ వారిద్దరూ కవలలే... అందులో కాదనడానికి ఏం లేదు. తల్లిదండ్రులు వీరిని చూసి మురిసిపోతున్నారు. శాండియాగోకు చెందిన మేరియాకి మొదటి బాబు జో ఆక్విన్ జూనియర్ పుట్టిన కొద్దిసేపటికి చెల్లెలు ఐతనా జీసస్ పుట్టింది. ఈ కొద్దిసేపటిలోనే క్యాలెండర్ మారిపోవడంతో అమ్మ మురిసిపోతూ, ఫేస్‌బుక్‌లో వారిద్దరి ఫొటోలు షేర్ చేసింది. అది కాస్తా వైరల్ అయింది.

లైఫ్‌స్టైల్ కౌన్సెలింగ్

మీ సమస్య బ్లాక్‌బెర్రీ సిండ్రోమ్ కావచ్చు!

నేను స్మార్ట్‌ఫోన్‌ను చాలా ఎక్కువగా ఉపయోగిస్తున్నాను. ఇటీవల నా బొటనవేలు చాలా నొప్పిగా అనిపిస్తోంది. తగ్గడానికి మార్గాలు చెప్పండి.

- సీవీఎస్ కుమార్, విజయవాడ

మీరు చెప్పిన లక్షణాలను బట్టి చూస్తే మీరు బ్లాక్‌బెర్రీ థంబ్ లేదా గేమర్స్ థంబ్ అనే కండిషన్‌తో బాధపడుతున్నట్లు అనిపిస్తోంది. దీన్నే వైద్యపరిభాషలో డీ-క్వెర్‌వెయిన్ సిండ్రోమ్ అంటారు. మనం మన స్మార్ట్ ఫోన్‌ను ఉపయోగించే సమయంలో బొటనవేలిని మాటిమాటికీ ఉపయోగిస్తుంటాం. దాంతో బొటనవేలి వెనకభాగంలో ఉన్న టెండన్ ఇన్‌ఫ్లమేషన్‌కు గురై వాపు వస్తుంది. మళ్లీ అదేపనిగా దాన్ని ఉపయోగించడం వల్ల ఆ గాయం మానక మళ్లీ మళ్లీ గాయం తిరగబెడుతుంది. ఫలితంగా ఈ సమస్య వస్తుంది. ఇలాంటివాళ్లు కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం మేలు. అవి...

- టైపింగ్ లేదా టెక్స్ మెటీరియల్ పంపడం కోసం ఒక బొటన వేలినే కాకుండా ఇతర వేళ్లను కూడా మార్చి మార్చి ఉపయోగిస్తూ బొటనవేలిపై పడే భారాన్ని తగ్గించడం.
- మణికట్టును చాలా రిలాక్స్‌గా ఉంచి వీలైనంత వరకు మణికట్టుపై భారం పడకుండా చూడటం.



- ఫోన్‌ను శరీరానికి ఏదో ఒక వైపున ఉంచకుండా మధ్యన ఉంచడం. దీని వల్ల శరీరం అసహజ భంగిమలో ఒంగకుండా బ్యాలెన్స్‌తో ఉంటుంది.
- ఫోన్ ఉపయోగించే సమయాన్ని సాధ్యమైనంతగా తగ్గించడం.
- పొడవు పొడవు వాక్యాలు కాకుండా అర్థమయ్యేరీతిలో షార్ట్‌కట్స్ వాడుతూ బొటనవేలి ఉపయోగాన్ని తగ్గించడం. దీనివల్ల మీ బొటనవేలు, ఇతర వేళ్లు, మణికట్టుపై భారం తగ్గుతుంది.
- 'ఐ యామ్ ఇన్ మీటింగ్' లాంటి కొన్ని రెడీమేడ్ వాక్యాలు ఉంటాయి. వాటి సహాయం తీసుకుంటే టైపింగ్ బాధ తగ్గడంతో పాటు, సమయమూ ఆదా అవుతుంది.
- ఎవరిపేరునైనా కనుగొనాలంటే పూర్తిగా స్క్రీన్ స్క్రోల్ చేస్తుండే బదులు షార్ట్‌కట్స్ ఉపయోగించడం ద్వారా సమయాన్నీ, బొటనవేలి ఉపయోగాన్నీ తగ్గించవచ్చు.
- అదేపనిగా ఫోన్ ఉపయోగించేవారు... ప్రతి 15 నిమిషాల్లో కనీసం 2–3 నిమిషాల పాటు మీ బొటనవేలికి విశ్రాంతినివ్వాలి. అప్పటికీ తగ్గకపోతే డాక్టర్‌ను సంప్రదించండి.

తీవ్రమైన అలసట ఒళ్లునొప్పులు... నివారణ ఎలా?

నా వయసు 28 ఏళ్లు. నాకు చాలా ఎక్కువగా డబుల్‌షిఫ్ట్ పనిచేయాల్సిన అవసరం వస్తుంటుంది. ఇటీవల నాకు ఒళ్లు నొప్పులు వస్తున్నాయి. దయచేసి పరిష్కారం చెప్పండి.

- సతీష్‌చంద్ర, హైదరాబాద్

మీలా డబుల్ షిఫ్ట్ పనిచేసేవారిలో అలసటతోపాటు, తీవ్రమైన ఒత్తిడికి లోనైనట్లు అనిపించడం సాధారణం. కండరాల నొప్పులు, నడుమునొప్పితో పాటు చర్మ సమస్యలు, శ్వాసకోశ ఇబ్బందులు, ఇతర వృత్తిసంబంధ సమస్యలు సైతం రావచ్చు. అలాంటి వాటిని నివారించేందుకు ఈకింది సూచనలు పాటించడం మేలు చేస్తుంది.

- పొగతాగే అలవాటు ఉంటే వెంటనే మానేయండి. సిగరెట్ పొగలో కార్బన్‌మోనాక్సైడ్ ఎక్కువగా ఉంటుంది. అది రక్తకణాల్లోని ఆక్సిజన్‌ను తీసుకెళ్లే సామర్థ్యాన్ని తగ్గించి, వెంటనే అలసిపోయేలా చేస్తుంది.
- చాలాసేపు కూర్చొని పనిచేసేవారైతే, శరీరానికి కదలికలు ఉండేలా తప్పనిసరిగా వ్యాయామం చేయండి. అదేపనిగా కూర్చోవడం వల్ల కూడా అలసిపోతారు.



- మీ ఉద్యోగంలో ఏదైనా సమస్యలు, మీరు లక్ష్యాలను అధిగమించాల్సిన (టార్గెట్స్ రీచ్ కావాల్సిన) వృత్తిలో ఉంటే తీవ్రమైన అలసటకు లోను కావడం చాలా సాధారణం.
- కంటి నిండా నిద్ర అవసరం. కనీసం రోజూ ఎనిమిదిగంటల పాటు నిద్రపోవాలి.
- కాఫీలు ఎక్కువగా తాగకండి. కెఫిన్ ఉండే ద్రవపదార్థాలను తీసుకునే అలవాటు ఉంటే, రోజూ రెండు కప్పులకు మించి వద్దు. రాత్రి డ్యూటీ ముగించుకొని ఇంటికివెళ్లే సమయంలో కాఫీ అస్సలు తాగవద్దు.
- రిలాక్సేషన్ టెక్నిక్స్ పాటించండి. ప్రతి రోజూ ప్రాణాయామం, యోగా, ధ్యానం వంటివి చేస్తూ ఒత్తిడిని అధిగమించండి.
- భోజనవేళలను కచ్చితంగా పాటించండి. భోజనం ఎగొట్టి పనిచేయకండి. ఇలా చేస్తే రక్తంలో చక్కెరపాళ్లు తగ్గిపోయి త్వరగా, తేలిగ్గా అలసిపోతారు.
- ఎక్కువగా నీళ్లు తాగండి. దీనివల్ల మీరు డీ-హైడ్రేషన్‌కు లోనుకారు. ఫలితంగా అలసిపోకుండా పనిచేయగలుగుతారు.

ఈ సూచనలు పాటించాక కూడా మీరు ఇంకా అలసటతోనూ, నడుంనొప్పితో బాధ పడుతుంటే డాక్టర్‌ను సంప్రదించండి.

ఫ్యామిలీ డాక్టర్

వ్యాయామంతో మంచి నిద్రపడుతుందా?

నేను కూర్చొని చేసే వృత్తిలో ఉన్నాను. రాత్రిపూట సరిగా నిద్రపట్టడం లేదు. ఒళ్లు అలిసేలా వ్యాయామం చేస్తే బాగా నిద్రపడుతుందని ఫ్రెండ్స్ చెబుతున్నారు. అయితే వ్యాయామం చేసేవాళ్లకు అంతగా నిద్రపట్టదని మరికొందరు చెబుతున్నారు. ఇందులో ఏది వాస్తవం

-సుధాకర్‌రావు, వైజాగ్



మీరు చెప్పిన రెండు అంశాలూ నిజమే. నిద్రకు ఉపక్రమించబోయే మూడు గంటల ముందుగా వ్యాయామం అంత సరి కాదు. అలా చేస్తే నిద్రపట్టడం కష్టమే. అయితే రోజూ ఉదయంగానీ లేదా ఎక్సర్‌సైజ్‌కూ, నిద్రకూ చాలా వ్యవధి ఉండేలా గానీ వ్యాయామం చేస్తే మంచి నిద్ర పడుతుంది. ఒళ్లు అలిసేలా చేసే వ్యాయామంతో ఒళ్లెరగని నిద్రపడుతుంది. ఉదయం వేళ పగటి వెలుగు వచ్చాక చేస్తే మరింత ప్రభావపూర్వకంగా ఉంటుంది. మీరు ఉదయం వేళలో వ్యాయామం చేయలేకపోతే అది సాయంత్రం వేళ అయితే మంచిది. మీ రోజువారీ పనుల వల్ల అప్పటికి మీ శరీర ఉష్ణోగ్రత కూడా కాస్త పెరిగి ఉంటుంది. ఇక నిద్రవేళకు మన శరీర ఉష్ణోగ్రత కాస్త తగ్గుతుంటుంది. కానీ వ్యాయామంతో మళ్లీ శరీరాన్ని ఉత్తేజపరచడం జరుగుతుంది. ఇక కార్డియోవాస్క్యులార్ వ్యాయామాల వల్ల గుండె స్పందనల వేగం, రేటు పెరుగుతాయి. శరీర ఉష్ణోగ్రత కూడా పెరుగుతుంది. వీటన్నింటి ఉమ్మడి ప్రభావాల వల్ల నిద్ర తగ్గుతుంది. అంతేకాదు... వ్యాయామం ముగిసిన 20 నిమిషాల తర్వాత గానీ గుండె కండరాల రక్తం పంపింగ్ ప్రక్రియ సాధారణ స్థితికి రాదు. అందుకే వ్యాయామానికీ, నిద్రకూ మధ్య వ్యవధి ఉండేలా చూసుకోవాలన్న మాట. ఇక స్ట్రెచింగ్ వ్యాయామాలు, బలాన్ని పెంచుకునే స్ట్రెంగ్త్ ట్రెయినింగ్ తరహా వ్యాయామాలూ శరీరానికి మేలు చేసినా... అవేవీ కార్డియోవాస్క్యులార్ వ్యాయామాలకు సాటిరావు. దీర్ఘకాలిక నిద్రలేమికి వ్యాయామం విరుగుడు. అందుకే మరీ తీవ్రంగా లేదా మరీ తేలికగా కాకుండా... మాడరేట్ ఎక్సర్‌సైజ్ చేయండి. వాకింగ్, జాగింగ్, జంపింగ్, స్విమ్మింగ్, టెన్నిస్ ఆడటం, డాన్స్ చేయడం లాంటి ఏ ప్రక్రియ అయినా వ్యాయామానికి మంచిదే. వ్యాయామాలు మొదలుపెట్టే ముందు ఒకసారి డాక్టర్‌ను సంప్రదించి, మీకు తగిన వ్యాయామాలు సూచించమని అడగడం మేలు.



డాక్టర్ సుధీంద్ర ఊటూరి
లైఫ్‌స్టైల్ స్పెషలిస్ట్, కిమ్స్ హాస్పిటల్స్, సికింద్రాబాద్

సినిమా
సాక్షి ఫ్యామిలీ
వైఎస్‌ఆర్ జిల్లా
శుక్రవారం
5-1-2018

పరి పరిశోధన

బోడిగుండుపై వెంట్రుకలు మొలుస్తాయి!



బట్టతలతో చిక్కేమీ ఉండదుగానీ... చుట్టుపక్కల వాళ్లు ఏమనుకుంటారో అన్న బెంగే ఎక్కువ. అందుకే బట్టతలకు చికిత్స అంటే చాలు.. చాలామంది వేలకువేలు పోసి నూనెలు కొంటూంటారు. కష్టమైనా.. నొప్పి ఎక్కువ ఉన్నా... హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌కూ సిద్ధమవుతూంటారు. ఇకపై ఈ బాదరబందీలేవీ వద్దంటున్నారు ఇండియానా యూనివర్సిటీకి చెందిన శాస్త్రవేత్తలు. శరీరంలో... ఏ కణంగానైనా మారగల సామర్థ్యమున్న మూలకణాలతో తాము పరిశోధనశాలలో వెంట్రుకలతో కూడిన ఎలుక చర్మాన్ని సృష్టించగలిగామని వారు ప్రకటించారు. మూలకణాలతో ఇది సాధ్యమేనని చాలాకాలంగా అనుకుంటున్నప్పటికీ వాస్తవంగా చేసి చూపింది మాత్రం వీరే. ప్రొఫెసర్ కార్ల్ కోహ్లెర్ నేతృత్వంలో జరిగిన ఈ పరిశోధనల లక్ష్యం బధిరత్వానికి చికిత్స కనుక్కోవడం అయినప్పటికీ ఈ క్రమంలో మూలకణాలు చర్మం తాలూకూ కణాలను కూడా ఉత్పత్తి చేస్తున్నట్లు గుర్తించడంతో బట్టతల సమస్యకు పరిష్కారం దొరికింది. ప్రత్యేకమైన మూలకణాల సాయంతో అభివృద్ధి చేసిన ఒకే ఒక్క చర్మపు మొగ్గ (ఇంగ్లీషులో బడ్ అంటారు) అటు చర్మపు పైపొరతో పాటు లోపలి పొర అయిన డెర్మిస్‌ను కూడా సృష్టించగలదని, ఫలితంగా ఎలుకల శరీరంపై జరిగినట్లే వెంట్రుకలు మొలుస్తున్నట్లు వీరు గుర్తించారు. వేర్వేరు రకాల చర్మ కణ కుదుళ్లు (ఫోలికల్స్) తయారవుతూండటం ఇంకో విశేషం. మొత్తం మీద ఈ పద్ధతి బట్టతలకు మాత్రమే కాకుండా.. సూక్ష్మరూపంలో ఉండే అవయవాలను తయారు చేసేందుకూ ఉపయోగించవచ్చునని కోహ్లెర్ వివరించారు.

* * *

జాబిల్లిపై చైనా మొక్కల పెంపకం...


ఇంకొన్నేళ్ల తరువాతైనా మనిషి ఇతర గ్రహాలపైకి విస్తరించక తప్పదని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారా? అంగారకుడిపైకి ఇంకో ఐదేళ్లలో మనుషుల్ని పంపేస్తానని ఇలాన్ మస్క్ లాంటి వారు ప్రతిపాదిస్తున్నారా? తామేం తక్కువ అనుకున్నారో ఏమోగానీ... చైనా ఈ దిశగా ఒక అడుగు ముందుకేసింది. సుదూర గ్రహాలను చేరే ముందుగానే.. జాబిల్లిపై మొక్కలు పెంచాలని నిర్ణయించుకుంది. ఈ ఏడాది మన పొరుగుదేశం ప్రయోగించే ఛాంగీ –4 ప్రయోగం సక్సెస్ అయితే జాబిల్లిపై మనకు కనిపించని వైపున మొక్కలు పెంచడం మొదలవుతుందని అంచనా. జూన్‌లో జాబిల్లికి దాదాపు 60 వేల కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలోకి ఓ ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టడం ద్వారా ఈ కార్యక్రమం మొదలు కానుంది. ఆ తరువాత రెండో దశలో జాబిల్లి పైకి ఓ రోవర్, ల్యాండర్‌లను ప్రయోగిస్తారు. ఇందులోనే కాయగూరల విత్తనాలు, పట్టుపురుగు గుడ్లు ఉంటాయి. పట్టుపురుగు గుడ్లు పొదిగి పురుగులు బయటకొస్తే అవి కాస్తా మొక్కలు పెరిగేందుకు అవసరమైన కార్బన్ డయాక్సైడ్‌ను ఇస్తాయి. అలాగే విత్తనాలు మొక్కలుగా మారుతూ ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయి. ఈ రెండు ప్రక్రియల ద్వారా జాబిల్లిపై చిన్న ప్రాంతంలో ప్రత్యేకమైన వాతావరణాన్ని సిద్ధం చేయవచ్చునన్నది చైనీయుల అంచనా. జాబిల్లి రెండో వైపున ఉండే అతిపెద్ద బిలం వద్ద ఈ ప్రయోగం జరిగే అవకాశముంది.



* * *

కృత్రిమ గర్భధారణ విజయవంతానికి కొత్త మార్గం

కృత్రిమ గర్భధారణ పద్ధతులను మరింత ఎక్కువ విజయవంతం చేసేందుకు స్టాన్‌ఫర్డ్, వోర్‌చెస్టర్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు సరికొత్త పద్ధతిని ఆవిష్కరించారు. చురుకుగా, వేగంగా కదిలే శుక్రకణాలను వేరు చేసేందుకు ఓ పరికరాన్ని తయారుచేశారు. దీని పేరు స్పార్టాన్. ఊహూ.. గ్రీకు పురాణాల్లోని వ్యక్తి పేరు కాదు. 'సింపుల్ పీరియాడిక్ అరే ఫర్ ట్రాపింగ్ అండ్ ఐసోలేషన్'కు సంక్షిప్త నామం ఇది. ఇందులో ఉన్నట్టుగానే ఈ పరికరం వీర్యకణాల్లో చురుకుగా ఉన్న వాటిని గుర్తించి వేరు చేస్తుందన్నమాట. సంప్రదాయ పద్ధతుల్లో వేగవంతమైన శుక్రకణాలను గుర్తించేందుకు కొన్ని పద్ధతులు ఉన్నప్పటికీ స్పార్టాన్... వేగంతోపాటు ఆరోగ్యవంతమైన వాటినీ గుర్తించగలదు. అంతేకాకుండా డీఎన్‌ఏ సమగ్రత ఉన్న వాటిని కూడా ఈ పద్ధతి ద్వారా ఒక దగ్గరకు చేర్చవచ్చునని, తద్వారా కృత్రిమ గర్భధారణ పద్ధతులతో గర్భం దాల్చే అవకాశాలతోపాటు మరింత ఆరోగ్యవంతమైన బిడ్డలు పుట్టేందుకు అవకాశాలు ఎక్కువవుతాయని శాస్త్రవేత్తల అంచనా. సంప్రదాయ పద్ధతుల ద్వారా కణాలకు జరిగే హానిని కూడా స్పార్టాన్ అడ్డుకుంటుంది. తక్కువ ప్రయత్నాలతోనే గర్భం ధరించేందుకు ఈ పరికరం ఎంతో ఉపయోగపడతుందని, తద్వారా నిస్సంతులకు ఖర్చు కూడా తక్కువవుతుందని ఈ పరిశోధనల్లో పాల్గొన్న శాస్త్రవేత్త ఒకరు తెలిపారు.





మోహన్‌బాబు

అవ్రామ్ భక్త మంచు... గ్రాండ్ సన్నాఫ్ భక్తవత్సలం నాయుడు

భక్తవత్సలం నాయుడు ఎవరో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. 'మంచు మోహన్‌బాబు'. ఈ విలక్షణ నటుణ్ణి ఆయన సన్నిహితులు 'భక్తా' అని పిలుస్తుంటారు. స్క్రీన్ నేమ్ ఎంత కలిసొచ్చినా ఒరిజినల్ నేమ్ అంటే ఓ స్పెషల్ మమకారం ఉంటుంది కదా. అందుకే మనవడికి తన పేరు వచ్చేలా పేరు పెట్టారు మోహన్‌బాబు. విష్ణు భార్య విరానిక ఇటీవల ఒక బాబుకి జన్మనిచ్చిన విషయం తెలిసిందే. ఈ బేబీ బాయ్‌కి 'అవ్రామ్ భక్త మంచు' అని పేరు పెట్టినట్లు గురువారం విష్ణు సోషల్ మీడియా ద్వారా పేర్కొన్నారు. విష్ణుకి ఆల్రెడీ ఇద్దరు కుమార్తెలు ఉన్న విషయం తెలిసిందే. అప్పుడే తమ్ముణ్ణి ఏమని పిలవాలో ఈ చిన్నారులు డిసైడ్ అయ్యారట. ''అరియానా 'బేబీ లయన్' అని పిలుస్తుంది. వివియానా 'బేబీ టెడ్డీబేర్' అని పిలుస్తుంది. మేమంతా అవ్రామ్ భక్త మంచు అని పిలుస్తున్నాం. అవ్రామ్ అంటే.. వన్ హూ కెనాట్ స్టాప్ అని అర్థం'' అని విష్ణు అన్నారు. ''నా బిడ్డలు పుట్టినప్పుడు... త్రీ షిఫ్ట్స్‌లో షూటింగ్ చేస్తూ బిజీగా ఉన్నందున వారికి సమయం కేటాయించలేకపోయాను. కానీ ఇప్పుడు నా మనవడు పుట్టగానే త్రీ షిఫ్ట్స్ వాడితోనే గడుపుతున్నాను '' అని మోహన్‌బాబు పేర్కొన్నారు. ఈ కుటుంబానికి సంక్రాంతి ముందే వచ్చేసింది.

2018 బన్నీ ఇయర్... నో డౌట్

"అల్లు అర్జున్ ఒక ప్యాన్ ఇండియా స్టార్. 'నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా' చిత్రం కోసం చాలా కష్టపడ్డాడు. తెలుగు సినిమా ఖ్యాతిని పెంచడానికి బన్నీ చాలా ట్రై చేస్తుంటాడు. సినిమా సినిమాకి తన హార్డ్ వర్క్ పెంచుతూ పైకెదిగే హీరో ఆమిర్ ఖాన్. ఆయన తర్వాత అలా చేసేది అల్లు అర్జునే అని నా నమ్మకం" అని నిర్మాత లగడపాటి శ్రీధర్ అన్నారు. అల్లు అర్జున్, అనూ ఇమ్మాన్యుయేల్ జంటగా వక్కంతం వంశీ దర్శకత్వంలో నాగబాబు సమర్పణలో శిరీషా శ్రీధర్ నిర్మిస్తోన్న చిత్రం 'నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా'. ఇటీవల విడుదల చేసిన ఈ సినిమా ఫస్ట్ ఇంపాక్ట్‌కి మంచి స్పందన రావడంతో నిర్మాత శ్రీధర్ విలేకరులతో మాట్లాడారు.

- 'రేసుగుర్రం, టెంపర్, కిక్' వంటి మూడు బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్లకు కథ అందించిన తర్వాత వంశీ స్వీయ కథతో దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిది. ఆ మూడు సినిమాల్లోని పవర్ ఈ ఒక్క సినిమాలో ఉంటుంది.
- ఈ చిత్రంలో కేవలం దేశభక్తి మాత్రమే కాదు. రొమాన్స్, ఫ్యామిలీ ఎలిమెంట్స్, సొసైటీ అనే అంశాలు కూడా ఉంటాయి. తప్పకుండా ప్రేక్షకుల్ని అలరిస్తుంది. తెలుగు సినిమా కీర్తిని 'బాహుబలి' ఎంతవరకు తీసుకెళ్లిందో మా చిత్రం కూడా అలానే తీసుకెళుతుంది. ఈ సంవత్సరం బిగ్గెస్ట్ హిట్‌గా నిలుస్తుంది. 2018 బన్నీ ఇయర్ అన్నది నా నమ్మకం. అందులో నాకే మాత్రం సందేహం లేదు.
- బన్నీ అంటే ప్రేక్షకులకి ఎంత ప్రేమో విన్నాను. మా ఫస్ట్ ఇంపాక్ట్‌కు వచ్చిన స్పందనతో అది ఎలా ఉంటుందో చూశా. 29 గంటల్లో కోటి మందికి పైగా ఇంపాక్ట్‌ను వీక్షించారు. వారికి కృతజ్ఞతలు.
- ఇదొక యూనివర్సల్ సబ్జెక్ట్. మిగతా భాషల్లో డబ్ చేసి రిలీజ్ చేద్దామనుకున్నాం. బన్నీ త్వరలో తమిళంలో పరిచయం కానున్నారు. ఆ ఎంట్రీ డైరెక్ట్ తమిళ్ సినిమాతోనే ఉంటే బాగుంటుందని 'నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా'ని డబ్ చేయలేదు.
- షూటింగ్ 70 శాతం అయింది. మరో 40 రోజుల్లో పూర్తవుతుంది. మార్చికల్లా ఫస్ట్ కాపీ చేతికొస్తుంది. వేసవికి కచ్చితంగా వస్తున్నాం. ఏప్రిల్ 27న తప్పకుండా సినిమా రిలీజ్ చేస్తాం.



లగడపాటి శ్రీధర్

డబుల్ ధమాకా



బడిలో గుడిలో.. మడిలో నీ తలపే శశివదన.. అంటూ 'డీజే' సినిమాలో అగ్రహారం కుర్రాడు అల్లు అర్జున్నే కాకుండా తెలుగు రాష్ట్రాల అబ్బాయిలందరితో తన నామ జపం చేయించారు పూజా హెగ్డే. ఆ మాటకొస్తే 'ముకుందా'లో 'గోపికమ్మా.. చాలునులేమ్మా..' అంటూ కుర్రకారు గుండెలకు గేలం వేశారు. ప్రతి సినిమాకీ అభినయంతో పాటు గ్లామర్‌తో మంచి మార్కులు కొట్టేస్తున్నారు. ఇప్పుడు వరుసగా ఆఫర్లూ కొట్టేస్తున్నారు ఈ భామ. ప్రస్తుతం బెల్లంకొండ సాయి శ్రీనివాస్ సరసన 'సాక్ష్యం' సినిమాలో యాక్ట్ చేస్తున్నారు. ఆ తరువాత వంశీ పైడిపల్లి దర్శకత్వంలో మహేశ్‌బాబు హీరోగా రూపొందనున్న సినిమాలో కథానాయికగా పూజా హెగ్డే పేరునే ఖరారు చేసిందట చిత్రబృందం. ఇది మహేశ్ కెరీర్‌లో 25వ చిత్రం. ఈ సినిమాను అశ్వినీ దత్, 'దిల్' రాజు నిర్మించనున్నారు. మరో సినిమాకి కూడా పూజ పేరు పరిశీలనలో ఉంది. 'శతమానం భవతి' సినిమాతో దర్శకుడిగా మారిన సతీష్ వేగేశ్న తదుపరి సినిమా 'శ్రీనివాస కల్యాణం'లో హీరోయిన్‌గా చాలా పేర్లు పరిశీలించినప్పటికి 'దిల్' రాజు టీమ్ పూజా హెగ్డే పేరునే ఫైనల్ చేసినట్టు సమాచారం. పైన చెప్పిన రెండు సినిమాల్లో పూజా నటిస్తే.. 'దిల్' రాజు సారథ్యంలో ఆమె త్రీ మూవీస్ చేసినట్లవుతుంది. ఒకేసారి రెండు సినిమాలకు ఓ హీరోయిన్ పేరుని పరిశీలిస్తున్నారంటే.. కచ్చితంగా అది ఆమెకు డబుల్ ధమాకానే.

మూడు పువ్వులు ఆరు కాయలు

అర్జున్ యజత్, భరత్ బండారు, రామస్వామి హీరోలుగా, సౌమ్య వేణుగోపాల్, పావని, సీమా చౌదరీలు హీరోయిన్లుగా డా. మల్లె శ్రీనివాసరావు సమర్పణలో పెబ్బిన వెంకటరావు నిర్మాతగా రామస్వామి దర్శకత్వం వహించిన సినిమా 'మూడు పువ్వులు ఆరు కాయలు'. ప్రేమ గొప్పదే.. కానీ జీవిత లక్ష్యం ఇంకా గొప్పది. ప్రేమ కోసం చావటం, చంపటం కాదు. మన కన్నవాళ్ల కలల్ని, మనం అనుకున్న లక్ష్యాన్ని నిజం చేస్తేనే జీవితం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది అనే కథాంశంతో ఈ సినిమా తెరకెక్కుతుంది. ''నవ్వినా ఏడ్చినా కన్నీళ్లే వస్తాయి. సినిమాలో హాస్య రసంతో పాటు కరుణరసం కూడా ఉంటుంది. 40 సినిమాలకు రచయితగా చేసిన రామస్వామిని దర్శకునిగా పరిచయం చేస్తున్నాం'' అన్నారు నిర్మాత. ''మంచి కాన్సెప్ట్‌తో సకుటుంబాన్ని ఆదరించేలా తెరకెక్కించాను'' అన్నారు దర్శకుడు. తనికెళ్ల భరణి, అజయ్‌ఘోష్, కృష్ణభగవాన్ తదితరులు నటించారు.



రామస్వామి, సౌమ్య



రానా

15 తగ్గించేశారు!

బందేవ్‌ను చూశారా? అదేనండీ... తమిళ దర్శకుడు ప్రభు సాల్మన్ దర్శకత్వంలో రూపొందుతున్న 'హాథీ మేరే సాథీ' సినిమాలో హీరో రానా లుక్ గురించి చెబుతున్నాం. చాలా స్లిమ్ అయ్యారని అందరూ అంటున్నారు. అయితే... హౌ భల్లాలదేవ బన్‌గయా బందేవ్ (సినిమాలో రానా పాత్ర పేరు బందేవ్) అంటే.. ఇలా అని పేర్కొన్నారు రానా. ''బాహుబలి' తర్వాత నెక్ట్స్ నేను చేయబోయే సినిమాల్లోని క్యారెక్టర్స్ కోసం బరువు తగ్గాల్సిందే. అందుకే.. ఆ ప్రాసెస్‌ను స్లోగా అప్పుడే స్టార్ట్ చేశాను. 'హాథీ మేరే సాథీ' సినిమాలోని బందేవ్ లుక్ కోసం నేను ఆరు వారాలుగా నాన్ వెజ్ తినడం లేదు. ప్రొటీన్ ఫుడ్‌ను దూరం పెడుతున్నా. బరువు పెరిగే ఎక్సర్‌సైజ్‌లను ఆపేశాను. మజిల్స్ పెరిగే విషయంలో స్పెషల్ కేర్ తీసుకున్నాను'' అని పేర్కొన్నారు రానా. ''నాలుగేళ్లుగా రానా కొన్నిసార్లు బరువు పెరిగారు. మరికొన్నిసార్లు తగ్గారు. ఇందుకోసం స్ట్రిక్ట్ డైట్‌ను ఫాలో అవుతున్నారాయన. లేటెస్ట్ లుక్ కోసం రానా 15 కేజీలు తగ్గారు. ఇదివరకు ఎవ్రీ టు అవర్స్‌కు రానా ఏదో ఒకటి తినేవారు. ఇప్పుడు నార్మల్‌గా ఎవ్రీడే మూడుసార్లు మాత్రమే తినేలా ప్లాన్ చేశాం'' అన్నారు ట్రైనర్ కునాల్. ఈ సినిమాలో వరుణ్‌తేజ్ ఓ ముఖ్య పాత్రలో కనిపించనున్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో రూపొందనున్న ఈ సినిమాను దీపావళి కానుకగా రిలీజ్ చేయాలనుకుంటున్నారు. ఈ సంగతి ఇలా ఉంచితే... రానా, రెజీనా జంటగా సత్యశివ దర్శకత్వంలో రూపొందుతున్న పిరియాడికల్ సినిమా '1945'. ఈ సినిమాను ఈ ఏడాది మేలో రిలీజ్ చేయాలని చిత్రబృందం ప్లాన్ చేస్తున్నారని ఫిల్మ్‌నగర్ సమాచారం.

తారామణి...



ఆండ్రియా

ఆండ్రియా, అంజలి, వసంతకుమార్ ముఖ్య పాత్రలు పోషించిన చిత్రం 'తారామణి'. తమిళంలో చిన్న సినిమాగా రిలీజై, పెద్ద విజయం సాధించిన సినిమా. రామ్ దర్శకత్వం వహించారు. డి.వి. సినీ క్రియేషన్స్ పతాకంపై యశ్వంత్ మూవీస్ సమర్పణలో డి.వెంకటేశ్ ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు. సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఫిబ్రవరి నెలాఖరున చిత్రాన్ని విడుదల చేయాలనుకుంటున్నారు. ''ఈ చిత్రంలో చాలా బోల్డ్ క్యారెక్టర్‌లో నటించింది ఆండ్రియా. యువత మెచ్చే కథాంశంతో, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా ఈ చిత్రం ఉండటంతో తెలుగు ప్రేక్షకులు కూడా ఆదరిస్తారనే నమ్మకం ఉంది'' అని నిర్మాత వెంకటేశ్ తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: యువన్ శంకర్‌రాజా.

అప్పుడు లిప్‌స్టిక్ వాడను

'నా నడుము ఇంత సెన్సేషన్ క్రియేట్ చేస్తుందనుకోలేదు' అని తమిళ చిత్రం 'తిరుట్టుపయలే 2' కోసం నడుము కనిపించేట్లు చీర కట్టుకోవడం గురించి అమలా పాల్ చేసిన కామెంట్ ఇది. ఆ వివాదం చల్లబడుతుండగానే తాజాగా మరోసారి వార్తల్లోకి వచ్చే శారీ బ్యూటీ. సినిమాల్లో లిప్‌లాక్ సన్నివేశాల గురించి, ఆ సీన్లను పండించడానికి తాను ఏం చేస్తాననే విషయం గురించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో బోల్డ్‌గా చెప్పేసి, మరోసారి టాక్ ఆఫ్ ది టౌన్ అయ్యారు అమలా పాల్. ''సినిమాల్లో పెదవి ముద్దు సన్నివేశాల్లో నటించడానికి నాకు ఎటువంటి ఇబ్బంది లేదు. మామూలు సన్నివేశాలు పండించడానికి నా వంతుగా ఎంత ప్రయత్నం చేస్తానో లిప్‌కిస్ సీన్లను పండించడానికి కూడా అలాగే చేస్తా. అయితే, పెదవి ముద్దుల సన్నివేశాలు తీస్తున్నప్పుడు లిప్‌స్టిక్ వేసుకుంటే బాగుండదు. అది లేకపోతే సీన్ బాగా పండుతుందన్నది నా ఫీలింగ్. అందుకే లిప్‌కిస్ సీన్స్ చిత్రీకరణప్పుడు నేను లిప్‌స్టిక్ వాడను'' అని సెలవిచ్చారీ బ్యూటీ.



అమలాపాల్

ముగ్గు-ముచ్చట




25 చుక్కలు
1 వచ్చే వరకు

సీహెచ్ సబిత
లింగోజీగూడెం,
చౌటుప్పల్, యాదాద్రి



15 చుక్కలు
5 వరుసలు
5 వచ్చే వరకు
సరి చుక్క

మాయలూరి సుమతి
రాజీవ్ గృహకల్ప, కడప, వైఎస్సార్ జిల్లా



21 చుక్కలు
5 వరుసలు
5 వచ్చేవరకు

లక్ష్మి ఎస్
వైఎస్ గేట్ విలేజ్,
చిత్తూరు జిల్లా

ముగ్గులకు ఆహ్వానం ముగ్గులు పంపవలసిన చిరునామా ముగ్గు-ముచ్చట, సాక్షి ఫ్యామిలీ, 6-3-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్-34. muggulu.sakshi@gmail.com

సినిమా
సాక్షి ఫ్యామిలీ
వైఎస్ఆర్ జిల్లా
శుక్రవారం
5-1-2018



సంక్రాంతికి మన పందెం కోళ్లు ఫెస్టివల్ బ్రేక్ తీసుకున్నాయి. డ్యూయెట్లు పాడి, ఫైట్లు చేసి, సెంటిమెంట్లు పండించి, పంచ్ డైలాగ్‌లు కొట్టి, అలసి సొలసి పుంజుకోవడానికి బ్రేక్ తీసుకున్నారు.

చిరంజీవి • అల్లు అర్జున్ • వరుణ్‌తేజ్ • రామ్‌చరణ్ • వెంకటేష్ • నాగార్జున • ప్రభాస్ • రవితేజ • ఎన్టీఆర్ • మహేశ్‌బాబు • నాగచైతన్య • నాని

పుంజుకోవడానికే..

సంక్రాంతికి సైరా

పుల్ ఫెస్టివల్ మూడ్. 'సైరా' టీమ్ ఫుల్ ఫెస్టివల్ మూడ్‌లో ఉంది. చిరంజీవి హీరోగా సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా ఇది. స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవిత కథ ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. రీసెంట్‌గా హైదరాబాద్‌లో యాక్షన్ సన్నివేశాలను కంప్లీట్ చేశారు. ఫిబ్రవరిలో నెక్ట్స్ షెడ్యూల్‌ను పొలాచ్చిలో స్టార్ట్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. అంటే.. 'సైరా' టీమ్ హ్యాపీగా పండగ చేసుకోవచ్చు.

బ్రేక్‌కి గురిపెట్టారు

పోలీసాఫీసర్‌గా నాగార్జున మరో హిట్‌పై గురిపెట్టి బుధవారం నుంచి హైదరాబాద్‌లో షూటింగ్ స్టార్ట్ చేశారు. నాగార్జున హీరోగా కంపెనీ పతాకంపై సుధీర్ చంద్రతో కలిసి రామ్‌గోపాల్‌వర్మ స్వీయ దర్శకత్వంలో ఓ సినిమా నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సంక్రాంతికి రెండు రోజులు బ్రేక్ వచ్చేలా చిత్రబృందం షూటింగ్ ప్లాన్ చేశారు. ఈ సినిమాలో నాగార్జున డిఫరెంట్ మేకోవర్‌తో కనిపించనున్నారని సమాచారం.

నాన్‌స్టాప్ షూట్

గురూ... 'గురు' రిలీజై పది నెలలైంది. నెక్ట్స్ సినిమా ఎప్పుడు స్టార్ట్ అని వెంకటేశ్ అభిమానులు ఎదురు చూస్తున్నారు. వెంకీ స్లో అయ్యారనుకుంటున్నారేమో? ఒకేసారి మూడు సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. తేజతో ఒక సినిమా, త్రివిక్రమ్‌తో ఒక సినిమా, అనిల్ రావిపూడి సినిమా లైన్‌లో ఉన్నాయి. వీటిలో ఏది ముందు స్టార్ట్ అవుతుంది? అన్నది ప్రస్తుతానికి జవాబు దొరకని ప్రశ్న. ప్రస్తుతానికి బ్రేక్‌లో ఉన్న వెంకీ వన్స్ షూట్ లోకి ఎంటరైతే ఏడాదంతా నాన్‌స్టాప్‌గా చేస్తారని సన్నిహిత వర్గాలు అంటున్నాయి. మరి.. మూడు సినిమాలంటే అంతే కదా. బ్రేక్ తీసుకునే వీలు ఎక్కడుంటుంది? పండగ బ్రేక్ తర్వాత గురు సెట్‌లోకి ఎంటరయ్యే అవకాశం ఉంది.

బ్యాక్ టు బ్యాక్ బ్రేక్

కాస్త గ్యాప్ దొరికితే చాలు ఫ్యామిలీతో ఫుల్‌గా ఎంజాయ్ చేస్తారు మహేశ్‌బాబు. అలాంటిది పెద్ద పండగ సంక్రాంతికి ఫ్యామిలీ కోసం టైమ్ కేటాయించకుండా ఉంటారా? ఆల్రెడీ కేటాయించారు. కొరటాల శివ దర్శకత్వంలో మహేశ్‌బాబు హీరోగా ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి 'భరత్ అనే నేను' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నారు. 8వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఈ సినిమా షూటింగ్ షెడ్యూల్‌కు 13న ప్యాకప్ చెబుతారట. సో.. పండగకు సెలవు దొరికేసినట్లే. ఆల్రెడీ ఇప్పుడు మహేశ్‌బాబు బ్రేక్‌లో ఉన్నారు. ఇలా షూటింగ్‌లో పాల్గొని, అలా ఐదు రోజులు చేసి బ్రేక్ తీసుకుంటారు. బ్యాక్ టు బ్యాక్ బ్రేక్ అన్నమాట.

స్టార్ట్ చేస్తే ఆగేది లేదు

కెరీర్‌లో ఎప్పుడూ తీసుకోనన్ని రోజులు ఎన్టీఆర్ బ్రేక్ తీసుకున్నారు. 'జై లవ కుశ' రిలీజై మూడు నెలలకు పైగా అయింది. ఎన్టీఆర్ నెక్ట్స్ మూవీ స్టార్ట్ కాలేదు. త్రివిక్రమ్ డైరెక్షన్‌లో చేయబోతున్న ఈ సినిమాలో ఎన్టీఆర్ కొత్త లుక్‌లో కనిపించనున్నారు. ఆ మేకోవర్‌కి దాదాపు రెండు నెలలు పడుతుంది. లాంగ్ బ్రేక్‌కి ఇదే కారణం అయ్యుంటుంది. ఈ గ్యాప్‌లో మేకోవర్‌పై దృష్టి పెడుతూనే ఫ్యామిలీతో యూరోప్ ట్రిప్ వెళ్లారు. సో... పండక్కి సెలవే. బహుశా వచ్చే నెల షూటింగ్ స్టార్ట్ అయ్యే అవకాశం ఉంది. ఆ తర్వాత ఆగేది లేదు.

చిట్టిబాబుకు సెలవు

రీసెంట్‌గా రామ్‌చరణ్ ఎక్కువగా గడుపుతున్నది పల్లెటూరిలోనే. ఈపాటికే మీకు అర్థం అయ్యుంటుంది. పల్లెటూరి బ్యాక్‌డ్రాప్‌లో రూపొందుతున్న 'రంగస్థలం' సినిమా గురించి మాట్లాడు తున్నామని. సుకుమార్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో చిట్టిబాబు పాత్రలో రామ్‌చరణ్ కనిపించనున్నారు. ప్రజెంట్ హైదరాబాద్‌లో జరుగుతున్న షూటింగ్‌కు 12వ తేదీ తర్వాత సంక్రాంతి సెలవులు ఇస్తారట. పండగ తర్వాత రాజమండ్రిలో స్టార్టయ్యే కొత్త షెడ్యూల్‌లో రామ్‌చరణ్ పాల్గొంటారు.

బ్రేక్ ఉందోయ్

'నా పేరు సూర్య నా ఇల్లు ఇండియా' షూటింగ్‌తో అల్లు అర్జున్ బిజీ. ఈ చిత్రం 'ఫస్ట్ ఇంపాక్ట్'కి వచ్చిన రెస్పాన్స్ సూపర్బ్. సినిమాపై మరిన్ని అంచనాలు పెరిగేలా చేసినందుకు యూనిట్ ఫుల్ హ్యాపీ. మామూలుగా బన్నీ ఎనర్జిటిక్. ఇక హ్యాపీ మూమెంట్స్ అంటే జోరు పెరుగుతుంది కదా. మరి.. పండగ రోజు కూడా షూటింగ్ చేస్తారా? అంటే.. గమ్మునుండవోయ్. బ్రేక్ ఉందోయ్. పండగకి ముందు రోజు వరకూ షూటింగ్‌లో పాల్గొని, ఆ తర్వాత బ్రేక్ తీసుకుంటారు.

ఇలా స్టార్ట్ చేసి.. అలా బ్రేక్

ఒకవైపు 'టచ్ చేసి చూడు' సినిమా చేస్తున్నారు రవితేజ. మరోవైపు ఈరోజు నుంచి కల్యాణ్ కృష్ణ దర్శకత్వంలో కమిట్ అయిన సినిమా షూట్‌లో పాల్గొనడానికి రెడీ అయ్యారు. ఇలా స్టార్ట్ చేసి.. అలా బ్రేక్ తీసుకోవాలను కుంటున్నారు. నేటి నుంచి మరో వారం రోజుల పాటు జోరుగా షూటింగ్ చేస్తారు. ఆ తర్వాత పండగకు స్మాల్ బ్రేక్. జస్ట్ రెండు మూడు రోజులంతే. ఆ తర్వాత మళ్లీ షూటింగ్‌తో బిజీ అయిపోతారు.

యుద్ధానికి బ్రేక్

ఆకాశానికి, భూమికి ఉన్నంత తేడా ఉంది. అర్జున్‌కి, కృష్ణాకి. ఒకరిది ప్యారిస్ అయితే.. మరొకరిది తిరుపతి అట. అయితే... వీరిద్దరూ యుద్ధం చేయడానికి రెడీ అయ్యారు. అసలు ఎవరీ ఇద్దరు అంటే.. ఇద్దరూ నానీనే. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో నాని ద్విపాత్రాభినయం చేస్తున్న సినిమా 'కృష్ణార్జున యుద్ధం'. ఏప్రిల్‌లో రిలీజ్ కానుంది. రీసెంట్‌గా పాతబస్తీమే సవాల్ అంటూ విలన్స్‌ను ఇరగదీశాడు నాని. సంక్రాంతి పండక్కి జస్ట్ టు డేస్ బ్రేక్ తీసుకుని మళ్లీ షూట్‌లో జాయిన్ అవుతారు. అంటే.. యుద్ధానికి టు డేస్ బ్రేక్ అన్నమాట. మరోవైపు ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో నాని నిర్మిస్తున్న 'అ' సినిమా టీజర్‌ను గురువారం రిలీజ్ చేశారు.

ఫస్ట్ ఫెస్టివల్... లాంగ్ బ్రేక్

కొత్త పెళ్లికొడుకు నాగచైతన్య పెళ్లి తర్వాత జస్ట్ కొన్ని రోజులే బ్రేక్ తీసుకున్నారు. ఆ తర్వాత 'సవ్యసాచి' షూటింగ్‌తో బిజీ. చైతూ–సమంత పెళ్లి తర్వాత వచ్చిన ఫస్ట్ ఫెస్టివల్ క్రిస్మస్. ఆ తర్వాత వచ్చిన ఫస్ట్ హిందూ ఫెస్టివల్ సంక్రాంతి. క్రిస్మస్ పండగను ఈ జంట బాగానే జరుపుకున్నారు. ప్రస్తుతం 'సవ్యసాచి' షూటింగ్‌తో బిజీగా ఉన్న చైతూ 11, 12తేదీల వరకూ ఈ సెట్స్‌లోనే ఉంటారు. ఆ తర్వాత పండగకి బ్రేక్ ఇస్తారు. ఇది రెండు మూడు రోజుల బ్రేక్ కాదు. నెలాఖరు వరకూ ఈ యూనిట్ బ్రేక్ తీసుకుంటారు. ఫిబ్రవరి ఫస్ట్ వీక్‌లో మళ్లీ షెడ్యూల్ మొదలవుతుంది.

ప్రేమకు ఫుల్‌స్టాప్ పెట్టి..

ప్రేమకు ఫుల్‌స్టాప్ పెట్టి పండగ చేసుకోబోతున్నారు వరుణ్ తేజ్. ప్రేమకు ఫుల్‌స్టాప్ పడితే ఎవరైనా పండగ చేసుకుంటారా అనుకుంటున్నారా? వరుణ్ ముగింపు పలికింది సినిమా లవ్‌కి. ప్రస్తుతం 'తొలి ప్రేమ' అనే లవ్‌స్టోరీ మూవీలో వరుణ్ తేజ్ నటిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం సాంగ్ షూట్ జరుగుతోంది. పండగకి ముందే ఇది పూర్తయిపోతుంది. దీంతో సినిమా కూడా కంప్లీట్ అయిపోతుంది. సో.. పండగ షురూ.

'అల్లరి' నరేశ్, శర్వానంద్, సాయిధరమ్ తేజ్‌తో పాటు మరికొందరు హీరోలు సంక్రాంతికి బ్రేక్ తీసుకోబోతున్నారు.



రాజ్ తరుణ్

అబ్బాయిలు.. అమ్మాయిలు కనెక్ట్ అవుతారు

– రాజ్ తరుణ్

''అందరికీ కనెక్ట్ అయ్యే కథ 'రంగులరాట్నం'. లవ్ స్టోరీతో పాటు చిన్న చిన్న ఎమోషన్స్ ఉన్నాయి. మదర్ సెంటిమెంట్ బాగా వర్కవుట్ అయ్యింది. కుటుంబమంతా కలిసి చూడదగ్గ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది'' అని హీరో రాజ్‌తరుణ్ అన్నారు. రాజ్‌తరుణ్, చిత్రా శుక్లా జంటగా శ్రీ రంజని దర్శకత్వంలో అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మించిన 'రంగులరాట్నం' ఈ సంక్రాంతికి విడుదల కానుంది. ఈ సందర్భంగా రాజ్‌తరుణ్ పంచుకున్న విశేషాలు.

- అన్నపూర్ణ వంటి పెద్ద బ్యానర్‌లో 'ఉయ్యాల జంపాల' తర్వాత రెండో సినిమా చేయడం చాలా సంతోషంగా ఉంది. నేను తప్ప ఈ చిత్రంలో నటించిన వారందరూ దాదాపు కొత్తవారే. అయినా ఎక్కడా రాజీ పడకుండా సినిమాను నిర్మించారు.
- ఈ చిత్రంలో నాది ఓ మధ్యతరగతి అబ్బాయి పాత్ర. బాధ్యతలు తక్కువగా ఉంటాయి. నా లుక్ ఈ సినిమాలో సహజంగా ఉంటుంది. అందరిలా సరదాగా కనిపిస్తాను. అబ్బాయిలకు, అమ్మాయిలకు ఈ సినిమా ఎక్కడో ఒక చోట కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. ఆ పాయింట్ నచ్చి ఈ సినిమా చేశా.
- జీవితం రంగులరాట్నంలా తిరుగుతుంటుంది. మా సినిమాలో హీరో జీవితం కూడా అంతే. కథకు తగ్గ టైటిల్ అని 'రంగులరాట్నం' అని పెట్టాం. సినిమా చూశా. చాలా బాగుంది. చూస్తున్నంతసేపు హ్యాపీగా ఫీల్ అయ్యాను. మా సినిమా ప్రేక్షకులకు కూడా నచ్చుతుందని అనుకుంటున్నా.
- శ్రీ రంజనిగారు సెల్వరాఘవన్ దగ్గర దర్శకత్వ శాఖలో పనిచేశారు. లేడీ డైరెక్టర్ అయినా అబ్బాయి మనస్తత్వం బాగా అర్థం చేసుకొని ఈ సినిమా తెరకెక్కించారు. తనకు కావాల్సింది బాగా రాబట్టుకున్నారు.
- ప్రతి ఏడాది సంక్రాంతికి మూడు నాలుగు సినిమాలు విడుదలవుతుంటాయి. మా సినిమా వేరే చిత్రాలకు పోటీ అనుకోను. కుటుంబం అంతా కలిసి చూడదగ్గ సినిమా మాది. సెన్సార్ పూర్తి కాగానే విడుదల తేదీ ప్రకటిస్తాం.



దీపికా పదుకోన్

రణ్‌వీర్ సింగ్

పార్టీయా? నిశ్చితార్థమా?

బాలీవుడ్‌లో విరుష్క (విరాట్ కోహ్లి– అనుష్కా శర్మ) ఏడడుగులు వేసిన తర్వాత ఇప్పుడందరూ రణ్‌వీర్ సింగ్, దీపికా పదుకోన్‌ల మూడు ముళ్ల గురించే మాట్లాడుకుంటున్నారు. రీసెంట్‌గా తనకు కాబోయే భర్త పేరు 'ఆర్'తో మొదలవుతుందని దీపికా పేర్కొన్నారు. దీంతో ఆ 'ఆర్' రణ్‌వీర్ సింగేనని బాలీవుడ్‌లో అంతా అనుకుంటున్నారు. దీపికా ఎప్పుడైతే 'ఆర్' అక్షరం గురించి చెప్పారో.. అప్పటినుంచి ఆమె పెళ్లి గురించి రకరకాల కథనాలు మొదలయ్యాయి. వాటిలో నిశ్చితార్థం కథనం ఒకటి. ఇవాళ దీపికా పదుకోన్ పుట్టిన రోజు. ఈరోజే రణ్‌వీర్, దీపికల నిశ్చితార్థం జరుగుతుందని బాలీవుడ్ మీడియా కోడై కూస్తోంది. ఆ వేడుక ఎక్కడ? అంటే శ్రీలంకలో అని కూడా ఊహాగానాలు చేస్తున్నారు. దానికి కారణం రణ్‌వీర్ సింగ్ శ్రీలంక ఎయిర్‌పోర్ట్‌లో కనిపించారు. హాలీడేస్‌లో ఉన్న దీపిక కూడా శ్రీలంక వెళ్లేందుకు రెడీ అవుతుందని బాలీవుడ్ వర్గాల కథనం. మరి...శ్రీలంకలో రణ్‌వీర్, దీపికలు నిశ్చితార్థం చేసుకుంటారో? లేక దీపికా బర్త్‌డే పార్టీకి శ్రీలంకను డెస్టినేషన్‌గా ప్లాన్ చేశారో ఈరోజు తెలిసిపోతుంది.

కలెక్టర్ కర్తవ్యం

ఆమె ఒక జిల్లా కలెక్టర్. ప్రజల సంక్షేమం కోసం బాధ్యతతో పనిచేయాల్సిన కర్తవ్యం ఆమెపై ఉంది. కానీ ఆమె కర్తవ్యానికి కొందరు రాజకీయ స్వార్థపరులు సంకెళ్లు వేయాలనుకున్నారు. అప్పుడు ఆ కలెక్టర్ ఎలా స్పందించింది? ఎలాంటి సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంది? అన్న అంశాల ఆధారంగా తమిళంలో రూపొందిన చిత్రం 'అరమ్'. నయనతార లీడ్ రోల్‌లో గోపీ నైనర్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందింది.



నయనతార

ఈ చిత్రాన్ని ఆర్. రవీంద్రన్, నార్త్ స్టార్ ఎంటర్టైన్మెంట్ అధినేత శరత్‌మరార్ 'కర్తవ్యం' టైటిల్‌తో తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. సినిమా సెన్సార్ కార్యక్రమాలు కంప్లీట్ అయ్యాయి. ''నయనతార కెరీర్‌లో పెద్ద విజయం సాధించిన ఈ సినిమా తెలుగులో హిట్ సాధిస్తుందన్న నమ్మకం ఉంది. నిర్మాత శరత్ మరార్‌తో కలిసి ఈ సినిమాను విడుదల చేయనుండటం ఆనందంగా ఉంది. రిలీజ్ డేట్‌ను త్వరలో ఎనౌన్స్ చేస్తాం'' అన్నారు ఆర్. రవీంద్రన్. విఘ్నేష్, రమేష్, సునులక్ష్మి, వినోదినీ వైద్యనాథన్ కీలకపాత్రలు చేసిన ఈ సినిమాకు కెమెరా: ఓం ప్రకాశ్.

కొత్తగా ఉంటుంది

''మా సూపర్ గుడ్ ఫిలిమ్స్ సంస్థలో చాలా సినిమాలకు రామకృష్ణ సహాయ దర్శకుడిగా పని చేసాడు. తనలో మంచి ప్రతిభ ఉంది. 'మర్లపులి' ట్రైలర్ చాలా బాగుంది. ఈ చిత్రంలో కొత్తదనం కనిపిస్తోంది. అన్ని వర్గాల వారికి ఈ సినిమా నచ్చుతుంది'' అని నిర్మాత వాకాడ అప్పారావు అన్నారు. అర్చనవేద, పోసాని కృష్ణమురళి ముఖ్య పాత్రల్లో వరుణ్‌సందేశ్ ప్రత్యేక పాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'మర్లపులి'. డి.రామకృష్ణ దర్శకత్వంలో భవానీశంకర్, బి.సుధాకర్ రెడ్డి, ఐ.యస్. దినకర్ రెడ్డి నిర్మిస్తున్న ఈ సినిమా ట్రైలర్‌ని డైరెక్టర్ సురేందర్ రెడ్డి విడుదల చేశారు. ''ట్రైలర్ చాలా బాగుంది. ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు తప్పకుండా ఆదరిస్తారు. రామకృష్ణ, టీమ్‌కు ఆల్ ది బెస్ట్'' అన్నారు సురేందర్‌రెడ్డి. ''వైవిధ్యమైన కథాంశంతో తెరకెక్కుతోన్న చిత్రమిది. అర్చనవేద పాత్ర కొత్తగా ఉంటుంది. చాలా రోజుల తర్వాత నటనకు మంచి స్కోప్ ఉన్న పాత్ర చేస్తున్నారామె. నటిగా మంచి గుర్తింపు వస్తుంది. వరుణ్ సందేశ్ పాత్ర మా సినిమాకే ప్రత్యేక ఆకర్షణ. పోసాని పాత్ర కొత్తగా ఉంటుంది'' అన్నారు దర్శకుడు రామకృష్ణ. తాగుబోతు రమేష్, భానుశ్రీ, చమ్మక్ చంద్ర, రమణారెడ్డి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం బి.ఎస్. రెడ్డి, కెమెరా: ఎం. మురళీ కృష్ణ.



అర్చన వేద

మ్యాట్-ఫిబ్రవరి 2018

AIMA MAT

దేశవ్యాప్తంగా 600కు పైగా ఉన్న బి-స్కూల్స్‌లో ఎంబీఏ, అనుబంధ కోర్సుల్లో ప్రవేశానికి ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ఏఐఎంఏ).. మేనేజ్‌మెంట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (మ్యాట్)-ఫిబ్రవరి 2018 సెషన్ నోటిఫికేషన్ ద్వారా దరఖాస్తులు కోరుతోంది. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత ఉన్నవారు అర్హులు (తుది సంవత్సరం విద్యార్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు). ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు రుసుం రూ.1,500. ప్రవేశపరీక్ష ద్వారా ఎంపిక ఉంటుంది. దరఖాస్తుకు చివరి తేదీ జనవరి 26, 2018. వెబ్‌సైట్: www.aima.ins

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా

సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్,
సాక్షి దినపత్రిక,
రోడ్ నంబరు -1, బంజారాహిల్స్,
హైదరాబాద్-34. ఈ-మెయిల్
sakshieducation@gmail.com

సాక్షి భవిత
స్పర్ధయా వర్ధతే విద్య
శుక్రవారం 5-1-2018

కెరీర్ కౌన్సెలింగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ (ఎన్ఐటీఐఈ)-ముంబై ఆఫర్ చేస్తున్న కోర్సుల వివరాలు తెలియజేయండి?

- ఆర్.ఎం.సుధాకర్, హైదరాబాద్.

కోర్సుల వివరాలు

- **పీజీ డిప్లొమా ఇన్ ఇండస్ట్రియల్ మేనేజ్‌మెంట్ (పీజీడీఐఎం):** ఇందులో ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, మార్కెటింగ్, ఆపరేషన్ అండ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్, ఐటీ అండ్ సిస్టమ్స్ వంటి అంశాలుంటాయి.
- **అర్హత:** 60 శాతం మార్కులతో (ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు 55 శాతం) బీఈ/బీటెక్. క్యాట్ స్కోర్ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు.
- **దరఖాస్తుకు చివరి తేదీ:** 2018, జనవరి 22.



- **పీజీ డిప్లొమా ఇన్ ఇండస్ట్రియల్ సేఫ్టీ అండ్ ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ (పీజీడీఐఎస్ఈఎం):** వ్యాపార నిర్వహణపై పర్యావరణ, సాంఘిక, ఆర్థిక ప్రభావాలను మేనేజీరియల్, టెక్నికల్ దృష్టికోణంలో అవగాహన చేసుకోవడానికి అవసరమైన అంశాలను బోధిస్తారు.
- **అర్హత:** 60 శాతం మార్కులతో (ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు 55 శాతం) బీఈ/బీటెక్. క్యాట్ స్కోర్ ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు.
- **దరఖాస్తుకు చివరి తేదీ:** 2018, జనవరి 22.
- **పీజీ డిప్లొమా ఇన్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ (పీజీడీఐఈ):** ఇందులో ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్, ఐటీ అండ్ సిస్టమ్స్, సప్లై చైన్ మేనేజ్‌మెంట్, మార్కెటింగ్, ఫైనాన్స్, హెచ్ఆర్ వంటి అంశాలను బోధిస్తారు.
- **అర్హత:** 60 శాతం మార్కులతో (ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు 55 శాతం) బీఈ/బీటెక్. గేట్ స్కోర్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు.
- **ఇతర కోర్సులు:** పీజీ డిప్లొమా ఇన్ మ్యానుఫ్యాక్చరింగ్ మేనేజ్‌మెంట్ (పీజీడీఎంఎం); పీజీ డిప్లొమా ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ (పీజీడీపీఎం). వీటిలో గేట్ స్కోర్ ఆధారంగా ప్రవేశాలు ఉంటాయి.
- **వివరాలకు:** www.nitie.edu

జాబ్స్ అబ్రాడ్

అమెరికా వీసా అందాలంటే..



అమెరికా విద్య, ఉద్యోగావకాశాలకు పెట్టింది పేరు. అమెరికాలో విద్య, ఉద్యోగం కోసం ప్రపంచ వ్యాప్తంగా అభ్యర్థులు పోటీ పడుతుంటారు. అందుకోసం ఏటా లక్షల సంఖ్యలో వీసా దరఖాస్తులు వస్తుంటాయి. వీసా దరఖాస్తుల ఆమోదంలో ఉన్న క్లిష్ట దశలకు తోడు ఇటీవల ఉద్యోగ వీసాల నిబంధనలు కఠినతరం చేయాలని, స్వదేశీ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని అమెరికా ప్రభుత్వం భావిస్తోంది. తాజాగా గ్రీన్‌కార్డ్ ఆమోదం కోసం ఎదురుచూస్తున్న వారికి హెచ్-1బీ వీసాను పొడిగించవద్దనే ట్రంప్ సర్కారు సరికొత్త ప్రతిపాదనల నేపథ్యంలో హెచ్-1బీ, ఈబీ-5 వీసా నిబంధనలపై విశ్లేషణ...

హెచ్-1బీ వీసా

అమెరికా వీసాల్లో ప్రముఖమైంది.. హెచ్1 బీ వీసా. ఇది ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్, సైన్స్, మెడిసిన్, ఐటీ రంగాలకు చెందిన వివిధ దేశాల నిపుణులు యూఎస్‌లో పనిచేసేందుకు వీలు కల్పిస్తుంది. అంటే.. విదేశీ వృత్తి నిపుణులు అమెరికాలోని సంస్థల్లో పనిచేయడానికి అమెరికా ప్రభుత్వం జారీచేసే తాత్కాలిక వర్క్ వీసా అన్నమాట. ఈ వీసాకి సంబంధించి మొత్తం బాధ్యత సంస్థలే తీసుకుంటాయి. సదరు సంస్థ తాను నియమించుకోబోయే వ్యక్తి వీసా కోసం యూఎస్ ఇమిగ్రేషన్ డిపార్ట్‌మెంట్‌కు దరఖాస్తు చేసుకోవాలి. అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ (యూఎస్‌సీఐఎస్) ఏటా 65 వేల మందికి మాత్రమే కంప్యూటర్ లాటరీ పద్ధతిలో ఈ వీసాలు మంజూరు చేస్తుంది. అమెరికా విశ్వవిద్యాలయాల్లో ఉన్నతవిద్య పూర్తిచేసిన వారికి అదనంగా మరో 20 వేల హెచ్-1బీ వీసాలు జారీ చేయొచ్చు. ప్రాథమికంగా మూడేళ్లకు వీసా మంజూరు చేస్తారు. తర్వాత మూడేళ్లు పొడిగించుకోవచ్చు. అమెరికా ప్రభుత్వం ప్రస్తుత లాటరీ విధానం స్థానంలో మరింత కఠిన విధానాన్ని తీసుకొచ్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. అలాగే ప్రవేశస్థాయి 'కంప్యూటర్ ప్రోగ్రామర్'ను ప్రత్యేక వృత్తి నిపుణుడిగా పరిగణించడం లేదు.

కొత్త నిబంధనలివే..!

సాధారణంగా ఐటీ ఉద్యోగులకు సగటు వార్షిక వేతనం 60-70 వేల డాలర్లు ఉంటుంది. అన్నీ కలిపినా వార్షిక వేతనం 90 వేల డాలర్లు దాటదు. గతంలో 60 వేల అమెరికన్ డాలర్ల వార్షిక వేతనం ఉంటే వారు హెచ్-1 బీ వీసాకు అర్హులు. కానీ, ఇప్పుడు దాన్ని 130 వేల డాలర్లకు పెంచారు. అంటే.. మూడేళ్ల అనుభవం ద్వారా వచ్చే హైక్‌తో దాదాపు సమానం. ఈ నిబంధన కొత్తగా ఉద్యోగం కోసం ప్రయత్నించే వారితోపాటు ఇప్పటికే హెచ్-1 బీ వీసాతో అమెరికాలో కొలువులో చేరి మూడేళ్ల కాలంలో వివిధ కారణాలతో ఉద్యోగం మానేసిన, సంస్థ తొలగించిన వారిపై ఇది ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఇలా కాకుండా సంస్థలో దాదాపు రెండున్నర ఏళ్ల పాటు సర్వీస్‌లో ఉంటే తమ నైపుణ్యాలతో సంస్థ మన్నన లు పొందినట్లు లెక్క. వీరికి ఇబ్బంది ఉండదు. ఇలాంటి వారికి సంస్థలు 130 వేల డాలర్ల వార్షిక వేతనం లభిస్తే అక్కడే ఉంచుతున్నాయి.

తాజా నిబంధనలు

ఆరేళ్ల పాటు హెచ్-1బీ వీసాతో ఉన్నవారు గ్రీన్‌కార్డ్‌కు దరఖాస్తు చేసుకొని... అది మంజూరుకాకుంటే.. అలాంటివారి వీసా గడువు పొడిగించకూడదని అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తాజాగా ప్రతిపాదించింది. అలాంటి వారిని స్వదేశాలకు పంపించి వేయాలని చెబుతోంది. ఈ ప్రతిపాదన అమల్లోకి వస్తే 5 లక్షల మంది భారతీయులపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. మరోవైపు హెచ్1బీ వీసాదారులు ఎన్ని ఉద్యోగాలైనా చేసుకోవడానికి వీలయ్యేలా ట్రంప్ ప్రభుత్వం ఇటీవల ప్రతిపాదన చేసింది. అయితే ప్రతి ఉద్యోగానికి అనుమతి తప్పనిసరని యూఎస్‌సీఐఎస్ స్పష్టం చేసింది. ఉద్యోగి విధుల్లో చేరే ముందు సంబంధిత సంస్థ యాజమాన్యం యూఎస్‌సీఐఎస్‌కి ఐ-129 ఫామ్‌ని తప్పనిసరిగా సమర్పించాలి. అందులో సదరు ఉద్యోగి వివరాలను తెలియజేయాల్సి ఉంటుంది. అమెరికా విశ్వవిద్యాలయాల్లో మాస్టర్ డిగ్రీ పూర్తిచేసిన వారు ఇందుకు అర్హులు.

సీపీటీ, ఓపీటీ

ఉన్నతవిద్యను అభ్యసించే విద్యార్థులకు అక్కడి నిబంధనల మేరకు మొదటి ఏడాది పూర్తయ్యే వరకు ఉద్యోగాలు చేయకూడదు. ఆ తర్వాత నుంచి రెండు పద్ధతుల్లో అక్కడ ఉద్యోగం చేసుకోవచ్చు. ఒకటి కరిక్యులర్ ప్రాక్టికల్ ట్రెనింగ్ (సీపీటీ), రెండోది ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రెనింగ్ (ఓపీటీ). మొదటిది పూర్తిగా ఇంటర్న్‌షిప్‌లో చేయాల్సి ఉంటుంది. రెండోది చదువుతూ, చదువు అయిపోయిన తర్వాత కూడా 36 నెలల వరకు ఉద్యోగం చేసేందుకు అవకాశం ఉంటుంది.

ఈబీ-5..

అమెరికాలో స్థిరపడాలనుకునే వారికి ఉన్న మార్గాల్లో 'ఈబీ-5 వీసా' మరొకటి. దీన్ని 'గోల్డెన్ వీసా, ఇన్వెస్టర్ వీసా' అని కూడా అంటారు. విదేశీ వ్యాపారులను ఆహ్వానించడం, అమెరికాను ఆర్థిక పథంలో నడిపించేందుకు అవసరమైన పరిశ్రమలను స్థాపించడం, అమెరికన్ యువతకు ఉపాధి కల్పించడం అనే లక్ష్యాలతో 1990లో యూఎస్ కాంగ్రెస్ ఈబీ-5 ప్రోగ్రామ్‌కు శ్రీకారం చుట్టింది. అమెరికాలో పెట్టుబడులు పెట్టడం ద్వారా అక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవాలనుకునే వారికి ఇది ఉత్తమమైన మార్గం. హెచ్-1బీ వీసాపై అక్కడ ఉద్యోగం చేస్తూ తమ కుటుంబాలను కూడా అమెరికాకు తీసుకెళ్లాలనే వారికి ఈబీ-5 వీసా అవకాశం కల్పిస్తోంది. ఈబీ-5 వీసాల దరఖాస్తుకు గడువును ఈనెల 22 వరకు పొడిగించారు.


నిబంధనలు



- సొంతగా సంస్థను ఏర్పాటు చేయాలి.
- 1990 తర్వాత అమెరికాలో ఏర్పాటైన సంస్థలో పెట్టుబడి పెట్టడం మరో మార్గం.
- 1990 కంటే ముందు అమెరికాలో ఏర్పాటై, మూతపడిన సంస్థలను కొనుగోలు చేసి కార్యకలాపాలు పునరుద్ధరించడం.
- ఇక్కడ ఏర్పాటు చేసిన సంస్థలో కనీసం పది మంది అమెరికన్లకు శాశ్వత ఉద్యోగం కల్పించాలి. వారానికి కనీసం 35 గంటలు పని కల్పించాలి.
- నిరుద్యోగిత అధికంగా ఉన్న ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపారం చేయదలచుకున్న వారు కనీసం 5 లక్షల డాలర్లు (రూ.3.17 కోట్లు) పెట్టుబడిగా పెట్టాలి.
- ఇతర ప్రాంతాల్లో వ్యాపారం చేయదలచుకుంటే పది లక్షల డాలర్ల (రూ.6.34 కోట్లు) పెట్టుబడి తప్పనిసరి.

దరఖాస్తు విధానం

- ఈబీ-5 వీసా కోసం తొలుత ఐ-526 (ఇమిగ్రేషన్ పిటిషన్) ఫామ్ ద్వారా దరఖాస్తు చేయాలి.
- ఐ-526కు అనుమతి లభిస్తే శాశ్వత నివాసం కోసం ఐ-485 ద్వారా దరఖాస్తు చేయాలి.
- ఈ రెండూ లభిస్తే ఇమిగ్రెంట్ వీసా కోసం డీఎస్-260 ఫామ్‌ను ఆన్‌లైన్ విధానంలో సబ్మిట్ చేయాలి.
- ఐ-485కు అనుమతి లభిస్తే సదరు ఔత్సాహిక వ్యాపారవేత్తకు, జీవిత భాగస్వామికి, కుటుంబంలో 21 ఏళ్లలోపు వయసున్న వారందరికీ.. రెండేళ్ల కాల పరిమితితో కూడిన నివాస హోదాకు అనుమతిస్తారు.
- తర్వాత రెండేళ్ల వ్యవధి ముగియడానికి 90 రోజులు ముందుగా ఐ-829 ద్వారా దరఖాస్తు చేసుకుంటే పర్మనెంట్ రెసిడెన్సీ అవకాశం కల్పిస్తారు.
- యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ ధ్రువీకరించిన ప్రాంతీయ కేంద్రాల్లోనే దరఖాస్తు చేసుకోవాలి.
- ప్రస్తుతం అమెరికాలో 835 ప్రాంతీయ కేంద్రాలు విధులు నిర్వహిస్తున్నాయి.
- ఈబీ-5 వీసా దరఖాస్తుకు ప్రతి సంవత్సరం నిర్దిష్ట తేదీలను నిర్ణయిస్తారు.
- స్టూడెంట్ వీసా, వర్క్ వీసా విషయాల్లో కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా ప్రభుత్వం.. కొత్త సంస్థలు ఏర్పాటు అవుతుండటం, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తుండటంతో ఈబీ-5 వీసాల విషయంలో మాత్రం సరళీకృతంగా వ్యవహరిస్తోంది.




ఇవీ లాభాలు

- ఈ వీసా తీసుకుంటే గ్రీన్‌కార్డు రావడానికి అవసరమైన కాలపరిమితి తగ్గిస్తారు.
- పెట్టుబడి పెట్టినవారి పిల్లలు ఎలాంటి కార్పొరేట్ స్పాన్సర్‌షిప్ లేకుండా యూఎస్‌లో స్వేచ్ఛగా పనిచేసుకోవచ్చు.
- శాశ్వత నివాసం పొందొచ్చు.

'వాసెనార్'లో భారత్‌కు సభ్యత్వం..

ఆయుధాల ఎగుమతికి సంబంధించి అత్యంత కీలక నియంత్రణ వ్యవస్థ వాసెనార్ అరేంజ్‌మెంట్ (డబ్ల్యూఏ)లో భారత్‌కు 2017 డిసెంబర్‌లో సభ్యత్వం లభించింది. వాసెనార్ అరేంజ్‌మెంట్ అనేది.. అణు సరఫరాదారుల బృందం (ఎన్ఎస్‌జీ), మిసైల్ టెక్నాలజీ కంట్రోల్ రెజీమ్ (ఎంటీసీఆర్), ఆస్ట్రేలియా గ్రూప్ (ఏజీ) వంటి ఓ ప్రత్యేక ఆయుధ ఎగుమతుల నియంత్రణ కూటమి. సంప్రదాయ; అణు, జీవ రసాయన ఆయుధాలు, వాటి పరిజ్ఞానాల ఎగుమతులను ఈ నాలుగు కూటములు నియంత్రిస్తున్నాయి. 2005లో అమెరికాతో పౌర అణు ఒప్పందం కుదిరినప్పటి నుంచి వీటిలో ప్రవేశానికి భారత్ తీవ్రంగా ప్రయత్నిస్తోంది.







WASSENAAR ARRANGEMENT

- వాసెనార్ అరేంజ్‌మెంట్ (డబ్ల్యూఏ) 1996 నుంచి పనిచేస్తోంది. నెదర్లాండ్స్‌లోని 'వాసెనార్' పట్టణం పేరు మీద ఈ బృందం ఏర్పడింది. దీని ప్రధాన కార్యాలయం ఆస్ట్రియా రాజధాని వియన్నాలో ఉంది. దాదాపు డబ్ల్యూఏకి సంబంధించిన అన్ని సమావేశాలూ ఇక్కడే జరుగుతాయి.
- సంప్రదాయ ఆయుధాల ఎగుమతులు, సరఫరాలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు వాసెనార్ అరేంజ్‌మెంట్ కూటమి కృషి చేస్తోంది. ప్రమాదకర ఆయుధాలు ఉగ్రవాదుల చేతుల్లో పడకుండా చూడటాన్ని ఇది లక్ష్యంగా నిర్దేశించుకుంది. అదే విధంగా ప్రాంతీయ, అంతర్జాతీయ భద్రత, సుస్థిరత్వానికి ఎంతగానో కృషిచేస్తోంది.
- ఐక్యరాజ్యసమితి భద్రతామండలి (United Nations Security Council)లోని అయిదు శాశ్వత సభ్యదేశాల్లో అమెరికా, రష్యా, యూకే, ఫ్రాన్స్‌లకు ఈ కూటమిలో సభ్యత్వం ఉంది. చైనాకు లేదు.
- 2017 డిసెంబర్‌లో వియన్నాలో వాసెనార్ అరేంజ్‌మెంట్ ప్లీనరీ జరిగింది. ఈ సమావేశంలోనే భారత్‌ను 42వ సభ్యదేశంగా ప్రకటించారు. వాసెనార్‌లో భారత్ చేరడం వల్ల పరస్పర ప్రయోజనం కలగడంతోపాటు అంతర్జాతీయ శాంతి, అణువ్యాప్తి నిరోధక ప్రయత్నాలకు దోహదపడుతుంది. రక్షణ, అంతరిక్ష రంగాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం పొందడంలో భారత్‌కు ప్రయోజనం చేకూరుతుంది.
- అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్‌పీటీ)పై సంతకం పెట్టనప్పటికీ అణువ్యాప్తిని నిరోధించడంలో భారతదేశ పేరుప్రతిష్టలను ఇది ఇనుమడింపజేస్తుంది. దీంతోపాటు ప్రతిష్టాత్మక న్యూక్లియర్ సప్లయర్స్ గ్రూప్ (ఎన్ఎస్‌జీ)లో మనదేశ ప్రవేశానికి సానుకూల వాతావరణం ఏర్పడుతుంది. ప్రస్తుతం ఈ గ్రూప్‌లో 48 సభ్యదేశాలున్నాయి. ఇందులో భారత్ ప్రవేశించకుండా చైనా అడ్డుకుంటోంది.
- మరో ముఖ్యమైన కూటమి 'మిసైల్ టెక్నాలజీ కంట్రోల్ రెజీమ్ (ఎంటీసీఆర్)'లో భారత్‌కు 2016 జూన్‌లో సభ్యత్వం లభించింది. ఈ కూటమిలో చైనా సభ్యదేశం కాకపోవడంతో భారత్ ఎలాంటి ఆటంకాలూ లేకుండా 35వ సభ్యదేశంగా చేరింది. ఎంటీసీఆర్ కూటమిని 1987 ఏప్రిల్‌లో జీ-7 దేశాలు ప్రారంభించాయి. ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన అమెరికా, కెనడా, యూకే, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్ దేశాలను జీ-7 దేశాలుగా పేర్కొంటారు.
- 'ఆస్ట్రేలియా గ్రూప్'ను 1985లో ఏర్పాటు చేశారు. ఇది రసాయన జీవాయుధాల ఎగుమతులను నియంత్రిస్తోంది. దీంట్లో భారత్‌కు సభ్యత్వం లేదు. అయితే త్వరలో ఈ కూటమిలోనూ భారత్‌కు సభ్యత్వం లభించే అవకాశముంది.

ముఖ్యాంశాలు

- నెదర్లాండ్స్‌లోని వాసెనార్ పట్టణం పేరిట వాసెనార్ అరేంజ్‌మెంట్ (డబ్ల్యూఏ) బృందం ఆవిర్భవించింది. ఓ కొత్త బహుళపక్ష సహకారానికి సంబంధించి 1995లో ఇక్కడే ఒప్పందం జరిగింది.
- 1996 జూలైలో జరిగిన ప్లీనరీ తీర్మానాల మేరకు డబ్ల్యూఏ అధికారిక కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి.
- వాసెనార్ అరేంజ్‌మెంట్ సచివాలయం ఆస్ట్రేలియాలోని వియన్నాలో ఉంది.
- ఏటా డిసెంబర్‌లో జరిగే ప్లీనరీలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. డబ్ల్యూఏ అనుబంధ విభాగాలు నిర్ణీత సమయంలో సమావేశమవుతుంటాయి.

జీకే అండ్ కరెంట్ అఫైర్స్

వాసెనార్ అరేంజ్‌మెంట్‌లోని సభ్యదేశాలు

అర్జెంటీనా, ఆస్ట్రేలియా, ఆస్ట్రియా, బెల్జియం, బల్గేరియా, కెనడా, క్రొయేషియా, చెక్ రిపబ్లిక్, డెన్మార్క్, ఎస్టోనియా, ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, గ్రీస్, హంగేరీ, ఐర్లాండ్, ఇటలీ, జపాన్, లాత్వియా, లిథువేనియా, లగ్జెంబర్గ్, మాల్టా, మెక్సికో, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, నార్వే, పోలండ్, పోర్చుగల్, దక్షిణ కొరియా, రొమేనియా, రష్యా, స్లొవేకియా, స్లొవేనియా, దక్షిణాఫ్రికా, స్పెయిన్, స్వీడన్, స్విట్జర్లాండ్, టర్కీ, ఉక్రెయిన్, యునైటెడ్ కింగ్‌డమ్, అమెరికా, భారత్.

ప్రపంచంలోని నాలుగు ప్రధాన ఆయుధ ఎగుమతి నియంత్రణ కూటముల్లో ప్రస్తుతం భారత్‌కు రెండింటిలో సభ్యత్వం ఉంది. అవి.. మిసైల్ టెక్నాలజీ కంట్రోల్ రెజీమ్ (ఎంటీసీఆర్), వాసెనార్ అరేంజ్‌మెంట్ (డబ్ల్యూఏ). మిగిలిన రెండు గ్రూపులైన న్యూక్లియర్ సప్లయర్స్ గ్రూప్ (ఎన్ఎస్‌జీ), ఆస్ట్రేలియా గ్రూపుల్లో భారత్‌కు ఇంకా సభ్యత్వం లభించలేదు.

ఎన్.విజయేందర్‌రెడ్డి
విజయేందర్ అకాడమీ
హైదరాబాద్.



బులెటిన్ బోర్డ్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో 50 ఖాళీలు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ).. మిడిల్ మేనేజ్‌మెంట్ గ్రేడ్ స్కేల్ (ఎంఎంజీఎస్)-2లోని 50 స్పెషలిస్ట్ కేడర్ ఆఫీసర్స్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు:** డిప్యూటీ మేనేజర్.
- **విభాగం:** ఇంటర్నల్ ఆడిట్.
- **వేతనం:** రూ.31,705-రూ.45,950.
- **మొత్తం ఖాళీలు:** 50 (జనరల్ 26+ఓబీసీ-13+ఎస్సీ-7+ఎస్టీ-4).
- **అర్హతలు:** సీఏ ఉత్తీర్ణత. సీఐఎస్ఏ ఉత్తీర్ణులకు ప్రాధాన్యం ఉంటుంది. వీటితోపాటు ఏదైనా బ్యాంకులోని స్టాట్యుటరీ/ఇంటర్నల్/కాన్‌కరెంట్ ఆడిట్ విభాగంలో కనీసం రెండేళ్ల ఉద్యోగానుభవం ఉండాలి. అలాగే ఎంఎస్ ఆఫీస్‌లో నైపుణ్యం ఉండాలి.
- **వయసు:** 2017, జూన్ 30 నాటికి 21-35 ఏళ్ల లోపు ఉండాలి. రిజర్వేషన్లు వర్తిస్తాయి.
- **ఎంపిక:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ/గ్రూప్ డిస్కషన్.
- **దరఖాస్తు రుసుం:** ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగ అభ్యర్థులకు రూ.100; మిగిలిన అభ్యర్థులకు రూ.600.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
- **చివరి తేదీ:** ఫిబ్రవరి 2, 2018.
- **వెబ్‌సైట్:** www.sbi.co.in , bank.sbi

సంబల్‌పూర్ యూనివర్సిటీలో 42 పోస్టులు

ఒడిశాలోని సంబల్‌పూర్‌లో ఉన్న సంబల్‌పూర్ యూనివర్సిటీ.. 42 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు-ఖాళీలు:** ప్రొఫెసర్-7; రీడర్-17; లెక్చరర్-18.
- **విభాగాలు:** ఆంత్రోపాలజీ, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్, కెమిస్ట్రీ, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్, ఎర్త్ సైన్స్, ఎకనమిక్స్, ఇంగ్లిష్, హిస్టరీ, హోమ్ సైన్స్, లా, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, లైఫ్ సైన్స్, మ్యాథమెటిక్స్, ఒడియా, ఫిజిక్స్, పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ, స్టాటిస్టిక్స్ తదితర విభాగాల్లో ఖాళీలున్నాయి.
- **అర్హతలు:** సంబంధిత పోస్టులు, విభాగాలను అనుసరించి పీహెచ్‌డీ/మాస్టర్స్ డిగ్రీ. నిబంధనల మేర మార్కుల శాతం, ఉద్యోగానుభవం, జర్నల్స్ ప్రచురణ, నెట్ తదితర అర్హతలు ఉండాలి.
- **దరఖాస్తు రుసుం:** రూ.700; ఎస్సీ/ఎస్టీ/మహిళలకు రూ.350.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్.
- **దరఖాస్తులు చేరడానికి చివరి తేదీ:** జనవరి 31, 2018.
- **వెబ్‌సైట్:** www.suniv.ac.in

ఐటీఐ లిమిటెడ్‌లో 18 ఖాళీలు

బెంగళూరులోని ఐటీఐ లిమిటెడ్.. 18 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు:** డ్రైవర్.
- **వేతనం:** రూ.17,900.
- **అర్హతలు:** ఎనిమిదోతరగతి ఉత్తీర్ణతతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ (లైట్, హెవీ).
- **వయసు:** 30 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్లు వర్తిస్తాయి.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్.
- **దరఖాస్తు చేరడానికి చివరి తేదీ:** జనవరి 10, 2018.
- **వెబ్‌సైట్:** www.itiltd-india.com

సీసీఎంబీలో 15 ఉద్యోగాలు

హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ).. 15 ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టు -ఖాళీలు:** కన్సల్టెంట్-2; సైంటిఫిక్ అటెండెంట్ (ఎస్ఏ)-5; క్లినికల్ కౌన్సిలర్ (సీసీ)-2; జెనెటిక్ కౌన్సిలర్ (జీసీ)-2; సోషల్ వర్కర్ (ఎస్‌డబ్ల్యూ)-2; డేటా ఎంట్రీ ఆపరేటర్ (డీఈఓ)-2.
- **అర్హతలు:** సంబంధిత పోస్టులను అనుసరించి ఎంబీబీఎస్+ఎండీ/ఎంఎస్సీ/బీటెక్/ఇంటర్+డీఎంఎల్‌టీ (పాథాలజీ/బయోకెమిస్ట్రీ)/ఎంఎస్సీ/మాస్టర్స్ డిగ్రీ/బీఎస్సీ/బీసీఏ/పీజీడీసీఏ. అలాగే నిబంధనల మేర ఉద్యోగానుభవం, కంప్యూటర్ అంశాలపై పనిచేయగల నైపుణ్యం తదితర అర్హతలుండాలి.
- **వయసు:** కౌన్సిలర్‌కు 40 ఏళ్లు; ఎస్ఏ, డీఈఓ పోస్టులకు 28 ఏళ్లు; మిగిలిన పోస్టులకు 30 ఏళ్లు మించకూడదు. రిజర్వేషన్లు వర్తిస్తాయి.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్.
- **చివరి తేదీ:** జనవరి 16, 2018.
- **వెబ్‌సైట్:** www.ccmb.res.in

సాక్షి బిజినెస్
శుక్రవారం 5-1-2018
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
176 ▲	62 ▲
33,970	10,505

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30కి)

సూచీ	విలువ		మార్పు
నాస్‌డాక్	7,075	▲	9
డోజోన్స్	25,080	▲	158
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,692	▲	21
డాక్స్	13,173	▲	195
షాంఘై	3,386	▲	17
నికాయ్	23,506	▲	741

అమెరికా • బ్రిటన్ • జర్మనీ • చైనా • జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

	కరెన్సీ		కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	64.35	64.48
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	87.36	87.53
€	యూరో	ఎస్‌బీఐ	77.54	77.70
¥	జపాన్ ఎన్ (100)	ఎస్‌బీఐ	57.35	57.47
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	50.68	50.78
SS	సింగపూర్ డాలర్	ఎస్‌బీఐ	48.47	48.57
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	15.38	18.24
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	15.75	18.41
¥	చైనా యువాన్	థామస్‌కుక్	6.91	11.21

ఎంఎఫ్ ఆస్తులు పదేళ్లలో.. రూ.100 లక్షల కోట్లకు!

మహీంద్రా ఏఎంసీ అంచనా
- 'మహీంద్రా ఉన్నతి ఎమర్జింగ్ బిజినెస్ యోజన' స్కీమ్ ఆవిష్కరణ



న్యూఢిల్లీ: ఇండియన్ మ్యూచువల్ ఫండ్ (ఎంఎఫ్) పరిశ్రమ నిర్వహణ ఆస్తుల (ఏయూఎం) విలువ వచ్చే పదేళ్లలో రూ.100 లక్షల కోట్లకు చేరుతుందని మహీంద్రా ఏఎంసీ అంచనా వేసింది. రిటైల్ ఇన్వెస్టర్ల భాగస్వామ్యం దీనికి ప్రధాన కారణంగా నిలుస్తుందని పేర్కొంది. ప్రస్తుతం మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ నిర్వహణ ఆస్తుల విలువ రూ.22.36 లక్షల కోట్లుగా ఉంది. 'ప్రజలు డబ్బు సంపాదించాలనుకుంటున్నారు. ఈక్విటీలో ఇన్వెస్ట్ చేయడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని అధిగమించొచ్చనే నిజాన్ని వీరు తెలుసుకున్నారు. బంగారం, రియల్ ఎస్టేట్ వంటి సంప్రదాయిక ఇన్వెస్ట్‌మెంట్ ఉత్పత్తులకు దూరం జరుగుతున్నారు. మ్యూచువల్ ఫండ్స్‌పై దృష్టి కేంద్రీకరిస్తున్నారు. దీని వల్ల పరిశ్రమ ఏయూఎం విలువ వచ్చే పదేళ్లలో రూ.100 లక్షల కోట్లకు చేరొచ్చు' అని మహీంద్రా ఏఎంసీ మేనేజింగ్ డైరెక్టర్, సీఈవో అశుతోష్ బిష్ణోయి తెలిపారు. గురువారమిక్కడ 'మహీంద్రా ఉన్నతి ఎమర్జింగ్ బిజినెస్ యోజన' కొత్త స్కీమ్‌ను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్ఎఫ్‌వో జనవరి 8 నుంచి 22 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ పథకం ప్రధానంగా మిడ్ క్యాప్ కంపెనీల్లో ఇన్వెస్ట్ చేస్తుంది. ''2017లో 42 యాక్టివ్ ఫండ్ హౌస్‌ల ఏయూఎం విలువ 32% పెరిగింది. గత ఐదేళ్లలో చూస్తే వీటి ఏయూఎం విలువ 24% ఎగసింది. ఏయూఎం విలువ పెరుగుతూ రావడం ఇది వరుసగా ఐదో సంవత్సరం'' అని బిష్ణోయి వివరించారు.

కొత్త సేవింగ్స్ బాండ్ స్కీము

జనవరి 10 నుంచి సబ్‌స్క్రిప్షన్స్ ప్రారంభం



న్యూఢిల్లీ: రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కేంద్రం కొత్తగా 7.75% వడ్డీ రేటుతో కొత్త బాండ్ స్కీమును ప్రకటించింది. ఏడేళ్ల మెచ్యూరిటీ వ్యవధి ఉండే ఈ బాండ్లకు జనవరి 10 నుంచి సబ్‌స్క్రిప్షన్స్ ప్రారంభం కానున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. గత 8 శాతం స్కీము స్థానంలో దీన్ని ప్రవేశపెడుతున్నట్లు ఆర్థిక వ్యవహారాల విభాగం కార్యదర్శి ఎస్‌సి గర్గ్ .. 'ట్వీట్' చేశారు. వడ్డీ రేటును తగ్గించడానికి ఆర్థిక శాఖ ప్రత్యేకంగా ఏ కారణం చూపకపోయినప్పటికీ.. ప్రస్తుతం ఇంట్రెస్ట్ రేట్లు తగ్గుతున్న దరిమిలా ఈ నిర్ణయం తీసుకుని ఉండొచ్చని భావిస్తున్నారు. ఈ స్కీములో వడ్డీని అర్ధ సంవత్సరానికోసారి లెక్కిస్తారు. దీంతో రూ.1,000 మేర ఇన్వెస్ట్ చేసిన పక్షంలో ఏడేళ్ల తర్వాత ఆ విలువ రూ.1,703గా ఉంటుంది. ఈ బాండ్లకు పన్నులు కూడా వర్తిస్తాయి. వీటిని సెకండరీ మార్కెట్‌లో ట్రేడింగ్ చేసుకోవడానికి వీలుండదని, అలాగే బ్యాంకులు.. ఇతరత్రా నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, ఆర్థిక సంస్థల నుంచి రుణాలు తీసుకునే క్రమంలో తనఖా పెట్టడానికి కూడా ఈ బాండ్లు ఉపయోగపడవని కేంద్రం పేర్కొంది. రిటైల్ ఇన్వెస్టర్లను పెట్టుబడులవైపు ప్రోత్సహించే లక్ష్యంలో 2003లో అప్పటి ప్రభుత్వం 8% వడ్డీ రేటుతో ఆరేళ్ల వ్యవధి ఉండే సేవింగ్స్ బాండ్స్ స్కీమును ప్రవేశపెట్టింది.

ఇన్ఫోసిస్ కొత్త సీఈవో పరేఖ్‌కి రూ.18.6 కోట్ల ప్యాకేజీ

- వార్షిక స్థిర వేతనం రూ.6.5 కోట్లు
- జనవరి 22 – ఫిబ్రవరి 20 మధ్య పోస్టల్ బ్యాలెట్



బెంగళూరు: ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ కొత్త సీఈవో సలిల్ పరేఖ్ వార్షికంగా రూ.18.6 కోట్ల మేర జీతభత్యాలు అందుకోబోతున్నారు. సంస్థ ప్రతిపాదన ప్రకారం.. ఇందులో స్థిరమైన వార్షిక వేతనం రూ.6.5 కోట్లు కాగా, మిగతాది పనితీరు ఆధారితంగా (వేరియబుల్) ఉండనుంది. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభమయ్యే ఏప్రిల్ నుంచి ఈ ప్యాకేజీ అమలవుతుంది. ఈ లోగా తొలి మూడు నెలలకు గాను రూ.2.37 కోట్ల మేర 'వేరియబుల్ పే'ని ఇన్ఫీ ఇవ్వనుంది. పరేఖ్ పదవీకాలంలో వివిధ దశల్లో రూ.3.25 కోట్ల మేర షేర్లను కొన్ని షరతులకు లోబడి కంపెనీ కేటాయిస్తుంది. అలాగే, రూ.9.75 కోట్ల మేర ఈక్విటీ గ్రాంట్ (ఒక్క దఫా), రూ.13 కోట్ల మేర వార్షిక పనితీరు ఆధారిత ఈక్విటీ గ్రాంట్స్ లభిస్తాయి. ఇన్ఫోసిస్ ఇందుకు సంబంధించి రూపొందించిన ప్రతిపాదనకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా షేర్‌హోల్డర్ల అనుమతి తీసుకోనుంది. పరేఖ్‌ను అయిదేళ్ల పాటు సీఈవోగా కొనసాగించడం, యూబీ ప్రవీణ్ రావుకు మళ్లీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గాను.. హోల్‌టైమ్ డైరెక్టర్‌గాను తిరిగి బాధ్యతలు అప్పగించడం తదితర అంశాలు ఈ ప్రతిపాదనలో ఉన్నాయి. పోటీ కంపెనీలు విప్రో సీఈవో ఆబిదాలి నీముచ్‌వాలా వార్షికంగా రూ.13.2 కోట్లు, టీసీఎస్ సీఈవో రాజేశ్ గోపీనాథన్ రూ.6.22 కోట్లు అందుకుంటున్నారు.

ఇన్ఫీకి ప్రమోటర్లు కాకుండా తొలిసారి సీఈవోగా వ్యవహరించిన బయటి వ్యక్తి విశాల్ సిక్కా కాగా... ఆయన 2016–17లో మొత్తం రూ.45.11 కోట్ల ప్యాకేజీ (బోనస్, స్టాక్స్ మొదలైనవన్నీ కలిపి) అందుకున్నారు. వ్యవస్థాపకులతో విభేదాల నేపథ్యంలో ఆయన తప్పుకున్నారు.

ఆరు రెట్లు పెరిగిన నాబార్డ్ మూలధనం!

బిల్లుకు పార్లమెంటు ఆమోదం



న్యూఢిల్లీ: నాబార్డ్ (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్) మూలధనాన్ని రూ.5,000 కోట్ల నుంచి రూ.30,000 కోట్లకు పెంచడానికి వీలుకల్పిస్తున్న బిల్లుకు గురువారం పార్లమెంటు ఆమోదముద్ర వేసింది. ఇంతకన్నా ఎక్కువ అవసరం అయితే, ఆర్‌బీఐతో సంప్రదింపుల ద్వారా కేంద్రం ఇందుకు సంబంధించిన నిర్ణయాన్ని తీసుకునే వీలుంటుంది. ''2017 స్థానంలో 2018''ని చేరుస్తూ సవరించిన బిల్లును మంగళవారం రాజ్యసభ ఆమోదించగా... గురువారం లోక్‌సభ కూడా ఆమోదించింది. దీంతో బిల్లును పార్లమెంటు ఆమోదించినట్లయ్యింది.

దివాలా బిల్లుకూ ఆమోదం...

''2017 స్థానంలో 2018''ని చేరుస్తూ రాజ్యసభ ఆమోదించిన దివాలా సవరణ బిల్లును కూడా లోక్‌సభ ఆమోదించింది. దివాలా ప్రొసీడింగ్స్ ద్వారా మొండి బకాయిల (ఎన్‌పీఏ) రికవరీకి సంబంధించిన వేలంలో ఉద్దేశపూర్వక ఎగవేతదారులు, ఎన్‌పీఏ అకౌంట్ హోల్డర్లు బిడ్డింగ్ వేయకుండా నిరోధించడం ఈ బిల్లు ప్రధాన ఉద్దేశాల్లో ఒకటి. అయితే ఆయా వ్యక్తులు తమ బకాయిలన్నింటినీ వడ్డీలు, చార్జీలతో సహా చెల్లించేసినట్లయితే, వారు బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనేందుకు అర్హులవుతారు.

ప్రీపెయిడే ముద్దు గురూ!!

సెప్టెంబర్ త్రైమాసికంలో తగ్గిన పోస్ట్‌పెయిడ్ యూజర్లు
- 2% క్షీణతతో 5.17 కోట్లు
- రూ.5,900 కోట్లకు ఆదాయం; 10 శాతం డౌన్
- 9% వృద్ధితో రూ.24,000 కోట్లకు ప్రీపెయిడ్ ఆదాయం



ముంబయి/న్యూఢిల్లీ: కస్టమర్లను కాపాడుకోవాలి.. కొత్త వారిని ఆకర్షించాలి.. ఆదాయం పెంచుకుకోవాలి.. ఇలా ఎన్నో టార్గెట్లతో సతమతమౌతోన్న టెలికం కంపెనీలకు ఇంకొక చిక్కొచ్చి పడింది. కొత్త కొత్త మార్గాలతో రాబడి పెంచుకుని పూర్వవైభవాన్ని సొంతం చేసుకోవాలని ప్రయత్నిస్తున్న టెల్కోలకు పోస్ట్‌పెయిడ్ రూపంలో సమస్య ఎదురైంది. మొబైల్ యూజర్లు పోస్ట్‌పెయిడ్ నుంచి ప్రీపెయిడ్‌కు మారిపోతున్నారు. పోస్ట్‌పెయిడ్ ప్లాన్స్‌తో పోలిస్తే ప్రీపెయిడ్ ప్లాన్స్ అధిక విలువ కలిగి ఉండటం ప్రధాన కారణమని నిపుణులు పేర్కొంటున్నారు. టెలికం కంపెనీలు పోస్ట్‌పెయిడ్ విభాగాన్ని ప్రోత్సహిస్తున్నప్పటికీ యూజర్లు అటువైపు నుంచి ప్రీపెయిడ్ వైపునకు వస్తున్నారు. టెల్కోలకు సాధారణంగా పోస్ట్‌పెయిడ్ విభాగం నుంచి రాబడి ఎక్కువగా ఉంటుంది.

పోస్ట్‌పెయిడ్ యూజర్లు తగ్గారు..

కస్టమర్లు ప్రీపెయిడ్ ప్లాన్స్‌కు ఆకర్షితులౌతుండటంతో పోస్ట్‌పెయిడ్ విభాగపు సబ్‌స్క్రైబర్ల సంఖ్య త్రైమాసికం పరంగా చూస్తే తగ్గింది. సెప్టెంబర్ క్వార్టర్‌లో 2 శాతంమేర క్షీణించింది. సాధారణంగానే పోస్ట్‌పెయిడ్ కస్టమర్ల కన్నా ప్రీపెయిడ్ యూజర్లు ఎక్కువగా ఉంటారు. సెప్టెంబర్ క్వార్టర్లో మొత్తం సబ్‌స్క్రైబర్ల (4జీ ఎల్‌టీఈ యూజర్లు సహా) సంఖ్యలో ప్రీపెయిడ్ విభాగపు వాటా 95.6 శాతానికి ఎగసింది. జూన్ త్రైమాసికంలో ఇది 95.5 శాతంగా ఉంది. టెలికం రెగ్యులేటర్ ట్రాయ్ గణాంకాల ప్రకారం.. సెప్టెంబర్ త్రైమాసికంలో పోస్ట్‌పెయిడ్ సబ్‌స్క్రైబర్ల సంఖ్య (ఎల్‌టీఈ యూజర్లు సహా) 5.17 కోట్లకు తగ్గింది. మెట్రోలు సహా ఏ, బీ కేటగిరి సర్కిళ్లలోనూ ప్రీపెయిడ్ యూజర్ల సంఖ్య పెరిగింది.

ఆదాయం 10 శాతం డౌన్

సెప్టెంబర్ క్వార్టర్‌లో పోస్ట్‌పెయిడ్ విభాగపు ఆదాయం త్రైమాసికం పరంగా చూస్తే 10 శాతం మేర తగ్గింది. రూ.5,900 కోట్లుగా నమోదయ్యింది. వార్షిక ప్రాతిపదికన చూస్తే 23 శాతంమేర తగ్గింది. 'జూన్ త్రైమాసికం నుంచి గమనిస్తే సెప్టెంబర్ క్వార్టర్‌లో పోస్ట్‌పెయిడ్ విభాగపు ఆదాయం 10 శాతంమేర క్షీణతతో రూ.5,900 కోట్లకు తగ్గిందని కొటక్ సెక్యూరిటీస్ తెలిపింది. ఇదే సమయంలో ప్రీపెయిడ్ విభాగపు ఆదాయం 9 శాతం వృద్ధితో రూ.24,000 కోట్లకు పెరిగింది. దీనికి జియో ప్రధాన కారణమనే అభిప్రాయముంది. పరిశ్రమ ఆదాయంలో పోస్ట్‌పెయిడ్ విభాగపు వాటా 20 శాతానికి పడిపోయింది. 2016 ఆర్థిక సంవత్సరంలో ఈ వాటా దాదాపు 30–40 శాతంగా ఉండేదని పరిశ్రమ వర్గాలు పేర్కొన్నాయి.



టెల్కోలపై ఒత్తిడి ఇంకా పెరగనుందా?

టెల్కోలు ఆదాయం పెంచుకునేందుకు ఎక్కువ మందిని పోస్ట్‌పెయిడ్ విభాగంలోకి తెచ్చుకోవాలని ప్రయత్నిస్తుంటాయి. అయితే ప్రీపెయిడ్‌లో మంచి డీల్స్ లభిస్తున్నాయి. దీంతో కస్టమర్లు ప్రీపెయిడ్ వైపు ఆకర్షితులౌతున్నారు. ఈ ట్రెండ్ నేపథ్యంలో వచ్చే త్రైమాసికాల్లో టెల్కోలపై ఆర్థికపరమైన ఒత్తిళ్లు ఎక్కువ కావొచ్చని నిపుణులు అభిప్రాయపడ్డారు. 'రానున్న నెలల్లో పోస్ట్‌పెయిడ్ కస్టమర్లను దక్కించుకోవడం టెల్కోలకు కష్టతరం కావొచ్చు. ప్రీపెయిడ్ విభాగంలో మంచి ప్లాన్స్ అందుబాటులో ఉన్నాయి. ఇప్పటికే పరిశ్రమలో ధరల పోటీ నడుస్తోంది' అని ఫిచ్ డైరెక్టర్ నితిన్ సోని తెలిపారు. ప్రీపెయిడ్ విభాగంలోని ధరల తగ్గింపు అనేది పోస్ట్‌పెయిడ్, ప్రీపెయిడ్ సేవల మధ్య ధరల విలువలో వ్యత్యాసానికి దారితీసిందని, దీంతో యూజర్లు ప్రీపెయిడ్‌కు వెళ్తున్నారని కోటక్ సెక్యూరిటీస్ పేర్కొంది. పోస్ట్‌పెయిడ్ ఆదాయంపై నెలకొని ఉన్న తీవ్రమైన ఒత్తిడి నేపథ్యంలో టెలికం కంపెనీలు ఈ విభాగంలోని ప్లాన్స్ ధరలు సవరించడం సహా డిస్కౌంట్లను కూడా ప్రకటిస్తున్నాయని నిపుణులు పేర్కొన్నారు. 2017 తొలినాళ్లలో టారిఫ్‌లలో మార్పులు చేయడం పోస్ట్‌పెయిడ్ విభాగపు ఆదాయంపై ప్రతికూల ప్రభావం చూపిందని ఈవైకు చెందిన ప్రశాంత్ సింఘాల్ తెలిపారు.

మూలధన బాండ్లకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ బ్యాంకులను (పీఎస్‌బీ) గట్టెక్కించే దిశగా బాండ్ల జారీ ద్వారా రూ.80,000 కోట్ల మేర అదనపు మూలధనాన్ని సమకూర్చే ప్రతిపాదనకు లోక్‌సభ గురువారం ఆమోదముద్ర వేసింది. దీంతోపాటు మరిన్ని సంస్కరణలు కూడా ఉంటాయని ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం.. ఏ బ్యాంకుకు ఎంత ఇవ్వాలి తదితర అంశాలకు సంబంధించి ఆర్థిక సర్వీసుల విభాగం ఇప్పటికే సమగ్రమైన ప్రణాళిక రూపొందించిందని సప్లిమెంటరీ డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్ అంశంపై జరిగిన చర్చలో ఆయన వివరించారు. మొండి బాకీలను పెంచుకుంటూ కూర్చున్న పీఎస్‌బీలకు అదనపు మూలధనం సరైనది కాకపోయినప్పటికీ... వాటిని గట్టెక్కించాల్సిన బాధ్యత కేంద్రంపై ఉన్నందునే ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. ఆయా బ్యాంకులు తమ ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చుకునేందుకు, మార్కెట్ నుంచి నిధులు సమీకరించుకోగలిగే సత్తాను పెంచుకునేందుకు ఇది ఉపయోగపడగలదని జైట్లీ చెప్పారు. రీక్యాపిటలైజేషన్ కింద జారీ చేసే బాండ్లకు ఎస్‌ఎల్‌ఆర్ హోదా ఉండదని, ట్రేడింగ్‌కి అనుమతి ఉండదని సంబంధిత వర్గాలు తెలిపాయి.



దాదాపు రూ. 7.33 లక్షల కోట్ల మొండిబాకీలతో సతమతమవుతున్న పీఎస్‌బీలను పటిష్టపర్చేందుకు రెండేళ్లలో రూ. 2.11 లక్షల కోట్ల ప్రణాళికను కేంద్రం గత అక్టోబర్‌లో ప్రకటించింది. ఇందులో భాగంగా రూ.1.35 లక్షల కోట్ల మేర రీక్యాపిటలైజేషన్ బాండ్ల జారీతో పాటు బ్యాంకుల్లో వాటాను విక్రయించడం ద్వారా రూ.58,000 కోట్లు సమకూర్చనుంది.

ఐడియాలోకి మరో రూ.3,250 కోట్లు!



న్యూఢిల్లీ: ఐడియా సెల్యులర్ కంపెనీ ప్రమోటర్ గ్రూప్ సంస్థ, ఆదిత్య బిర్లా గ్రూప్ నుంచి భారీగా నిధులు సమీకరించనున్నది. ఆదిత్య బిర్లా గ్రూప్ సంస్థలకు 32.66 కోట్ల ఈక్విటీ షేర్లను ప్రిఫరెన్షియల్ ప్రాతిపదికన కేటాయించి రూ.3,250 కోట్లు సమీకరిస్తున్నట్లు ఐడియా సెల్యులర్ తెలిపింది. రూ.10 ముఖ విలువ గల ఒక్కో షేర్‌ను రూ.99.50 ధరకు కేటాయించాలని తమ డైరెక్టర్ల బోర్డ్ నిర్ణయించిందని ఐడియా సెల్యులర్ చైర్మన్ కుమారమంగళం బిర్లా తెలిపారు. ఆదిత్య బిర్లా గ్రూప్‌నకు చెందిన బిర్లా టీఎమ్‌టీ హోల్డింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఇలైనె ఇన్వెస్ట్‌మెంట్స్ పీటీఈ లిమిటెడ్(సింగపూర్), ఒరియానా ఇన్వెస్ట్‌మెంట్స్ పీటీఈ లిమిటెడ్(సింగపూర్), సూర్య కిరణ్ ఇన్వెస్ట్‌మెంట్స్ పీటీఈ లిమిటెడ్(సింగపూర్)లకు ఈ షేర్లు కేటాయిస్తామన్నారు. ఈ షేర్ల కేటాయింపు వచ్చే నెల ప్రారంభంలోనే పూర్తవుతుందని, దీనివల్ల ఐడియాలో ప్రమోటర్‌గ్రూప్ వాటా ప్రస్తుత 42.4 శాతం నుంచి 47.2 శాతానికి పెరుగుతుందని బిర్లా పేర్కొన్నారు.

అదనంగా మరో రూ3,5000 కోట్లు సమీకరణ

అదనంగా మరో రూ.3,500 కోట్ల నిధుల సమీకరణ కోసం అన్వేషించాల్సిన మార్గాల నిమిత్తం ఒక ప్యానెల్‌ను నియమించామని కుమార మంగళం తెలిపారు. ఇండస్ టవర్స్‌లో కంపెనీకున్న 11.15% వాటాను కూడా విక్రయించాలని ప్రయత్నిస్తున్నట్లు చెప్పారాయన. ఈ ఏడాది వోల్ట్ (వాయిస్ ఓవర్ 4జీ) సేవలనూ అందించాలని యోచిస్తున్నామని వివరించారు.

ఇక ఏటీఎంల్లో విరివిగా రూ.200 నోట్లు

ఇందుకోసం మెషీన్లలో మార్పులు
- బ్యాంకులపై రూ.100 కోట్ల భారం
- ఇప్పటికి కొన్ని వేల ఏటీఎంలు సిద్ధం



ముంబై: ఆర్‌బీఐ ఆదేశాల మేరకు బ్యాంకులు తమ ఏటీఎం మెషీన్లను రూ.200 నోట్ల పంపిణీకి అనుకూలంగా మారుస్తున్నాయి. దేశవ్యాప్తంగా బ్యాంకులకు 2.4 లక్షల ఏటీఎంలు ఉన్నాయి. వీటిలో 30,000 మాత్రమే నగదు పంపిణీ, నగదు స్వీకరణకు అనుకూలమైన క్యాష్‌రీసైక్లర్ యంత్రాలు. ఏటీఎంల్లో మార్పుల కోసం బ్యాంకులు రూ.100–120 కోట్ల వరకు వ్యయం చేయాల్సి వస్తుందని పరిశ్రమ వర్గాల అంచనా.

వేలాది ఏటీఎంల్లో మార్పులు

''బ్యాంకుల ఏటీఎంలలో రీక్యాలిబ్రేషన్ కొన్ని రోజుల క్రితమే మొదలుపెట్టాం. ఐదారు బ్యాంకులకు సంబంధించి కొన్ని వేల ఏటీఎంలలో ఇప్పటికే మార్పులు చేశాం. ప్రతీ ఏటీఎంలో నాలుగు క్యాసెట్లు (నోట్లు నింపే బాక్స్‌లు) ఉంటాయి. ప్రతీ క్యాసెట్‌లో ఏ నోట్లు పెట్టాలన్నది బ్యాంకులు నిర్ణయించుకోవాల్సి ఉంటుంది. దానికనుగుణంగా మార్పులు చేస్తాం''అని ఏటీఎంల తయారీ, సేవల కంపెనీ ఎన్‌సీఆర్ కార్పొరేషన్ ఇండియా ఎండీ నవరోజ్ దస్తూర్ తెలిపారు. ఓ ఇంజనీర్ ఏటీఎం కేంద్రానికి వెళ్లి అందులోని క్యాసెట్లలో ఒకదాన్ని రూ.200 నోట్లు పట్టేందుకు అనుగుణంగా మార్పులు చేస్తారని చెప్పారు. ఒక్కో ఏటీఎంలో మార్పులకు గాను రూ.3,000–4,000 వరకు ఖర్చు అవుతుందని చెప్పారు.

రూ.2,000కు బదులు రూ.200

''బ్యాంకుల ఆదేశాల మేరకు ఏటీఎం మెషీన్లలో రూ.2,000 నోట్లకు బదులు రూ.200 నోట్లు పట్టే విధంగా మార్పులు చేస్తున్నాం'' అని హిటాచి పేమెంట్ సర్వీసెస్ ఎండీ లోనీ ఆంటోనీ తెలిపారు. ఏటీఎంలను మార్చే పని కొన్ని నెలల క్రితమే మొదలు కాగా, ఇప్పటికి 4,000 ఏటీఎంలను రూ.200 నోట్ల పంపిణీకి సిద్ధం చేసినట్టు తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న 2.4 లక్షల ఏటీఎంల్లో 1.10 లక్షలు ఎన్‌సీఆర్ ఏర్పాటు చేసినవి కాగా, 55,000 హిటాచి తయారీవి. గతంలో పెద్ద నోట్లను రద్దు చేసిన తర్వాత ఏటీఎంల్లో రూ2,000, రూ.500 నోట్లను పట్టే విధంగా పెద్ద ఎత్తున మార్పులు చేసిన విషయం గుర్తుండే ఉంటుంది.

ఖాయిలా కంపెనీల పునరుద్ధరణ!!

దేశంలో తొలిసారిగా తెలంగాణలో కో-ఫైనాన్సింగ్ సంస్థ
- 'టీఐహెచ్‌సీ' ఎన్‌బీఎఫ్‌సీకి అనుమతినిచ్చిన ఆర్‌బీఐ
- త్వరలోనే బీఎస్‌ఈ, ఎన్‌ఎస్‌ఈలతో అవగాహన
- 50 మూతపడ్డ పరిశ్రమల్ని ఏడాదిలో తెరిపించటమే లక్ష్యం!

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఖాయిలా పరిశ్రమలను పునరుద్ధరించడంతో పాటూ ఉత్పాదక రంగంలోని సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలకు (ఎస్‌ఎంఈ) రుణాలందించటమే లక్ష్యంగా ఏర్పాటవుతున్న తెలంగాణ ఇండస్ట్రియల్ హెల్త్ క్లినిక్‌కు (టీఐహెచ్‌సీ) లైన్ క్లియరైంది. దేశంలోనే తొలిసారిగా దీనికి కో–ఫైనాన్సింగ్ ఎన్‌బీఎఫ్‌సీగా ఆర్‌బీఐ అనుమతినిచ్చింది. ఫిబ్రవరి రెండో వారంలో సంబంధిత మంత్రి చేతుల మీదుగా లాంఛనంగా ప్రారంభమయ్యే అవకాశముంది. దీనికి సంబంధించిన వివరాలను టీఐహెచ్‌సీ అడ్వైజర్ డాక్టర్ బి.ఎర్రం రాజు 'సాక్షి బిజినెస్ బ్యూరో' ప్రతినిధికి వెల్లడించారు. అవి...

ఖాయిలా పడ్డ పరిశ్రమలకు, ఉత్పాదక రంగంలోని ఎస్‌ఎంఈలకు బ్యాంకులు రుణాలివ్వటం లేదు. కారణం.. పూచీకత్తు, సిబ్బంది కొరత, ఎన్‌పీఏలు వంటివెన్నో. టీఐహెచ్‌సీలో రెండు విభాగాలుంటాయి. 1. ఖాయిలా పడ్డ పరిశ్రమలను పునరుద్ధరించడం. 2. ఉత్పాదక రంగంలోని ఎస్‌ఎంఈలకు నిధులు సమకూర్చడం. ఖాయిలా పరిశ్రమల విషయానికొస్తే.. బిల్ రీ డిస్కౌంట్ స్కీమ్, టెక్నో ఎకనామిక్ వాల్యూవేషన్ (టీఈవీ) స్టడీ, సాఫ్ట్ లోన్ అనే 3 రకాల సేవలుంటాయి.

బిల్ రీ డిస్కౌంట్‌లో.. గడువు ముగిసి బ్యాంకులు ఎన్‌పీఏలుగా ప్రకటించిన పరిశ్రమలను గుర్తించి.. వాటి బ్యాంక్ పేమెంట్‌ను టీఐహెచ్‌సీ చెల్లిస్తుంది. పరిశ్రమలకు మరో 90 రోజుల సమయమిస్తాం. దీనికి పరిశ్రమలు టీఐహెచ్‌సీకి సంబంధిత బ్యాంక్ వడ్డీ కంటే 5 శాతం తక్కువ వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది. టీఈవీ స్టడీలో.. టీఐహెచ్‌సీకి దరఖాస్తు చేసుకున్న ఖాయిలా పడ్డ పరిశ్రమలను ఆయా రంగాల్లోని అనుభవజ్ఞుల చేత అధ్యయనం చేయిస్తాం. సదరు పరిశ్రమ ఉత్పత్తి, యాజమాన్యం, మార్కెటింగ్, టెక్నాలజీ ఏ విభాగంలో లోపం ఉందో కనుగొని నివేదిక ఇస్తాం. దీనికయ్యే ఖర్చులో రూ.50 వేలు గ్రాంట్‌గా అందిస్తాం. సాఫ్ట్ లోన్‌లో సంబంధిత పరిశ్రమకు 25% పెట్టుబడులను రుణంగా అందిస్తాం.

ఏడాదిలో 50 పరిశ్రమల లక్ష్యం..: తెలంగాణలో 2,655 ఖాయిలా పరిశ్రమలున్నాయి. టీఐహెచ్‌సీకి రాష్ట్ర ప్రభుత్వం ఈక్విటీగా రూ.10 కోట్లిచ్చింది. మిగిలింది బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి సమీకరిస్తాం. ఇప్పటికే 25 ఎస్‌ఎంఈలకు అడ్వైజరీ సేవలందించాం. వచ్చే ఏడాది కాలంలో కనీసం 50 పరిశ్రమలకు పెట్టుబడులందించాలని లక్ష్యించాం.




టీఐహెచ్‌సీ అడ్వైజర్ ఎర్రం రాజు

ఎస్‌ఎంఈలకు రూ.5 లక్షల వరకూ నిధులు..

ఉత్పాదక రంగంలోని ఎస్‌ఎంఈల ప్రారంభ పెట్టుబడుల్లో 20 శాతం నిధులను కూడా అందిస్తాం. ఎంఎస్‌ఎంఈ చట్టం ప్రకారం రూ.25 లక్షల లోపు పెట్టుబడులున్న పరిశ్రమలను సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలంటారు. ఇందులో 20 శాతం అంటే రూ.5 లక్షల వరకు రుణమిస్తాం. మిగతా మొత్తాన్ని బ్యాంకుల నుంచి సమకూరుస్తాం. బ్యాంకు, ఎస్‌ఎంఈలకు మధ్య అనుసంధానకర్తగా టీఐహెచ్‌సీ వ్యవహరిస్తుంది. టీఐహెచ్‌సీ ఇచ్చే రుణానికి వడ్డీ బ్యాంక్‌కన్నా 5 శాతం తక్కువగా ఉంటుంది. తొలిదశలో పారిశ్రామిక కారిడార్లలోని ఎంఎస్‌ఎంఈలకు మాత్రమే రుణాలందిస్తాం. ఏడాదిలో 100 ఎస్‌ఎంఈలకు రుణాలందించాలనేది మా లక్ష్యం.

15 రోజుల్లో అన్ని బ్యాంకులతో ఒప్పందాలు..

మరో 15 రోజుల్లో సిడ్బీ, ఎస్‌బీఐతో పాటు పలు ప్రభుత్వ, ప్రయివేటు బ్యాంకులతో ఒప్పందం చేసుకోనున్నాం. పెట్టుబడులకు మూడేళ్ల లాకిన్ పీరియడ్ ఉంటుంది. ఏడాదికి 7% రిటర్న్ అంచనా వేస్తున్నాం. త్వరలోనే బీఎస్‌ఈ, ఎన్‌సీఈలతో ఒప్పందం చేసుకుంటాం. టీఐహెచ్‌సీలో నమోదైన ఎస్‌ఎంఈలను వాటిలో లిస్ట్ చేసే వీలవుతుంది. బై బ్యాక్ స్కీమ్ కింద తొలి దశలో ఓపీఓకి ఎంపిక చేసిన 10 కంపెనీల్లో రూ.50 లక్షల వరకూ టీఐహెచ్‌సీ పెట్టుబడులు పెడుతుంది. ఏటా 20% రికవరీ చేస్తాం. లేకపోతే ఆయా కంపెనీల షేర్ ధర ఎక్కువగా ఉన్నప్పుడు ఎగ్జిట్ అవుతాం.

శాంసంగ్ కొత్త ట్యాబ్ @ రూ.9,500



న్యూఢిల్లీ: శాంసంగ్ తాజాగా రూ.10,000లోపు విభాగంలో తొలి 4జీ ట్యాబ్లెట్ 'గెలాక్సీ ట్యాబ్ ఏ 7.0'ను విడుదల చేసింది. దీని ధర రూ.9,500. ఇందులో 4,000 ఎంఏహెచ్ బ్యాటరీ, కిడ్స్ మోడ్, 7 అంగుళాల డిస్‌ప్లే, 1.5 గిగాహెర్ట్జ్ క్వాడ్‌కోర్ ప్రాసెసర్, 1.5 జీబీ ర్యామ్, 5 ఎంపీ రియర్ కెమెరా, 2 ఎంపీ ఫ్రంట్ కెమెరా, 8 జీబీ మెమరీ వంటి పలు ప్రత్యేకతలున్నాయని కంపెనీ తెలిపింది.

నిత్యావసరాల ధరలు (హోల్‌సేల్/క్వింటాల్‌కు)

పత్తి (వరంగల్, వ్యాపారస్తులు)	-- / --
మిర్చి (వరంగల్, తేజ)	-- / --
పసుపు (నిజామాబాద్, కొమ్ము)	రూ.6,021 (కనిష్టం) / రూ.8,302 (గరిష్టం)
ఉల్లి (కర్నూలు)	రూ.1,900 (కనిష్టం) / రూ.3,760 (గరిష్టం)
చక్కెర (చెన్నై)	రూ.3,700
బియ్యం (కరీంనగర్)	-- (హెచ్ఎంటీ)
కందిపప్పు (చెన్నై)	రూ.7,100
సుబాబులు (కృష్ణా)	రూ.4,400 (టన్నుకు)
ఆయిల్ పామ్ (పశ్చిమ గోదావరి)	--

1,200 మంది కొత్త ఎఫ్‌పీఐలు

భారత్‌పై పెరుగుతున్న 'విదేశీ' విశ్వాసం

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ నియంత్రణ సంస్థ, సెబీ వద్ద నమోదైన తాజా విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల సంఖ్య 1,200గా ఉంది. భారత క్యాపిటల్ మార్కెట్‌పై ఎఫ్‌పీఐలకు పెరుగుతున్న ఆసక్తికి ఇది ఒక నిదర్శనమని నిపుణులంటున్నారు. గత ఆర్థిక సంవత్సరం నవంబర్ వరకూ 7,807గా ఉన్న సెబీ వద్ద నమోదైన విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల సంఖ్య ఈ ఆర్థిక సంవత్సరం నవంబర్ నాటికి 8,991కు పెరిగింది. విదేశీ ఇన్వెస్టర్ల నమోదు నిబంధనలను సరళీకరించడం వంటి సెబీ తీసుకున్న నిర్ణయాలు సానుకూల ప్రభావం చూపాయి. మరోవైపు ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భారత ర్యాంక్ మెరుగుపడటం, కేంద్ర ప్రభుత్వం తెస్తున్న సంస్కరణలు విదేశీ ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని పెంచుతున్నాయని 5నాన్స్‌డాట్‌కామ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ దినేశ్ రోహిరా చెప్పారు.

ఎన్‌పీఏలకు కేటాయింపులతో బ్యాంకులకు కష్టకాలమే!: ఇక్రా

న్యూఢిల్లీ: ఎన్‌పీఏలకు కేటాయింపులు చేయటమనేది 2018–19 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ రంగం బ్యాంకులపై ప్రభావం చూపించే అవకాశం ఉందని మూడీస్ భారత అనుబంధ విభాగం– ఇక్రా అంచనావేసింది. ప్రభుత్వ రంగ బ్యాంకులకు కేంద్రం ప్రకటించిన రూ.2.11 లక్షల కోట్ల ప్యాకేజ్ వల్ల మూలధనానికి సంబంధించి ప్రభుత్వ–ప్రైవేటు రంగ బ్యాంకుల మధ్య వ్యత్యాసాన్ని తగ్గిస్తుందని మూడీస్ ఇన్వెస్టర్స్ సర్వీస్ తన తాజా నివేదికలో పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం బ్యాంకుల మొండి బకాయిల సమస్య తీవ్రస్థాయికి చేరే అవకాశం ఉందని నివేదిక అంచనావేసింది.

నేటి బోర్డ్ మీటింగ్స్

వీడియోకాన్ ఇండస్ట్రీస్, ఉత్తమ్ గాల్వ, సింప్లెక్స్ ప్రాజెక్ట్స్

బులియన్ రూ.లలో

ముంబై		
బంగారం (99.9, 10గ్రా)	29,490	▼ 95
బంగారం (99.5, 10గ్రా)	29,340	▼ 95
వెండి (కిలో)	38,700	▲ 5
చెన్నై		
బంగారం (24 క్యారెట్లు)	--	
బంగారం (22 క్యారెట్లు)	28,060	▼ 130
వెండి (కిలో)	--	
హైదరాబాద్		
బంగారం (24 క్యారెట్లు)	30,000	▼ 140
బంగారం (22 క్యారెట్లు)	28,050	▼ 140
వెండి(కిలో)	38,995	▼ 115
ప్రొద్దుటూరు		
బంగారం (24 క్యారెట్లు)	30,350	▼ 50
బంగారం (22 క్యారెట్లు)	28,150	▼ 50
వెండి(కిలో)	39,800	▼ 100
విశాఖపట్నం		
బంగారం (24 క్యారెట్లు)	30,600	▲ 380
బంగారం (22 క్యారెట్లు)	28,050	▼ 50
వెండి(కిలో)	39,500	▼ 400
విజయవాడ		
బంగారం (24 క్యారెట్లు)	30,460	▼ 40
బంగారం (22 క్యారెట్లు)	28,200	▼ 50
వెండి(కిలో)	40,000	▲ 100
ఏపీ బులియన్ అసోసియేషన్		
బంగారం (24 క్యారెట్లు)	30,380	▼ 100
బంగారం (22 క్యారెట్లు)	28,060	▼ 130
వెండి(కిలో)	39,900	▼ 2,100

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

వడ్డీ రేట్లు

బేస్‌రేట్ రేంజ్	8.85 – 9.45
డిపాజిట్ రేట్ రేంజ్	6.00 – 6.75
డాలర్ లిబార్(6 నెలలు)	1.83

అంకెలు శాతాల్లో

ముడిచమురు... (బ్యారల్)

	రాత్రి 11.30కు	బుధవారం ముగింపు
నైమెక్స్ లైట్ స్వీట్	62.03	$61.63
బ్రెంట్	67.98	$67.84

కోడిగుడ్లు (హోల్‌సేల్ -నెక్ /100కు రూ.లలో) 5-1-2018

విశాఖ	395–00
చిత్తూరు	398–00
వరంగల్	392–00
ముంబై	432–00
చెన్నై	405–00
విజయవాడ	388–00
గోదావరి	388–00
నమక్కల్	395–00
4–1–2018 ఫామ్ ధర...	
హైదరాబాద్	390–00
రిటైల్ (ఒక గుడ్డుకు)	4.50
బెంగళూరు	385–00
ఢిల్లీ	443–00
కోల్‌కతా	426–00

మూడు రోజుల తరవాత...

నష్టాలకు బ్రేక్; 10,500 పాయింట్లపైకి నిఫ్టీ
- 62 పాయింట్ల లాభంతో 10,505 వద్ద ముగింపు
- 176 పాయింట్లు పెరిగి 33,970కు సెన్సెక్స్



కొత్త సంవత్సరంలో తొలిసారిగా స్టాక్ మార్కెట్ గురువారం లాభాల్లో ముగిసింది. దీంతో మూడు రోజుల నష్టాలకు బ్రేక్ పడింది. బ్యాంక్‌ల మూలధన నిధులకు సంబంధించి ప్రభుత్వం ఒక అడుగు ముందుకేయడం, లోహ షేర్ల జోరు స్టాక్ మార్కెట్‌ను లాభాల వైపు నడిపించాయి. అంతర్జాతీయ అంశాలు కలసిరావడం, భారత సేవల రంగం పీఎంఐ గణాంకాలు ప్రోత్సాహకరంగా ఉండటంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలపడింది. బీఎస్‌ఈ సెన్సెక్స్ 176 పాయింట్ల లాభంతో 33,970 పాయింట్ల వద్ద, ఎన్ఎస్ఈ నిఫ్టీ 62 పాయింట్ల లాభంతో 10,505 పాయింట్ల వద్ద ముగిశాయి. ఈ ఏడాది నిఫ్టీ 10,500 పాయింట్లపైకి చేరడం ఇదే మొదటిసారి. సెన్సెక్స్ 119 పాయింట్లు ఎగసి 33,912 పాయింట్ల వద్ద లాభాల్లో ఆరంభమైంది. ఇంట్రాడేలో 202 పాయింట్ల లాభంతో 33,995 పాయింట్ల గరిష్ట స్థాయిని తాకింది.

బ్యాంకులకు రూ.80 వేల కోట్ల మూలధన బాండ్లు...

మొండి బకాయిలతో కుదేలైన బ్యాంక్‌లను ఆదుకునే నిమిత్తం రూ.80,000 కోట్ల మూలధన బాండ్లకు ఆర్థిక మంత్రిత్వ శాఖ పార్లమెంట్ ఆమోదం కోరింది. ఈ నేపథ్యంలో బ్యాంక్ షేర్లు లాభపడ్డాయి. ఎస్‌బీఐ 1.7 శాతం పెరగ్గా, యూకో బ్యాంక్, ఐడీబీఐ, పంజాబ్ నేషనల్‌బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఓరియంటల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ షేర్లు 9 శాతం వరకూ ఎగిశాయి. గత ఏడాది నవంబర్‌లో 48.5 గా ఉన్న భారత సేవల రంగం పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్(పీఎంఐ) గణాంకాలు గత నెలలో 50.9కు పెరగడం ఇన్వెస్టర్లకు జోష్‌నిచ్చింది. అంతర్జాతీయ సంకేతాలు సానుకూలంగా ఉండటం, డిసెంబర్ పీఎంఐ గణాంకాలు మెరుగుపడటంతో స్టాక్ మార్కెట్ స్తబ్దత నుంచి బైటపడిందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ వ్యాఖ్యానించారు.

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	5,582
ఎన్ఎస్ఈ (ఈక్విటీ)	36,893
ఎన్ఎస్ఈ (డెరివేటివ్స్)	10,36,180
ఎఫ్ఐఐ	212
డీఐఐ	325

ఏడాది చివరికల్లా నిఫ్టీ @ 11,500!:డాషే బ్యాంక్

ఈ ఏడాది డిసెంబర్ కల్లా నిఫ్టీ 11,500 పాయింట్లకు, సెన్సెక్స్ 37,000 పాయింట్లకు చేరుతాయని డాషే బ్యాంక్ అంచనా వేస్తోంది. కంపెనీల ఆర్థిక ఫలితాలు పటిష్టంగా ఉండనుండటమే దీనికి ప్రధాన కారణమని పేర్కొంది. గత ఏడాది ప్రపంచ మార్కెట్లలాగానే భారత మార్కెట్ కూడా మంచి లాభాలు సాధించిందని, ఒడిదుడుకులు స్వల్పంగా చోటు చేసుకున్నాయని వివరించింది. అయితే ఈ ఏడాది ఈ పరిస్థితి(స్వల్ప ఒడిదుడుకులు) ఉండకపోవచ్చని పేర్కొంది. చమురు ధరలు బ్యారెల్‌కు 70 డాలర్లకు మించి పెరిగితే భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపవచ్చని విశ్లేషించింది.

అపోలో మైక్రో సిస్టమ్స్ ఐపీఓ ధర రూ.270- 275

- ఈ నెల 10–12 మధ్య ఐపీఓ
- ఇష్యూ సైజ్ రూ.156 కోట్లు
- రిటైల్ ఇన్వెస్టర్లకు రూ.12 డిస్కౌంట్

న్యూఢిల్లీ: హైదరాబాద్‌కు చెందిన అపోలో మైక్రో సిస్టమ్స్ ఐపీఓ (ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్) ఈ నెల 10న ప్రారంభమవుతోంది. ఈ ఏడాది తొలి ఐపీఓ ఇదే. ఈ నెల 12న ముగిసే ఈ ఐపీఓ ధరల శ్రేణిని కంపెనీ, రూ.270– 275గా నిర్ణయించింది. ఈ ఐపీఓ ద్వారా ఈ కంపెనీ రూ.156 కోట్లు సమీకరించనుంది. చర మూలధన అవసరాలు, సాధారణ వ్యాపార కార్యకలాపాలకు ఈ నిధులను వినియోగిస్తామని కంపెనీ తెలిపింది. అర్హులైన ఉద్యోగులకు, రిటైల్ ఇన్వెస్టర్లకు ఇష్యూ ధరలో రూ.12 డిస్కౌంట్‌ను ఇవ్వనున్నామని కంపెనీ తెలిపింది. కంపెనీ షేర్లు ఈ నెల 22న బీఎస్ఈ, ఎన్ఎస్ఈలలో లిస్టయ్యే అవకాశాలున్నాయి. విమానయాన రంగం, రక్షణ, హోమ్‌లాండ్ సెక్యూరిటీ, రవాణా రంగాలకు ఇంటిగ్రేటెడ్ సొల్యూషన్లను ఈ కంపెనీ అందిస్తోంది. గతేడాది నవంబర్ నాటికి ఈ కంపెనీ ఆర్డర్ బుక్ రూ.98 కోట్లుగా ఉంది. హైదరాబాద్‌లో కంపెనీకి తయారీ ప్లాంట్ ఉంది.


ఎన్ఐఐటీ చేతికి ఈఐఐ

డీల్ విలువ 81 లక్షల డాలర్లు

న్యూఢిల్లీ: ఈగిల్ ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్‌ను(ఈఐఐ) నైపుణ్య శిక్షణ సంస్థ, ఎన్ఐఐటీ 81 లక్షల డాలర్లకు కొనుగోలు చేసింది. ఈఐఐ కొనుగోలుతో ఫార్మా, జీవ శాస్త్రాల పరిశ్రమలకు సంబంధించి తమ క్లౌడ్ ఆధారిత ఎంటర్‌ప్రైజ్ అప్లికేషన్ల శిక్షణ సామర్థ్యం మరింతగా విస్తరిస్తుందని ఎన్ఐఐటీ సీఈఓ సప్నేశ్ లల్లా తెలిపారు. పూర్తి నగదులోనే ఈ డీల్ ఉంటుందన్నారు. రాంచెస్టర్ (అమెరికా) కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఈఐఐ 2017, డిసెంబర్‌తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి 1.07 కోట్ల డాలర్ల టర్నోవర్ సాధించింది. ఎన్ఐఐటీ ఆధ్వర్యంలో స్వతంత్రంగానే కార్యకలాపాలు సాగిస్తామని ఈఐఐ సీఈఓ బాబ్ కానన్ చెప్పారు. ఇది తమకు మంచి అవకాశమన్నారు.

బలహీనంగానే క్యూ3 ఐటీ ఫలితాలు

నొమురు అంచనాలు



న్యూఢిల్లీ: భారత ఐటీ కంపెనీల క్యూ3 ఆర్థిక ఫలితాలు బలహీనంగా ఉండే అవకాశాలున్నాయని అంతర్జాతీయ ఆర్థిక సేవల సంస్థ, నొమురు అంచనా వేస్తోంది. ఐటీ కంపెనీల వృద్ధి నిలకడ కరెన్సీ పరంగా 7.3 (క్వార్టర్ ఆన్ క్వార్టర్ పరంగా 1.2) శాతమే ఉండొచ్చని పేర్కొంది. రూపాయి బలపడటం, వేతనాల పెంపు, ధరల ఒత్తిడి తదితర అంశాలు ఐటీ కంపెనీల మార్జిన్లపై ప్రతికూల ప్రభావం చూపుతాయని వివరించింది. వేతనాల పెంపు క్యూ4లో కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని వివరించింది. అయితే తక్కువ సంఖ్యలోనే కొత్త ఉద్యోగులను తీసుకోవడం, ఉన్న ఉద్యోగులను తొలగించడం ఒకింత ఊరటనిస్తాయని పేర్కొంది. కాగా అగ్రస్థాయి ఐటీ కంపెనీల ఆదాయ వృద్ధి ఈ క్యూ3లో అంతంతమాత్రంగానే ఉండొచ్చని కోటక్ ఇన్‌స్టిట్యూషనల్ ఈక్విటీస్ తన నివేదికలో పేర్కొంది.

ఐదేళ్లపాటు సగటున 6.7 శాతం వృద్ధి

భారత్‌పై రేటింగ్స్ ఏజెన్సీ ఫిచ్ అంచనా

ముంబై: వచ్చే ఐదేళ్ల పాటు సగటున 6.7 శాతం మేర వృద్ధి సాధించే సత్తా భారత్‌కి ఉందని, పెద్ద ఎకానమీల్లో అత్యంత వేగంగా ఎదిగే దేశంగా నిలవగలదని అంతర్జాతీయ రేటింగ్స్ ఏజెన్సీ ఫిచ్ పేర్కొంది. అసలు సామర్థ్యం, విధానకర్తలు నిర్దేశించుకున్న లక్ష్యాలకన్నా ఈ వృద్ధి రేటు తక్కువే అయినప్పటికీ చైనా, ఇండొనేసియా వృద్ధి అంచనాలైన 5.5 శాతం కన్నా అధికమేనని తెలిపింది. ఈ దేశాలు.. అత్యంత వేగంగా ఎదుగుతున్న ఎకానమీల్లో రెండో స్థానంలో ఉండనున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక యువజనాభా, ఉద్యోగాలు చేసే వయసు గల వారి సంఖ్య అత్యధికంగా ఉండటం మొదలైనవి భారత్‌కు సానుకూల అంశాలు అని ఫిచ్ ఒక నివేదికలో తెలిపింది. ఇక పెట్టుబడులు కూడా తోడ్పాటునివ్వగలవని వివరించింది. వచ్చే అయిదేళ్లలో ఉద్యోగాలు చేసే వయసు గల వారి సంఖ్య భారీగా పెరుగుతుందని, తద్వారా భారత్ వృద్ధికి మరింత ఊతం లభించగలదని ఫిచ్ తెలిపింది. ఇండొనేసియా, మెక్సికో, టర్కీ, బ్రెజిల్ కూడా ఇలాంటి ధోరణులతో లాభపడగలవని పేర్కొంది.

శాంసంగ్ ఫోన్లపై ఎయిర్‌టెల్, వొడాఫోన్ క్యాష్‌బ్యాక్


కొన్ని మోడళ్లకే వర్తింపు



న్యూఢిల్లీ: దేశీ దిగ్గజ టెలికం కంపెనీలు ఎయిర్‌టెల్, వొడాఫోన్ తాజాగా శాంసంగ్‌తో జతకట్టాయి. ఎంపిక చేసిన గెలాక్సీ జె–సిరీస్ మొబైల్స్‌పై రెండేళ్ల కాల వ్యవధిలో రూ.1,500 విలువైన క్యాష్‌బ్యాక్‌ను అందిస్తున్నాయి. ఎయిర్‌టెల్.. గెలాక్సీ జే2 (2017), జే5 ప్రైమ్, జే7 ప్రైమ్, జే7 ప్రో ఫోన్లపై ఆఫర్‌ను అందిస్తోంది. వీటి ధరల శ్రేణి రూ.6,990–రూ.19,900గా ఉంది. ఇక వొడాఫోన్.. గెలాక్సీ జే2 ప్రో, జే7 ఎన్ఎక్స్‌టీ, జే7 మ్యాక్స్ ఫోన్లపై ఆఫర్‌ను ఇస్తోంది. వీటి ధరల శ్రేణి రూ.8,490–రూ.16,900గా ఉంది. ఎయిర్‌టెల్ కస్టమర్లు బండిల్ ఆఫర్‌తోనూ శాంసంగ్ ఫోన్లను కొనుగోలు చేయవచ్చు. ఇందులో రూ.199 రీచార్జ్ ప్యాక్ ఉంటుంది. 28 రోజుల వ్యాలిడిటీ కలిగిన ఈ ప్యాక్‌లో రోజుకు 1 జీబీ డేటా, దేశంలో అన్‌లిమిటెడ్ కాలింగ్ సదుపాయం వంటి ప్రత్యేకతలున్నాయి.

రెండున్నరేళ్ల గరిష్టానికి రూపాయి

12 పైసలు లాభపడి 63.41కి చేరిక



ముంబై: ఫారెక్స్ మార్కెట్లో రూపాయి తన బలాన్ని ప్రదర్శిస్తోంది. డాలర్‌తో రూపాయి మారకం రెండున్నరేళ్ల గరిష్ట స్థాయిలకు చేరుకుంది. గురువారం ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌తో రూపాయి క్రితం ముగింపుతో పోలిస్తే 12 పైసలు లాభపడి 63.41వద్ద క్లోజయింది. క్రితం ముగింపు 63.53 కాగా, గురువారం ఫారెక్స్ మార్కెట్లో రూపాయి 63.59 వద్ద ప్రారంభమై 63.62 కనిష్ట స్థాయిని నమోదు చేసింది. అక్కడి నుంచి పుంజుకుని 63.36 వరకు బలపడింది. చివరికి 63.41 వద్ద ముగిసింది. 2015 జూలై 15 తర్వాత రూపాయి తిరిగి ఈ స్థాయిలో ముగియడం ఇదే మొదటిసారి. ఆర్థిక రంగం పట్ల ఆశావాదం, నిధుల రాకపై అంచనాలు ర్యాలీకి జోష్‌నిచ్చాయి.

ఎన్ఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PO	409.85	407.65
AMBUJA C	273.45	272.6
ASIAN PA	1172.05	1141.9
AXIS BAN	559.9	560.45
BAJAJ AU	3264.45	3241.05
BAJAJ FI	1754	1715.3
[illegible]	[illegible]	[illegible]

A B C D

20 MICRO	62.6	59.2
3M INDIA	19449.8	19400.4
5PAISA C	337.7	332.5
63 MOONS	117.95	119.4
8K MILES	860	884.35
AARTI DR	740.4	708
AARTI IN	1149.35	1151.85
AARVI EN	102	106
ABAN OFF	209.6	205.05
BEML LIM	1530.8	1523.9
BERGER P	265.65	263.2
BETA DRU	193	189.75
BF INVES	402.55	394.75
BF UTILI	528.55	510.95
BGR ENER	141.25	138.9
BHAGERIA	298.3	273.75
BHAGYANA	52	51.2
BHANSALI	207.3	197.45
BHARAT B	1398.9	1379.55
BHARAT F	726.95	733.1
BHARAT F	1003.65	993.4
DIXON TE	4127.4	4200.45
DOLLAR I	462.85	457.2
DOLPHIN	126.35	124.5
DR. LAL	896.2	885.8
DYNACONS	57.8	61.35
DYNAMATI	2243.45	2274.85
[illegible]	[illegible]	[illegible]

E F G H

ECE INDU	379.95	392.4
ECLERX S	1549.8	1552.2
EDELWEIS	285.35	282.45
GUJARAT	849.55	873.2
GUJARAT	894.25	890.45
GULF OIL	999.35	997.1
GULSHAN	88.4	85.2
HARITA S	988.7	961.9
HATSUN A	835.15	829.4
HB STOCK	53.6	51.05
HCL INFO	59.45	59.65
HDFC STA	399	385.65
HEALTHCA	296.3	279.9
HEC INFR	176	167.65
HEG LTD	2542.8	2676.6
[illegible]	[illegible]	[illegible]

I J K L

JINDAL W	587.95	581.2
JK CEMEN	1123.95	1114
JK LAKSH	447.9	441.9
JK PAPER	164.05	145.45
JK TYRE	150.6	148.8
JKUMAR I	314.35	316
JM FINAN	157.35	155.05
JMC PROJ	637.1	633.95
JOCIL LI	202.5	203.2
JOHNSON	2673.05	2619.5
JSW ENER	91.05	90.3
JSW HOLD	1778.7	1781.65
[illegible]	[illegible]	[illegible]

M N O P

MAX INDI	123.4	123.35
MAX VENT	90.6	91.6
MAYUR UN	505.75	514.95
MAZDA LI	427.85	406.5
MCLEOD R	195.95	198.7
MEGHMANI	122.8	109.45
MENON BE	101.9	96.7
MEP INFR	99.5	100.05
MERCK LI	1361	1320.25
MINDA CO	213.3	211.55
MINDA IN	1251.55	1253.3
MINDTECK	76.75	78.2
PLASTIBL	239.85	234.6
PNB HOUS	1300.75	1305.4
PNC INFR	206.05	205.5
PODDAR H	1336.7	1339.75
PODDAR P	300.75	296.2
POKARNA	221.7	221.05
POLY MED	279.8	277.35
POLYPLEX	549.9	551.5
PONNIE S	171.3	173
POWER ME	877.55	870.4
PPAP AUT	668.05	688.7
PRABHAT	232.95	242.1
[illegible]	[illegible]	[illegible]

R S T U

SHALBY L	243.5	238.8
SHALIM P	199.6	198.6
SHANKARA	1730.45	1772.65
SHANTHI	160.45	160
SHARDA C	469.05	453.35
SHARDA M	2553.2	2525.25
SHEELA F	1696.75	1688.25
SHEMAROO	416.95	425.6
SHILPA M	621.7	610.4
SHIPPING	96.5	96.05
SHIRPUR	190.85	195.5
SHIVAM A	100.4	101.5
THE GROB	1694	1613.35
THE HI-T	537.55	541.5
THE INDI	125.9	121.35
THE INDI	190.35	186.4
THE MAND	163.2	156.4
THE NEW	624.55	621.15
THE P K	379.9	390.9
THE PHOE	580.6	618.25
THE RAMC	801.35	793.8
THE RUBY	422.15	405.65
THE TINP	276.8	259.8
THEMIS M	684.65	704
[illegible]	[illegible]	[illegible]

V W X Z

[illegible]	[illegible]	[illegible]

నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ

[illegible]	[illegible]	[illegible]

బీఎస్ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
[illegible]	[illegible]	[illegible]

ఇంటర్ ప్రీ ఫైనల్ పరీక్షలు రీషెడ్యూల్

జన్మభూమి కార్యక్రమం నేపథ్యంలో పరీక్షల తేదీల్లో మార్పులు

సాక్షి, విశాఖపట్నం: జన్మభూమి–మాఊరు కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్యార్థులు విధిగా పాల్గొనాలని ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం తాజాగా ఇంటర్ ప్రీ–ఫైనల్–1 పరీక్షలను రీషెడ్యూల్ చేసింది. జనవరి 2 నుంచి 11 వరకు జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నెల 19 నుంచి 25 వరకు జరగాల్సిన ప్రీ–ఫైనల్–1 పరీక్షల తేదీలను ప్రభుత్వం మార్చింది. తాజా నిర్ణయం ప్రకారం వీటిని 22 నుంచి 25 వరకు, 30, 31 తేదీల్లో నిర్వహించాలని గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్రంలోని ఆర్ఐవోలు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు ఇంటర్ బోర్డు కార్యదర్శి బి.ఉదయలక్ష్మి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, జన్మభూమిని దృష్టిలో ఉంచుకుని ఇంటర్ విద్యార్థులకు సంక్రాంతి సెలవులను కూడా ప్రభుత్వం మార్పు చేసింది. వాస్తవానికి ఇంటర్మీడియట్ బోర్డు జనవరి 7 నుంచి 16 వరకు సంక్రాంతి సెలవులను ప్రకటించింది. అయితే ఈ సెలవులను జనవరి 12 నుంచి 20 వరకు ప్రభుత్వం మార్పు చేసింది.

125 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

యూనివర్సిటీక్యాంపస్: ఎస్వీ యూనివర్సిటీలోని 125 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి గురువారం సాయంత్రం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ పోస్టులకు ఫిబ్రవరి 2లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. పూర్తి వివరాలను www. svuniversity. edu. in వెబ్‌సైట్ నుంచి పొందవచ్చు.

రూ. 2 లక్షల కోట్లతో రాష్ట్ర బడ్జెట్: యనమల

అమలాపురం టౌన్: రాష్ట్ర బడ్జెట్‌ను 2018– 19 సంవత్సరానికిగాను రూ. 2 లక్షల కోట్లతో రూపొందిస్తున్నట్లు రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు వెల్లడించారు. గతేడాది రాష్ట్ర బడ్జెట్‌ను రూ.1.56 లక్షల కోట్లతో రూపొందిస్తే.. ఈ ఆర్థిక సంవత్సరం రూ. 2 లక్షల కోట్లతో అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా అమలాపురంలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డైరెక్టర్ మెట్ల రమణబాబు స్వగృహంలో యనమల గురువారం మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌పై ఈ నెలాఖరున రాష్ట్రంలోని ఆర్థికవేత్తలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుంటామన్నారు. సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు, దాట్ల బుచ్చిబాబు, పులపర్తి నారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బీసీల్లో చేర్చే వరకు సీఎంను నిద్రపోనివ్వం

కాపు ఉద్యమ నేత ముద్రగడ



పట్నంబజారు (గుంటూరు) / తిరుపతి అర్బన్/ కోవూరు: కాపులకు బీసీ రిజర్వేషన్లు కల్పిస్తామన్న హామీని సంక్రాంతి నాటికి అమలు చేయాలని కాపు ఉద్యమనేత ముద్రగడ పద్మనాభం కోరారు. కాపులను బీసీల్లో చేర్చేవరకు తాము నిద్ర పోమని, సీఎం చంద్రబాబుని కూడా నిద్రపోనివ్వమని స్పష్టం చేశారు. శ్రీకృష్ణదేవరాయ సంఘం నాయకులు కిలారి పాండురంగారావు ఇటీవల మరణించిన నేపథ్యంలో గురువారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ముద్రగడ గుంటూరు వచ్చారు. ముందుగా పాండురంగారావు చిత్రపటానికి నివాళుల ర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యుడు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిలారి రోశయ్యను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ కానుకగా కాపులను బీసీల్లోకి చేరుస్తూ బిల్లు జారీ చేయాలని సీఎంను కోరామన్నారు. బిల్లు ప్రవేశ పెట్టడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తే ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

కళతప్పిన రెండో ముంబై!

నోట్ల రద్దు, జీఎస్టీతో కుదేలైన బంగారం మార్కెట్

- రెండో ముంబైలో వెలవెలబోతున్న పసిడి వ్యాపారాలు
- పనులు లేక ఆటో డ్రైవర్లు, కూలీలుగా మారిన స్వర్ణకారులు
- రోజుకు రూ.14 కోట్ల దాకా నష్టం
- గత ఆర్నెళ్లలో రూ.2 వేల కోట్ల వ్యాపారం ఆవిరి



వర్క్ షాపులో పనులు లేక ఖాళీగా కూర్చున్న స్వర్ణకారులు

ప్రొద్దుటూరు క్రైం: బంగారం వ్యాపారం జోరుగా సాగే వైఎస్సార్ జిల్లా ప్రొద్దుటూరు మార్కెట్‌లో మెరుపులు మందగించాయి. రెండో ముంబైగా వ్యవహరించే ప్రొద్దుటూరులో పసిడి వ్యాపారులు పెద్దనోట్ల రద్దు షాక్ నుంచి తేరుకునేలోపే జీఎస్టీ బాంబు పేలటంతో కుదేలయ్యారు.

500 దుకాణాలు..

ప్రొద్దుటూరులో 500కిపైగా బంగారం విక్రయించే దుకాణాలు, 5 వేలమందికిపైగా స్వర్ణకారులు ఉన్నారు. తక్కువ లాభంతో స్వచ్ఛమైన బంగారం విక్రయించే వ్యాపారులతోపాటు ఆభరణాలను అందంగా మలిచే స్వర్ణకారులకు పేరుపొందిన ప్రొద్దుటూరుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు కొనుగోళ్ల కోసం వస్తుంటారు. స్థానిక వ్యాపారులు ఆడంబరాలకు పోరు. పెద్ద పెద్ద షోరూంలు, విలాసవంతమైన షోకేజ్‌లు ఇక్కడ ఉండవు. కష్టమర్లతో పాటు నేలపై కూర్చొని వ్యాపారం చేస్తారు.

నోట్ల రద్దుతో కోలుకోలేని పసిడిపురి

బంగారం వ్యాపారాలపై గతంలో 2 శాతం ట్యాక్స్ విధించిన కేంద్ర ప్రభుత్వం వ్యాపారులు నెలల తరబడి ఆందోళన చేయటంతో విరమించుకుంది. అనంతరం పెద్దనోట్ల రద్దు నిర్ణయం బులియన్ మార్కెట్‌పై పిడుగు పడినట్లైంది. ఐదారు నెలల పాటు దుకాణాలు వెలవెలబోయాయి. ఒక్కసారిగా బంగారం దిగుమతులు ఆగిపోవడంతో కొనుగోళ్లు నిలిచిపోయాయి. పనులు లేక పలువురు స్వర్ణకారులు ఆటోడ్రైవర్లుగా, బేల్దార్ కూలీలుగా మారాల్సిన దుస్థితి ఏర్పడింది.

జీఎస్టీతో కుదేలైన మార్కెట్

ప్రొద్దుటూరు మార్కెట్‌ను జీఎస్టీ మరోసారి దారుణంగా దెబ్బ కొట్టింది. గతంలో ఇక్కడ నిత్యం సుమారు రూ.20 కోట్ల మేర వ్యాపారాలు జరిగేవి. ఆన్‌లైన్‌లో సుమారు రూ.5 కోట్ల మేర లావాదేవీలు నిర్వహించేవారు. జీఎస్టీ వల్ల ప్రస్తుతం రోజుకు రూ.12 కోట్ల నుంచి రూ.14 కోట్లు మాత్రమే లావాదేవీలు జరుగుతున్నట్లు సమాచారం. జీఎస్టీ మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు ఆరునెలల కాలంలో రూ.2 వేల కోట్ల మేర వ్యాపారం కోల్పోయినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

పాన్‌కార్డు, ఆధార్‌కార్డ్ లేకుంటే వెనక్కు

క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు ద్వారా కొంటే అదనంగా ట్యాక్స్ పడుతుండటం వల్ల కూడా కొనుగోలు దారులు ముందుకు రావటం లేదని వ్యాపారులు చెబుతున్నారు. గతంలో అవసరం లేకున్నా బంగారాన్ని కొనుగోలు చేసేవారని, అందువల్ల వ్యాపారాలు బాగా జరిగేవని స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు మున్వర్ హుస్సేన్ తెలిపారు. మరోవైపు గ్రామీణులు, మధ్యతరగతి వారికి పాన్ కార్డులు లేవు. ఇది కూడా ఎక్కువ మొత్తంలో కొనుగోళ్లు చేయకపోవటానికి కారణం అని చెబుతున్నారు.

జీఎస్టీపై అవగాహన ఏది?

జీఎస్టీపై ఇప్పటికీ స్పష్టమైన అవగాహన లేదని వ్యాపారులు చెబుతున్నారు. గతంలో ప్రతివారం స్టేట్‌మెంట్ పంపాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. తర్వాత 10 రోజులకు ఒకమారు పంపిస్తే చాలన్నారు. ఇప్పుడు 3 నెలలకు ఒకసారి జీఎస్టీ స్టేట్‌మెంట్‌ను పంపించాలని అంటున్నారు. ఆన్‌లైన్‌లో పంపించే స్టేట్‌మెంట్లో తప్పులు దొర్లితే మాత్రం ఎలా పంపాలో చెప్పేవాళ్లే లేరని వ్యాపారులు అంటున్నారు. ఆడిటర్లు, సేల్‌ట్యాక్స్ అధికారులు జీఎస్టీ సందేహాలను నివృత్తి చేయలేకపోతున్నారని అంటున్నారు.

కంప్యూటర్, అకౌంటెంట్ కావాల్సిందే


ప్రొద్దుటూరులో వందేళ్ల నుంచి బంగారు వ్యాపారాలు జరుగుతున్నాయి. ఇక్కడ వంశపారంపర్యంగా ఇదే వ్యాపారం చేసేవాళ్లు అధికంగా ఉన్నారు. వీరిలో చాలామంది అరకొరగానే చదువుకున్నారు. జీఎస్టీ వల్ల కంప్యూటరైజ్డ్ స్టేట్‌మెంట్లు పంపాల్సి రావడంతో ఒక కంప్యూటర్, అకౌంటెంట్‌ను పెట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొందని వ్యాపారులు వాపోతున్నారు.

జీఎస్టీతో వ్యాపారాలు పడిపోయాయి



పెద్దనోట్ల రద్దుతో పడిపోయిన వ్యాపారాలు.. జీఎస్‌తో కుదేలయ్యాయి. బంగారం దుకాణాలకు వచ్చేవారే లేరు. ఒక్కోరోజు బోణీ కూడా కాక దుకాణాల్లో టీవీలు చూస్తూ కూర్చుంటున్నాం. – కాసుల రంగయ్య, బంగారు వ్యాపారి, ప్రొద్దుటూరు.

50 శాతం వర్క్‌షాపుల మూత



మార్కెట్‌లో పనులు లేక 50 శాతానికి పైగా వర్క్‌షాపులు మూతపడ్డాయి. గతంలో చేతినిండా పని ఉండేది. ఇప్పుడు బాడుగలు కూడా చెల్లించలేని పరిస్థితి ఏర్పడింది. చాలామంది స్వర్ణకారులు ఇతర పనులకు వెళ్తున్నారు. – మున్వర్‌హుసేన్, స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు, ప్రొద్దుటూరు.

కూలి పనికి వెళ్తున్నా



గతంలో బంగారం పని చేశా. పనులు లేక కొద్ది రోజులుగా గుమాస్తా పనికి వెళ్తున్నా. నాతో పాటు చాలా మంది స్వర్ణకారులు పని లేక కూలీలుగా మారారు. – ఎం. సురేంద్ర, ప్రొద్దుటూరు.

వ్యాపారులపై జీఎస్టీ పెద్ద భారం



జీఎస్టీతో బంగారం వ్యాపారులపై మోయలేని భారం పడింది. ట్యాక్స్ భయంతో కొనేవాళ్లే కరువయ్యారు. – రామమనోహర్, గోల్డ్ మర్చంట్ అసోసియేషన్, ప్రొద్దుటూరు

శ్రీకాళహస్తి అనుబంధ ఆలయంలో క్షుద్రపూజలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ముక్కంటి దేవస్థానానికి అనుబంధంగా ఉన్న వేడాం సమీపంలోని భైరవకోనలోని కాలభైరవుడి ఆలయంలో రెండు రోజుల క్రితం పౌర్ణమి సందర్భంగా దేవస్థానానికి చెందిన సూపరింటెండెంట్ ధనపాల్ ఆధ్వర్యంలో క్షుద్రపూజలు నిర్వహించినట్లు సామాజిక మాధ్యమాల్లో పలు వీడియోలు హల్‌చల్ చేశాయి. భైరవకోనలోని ఆలయం అర్చకుడిని పక్కన పెట్టి ధనపాల్ పౌర్ణమి రోజే కాదు... కొద్ది రోజులుగా రాత్రి సమయంలో తమిళనాడుకు చెందిన భక్తులతో కలసి క్షుద్రపూజలు చేస్తున్నారని ఈఓ భ్రమరాంబ వెల్లడించారు. అలాగే సూపరింటెండెంట్ ధనపాల్ ముక్కంటీశుని అన్నదానం, ప్రసాదాల కౌంటర్ల వద్ద కొంత మొత్తాన్ని రెండు రోజుల తర్వాత చెల్లిస్తానని అప్పుగా తీసుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన్ని సస్పెండ్ చేస్తూ దేవస్థానం ఈఓ భ్రమరాంబ గురువారం ఆదేశాలు జారీ చేశారు. గతంలోను ఆయన రాహుకేతు పూజా కౌంటర్ వద్ద కొంత మొత్తాన్ని అప్పుగా తీసుకున్నందున సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.

పింఛన్ అడిగితే బెదిరించారు

టీడీపీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం.. పరిస్థితి విషమం



చికిత్స పొందుతున్న సత్యనారాయణ

బుక్కపట్నం: తన తల్లికి అర్హత ఉన్నా.. పింఛన్ ఎందుకివ్వలేదని అడిగిన ఓ టీడీపీ కార్యకర్తను స్థానిక టీడీపీ నేతలు బెదిరించారు. ఆదుకోవాల్సిన సొంత పార్టీ వారే రౌడీల్లా వ్యవహరించడంతో మనస్తాపం చెందిన అతను విష గుళికలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అనంతపురం జిల్లా బుక్కపట్నం మండలం క్రిష్ణాపురంలో ఈ ఘటన చోటుచేసుకుంది. క్రిష్ణాపురానికి చెందిన టీడీపీ కార్యకర్త మెడమనూరు సత్యనారాయణ అలియాస్ పాల సత్యం (36) తన తల్లి నారాయణమ్మకు వితంతు పింఛన్ ఇవ్వాలని అధికారులు, స్థానిక టీడీపీ నేతల దృష్టికి తీసుకెళ్లాడు. అయితే, స్థానిక ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నావనీ.. పింఛన్ ఇవ్వడం కాదు కదా.. నీ పని త్వరలోనే చూస్తామంటూ బెదిరించారు. దీంతో పాల సత్యం భయాందోళనతో బుధవారం రాత్రి విష గుళికలు తీసుకున్నాడు. ఇది గమనించిన కుటుంబీకులు వెంటనే అతన్ని బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ నుంచి అనంతపురంలోని పావని ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. తన కుమారునికి ఏదైనా జరిగితే స్థానిక టీడీపీ నేతలు, ఎమ్మెల్యే పల్లె రఘునాథరెడ్డిలే బాధ్యత వహించాలని యువకుడి తల్లి చెబుతోంది.

సెల్‌ఫోన్లపై ప్రేమ..మరుగుదొడ్లపై లేదు

ఇచ్ఛాపురం జన్మభూమిలో సీఎం వ్యాఖ్య



సాక్షి ప్రతినిధి, శ్రీకాకుళం: ప్రజలకు సెల్‌ఫోన్లపై ఉన్నంత ప్రేమ మరుగుదొడ్లపై ఉండటం లేదని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. మరుగుదొడ్ల వాడకంపై ప్రజల్లో చైతన్యం రావాలన్నారు. బహిరంగ మలవిసర్జన అలవాటును దూరం చేసేందుకు గ్రామాల్లో చెంబుకు శవయాత్ర నిర్వహించాలన్నారు. గురువారం శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో నిర్వహించిన 'జన్మభూమి–మా ఊరు' కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొని మాట్లాడారు. అయ్యప్ప దీక్ష, భవానీ దీక్ష, సింహాచలం అప్పన్న దీక్ష మాదిరిగానే ఆత్మగౌరవ దీక్ష కూడా చేపట్టాలని పిలుపునిచ్చారు. దేవాలయాలు, చర్చిలు, మసీదులలో ప్రార్థనలు చేసుకున్నట్లే మరుగుదొడ్డి వినియోగంపై ప్రచారం జరగాలని సూచించారు. మరుగుదొడ్లు నిండిపోతే తోడించడానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు.

మార్చి 31 నాటికి పూర్తి కావాలి

రాష్ట్రంలో మార్చి తర్వాత మరుగుదొడ్లు లేని గ్రామాలు ఉండకూడదని సీఎం పేర్కొన్నారు. మార్చి 31వ తేదీలోగా మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. లేదంటే ఆ ఊరిలో బస చేసి లక్ష్యం పూర్తయిన తర్వాతే గ్రామం నుంచి వెళ్తానని చెప్పారు. సంక్రాంతి తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా 2.50 లక్షల ఇళ్లలో గృహ ప్రవేశాలు నిర్వహిస్తామని తెలిపారు.

సీఎంను పొగిడిన బాలికకు రూ. 50 వేలు

దాదాపు గంటన్నర పాటు సాగిన సీఎం ప్రసంగం ఎక్కువ భాగం మరుగుదొడ్ల గురించే సాగింది. చివరిలో విద్యార్థులతో చంద్రబాబుకు అభినందనల కార్యక్రమం నిర్వహించారు. మూడో తరగతి విద్యార్థిని రిషిత పొగడ్తలకు పొంగిపోయిన చంద్రబాబు ఆమె పేరుతో రూ.50 వేలు డిపాజిట్ చేయాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో మంత్రులు పితాని సత్యనారాయణ, కింజరాపు అచ్చెన్నాయుడు, కిమిడి కళావెంకటరావు, శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు, జడ్పీ చైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి, అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా కలెక్టరు కె.ధనంజయరెడ్డి, ఎస్పీ సీఎం త్రివిక్రమవర్మ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై హత్యాయత్నం



చికిత్స పొందుతున్న క్రిష్ణమూర్తి

మదనపల్లె క్రైం: వైఎస్సార్‌సీపీ కార్యకర్తపై టీడీపీ నాయకులు గురువారం హత్యాయత్నానికి పాల్పడ్డారు. తీవ్రంగా గాయపడిన బాధితుడిని కుటుంబ సభ్యులు మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితుడి కథనం మేరకు.. చిత్తూరు జిల్లా పెద్దతిప్పసముద్రం ఎస్సీ కాలనీకి చెందిన లక్ష్మన్న కుమారుడు రంగాల క్రిష్ణమూర్తి(39) కూలి పనులు చేస్తూ భార్య, నలుగురు పిల్లలను పోషించుకుంటున్నాడు. వైఎస్సార్‌సీపీలో బూత్ కమిటీ సభ్యుడిగా చురుగ్గా పనిచేస్తున్నాడు. చిత్తూరు జిల్లాలో సాగుతున్న ప్రజా సంకల్ప యాత్రలో కూడా పాల్గొన్నాడు. దీంతో క్రిష్ణమూర్తిపై అదే కాలనీకి చెందిన జన్మభూమి కమిటీ సభ్యుడు టి.శ్రీనివాసులు కక్ష పెంచుకున్నాడు. 2 రోజులుగా పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి వేధింపులకు గురిచేస్తున్నాడు. గురువారం ఇంటికి వచ్చిన క్రిష్ణమూర్తిపై పోలీసులు చూస్తుండగానే శ్రీనివాసులు, అతని అనుచరులు వెంకటాద్రి, మాధవ్ కర్రలు, రాళ్లతో దాడి చేశారు. అయినా పోలీసులు అడ్డుకోకపోవడంతో క్రిష్ణమూర్తి తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబసభ్యులు వెంటనే అతన్ని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. దాడిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

నేడు శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లు విడుదల

ఉదయం 10 గంటల నుంచి ఆన్‌లైన్‌లో బుకింగ్

సాక్షి, తిరుమల/తిరుపతి అర్బన్

తిరుమల శ్రీవారి ఆలయంలో 2018 ఏప్రిల్‌లో నిర్వహించే వివిధ ఆర్జిత సేవలకు సంబంధించిన టికెట్లను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) శుక్రవారం విడుదల చేయనుంది. సాధారణ బుకింగ్ ద్వారా విశేషపూజ, కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ, వసంతోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను పొందవచ్చు. సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన, నిజపాద దర్శనం టికెట్లను లక్కీడిప్ పద్ధతిలో కేటాయించనున్నారు. శుక్రవారం ఉదయం 10.00 గంటల నుంచి ఆన్‌లైన్‌లో www. ttd revoa n i ne. com వెబ్‌సైట్ ద్వారా టికెట్లకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుకు వారం రోజుల పాటు గడువు ఉంటుంది. తర్వాత కంప్యూటర్ ర్యాండమ్ పద్ధతిలో లక్కీడిప్ ద్వారా భక్తులకు టికెట్లు కేటాయిస్తారు. టికెట్లు పొందిన భక్తులు వారం రోజుల్లో నగదు చెల్లించాల్సి ఉంటుంది. నగదు చెల్లించని భక్తుల టికెట్లు రెండోసారి డిప్ ద్వారా ఇతర భక్తులకు కేటాయించనున్నారు.

నేడు డయల్ యువర్ టీటీడీ ఈవో...

తిరుమలలో ''డయల్ యువర్ టీటీడీ ఈవో'' కార్యక్రమాన్ని నేటి శుక్రవారం ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా టీటీడీ పరిధిలో ఎదురయ్యే సమస్యలు, సూచనలపై భక్తులు 0877–2263261 నెంబరుకు డయల్ చేసి ఫోన్ ద్వారా నేరుగా టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌కు తెలియజేయవచ్చు.



ల్యాప్‌టాప్‌లో సీసీ కెమెరా పనితీరును వివరిస్తున్న సీవీఎస్‌వో రవికృష్ణ

1400 సీసీ కెమెరాలతో తిరుమలలో భద్రత..

తిరుమలలో 1400 సీసీ కెమెరాలతో పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తామని టీటీడీ సీవీఎస్‌వో ఆకే.రవికృష్ణ తెలిపారు. గురువారం తిరుమలలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఇందుకోసం నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ సహకారం తీసుకుంటున్నామన్నారు. మొదటి దశలో హైసెక్యూరిటీ జోన్‌లోని శ్రీవారి ఆలయం, పరకామణి, మాడ వీధుల్లో మొత్తం 280 సీసీ కెమెరాల్లో 175 ఫిక్స్‌డ్ కెమెరాలు, 87 పీటీజె కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. సోమవారం నుంచి దీనికి సంబంధించిన పనులు ప్రారంభిస్తామన్నారు. అగ్ని ప్రమాదాలు గుర్తించేందుకు స్మోక్ డిటెక్టర్, అసాంఘిక శక్తులను గుర్తించేందుకు ఫేస్ రికగ్నిషన్, భక్తుల రద్దీని తెలుసుకునేందుకు క్రౌడ్ కంట్రోల్ కెమెరాలను వినియోగిస్తామని చెప్పారు.

తిరుమలలో ఏర్పాటు చేయబోయే సీసీ కెమెరాల పనితీరును సీవీఎస్‌వో లాబ్‌టాప్‌లో చూపించారు. ఈ సమావేశంలో వీఎస్‌వోలు రవీంద్రారెడ్డి, సదాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తలనీలాల విక్రయం ద్వారా రూ.6.39 కోట్లు

శ్రీవారికి భక్తులు సమర్పించిన తలనీలాలకు గురువారం ఈ–వేలం నిర్వహించారు. దీని ద్వారా టీటీడీకి రూ.6.39 కోట్ల ఆదాయం వచ్చింది. 1,97,200 కిలోల వెంట్రుకలు విక్రయించినట్టు మార్కెటింగ్ విభాగం అధికారులు తెలిపారు. వాటిల్లో మొదటి రకం కిలో రూ.22,494 చొప్పున 600 కిలోలు విక్రయించగా రూ.1.35 కోట్లు ఆదాయం వచ్చిందని, రెండవ రకం కిలో రూ.17,223 చొప్పున 2,400 కిలోలు విక్రయించగా రూ.4.13 కోట్లు, మూడవ రకం కిలో రూ.2,833 చొప్పున 500 కిలోలకు రూ.14.17 లక్షలు, నాలుగో రకం కిలో రూ.1,195 చొప్పున 200 కిలోలకు రూ.2.39 లక్షలు, ఐదవ రకం కిలో రూ.24 చొప్పున 1.93 లక్షల కిలోలకు రూ.46.32లక్షలు ఆదాయం వచ్చిందని చెప్పారు. తెల్లవెంట్రుకలు కిలో రూ.5,462 చొప్పున 500 కిలోలు విక్రయించడంతో రూ.27.31 లక్షల ఆదాయం వచ్చిందని వారు వెల్లడించారు.

మౌజన్ ఇంటి కర్టెన్‌కు నిప్పు

- రాజమహేంద్రవరంలో మరో ఘటన
- లాలాచెరువు మౌజన్ హత్య నిందితుడిని పట్టుకున్న మరుసటి రోజే ఘటన

సాక్షి, రాజమహేంద్రవరం

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో మౌజన్‌ను హత్యచేసిన సంఘటన మరువకముందో గురువారం తెల్లవారుజామున మరో ఘటన జరిగింది. నగరం నడిబొడ్డున ఉన్న జాంపేటలోని ఖురేషి మసీదు మౌజన్ మహ్మద్ మున్నీరు ఇస్లాం ఇంటి గుమ్మం కర్టన్‌కు తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టి పరారయ్యారు. మసీదు వెనుక ఉన్న ఇంటిలో మౌజన్ మహ్మద్ మున్నీరు ఇస్లాం తన భార్య, ఇద్దరు పిల్లలతో ఉంటున్నారు. కర్టన్ కాలుతున్న విషయం గమనించిన ఎదురు ఇంటిలోని వారు మంటలు ఆర్పివేశారు. అంతకుముందు, గత సోమవారం అర్ధరాత్రి మౌజన్ ఇంటి ముందు ఖురాన్‌ను కాల్చివేశారు. గ్రంథంలోని పేజీలను చించి ఇంటి చుట్టుపక్కల చెల్లాచెదురుగా పడేశారు. సోమవారం అర్ధరాత్రి ఆ వీధిలో నుంచి హడావుడిగా ఓ వ్యక్తి వచ్చినట్లు చెబుతున్నారు. ఏపీ31 ఏజీ1514 నంబరు గల మారుతి 800 కారులో అగంతకులు పరయ్యారని రెహ్మత్‌నగర్ మసీదు కార్యదర్శి అబీద్ చెబుతున్నారు.



కాలి ఉన్న మౌజన్ ఇంటి గుమ్మం కర్టన్



మౌజన్ ఇంటి పెరటిలో ఖురాన్ కాల్చివేసిన ప్రాంతం.

పోలీసులకు సవాల్‌గా ఘటన

కాగా, మౌజన్‌ను హత్య చేసిన నిందితుడిని అరెస్టు చూపిన మరుసటి రోజే జాంపేట మసీదు మౌజన్ ఇంటి కర్టెన్‌కు దుండగులు నిప్పు పెట్టడం పోలీసులకు సవాల్‌గా మారింది. తాము పూర్తి అభద్రతా భావంలో ఉన్నామని రెహ్మత్ నగర్ మసీదు కార్యదర్శి అబీద్ పేర్కొన్నారు. నగరంలో ఉన్న 23 మసీదుల వద్ద మూడు రోజుల్లో భద్రత ఏర్పాట్లు చేస్తామని లాలాచెరువు ఘటన జరిగిన రోజు చెప్పిన ప్రభుత్వం ఆ మేరకు చేయకపోవడంతోనే ఈ ఘటన చోటుచేసుకుందన్నారు. విద్వేషాలు రెచ్చగొట్టేందుకే ఎవరో ఇలా చేస్తున్నారని ఆరోపించారు. ముస్లింలపై దాడులు జరగకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కాగా, సంక్రాంతి పండుగ నేపథ్యంలో బంద్ చేసే ఆలోచనను విరమించుకుంటున్నామని అబీద్ చెప్పారు. ఇదిలా ఉంటే, సమాచారం అందుకున్న అర్బన్ ఎస్పీ బి.రాజకుమారి జాంపేటలోని ఘటనా స్థలాన్ని పరిశీలించి కాలిన కర్టెన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దుండగులు సోమవారం కారులో వచ్చారన్న సమాచారం మేరకు మసీదు ఎదురుగా చికెన్ దుకాణంలో ఉన్న సీసీ కెమెరాల రికార్డు పుటేజిని పరిశీలించి తీసుకెళ్లారు.



రామలింగేశ్వర ఆలయంలో శివలింగానికి పూజలు చేస్తున్న వానరం

శివలింగానికి పూజలు చేసిన వానరం

టెక్కలి: దేవుడుకి మనం పూజలు చేసినట్టే ఓ వానరం కూడా శివలింగానికి అక్షింతలు, పూలు వేస్తూ పూజలు చేసింది. ఈ అరుదైన సంఘటన శ్రీకాకుళం జిల్లాలో చోటుచేసుకుంది. టెక్కలిలోని పట్టు మహాదేవి కోనేరు గట్టుపై ఉన్న శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో పురోహితులు రాజేశ్, శివకుమార్ గురువారం ఉదయం పూజలు చేస్తున్నారు. ఇదే సమయంలో వానరం ఆలయంలోకి వచ్చింది. పళ్లెంలో ఉన్న అక్షింతలు, పువ్వులు తీసుకొని శివలింగంపై వేసి పూజలు చేసింది. అలాగేర స్వామికి దండం పెడుతూ భక్తులను ఆశ్చర్యానకి గురి చేసింది.

సాక్షి స్పోర్ట్స్
శుక్రవారం 5-1-2018



ఆస్ట్రేలియన్ ఓపెన్‌కు ఆండీ ముర్రే దూరం

టెన్నిస్ సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ ఆస్ట్రేలియన్ ఓపెన్ నుంచి ప్రపంచ మాజీ నంబర్‌వన్ ఆండీ ముర్రే వైదొలిగాడు. తుంటి గాయం నుంచి ఇంకా కోలుకోకపోవడంతో తానీ నిర్ణయం తీసుకున్నానని ముర్రే తెలిపాడు. 30 ఏళ్ల ఈ బ్రిటన్ స్టార్ ఐదుసార్లు (2010, 2011, 2013, 2015, 2016) ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఫైనల్‌కు చేరుకున్నా ఐదుసార్లూ రన్నరప్ ట్రోఫీతోనే సరిపెట్టుకున్నాడు. మణికట్టు గాయం కారణంగా జపాన్ స్టార్ నిషికోరి కూడా ఆస్ట్రేలియన్ ఓపెన్ నుంచి వైదొలిగాడు.

‘ఫ్రీడమ్’ ఎవరి సొంతం!

భారత్, దక్షిణాఫ్రికా రసవత్తర పోరుకు సిద్ధం • నేటి నుంచి తొలి టెస్టు మ్యాచ్

పాత రికార్డును మార్చేందుకు భారత్ • ప్రతీకారం కోసం సఫారీ జట్టు

భారత జట్టు ఆఖరి సారిగా మూడేళ్ల క్రితం ఆస్ట్రేలియా గడ్డపై టెస్టు సిరీస్‌లో ఓడింది. ఆ తర్వాత సొంతగడ్డపై ఆరు సిరీస్‌లు గెలిస్తే, మరో రెండు శ్రీలంకలో, ఒకటి బలహీన విండీస్‌లో నెగ్గింది. అయితే ఇదంతా ఒక ఎత్తు... ఇప్పుడు ఆడబోయే పరిస్థితులు మరొక ఎత్తు. కొత్త సంవత్సరంలో దక్షిణాఫ్రికా రూపంలో మన ఎదురుగా కొత్త సవాల్ నిలిచింది. పాతికేళ్లలో సాగిన ఆరు ప్రయత్నాల్లో ఒక్కసారి కూడా సిరీస్ గెలవలేని సఫారీ మైదానాల్లో మన అసలు సత్తాకు పరీక్ష ఎదురు కాబోతోంది.

మీ గల్లీలో కొట్టడం కాదు... మా గల్లీకి రా చూసుకుందాం... దక్షిణాఫ్రికా ఆటగాళ్ల మనసులో సరిగ్గా ఇప్పుడు ఇదే ఆలోచన కొనసాగుతున్నట్లుంది. రెండేళ్ల క్రితం భారత్‌లో 0–3తో చిత్తుగా ఓడిన ఆ జట్టులోని ప్రధాన ఆటగాళ్లంతా ఇప్పుడు ప్రతీకారానికి సిద్ధమయ్యారు. తమ పిచ్‌లతో పాటు పేస్ బౌలర్లను కూడా ఆ జట్టు బలంగా నమ్ముకుంది. ఈ నేపథ్యంలో సొంతగడ్డపై సఫారీల జోరుకొనసాగుతుందా లేక భారత్ తమ పాత రికార్డును సవరిస్తూ సంచలనం సృష్టిస్తుందా అనేది ఆసక్తికరం.



మధ్యాహ్నం గం. 2.00 నుంచి సోనీ టెన్-3లో ప్రత్యక్ష ప్రసారం

ఫ్రీడమ్ ట్రోఫీతో కోహ్లి, డు ప్లెసిస్

కేప్‌టౌన్: పేరుకే ఇది శాంతి దూతలు మహాత్మా గాంధీ–నెల్సన్ మండేలా సిరీస్... గెలిచే జట్టు నిలబెట్టుకునేది ‘ఫ్రీడమ్’ ట్రోఫీనే కావచ్చు... కానీ పోరులో మాత్రం హోరాహోరీ తప్పదు. క్రికెట్ అభిమానులకు వరల్డ్ టాప్–2 జట్లు అందించే అసలైన టెస్టు వినోదానికి నేటితో తెర లేవనుంది. దక్షిణాఫ్రికా గడ్డపై 2010లో ఒక టెస్టులో విజయం సహా సిరీస్‌ను సమం చేసిన టీమిండియా... 2013లో ఒక టెస్టులో విజయానికి అతి చేరువగా వచ్చి త్రుటిలో ఆ అవకాశం కోల్పోయింది. అయితే ఇప్పుడు అన్ని రంగాల్లో మరింత పటిష్టంగా మారిన కోహ్లి సేన అంతకంటే మెరుగైన ప్రదర్శనను ఆశిస్తోంది. ఇలాంటి స్థితిలో దక్షిణాఫ్రికాతో నేటి నుంచి ఇక్కడి న్యూల్యాండ్స్ మైదానంలో తొలి టెస్టు జరగనుంది. తర్వాతి రెండు టెస్టులు జరిగే మైదానాలతో పోలిస్తే ప్రస్తుతం భారత్‌కు కాస్త అనుకూలంగా కనిపిస్తున్న ఈ చోట తొలి టెస్టు గెలవగలిగితే సిరీస్‌లో భారత్‌కు తిరుగుండదు. మరోవైపు కీలక సిరీస్‌లో సఫారీ జట్టు తమ అసలు సత్తాను ప్రదర్శించేందుకు సన్నద్ధమైంది.

జోరు కొనసాగేనా...

వేదిక మారినా ఇటీవలి ఫామ్‌ను బట్టి చూస్తే భారత తుది జట్టు విషయంలో భారీ మార్పులకు పెద్దగా అవకాశం లేదు. 2017లో అత్యద్భుత ఆటతో పలు రికార్డులు కొల్లగొట్టిన కెప్టెన్ విరాట్ కోహ్లి మరోసారి ముందుండి జట్టును నడిపించాల్సి ఉంది. అతనితో పాటు గత సిరీస్‌లో సఫారీ గడ్డపై రాణించిన పుజారా, రహానేలపై మరోసారి కీలక బాధ్యతలు ఉన్నాయి. వీరంతా సఫారీ పేసర్లను సమర్థంగా ఎదుర్కోగలిగితే భారత్‌కు సిరీస్‌లో శుభారంభం లభిస్తుంది. ఓపెనర్లలో విజయ్ ఖాయం కాగా.... బుధవారం సాగిన ప్రాక్టీస్‌ను బట్టి చూస్తే మేనేజ్‌మెంట్ ధావన్‌కంటే రాహుల్ వైపు మొగ్గు చూపిస్తున్నట్లు అర్థమవుతోంది. ఇక ఆరో స్థానంలో ప్రధాన బ్యాట్స్‌మన్ రోహిత్ శర్మ, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాలలో ఒకరికి అవకాశం దక్కవచ్చు. మ్యాచ్ సమయానికి పిచ్ పరిస్థితిని బట్టి దీనిపై నిర్ణయం తీసుకుంటారు. వికెట్ గనుక బౌలింగ్‌కు అనుకూలించే విధంగా ఉంటే ముగ్గురు ప్రధాన పేసర్లు ఎలాగూ జట్టులో ఉంటారు కాబట్టి బ్యాటింగ్‌ను పటిష్టం చేసుకునేందుకు రోహిత్‌కు అవకాశం ఇచ్చే యోచనలో మేనేజ్‌మెంట్ ఉంది. షమీ, ఇషాంత్‌లతో పాటు ఇక్కడి వాతావరణంలో ప్రమాదకారి కాగల భువనేశ్వర్‌కే స్థానం లభించవచ్చు. అనుభవపరంగా కూడా దక్షిణాఫ్రికాతో పోటీ పడుతున్న మన పేసర్లపై అదనపు భారం ఉంది. పటిష్టమైన ప్రత్యర్థి బ్యాటింగ్ లైనప్‌ను వీరు దెబ్బ తీయాల్సి ఉంటుంది. అనారోగ్యంతో జడేజా తప్పుకోవడంతో ఏకైక స్పిన్నర్‌గా అశ్విన్‌కు చోటు ఖాయం. గత పర్యటనలో ఇక్కడ ఆడిన ఒకే టెస్టులో ఒక్క వికెట్ కూడా తీయలేకపోయిన అశ్విన్ తాజా ఫామ్‌తో నాటి రికార్డును సరిదిద్దాలని భావిస్తున్నాడు.

పేస్ బలగంతో...

దక్షిణాఫ్రికాకు కూడా తుది జట్టు ఎంపిక విషయంలో కొంత ఇబ్బందికర పరిస్థితి ఉన్నా...ఆ జట్టుకు ఇది సమస్య కాబోదు. భిన్నమైన బౌలింగ్ శైలి గల ముగ్గురు పేసర్లు మోర్కెల్, ఫిలాండర్, రబడ సొంతగడ్డపై చెలరేగేందుకు సిద్ధమైపోయారు. స్టెయిన్‌కు అవకాశం లేదని ఇప్పటికే తేలిపోయింది. లెఫ్టార్మ్ స్పిన్నర్ కేశవ్ మహరాజ్ భారత బ్యాటింగ్‌పై ఏమాత్రం ప్రభావం చూపించగలడో చూడాలి. బ్యాటింగ్ విషయంలో కూడా దక్షిణాఫ్రికా పటిష్టంగా కనిపిస్తోంది. ఫామ్‌లో ఉన్న మర్‌క్రమ్, 2017లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో ఉన్న ఎల్గర్‌లతో ఓపెనింగ్ జోడి పటిష్టంగా కనిపిస్తుంది. ఆ తర్వాత ఆమ్లా, డు ప్లెసిస్‌లపై బ్యాటింగ్ భారం ఉంది. అయితే టెస్టుల్లో టాప్ బ్యాట్స్‌మన్‌గా గుర్తింపు ఉన్న ఆమ్లా కొంత కాలంగా విఫలమవుతుండటం సఫారీలను ఆందోళన పరిచే అంశం. జింబాబ్వేతో జరిగిన టెస్టుతో పునరాగమనం చేసినా డివిలియర్స్ బ్యాటింగ్‌లో ఆకట్టుకోలేదు. ఇక ఆరో స్థానంలో డి కాక్‌లాంటి ఆటగాడు ఆ జట్టుకు అదనపు బలం.

తుది జట్ల వివరాలు (అంచనా)

భారత్: కోహ్లి (కెప్టెన్), విజయ్, ధావన్/రాహుల్, పుజారా, రహానే, రోహిత్/పాండ్యా, సాహా, అశ్విన్, భువనేశ్వర్, షమీ, ఇషాంత్.
దక్షిణాఫ్రికా: డు ప్లెసిస్ (కెప్టెన్), ఎల్గర్, మర్‌క్రమ్, ఆమ్లా, డివిలియర్స్, డి కాక్, ఫెలుక్‌వాయో/మోరిస్, ఫిలాండర్, రబడ, మోర్కెల్, మహరాజ్.

“భారత్‌తో తర్వాతి సిరీస్ ఎప్పుడు ఉంటుందో నాకు తెలీదు. కానీ మా సీనియర్ ఆటగాళ్లంతా భారత్‌తో తలపడటం ఇదే ఆఖరిసారి కావచ్చు. అలాంటప్పుడు దక్షిణాఫ్రికాలో ఆడటం కంటే మంచి అవకాశం మళ్లీ రాదు. మా గత పర్యటనలో మేం ఎంతో నిరాశగా వెనుదిరిగాం. కాబట్టి లెక్క సరి చేయాలని పట్టుదలగా ఉన్నాం. పిచ్ కూడా మేం ఆశించినట్లుగానే ఉంది.
– డు ప్లెసిస్, దక్షిణాఫ్రికా కెప్టెన్”

పిచ్, వాతావరణం

వికెట్‌పై పచ్చిక కనిపిస్తోంది. బౌన్స్‌కు కూడా అవకాశం ఉంది. అప్పటికప్పుడు మారిపోయే వాతావరణం వల్ల టాస్ గెలిచిన జట్టు కూడా దేనిని ఎంచుకోవాలో సందిగ్ధపడే పరిస్థితి. అయినా సరే ముందుగా బ్యాటింగ్ చేయడమే మెరుగైన ప్రత్యామ్నాయం. ఐదు రోజుల్లో కొన్నిసార్లు వర్ష సూచన ఉంది.

నితీశ్ 441



- 60 ఫోర్లు, 7 సిక్సర్లతో ‘క్వాడ్రాపుల్’ సెంచరీ
- యోగానంద ‘డబుల్’.. సుబ్రమణ్యం సెంచరీ
- ఆంధ్ర 801/2 డిక్లేర్డ్
- నాగాలాండ్‌తో విజయ్ మర్చంట్ ట్రోఫీ మ్యాచ్

రాజ్‌కోట్: ఈ సీజన్‌లో భీకరమైన ఫామ్‌లో ఉన్న ఆంధ్ర జట్టు యువ క్రికెటర్ కె. నితీశ్ కుమార్ రెడ్డి మళ్లీ చెలరేగాడు. ఈసారి ఏకంగా ‘క్వాడ్రాపుల్’ సెంచరీ సాధించాడు. విజయ్ మర్చంట్ ట్రోఫీ అండర్–16 క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా నాగాలాండ్‌తో జరుగుతున్న ప్రిక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో నితీశ్ పరుగుల వరద పారించాడు. 366 బంతులు ఆడిన ఈ వైజాగ్ కుర్రాడు 60 ఫోర్లు, 7 సిక్సర్లతో 441 పరుగులు చేసి అవుటయ్యాడు. ఈ ప్రదర్శనతో బీసీసీఐ జూనియర్స్ టోర్నమెంట్‌ల చరిత్రలో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాళ్ల జాబితాలో మహారాష్ట్ర ప్లేయర్ విజయ్ జోయల్ (451) తర్వాత నితీశ్ రెండో స్థానంలో నిలిచాడు.

ఆంధ్ర జట్టు మరో ఓపెనర్ యోగానంద (260 బంతుల్లో 217; 23 ఫోర్లు) డబుల్ సెంచరీ చేయగా... కెప్టెన్ పి.సుబ్రమణ్యం (131 బంతుల్లో 106 నాటౌట్; 9 ఫోర్లు, ఒక సిక్స్) అజేయ శతకం సాధించాడు. ఫలితంగా ఓవర్‌నైట్ స్కోరు 369/0తో రెండో రోజు ఆట కొనసాగించిన ఆంధ్ర జట్టు 127 ఓవర్లలో 2 వికెట్లకు 801 పరుగుల వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసింది. నాగాలాండ్ జట్టులో 10 మంది బౌలింగ్ చేయడం గమనార్హం. ఓపెనర్లు నితీశ్, యోగానంద తొలి వికెట్‌కు ఏకంగా 535 పరుగులు జోడించడం విశేషం. ఆంధ్ర క్రికెట్ చరిత్రలో తొలి వికెట్‌కు ఇదే అత్యుత్తమ భాగస్వామ్యం. 2001–2002 సీజన్‌లో గోవా జట్టుపై ఆంధ్ర ఓపెనర్లు అమిత్ పాఠక్–ప్రసాద్ రెడ్డి 380 పరుగులు జత చేశారు. 745 పరుగులు వెనుకబడి రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన నాగాలాండ్ ఆట ముగిసే సమయానికి 3 వికెట్లకు 50 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో నాగాలాండ్ 56 పరుగులకు ఆలౌటైంది. మరో రెండు రోజుల ఆట మిగిలి ఉన్న ఈ మ్యాచ్‌లో నాగాలాండ్ ఇంకా 695 పరుగులు వెనుకబడి ఉన్న నేపథ్యంలో ఆంధ్ర జట్టు విజయం లాంఛనమే అనుకోవాలి.

ఏసీఏ నజరానా రూ. 2 లక్షలు...

‘క్వాడ్రాపుల్’ సెంచరీ’ చేసిన నితీశ్ కుమార్‌ను ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) అభినందించింది. అతని ప్రదర్శనకు ప్రోత్సాహకంగా ఏసీఏ అధ్యక్షుడు జీవీకే రంగరాజు రూ. 2 లక్షలు నజరానా ప్రకటించారు. ఈ సీజన్‌లో విజయ్ మర్చంట్ ట్రోఫీలో నితీశ్ 6 ఇన్నింగ్స్‌లు ఆడి 1,229 పరుగులు సాధించాడు. ఇందులో ఒక క్వాడ్రాపుల్ సెంచరీ... ఒక ట్రిపుల్ సెంచరీ (తమిళనాడుపై 301)... రెండు సెంచరీలు (గోవాపై 134; కర్ణాటకపై 190)... రెండు అర్ధ సెంచరీలు (హైదరాబాద్‌పై 94; కేరళపై 69) ఉన్నాయి. బంతితోనూ ఆకట్టుకున్న నితీశ్ 18 వికెట్లు కూడా తీశాడు.

ప్రాక్టీస్‌కు అందరూ డుమ్మా!



బంగర్

కేప్‌టౌన్: ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సిరీస్‌లో తొలి టెస్టు ఆరంభానికి ముందు రోజు భారత ఆటగాళ్ల వ్యవహారశైలి ఆశ్చర్యపరిచింది. గురువారం జట్టు సభ్యుల్లో ఒక్కరు కూడా కనీసం సాధన చేయలేదు. తప్పనిసరి కాదు, ఆప్షనల్ ప్రాక్టీస్ మాత్రమే అని చెప్పుకున్నా... కీలక మ్యాచ్‌కు ముందు కొంత ప్రాక్టీస్ చేయడంలో తప్పేమీ ఉండకపోవచ్చు. మరోవైపు మ్యాచ్‌కు ముందు రోజు మీడియా సమావేశానికి కెప్టెన్లు హాజరు కావడం సాంప్రదాయం. కానీ కోహ్లి దీనికి డుమ్మా కొట్టి అసిస్టెంట్ కోచ్ సంజయ్ బంగర్‌ను పంపించాడు. అతను కూడా గంట ఆలస్యంగా వచ్చాడు. దాంతో చిర్రెత్తిన స్థానిక మీడియా తమ అసంతృప్తిని బహిరంగంగానే ప్రదర్శించింది. బంగర్ మాట్లాడుతుండగానే కొందరు రిపోర్టర్లు లేచి వెళ్లిపోయారు. కేప్‌టౌన్‌లో అడుగు పెట్టగానే గతవారం మాట్లాడాడు కాబట్టి కోహ్లి హాజరు కాలేదంటూ భారత మేనేజ్‌మెంట్ వివరణ ఇచ్చినట్లు సమాచారం.

ఎవరు నంబర్‌వన్ అనేది తేలే సమయం

సునీల్ గావస్కర్


పరుగులు చేయడం, వికెట్లు తీయడం కంటే మాట్లాడటం తేలిక. ఇప్పుడిక అసలు ఆట ప్రారంభమైంది. రెండింటిలో ఏది నంబర్‌వన్ టెస్టు జట్టో తేల్చే సమయం వచ్చేసింది. అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సుదీర్ఘ సిరీస్‌లో ఆటగాళ్లు పాల్గొనబోతున్నారు. రెండు జట్లకూ ఎంపికలో ఇబ్బందులున్నాయి. ముఖ్యంగా పేసర్ల విషయంలో. తీవ్రమైన భుజం గాయం నుంచి డేల్ స్టెయిన్ కోలుకున్నాడు. కానీ మ్యాచ్ ఫిట్‌నెస్‌తో ఉన్నాడా? రోజంతా బౌలింగ్ చేయగలడా? అతడి భుజం వేగంగా బంతులు విసిరేందుకు సహకరిస్తుందా? 400లకు పైగా వికెట్లు తీసిన అతడిని తుది జట్టులోకి తీసుకోకుండా ఉండగలమా? ఒకవేళ మళ్లీ గాయపడితే? ఇదంతా దక్షిణాఫ్రికా సందిగ్ధత.

ఏ సీమర్‌ను పక్కన పెట్టాలి... ఏ స్పిన్నర్‌ను ఆడించాలి? అనేవి భారత్ సందేహాలు. షమీ, భువనేశ్వర్ జట్టు తొలి ప్రాధాన్యత. వీరికి తోడుగా అదనపు పేస్‌తో పాటు, పాత బంతిని స్వింగ్ చేయగల ఉమేశ్, తిరిగి గాడిలో పడిన ఇషాంత్‌లలో ఎవరిని తీసుకోవాలనే ఆలోచనలో పడింది. జడేజా జ్వరం కారణంగా ఏకైక స్పిన్నర్‌గా

అశ్విన్ ఖాయమే. కానీ... జడేజా కోలుకుంటే కోహ్లి ఎక్కువగా నమ్మే అతడికే అవకాశం ఉండొచ్చు. బ్యాటింగ్ విషయానికొస్తే ఓపెనర్లు సహా మిడిలార్డర్ గురించి టీమిండియాకు ఇబ్బంది లేదు. లోయర్ ఆర్డర్‌లో వికెట్ కీపర్ సాహా బ్యాటింగ్ సామర్థ్యం అదనపు బలం.

భారత ఫీల్డింగ్ గురించే కొంచెం ఆలోచించాలి. శ్రీలంక సిరీస్‌లో కొన్ని క్యాచ్‌లు చేజారినా అంతిమంగా విజయం దక్కింది. అయితే... జారవిడిచిన క్యాచ్‌లు గెలుపునే దూరం చేస్తాయని ఢిల్లీ టెస్టు నిరూపించింది. స్లిప్ చాలా కీలక ప్రాంతం. సుదీర్ఘ కాలంగా ఉత్తమ క్యాచర్‌గా ఉన్న రహానే సీమర్ల బౌలింగ్‌లో ఎప్పుడోగానీ క్యాచ్‌లు రాని గల్లీలో ఎందుకు? ధావన్, అతడు 1, 2 స్లిప్‌లలో ఉండాలి. జట్టుగా బలంగా ఉన్న భారత్... మైదానంలో కనబరిచే ఆటపైనే సిరీస్ ఫలితం ఆధారపడి ఉంటుంది.

సెమీస్‌లో యూకీ జంట



యూకీ

పుణే: టాటా ఓపెన్ ఏటీపీ టెన్నిస్ టోర్నమెంట్‌లో యూకీ బాంబ్రీ–దివిజ్ శరణ్ (భారత్) జంట సెమీఫైనల్లోకి దూసుకెళ్లగా... రోహన్ బోపన్న–జీవన్ నెదున్‌చెజియాన్ (భారత్) ద్వయం క్వార్టర్ ఫైనల్లో నిష్క్రమించింది. గురువారం జరిగిన పురుషుల డబుల్స్ క్వార్టర్ ఫైనల్లో యూకీ–దివిజ్ జోడీ 7–5, 2–6, 10–6తో ‘సూపర్ టైబ్రేక్’లో టాప్ సీడ్ రాబర్ట్ లిండ్‌స్టెట్ (స్వీడన్)–ఫ్రాంకో స్కుగోర్ (క్రొయేషియా) జంటను బోల్తా కొట్టించింది. మరో మ్యాచ్‌లో బోపన్న–జీవన్ జంట 3–6, 5–7తో హెర్బర్ట్–గైల్స్ సిమోన్ (ఫ్రాన్స్) జోడీ చేతిలో ఓడిపోయింది.

అవధ్ వారియర్స్‌కు తొలి ఓటమి



శ్రీకాంత్

లక్నో: వరుసగా మూడు విజయాలు సాధించి జోరు మీదున్న అవధ్ వారియర్స్‌కు ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్ (పీబీఎల్)లో తొలి పరాజయం ఎదురైంది. ముంబై రాకెట్స్‌తో గురువారం జరిగిన మ్యాచ్‌లో అవధ్ వారియర్స్ 1–4తో ఓడిపోయింది. పురుషుల సింగిల్స్‌లో కిడాంబి శ్రీకాంత్ 15–13, 13–15, 15–4తో సన్ వాన్ హో (ముంబై)పై... మహిళల సింగిల్స్‌లో సైనా నెహ్వాల్ 8–15, 15–10, 15–13తో బీవెన్ జాంగ్ (ముంబై)పై గెలిచారు. అయితే మిక్స్‌డ్ డబుల్స్‌లో క్రిస్టినా పెడర్సన్–తాంగ్ చున్ మాన్ (అవధ్) జంట... మహిళల డబుల్స్‌లో హెంద్రా సెతియవన్–చిన్ చుంగ్ జోడీ... పురుషుల సింగిల్స్‌లో హర్షిత్ అగర్వాల్ ఓడిపోవడంతో అవధ్ వారియర్స్‌కు ఓటమి ఖాయమైంది.

కోహ్లికి రూ.17 కోట్లు

- చెన్నైకే ధోని, రైనా, జడేజా
- ఐపీఎల్ రిటెయిన్ జాబితా విడుదల
- గంభీర్‌ను వదులుకున్న నైట్‌రైడర్స్

ముంబై: చెన్నై పసుపు జెర్సీలో మళ్లీ కనిపించనున్న ధోని, రైనా, జడేజా... రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, బుమ్రాలపై తరగని ముంబై ఇండియన్స్ విశ్వాసం... సారథిగా రెండు టైటిళ్లు అందించిన గంభీర్‌ను వదులుకున్న కోల్‌కతా నైట్‌రైడర్స్... స్పిన్నర్ యజువేంద్ర చహల్‌ను కాదని అనూహ్యంగా సర్ఫరాజ్ ఖాన్‌ను ఎంచుకున్న బెంగళూరు... పునరాగమనంలో స్టీవ్ స్మిత్ ఒక్కడిపైనే నమ్మకం ఉంచిన రాజస్తాన్ రాయల్స్... డేవిడ్ వార్నర్, భువనేశ్వర్‌లను మాత్రమే తీసుకుని మూడో ఆటగాడిని ఎంచుకోని సన్‌రైజర్స్ హైదరాబాద్... ఇవీ గురువారం విడుదలైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) రిటెయిన్ ఆటగాళ్ల జాబితా విశేషాలు. కోల్‌కతా మినహా ఫ్రాంచైజీలు తమ ప్రధాన ఆటగాళ్లను దాదాపు అట్టిపెట్టుకున్నాయి. రూ.33 కోట్లతో ప్రాధాన్యతా క్రమంలో ముగ్గురిని రిటెయిన్ చేసుకునే అవకాశం ఉన్నా పంజాబ్, కోల్‌కతా, రాజస్తాన్, సన్‌రైజర్స్ ఆ విధంగా చేయలేదు. ఇక తర్వాతి దశలో రైట్ టు మ్యాచ్ (ఆర్‌టీఎం) ద్వారా మరికొందరు ప్రధాన ఆటగాళ్లను ఆయా ఫ్రాంచైజీలు ఎంచుకునే అవకాశం ఉంది. ఈనెల 27, 28 తేదీల్లో ఐపీఎల్–11 వేలం కార్యక్రమం జరుగుతుంది.

కోహ్లికి అత్యధికం...

విధివిధానాల ప్రకారం రూ.33 కోట్ల నిర్దేశిత మొత్తంలో ముగ్గురిని రిటెయిన్ చేసుకుంటే వారికి వరుసగా రూ.15 కోట్లు, రూ.11 కోట్లు, రూ.7 కోట్లు ఇవ్వాలి. ఇద్దరినే తీసుకుంటే రూ.12.5 కోట్లు, రూ.8.5 కోట్లు చెల్లించాలి. కానీ... బెంగళూరు ఏకంగా కెప్టెన్ విరాట్ కోహ్లికి రూ.17 కోట్లు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. వేలంలో మొదటి రిటెయినర్‌కు రూ. 15 కోట్లు ఉన్నా అది గరిష్టం కాదు. ఫ్రాంచైజీ తాము అంతకంటే ఎక్కువ చెల్లించవచ్చు. బెంగళూరు ఈ మొత్తాన్ని బహిరంగంగా ప్రకటించింది. రెండో ఆటగాడిగా డివిలియర్స్‌కు ఇవ్వాల్సిన మొత్తాన్నే (రూ.11 కోట్లు) చూపినా, మిగిలిన స్థానానికి అంతా ఊహించినట్లుగా టీమిండియా మణికట్టు స్పిన్నర్ చహల్‌ను కాదని అనూహ్యంగా సర్ఫరాజ్ ఖాన్‌ను తెరపైకి తెచ్చింది. రూ.1.75 కోట్లకు అతడిని రిటెయిన్ చేసుకుంది. దీంతో విధ్వంసకర ఓపెనర్ క్రిస్ గేల్ వేలంలో కనిపించనున్నాడు.



వివరాలు ఫ్రాంచైజీల వారీగా...

చెన్నై సూపర్ కింగ్స్:	ధోని, రైనా, జడేజా.
ఢిల్లీ డేర్‌డెవిల్స్:	రిషభ్‌పంత్, మోరిస్, శ్రేయస్.
కింగ్స్ ఎలెవెన్ పంజాబ్:	అక్షర్ పటేల్
కోల్‌కతా నైట్ రైడర్స్:	సునీల్ నరైన్, రసెల్.
ముంబై ఇండియన్స్:	రోహిత్, పాండ్యా, బుమ్రా.
రాజస్తాన్ రాయల్స్:	స్టీవ్ స్మిత్
బెంగళూరు:	కోహ్లి,డివిలియర్స్, సర్ఫరాజ్.
సన్‌రైజర్స్ హైదరాబాద్:	వార్నర్, భువనేశ్వర్.

భారత టెన్నిస్ జట్టులో ప్రాంజల



పుణే: ఆసియా ఓసియానియా గ్రూప్–1 ఫెడ్ కప్ టెన్నిస్ టోర్నమెంట్‌లో పాల్గొనే భారత జట్టులో హైదరాబాద్ అమ్మాయి యడ్లపల్లి ప్రాంజలకు చోటు లభించింది. అంకిత రైనా, కర్మన్‌కౌర్, ప్రార్థన జట్టులోని మిగతా సభ్యులు. ఈ టోర్నీ ఫిబ్రవరి 7 నుంచి 10 వరకు న్యూఢిల్లీలో జరుగుతుంది. 18 ఏళ్ల ప్రాంజల గతేడాది ఒక సింగిల్స్ టైటిల్‌తోపాటు నాలుగు డబుల్స్ టైటిల్స్‌ను సాధించింది.

ఇంగ్లండ్ 233/5

సిడ్నీ: యాషెస్ సిరీస్ చివరిదైన ఐదో టెస్టులోనూ ఇంగ్లండ్ జట్టు తడబడింది. ఆస్ట్రేలియాతో సిడ్నీలో గురువారం ఈ టెస్టు ప్రారంభమైంది. వర్షం కారణంగా రెండు గంటలు ఆలస్యంగా మొదలైన మ్యాచ్‌లో... తొలి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 81.4 ఓవర్లలో 5 వికెట్లకు 233 పరుగులు చేసింది. కెప్టెన్ జో రూట్ (83; 8 ఫోర్లు), మలాన్ (55 బ్యాటింగ్; 5 ఫోర్లు) నాలుగో వికెట్‌కు 133 పరుగులు జోడించారు. ఆసీస్ బౌలర్లలో కమిన్స్ (2/44), హాజల్‌వుడ్ (2/47) రాణించారు.

ఢిల్లీ డేర్‌డెవిల్స్ కోచ్‌గా పాంటింగ్

ముంబై: ఆస్ట్రేలియా బ్యాటింగ్ దిగ్గజం రికీ పాంటింగ్ ఐపీఎల్‌లో ఢిల్లీ డేర్ డెవిల్స్ ప్రధాన కోచ్‌గా నియమితుడయ్యాడు. గతేడాది వరకు ఢిల్లీ కోచ్‌గా ఉన్న రాహుల్ ద్రవిడ్ పరస్పర విరుద్ధ ప్రయోజనాల అంశం కారణంగా వైదొలిగాడు. అతడి స్థానంలో పాంటింగ్‌ను నియమించినట్లు డేర్ డెవిల్స్ సీఈవో హేమంత్ దువా తెలిపాడు. పాంటింగ్ 2015, 2016లలో ముంబై ఇండియన్స్‌కు కోచ్‌గా వ్యవహరించాడు.

అమ్మవారి గుడిలో 'ఏవో' పూజలు చేశారు!

- ఆగమ శాస్త్రానికి విరుద్ధంగా జరిగాయి
- పూర్తిస్థాయి విచారణతోనే వాస్తవాలు వెలుగులోకి
- ప్రభుత్వానికి పోలీసుల ప్రాథమిక నివేదిక!?

సాక్షి, అమరావతి బ్యూరో/ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ): 'బెజవాడ దుర్గమ్మ అలయం లో నిబంధనలకు విరుద్ధంగా 2017, డిసెంబర్ 26 అర్ధరాత్రి 'ఏవో' పూజలు చేశారు. అమ్మవారి గుడిలో అనుసరిస్తున్న స్మార్థ వైదిక ఆగమ శాస్త్రానికి విరుద్ధంగా ఈ తంతు జరిగింది. ఆలయంతో సంబంధం లేని బయట వ్యక్తులు నిబంధనలకు విరుద్ధంగా అమ్మవారి అంతరాలయంలోకి ప్రవేశించారు' అని పోలీసులు దాదాపుగా నిర్ధారించారు. 'భక్తుల్లో ఆందోళన కలిగిస్తున్న ఈ ఉదంతంలో వాస్తవాలు వెలుగులోకి రావాలంటే పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించాలి' అని సూచించినట్లు సమాచారం. అమ్మవారి ఆలయంలో నిబంధనలకు విరుద్ధంగా తాంత్రిక పూజలు నిర్వహించడం వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ప్రైవేటు వ్యక్తులు ఆలయంలోకి అర్ధరాత్రి



రాత్రి 10.55 గంటల ప్రాంతంలో గుమ్మడికాయతో అంతరాలయంలోకి..

దాటాక వెళ్లినట్లు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. దాంతో కేసు విచారణ చేపట్టిన పోలీసులు కీలక సమాచారాన్ని రాబట్టి ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక ఇచ్చినట్లు సమాచారం. ఈ కేసులో గుంటూరు జిల్లా పెదపులివేరుకు చెందిన సృజన్ అనే అర్చకుడితో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించారు. తాము డిసెంబర్ 26 అర్ధరాత్రి అమ్మవారి ఆలయంలో కొన్ని పూజలు చేశామని వారు అంగీకరించారు. అమ్మవారికి మహిషాసురమర్ధిని అలంకరణ చేసినట్లు సృజన్ చెప్పినట్లు తెలుస్తోంది. మరోవైపు, పోలీసులు కొందరు ఆగమ పండితులతో కూడా మాట్లాడి పూజలు చేసినట్లు సూత్రప్రాయంగా ఓ అభిప్రాయానికి వచ్చారు. కాగా, అదుపులోకి తీసుకున్న అర్చకుడు సృజన్‌ను పోలీసులు గురువారం విడిచిపెట్టారు. కానీ, అతడు ఎవరితో మాట్లాడకుండా పోలీసులు హెచ్చరించి అతనిపై నిఘా పెట్టారు.

10:55 గంటలకు గుమ్మడికాయతో అంతరాలయంలోకి..

దుర్గగుడిలో ఎలాంటి పూజలు జరగలేదని ఈవో ఒకవైపు చెబుతుండగా.. మరోవైపు పూజలు జరిగాయనేందుకు తిరుగులేని సాక్షాలను దేవస్థానమే అందజేసింది. 26న రాత్రి జరిగిన ఘటనలపై దేవస్థానం వీడియో పుటేజీని మీడియాకు అందజేసింది. రాత్రి 10:40 గంటలకు దేవస్థానం తలుపులు మూసివేశామని చెబుతున్న దానికి భిన్నంగా రాత్రి 10.55 గంటల వరకు ఆలయంలో అర్చకులు, పార్థసారధి తిరుగుతూ కనిపించారు. రాత్రి 10:50 గంటలకు అంతరాలయంలోకి గుమ్మడి కాయ తీసుకు వెళ్లడం సీసీ కెమెరాలో రికార్డయింది. ఆలయాన్ని శుద్ధి చేసేందుకే అయితే గుమ్మడి కాయను ఎందుకు తీసుకువెళ్లారనే ప్రశ్న ఉదయిస్తోంది.

సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

తాంత్రిక పూజలపై అంబటి రాంబాబు డిమాండ్



సత్తెనపల్లి: విజయవాడ దుర్గ గుడిలో జరిగిన తాంత్రిక పూజలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబటి రాంబాబు డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా సత్తెనపల్లిలోని ఆ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో చంద్రబాబు గెలవాలని, ఆయన గెలిచి పార్టీ అధ్యక్షుడిగా ఉండి లోకేష్‌ను సీఎంగా చేసేందుకు మార్గం సుగమం కావాలని చంద్రబాబు సతీమణి భువనేశ్వరి సలహా ఇచ్చారన్నారు. సిట్టింగ్ జడ్జితో విచారణకు ఆదేశిస్తే వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. తమ వద్ద తాంత్రిక పూజలు జరిగినట్టు పక్కా ఆధారాలు ఉన్నాయని, వాటిని సిట్టింగ్ జడ్జికి ఇచ్చి విచారణకు సహకరిస్తామన్నారు. ఈనెల 2 నుంచి జరుగుతున్న జన్మభూమి–మా ఊరు సభలను రాజకీయ సభల్లా మార్చివేశారని అంబటి విమర్శించారు. పులివెందుల జన్మభూమి సభలో ఎంపీని మాట్లాడనివ్వకుండా పచ్చచొక్కా వేసుకున్న రౌడీషీటర్ వచ్చి మైకు లాక్కున్నారని, వేదికపైకి రౌడీషీటర్ ఎలా వచ్చాడని ప్రశ్నించారు.

న్యాయవ్యవస్థలో రిజర్వేషన్లు అమలు చేయాలి

వైఎస్సార్ కాంగ్రెస్ ఎంపీ వెలగపల్లి



సాక్షి, న్యూఢిల్లీ: న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు అమలు చేయాలని వైఎస్సార్ సీపీ ఎంపీ వెలగపల్లి వరప్రసాదరావు కేంద్రాన్ని కోరారు. న్యాయమూర్తుల వేతనాల పెంపు బిల్లుపై గురువారం లోక్‌సభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. 'ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలైనప్పుడు న్యాయ వ్యవస్థలో రిజర్వేషన్లు ఎందుకు ఉండరాదు? కేంద్రం ఈ సమస్యకు పరిష్కారంగా అఖిల భారత జ్యుడిషియల్ సర్వీసును ఏర్పాటు చేయాలి.70 ఏళ్లుగా న్యాయవ్యవస్థలో రిజర్వేషన్లు అమలుచేయాలన్న డిమాండ్ ఉంది. ఇది ముఖ్యమైన అంశమైనందున దీన్ని కేంద్రం వెంటనే పరిష్కరించాలి' అని పేర్కొన్నారు.

అండర్ ట్రయల్స్‌కు న్యాయ సాయం అందాలి

అండర్ ట్రయల్స్‌గా ఉన్న వారిలో ఎక్కువ భాగం ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలేనని, అండర్ ట్రయల్స్‌కు న్యాయ సాయం అందడం లేదని పేర్కొన్నారు. 'వారు తగిన న్యాయవాదులను నియమించుకునే పరిస్థితిలో లేరు. స్టాండింగ్ కమిటీ మెంబర్‌గా ఇటీవల నాగ్‌పూర్ జైలును సందర్శించాను. అక్కడ నేను 25 మంది అండర్ ట్రయల్స్‌తో మాట్లాడాను. వారంతా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే. వారు ఆరోపణలు ఎదుర్కొంటున్న నేరంలో పడాల్సిన శిక్ష కంటే ఎక్కువ కాలం అండర్ ట్రయల్స్‌గా జైలులో ఉంటున్నారు. 90 రోజుల పాటు అండర్ ట్రయల్‌గా ఉన్న వారికి తప్పనిసరిగా అథారిటీ నుంచి అడ్వకేటును సమకూర్చాలి' అని పేర్కొన్నారు.

భక్తుల మనోభావాలు దెబ్బతీస్తే ఉపేక్షించం

మంత్రి పైడికొండల మాణిక్యాలరావు

తాడేపల్లిగూడెం: భక్తుల మనోభావాలకు భంగం కలిగించేవారిని ఉపేక్షించవద్దని విజయవాడ దుర్గ గుడి విషయంలో సీఎం తనకు ఆదేశాలిచ్చారని దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు తెలిపారు. గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. కనకదుర్గమ్మ దేవాలయం పూజల వ్యవహారంలో దేవాదాయశాఖ ఆధ్వర్యంలో నిజనిర్ధారణ కమిటీని వేశామని 48 గంటల్లో కమిటీ నివేదిక ఇస్తుందని చెప్పారు. కాగా, గజల్స్ శ్రీనివాస్ అనే నాణాన్ని ఒక వైపే చూశాగాని రెండో వైపు చాలా జుగుప్సాకరంగా ఉందన్నారు.

Published and Printed by K.Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 and Printed at Jagati Publications Limited, Survey No. 310, Tadigotla Village, Chintakommadinne Mandal, YSR Kadapa District. 516 003 EDITOR: V. Murali, Phone No. 08562-200076, 77 RNI Regn No. APTEL/2008/23796.